THE

# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

## OFFICIAL REPORT

Tenth Day of the Sixth Session of the Andhra Pradesh Legislative Assembly

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Friday, the 23rd January, 1987.

The House met at Half-past Eight of the Clock

(Mr. Speaker in the Chair)

### Oral Answers to Questions.

### Escape of Under Trial Prisioners from Jail

81—

*5475–Q.–Sri V. Rambhupal Chowdary (Kurnool) :—Will the Minister for Home be pleased to state :

(a) the number of under trials escaped from Sub-jails during 1985-86 ; and

(b) the action taken to prevent such incidents?

హోంశాఖా మంత్రి (శ్రీ వసంత నాగేశ్వరరావు) :-

(ఎ) (పన్నెండు) 1985-86లో 12 మంది విచారణలో వున్న ఖైదీలు సబ్ జైళ్ళ నుండి పారిపోయారు.

(బి) పారిపోవటాన్ని నిరోధించవలసిందిగాను, జైళ్ళలో భద్రతా చర్యలు కట్టుదిట్టం చేయవలసిందిగాను రాష్ట్రంలోని జైలు సూపరింటెండెంట్లకు ఎప్పటి కప్పుడు సంబంధిత సంస్థల అధికార్లకు సర్క్యులరు ఆదేశాలు జారీ చేయటం జరిగింది

శ్రీ వి. రాంభూపాల్ చౌదరి:—అసలు మన రాష్ట్రంలో మొత్తం ఎన్ని సబ్ జైల్సు ఉన్నాయి ? ఎన్ని సబ్ జైల్సుని హోం డిపార్టుమెంటు హేండోవర్ చేసుకున్నది ? వీటికి ఖర్చు ఎంత అవుతుంది ? సబ్ జెయిల్సు పరిస్థితి మెరుగు పరచడానికి ముఖ్యంగా అండర్ ట్రయల్సుకి మానసికంగా పరివర్తన తీసుకు రావడానికి ఈ ప్రభుత్వం ఎలాంటి కార్యక్రమాలు తీసుకున్నారు ? రాష్ట్రంలో

* An asterisk before the name indicates confirmation by the Member.



193-1

అండర్ ట్రియల్సుని తీసుకువెళ్ళేప్పుడు బాంబులు వేసి గాని వేరే విధంగా గాని చంపిన విషయాలు ఏమైనా ఈ ప్రభుత్వ దృష్టికి వచ్చినాయా ?

శ్రీ వసంత నాగేశ్వరరావు:— అధ్యక్షా, మన రాష్ట్రంలో 156 సబ్ జెయిల్సు ఉన్నాయి. అవి అన్నీ జుడిషియల్ డిపార్టుమెంటు కంట్రోలులో ఉన్నాయి. వీటిలో ఇప్పటి వరకు రాష్ట్రప్రభుత్వం అంటే ప్రిజన్సు డిపార్టుమెంటు 48 తీసుకోవడం జరిగింది. మొత్తం ఈ 156 తీసుకుని 1988-89 లోపల వాటి స్థితిగతులను మెరుగుచేయడానికి ప్రయత్నం జరుగుతోంది. 8 వ ఫైనాన్సు కమిషన్ ఇచ్చినటువంటి 4,40,30 000 రూపాయలు తో ఈ మొత్తం జైల్సుని వాటి స్థితి గతులను బాగు చేసి వాటిలో లేవెటరీలు, ఫాన్లు ఏర్పాటు చేయడం జరుగుతుంది. ట్రియల్సులో ఉన్నవారిని తీసుకువెళ్ళేప్పుడు సెక్యూరిటీ జాగ్రత్తగానే ఉంటుంది. బహుశః వారి దృష్టిలో 1985-86 లో కర్నూలులో జరిగిన విషయం ఉండి ఉంటుంది. కాని జాగ్రత్తగానే తీసుకు వెళ్లడం జరుగుతుంది, కోర్టు ఆవరణలోనికి తీసుకువెళ్ళినప్పుడు బాంబులు వేసిన సంఘటనలు ఉన్న మామూలుగా జాగ్రత్తగానే తీసుకువెళ్లడం జరుగుతుంది.

శ్రీ పి. చంద్రశేఖర్ (మహబూబ్‌నగర్):— సబ్ జెయిల్సు మున్సిఫ్ కోర్టు ఆవరణలో ఉంటాయి. పోలీసు స్టేషన్‌కు దూరముగా ఉంటాయి. నైట్ టైము పోలీసులు ఎవరూ అక్కడ ఉండడానికి ఇష్టపడరు. పోలీసు వారు అక్కడనుంచి ఇంటికి పోయి వస్తూ ఉంటారు. దీని బదులు డిస్ట్రిక్టు జెయిల్సు ఎట్లాగూ ఉంటాయి కాబట్టి అక్కడే వీటిని పెడితే బాగుంటుంది కదా ?

(జవాబు లేదు)

శ్రీ మహమ్మద్ రజబలీ (సుజాతానగర్):— 12 మంది పారిపోవడానికి కారణం ఏమిటి? కేసులలో వేసారి పారిపోయారా? అక్కడ సౌకర్యాలు లేక పారిపోయారా? అసలు జెయిల్సులో ఎమినిటీస్ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఏమిటి? వాళ్ళు ఎట్లా పోయినారు? అవి అతి నికృష్టంగా ఉండడంవల్లనా?

శ్రీ వసంత నాగేశ్వరరావు:— అతి నికృష్టంగా ఉండడంవల్ల కాదు. పోవాలి అనే దురుద్దేశం వల్లనే పారిపోయారు. సబ్ జైళ్ళ పరిస్థితి వాటి స్థితి గతులను మెరుగు పరిచే దానికి చర్యలు తీసుకుంటున్నాము. 4 కోట్ల 45 లక్షలు రూపాయలు ఖర్చుతో వాటికి మోడరన్ ఎమినిటీస్ కల్పించడం కోసం ప్రిజన్సు డిపార్టుమెంటువారు ప్రయత్నం చేస్తు ఉన్నారు.

శ్రీ పి. వెంకటపతి (సత్తెనపల్లి):— గత సంవత్సరం ఇదే సమస్యమీద ఈ విధమైనటువంటి ప్రశ్న వచ్చినప్పుడు ఇదే సమాధానం చెప్పారు. ఏమీ మార్పు లేదు. ఈ సబ్ జెయిల్సు ప్రిజన్సు డిపార్టుమెంటుకి అప్పగించక పోయినట్లయితే పోలీసు డిపార్టుమెంటు వారి అవినీతి మరింత పెరిగిపోతుంది. ఈ జైల్సు జిల్లాలో ఉన్న పోలీసు ఆఫీసర్సు చేతుల్లో ఉండడంవల్ల అక్కడ గార్డ్సుకి పోలీసుకి ఉన్న గొడవలవల్ల అక్కడ వదిలి పెట్టడం తీసుకుపోవడం ఇవి అన్నీ వారిచేతుల్లో ఉండడంవల్ల ఇట్లా జరుగుతోంది. ప్రత్యేకమైన ఇన్సిడెన్సు నేను కొన్ని హోం మంత్రిగారికి ఇది వరకే చెప్పాను. కనీసం మానవ జీవనానికి అవసరమైన

సదుపాయాలు అక్కడ ఉండాలి. తరువాత అక్కడ సలహాలు ఇవ్వడానికి ఉన్నటువంటి కమిటీలలో శాసన సభ్యులకు స్థానం లేదు. మేము ఆ కమిటీలలో ఉన్నాము అని మీరు అంటున్నారు. లేరు అని వారు అంటున్నారు. సూపరింటెండెంటును అడిగినప్పుడు మీకు ఏమీ సంబంధంలేదని ఉంటున్నాడు. ఏది వాస్తవమో చెబుతారా?

శ్రీ వసంత నాగేశ్వరరావు:— సబ్ జైళ్ళ స్థితి గతులు మెరుగుపరచడానికి తీసుకోదలచుకున్న చర్యలు గురించి చెప్పాను. గార్డులకు పోలీసులకు తేడా లేక పోవడంవల్ల ఇబ్బంది అంటున్నారు. జుడిషియల్ రిమాండుకి పంపించిన తరువాత సెకండు క్లాసు మెజిస్ట్రేటుకి వదలడం జరుగుతుంది. ఇవి అన్ని జాగ్రత్తగా ఆలోచించి చేస్తాము. గౌరవ సభ్యులు జైళ్ళకు విజిట్ చేయడానికి అవకాశం ఉంది. లేకపోతే ఇప్పుడు నేను అలాంటి సర్క్యులర్ ఇప్పిస్తాను. గౌరవ సభ్యులు విజిట్ చేయడానికి ఆటంకం లేకుండా చేస్తాను.

శ్రీ మహమ్మద్ జాని (గుంటూరు-I):— ఏయే జైల్సునుంచి పారిపోయారు? అక్కడ అధికారులమీద ఎలాంటి చర్యలు తీసుకున్నారు? జైళ్ళ అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం ఫైనాన్సు చేస్తున్నది. ఆ ఫైనాన్సు ఎలాంటిది? ఏయే అభివృద్ధి చేయడానికి? ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

శ్రీ వసంత నాగేశ్వరరావు:— 12 మంది పది సబ్ జైల్సునుంచి పారిపోయారు. ఇల్లెందు, తిరుపతి, కోయిలకుంట్ల, అమలాపురం, గన్నవరం, నూజివీడు, అవనిగడ్డ, నెల్లూరు, ఆదిలాబాదు జిల్లాలలో ఉన్నటువంటి సబ్ జైల్సు నుండి పారిపోయారు. 12 మందిలో 6 గురిని పట్టుకోవడం జరిగింది. 8వ ఫైనాన్సు కమిషన్ నుంచి జైళ్ళలో ఎమినిటీస్ డెవలప్ చేయడానికి స్థితిగతులను మెరుగుపరిచేదానికి గ్రాంటు వస్తుంది. అది పూర్తిగా వినియోగించుకోవడం జరుగుతుంది. ఫేజుడు మేనరుగా 1988-89 కి ప్రిజన్సు డిపార్టుమెంటు టేకోవర్ చేసి డబ్బు అంతా ఖర్చు పెట్టి ఎమినిటీస్ డెవలప్ చేయడం జరుగుతుంది. ఇపుడు యిమీడియట్ గా ఏ సబ్ జైల్స్ నుంచి నేరస్థులు పారిపోయారో వాటికి సంబంధించిన గార్డులను సస్పెండు చేయడం జరిగింది. వారిపైన ఎంక్వయిరీస్ కూడా పెడుతున్నాము. 8-40 a.m.

శ్రీ డి రాజశేఖర్ (కంకిపాడు):— ఈ సబ్ జైల్స్ కొన్ని హోమ్ డిపార్టుమెంటు క్రింద కొన్ని జుడీషియల్ డిపార్టుమెంటు క్రింద ఉన్నవి. అన్ని సబ్ జైల్స్ను హోమ్ డిపార్టుమెంటు తీసుకుంటే బాగుంటుంది. ఇపుడు విజయవాడలోని 3 వ క్లాసు, సబ్ జైలుకు వెడితే లోపలకు వెళ్ళి తిరిగి రావడం కష్టము. అట్లాగే నూజువీడు సబ్ జైలులో కూడా టాయిలెట్ ఎమినిటీస్ ఏమీ లేవు. కాబట్టి మంత్రిగారు యీ విజయవాడ సబ్ జైలును విజిట్ చేయాలి.

శ్రీ వసంత నాగేశ్వరరావు :— ఈ జుడీషియల్ డిపార్టుమెంటు క్రింద ఉన్న జైల్స్ను హోమ్ డిపార్టుమెంటు క్రింద తీసుకుంటామని యిదివరకే చెప్పాను. విజయవాడ సబ్ జైల్ను కన్స్ రెండ్ శాసన సభ్యుడు రాజశేఖర్ గారితో వెళ్ళి విజిట్ చేయడం జరిగింది. కృష్ణా జిల్లాలోని జైల్స్ను హోమ్

డిపార్టుమెంటు తీసుకోలేదు. రాయలసీమలో మాత్రం హోమ్ డిపార్టుమెంటు వారు సబ్ జైల్సును తీసుకోవడం జరిగింది. 1988-89 నాటికి యీ సబ్ జైల్స్ అన్ని కూడా టేకెన్ ఓవర్ చేస్తాము.

శ్రీ కె.వి. సుబ్బారెడ్డి (నెల్లూరు) :— నేరస్థులను జైల్సులో పెడుతున్నపుడు దొంగలుగా ఉన్న వారిని సంస్కరించడానికి ఓపెన్ జైల్స్ పెట్టి ఏర్పాటు చేయాలనే ప్రతిపాదన ఉంది. నెల్లూరు సబ్ జైలు విషయంలో ఆ ప్రతిపాదన ఆలోచనలో ఉంది. ఆ ఆలోచన ఎంతవరకూ వచ్చింది?

శ్రీ వసంత నాగేశ్వరరావు :—మన రాష్ట్రంలో యీ సంస్కరణ కోరకే సీకా అనే ఇనిస్టిట్యూషన్‌ను ఏర్పాటు చేశాము. ఈ స్టేట్ ఇనిస్టిట్యూషన్ అఫ్ కరక్షన్ మరియు ఎడ్మినిస్ట్రేషన్ మొత్తం దేశంలోనే మన రాష్ట్రంలో మొదటి సారిగా ఏర్పాటు చేయడం జరిగింది. దాని ప్రకారంగా యీ సబ్ జైళ్లలోని నేరస్థులకు వృత్తి విద్యా కార్యక్రమాలు ఏర్పాటు చేసి వారికి ఆర్థిక వనరులు సమకూర్చుకునేట్లు చేసి వారిని సంస్కరించే ఏర్పాట్లు చేస్తున్నాము. ఇక నెల్లూరు సబ్ జైలు సంస్కరణ విషయం పరిశీలన చేస్తాము.

## Supply of Adulterated Drugs to Hospitals

82—

*4696-Q.-Sri J.R Pushparaju (Tadikonda) :—Will the Minister for Health and Medical be pleased to state :

(a) whether it is a fact that adulterated drugs are being sold and supplied to the Government Hospitals ; and

(b) if so, the steps taken to prevent the same ?

వైద్య, ఆరోగ్య శాఖామంత్రి (డా. ఎం ఎస్. ఎస్. కోటేశ్వరరావు):— (ఎ) లేదండి. ఇంతవరకు ఎట్టి ఫిర్యాదు అందలేదు.

(బి) ఈ ప్రశ్నకు తావులేదు.

శ్రీ జె. ఆర్. పుష్పరాజు :—అధ్యక్షా, ప్రశ్నలో కల్తీ మందులు అని పడింది. దానికి బదులుగా సబ్ స్టాండర్డ్ డ్రగ్స్ అని ఉండాలి. ఈనాడు రాష్ట్రంలో వాడకంలో ఉన్న మందులు తక్కువ ప్రమాణాలతో వస్తున్నవి. ఆ మందుల కాంపోజిషన్‌లో, వాటి వైట్‌లో క్వాలిటీలో, పాళ్ళు కలపడంలో ప్రమాణాలు తగ్గించి మందులు తయారీ కంపెనీలవారు లక్షలాది రూపాయలు లాభం పొందుతున్నారు. ఇటువంటి పరిస్థితులలో ఎన్ని కేసులు డిటెక్టు చేసి కల్తీ మందులు తయారుచేసినవారిమీద ప్రాసిక్యూషన్‌కు పెట్టారు? అందులో ఎన్ని ప్రూవ్ అయినాయి ?

డాక్టర్ ఎం.ఎస్.ఎస్. కోటేశ్వరరావు : — ఈ మందులలో సబ్ స్టాండర్డుగా ఉండే మందులు వచ్చేఅవకాశం ఉంది. ఈ మందుల స్టాండర్డు నేషనల్ పర్సంటేజ్ 16 పర్సంటు అయితే మన రాష్ట్రంలో అది 11.5 శాతం ఉంది. 10 మిల్లీగ్రాములు

ఉండవలసినవి 18 విల్లీ గ్రాములు మాత్రమే ఉంటున్నాయి. 1986 సంవత్సరం డిసెంబర్ ఆఖరుకు అటువంటి మందుల సాంపుల్స్ 1956 తీసుకొనడం జరిగింది. అందులో సబ్ స్టాండర్డుగా ఉన్న డ్రగ్స్ 156 అని కనుక్కోవడం జరిగింది. దానిమీద చర్యలు తీసుకున్నాము.

డాక్టర్ ఎస్. చంద్రమౌళి (చీరాల) :-ఇప్పుడు డిస్ట్రిక్ట్ హెడ్ క్వార్టర్స్‌లో గాని, పి.హెచ్.సిలో గాని మందులు సప్లయిచేసే విధానం ఏమిటోగాని యిటీవల ప్రకాశం జిల్లాలో సబ్‌స్టాండర్డు డ్రగ్స్ సప్లయి చేసారని అభియోగాలు వచ్చినవి. అందువల్ల అక్కడకు క్వాలిటీ కంట్రోలర్‌ను పంపించి వెరిఫై చెయించారా ?

డాక్టర్ ఎం.ఎస్.ఎస్. కోటేశ్వరరావు :—రేటు కాంట్రాక్టులు యిచ్చే విధానంలో సెల్ఫ్ ఎంప్లాయిమెంటు క్రింద స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్ పెట్టుకున్న వారికి యీ మందుల సప్లయి ఆర్డర్సు యిచ్చి వారిని ప్రోత్సహించాలని ఉంది. ఎవరు అయితే 5 సంవత్సరములు మాన్యుఫ్యాక్చరింగ్ సర్వీసు ఉన్న వారిని కన్సిడర్ చేయడం జరుగుతోంది. ఫైనాన్సు, ఇండస్ట్రీసు డిపార్టుమెంటువారు కలిసి యీ రేటు కాంట్రాక్టు కంపెనీల వారిని ఫిక్స్ చేస్తారు. ఆ రేటు కాంట్రాక్టులో ఏఏ అయిటమ్స్ సప్లయి చేయాలో చేర్చడం జరుగుతుంది. రేటు కాంట్రాక్టర్లు ఫిక్స్ అయిన తరువాత సూపరింటెండెంట్ ఆఫ్ హాస్పిటల్స్, డి.ఎం.ఓ ఆ కాంట్రాక్టర్సు వద్ద మందులు కొనే అవకాశం ఉంది. గౌరవనీయులైన సభ్యులు ప్రకాశం జిల్లా విషయం చెప్పారు. రేటు కాంట్రాక్టు యిచ్చిన కంపెనీలనుంచి సాంపుల్సు తీసుకోవడం జరిగింది. ఆ తీసుకున్న సాంపుల్సు బయట దుకాణాల నుంచి, హాస్పిటల్సునుంచి కూడా తీసుకున్నాము. దానిమీద కొందరి లైసెన్సులు కూడా సస్పెండు చేయడం జరిగింది. ఆ విధంగా మొత్తం 40 మంది మీద ప్రాసిక్యూషన్ జరిపి లైసెన్సులు సస్పెండు చేయడం జరిగింది.

శ్రీ కె. ఆర్. పుష్పరాజు :—ఈ డ్రగ్స్ కంట్రోలు యాక్టును సమర్థవంతముగా అమలుచేయడానికి కావలసిన యంత్రాంగం ప్రభుత్వమునకు లేదన్న విషయం వాస్తవమా ? అటువంటప్పుడు ఆ డిపార్టుమెంటును పటిష్టము చేయడానికి ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకొంటున్నది. ఇందుకొరకే ప్రభుత్వపరంగా ఏమైనా డ్రగ్స్ మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్స్ పెట్టడానికి ప్రభుత్వం ఆలోచన చేస్తుందా ?

డాక్టర్ ఎం.ఎస్.ఎస్. కోటేశ్వరరావు:—గవర్నమెంటు ఆఫ్ ఇండియా యాక్టు ప్రకారంగా ఈ డ్రగ్స్ కంట్రోలు యాక్టును స్టేటు గవర్నమెంటు అమలు చేస్తున్నది. ఈ డ్రగ్ కంట్రోలు యాక్టును అమలు చేయడానికి రాష్ట్రంలో ఇంటెలిజెన్సు విభాగం ఏర్పాటు చేయడం జరిగింది. వారికి కావలసిన వెహికిల్స్ కూడా ఏర్పాటు చేశాము. ఈ సాంపుల్స్ తీసుకోవడానికిగాను హైదరాబాదులోనే కాకుండా విజయవాడలో కూడా ఏర్పాట్లు చేసాము. కేవలం ప్రభుత్వ ఆసుపత్రులకు నాణ్యమైన మందులు సప్లయి చేయడానికి గాను ప్రత్యేకమైన డ్రగ్స్ మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్స్ $3\frac{1}{2}$ కోట్ల రూపాయల పెట్టుబడితో ఏర్పాటు చేయడం జరుగుతుంది. అవి జూన్, జూలై నాటికి ప్రొడక్షన్‌లోకి రావడం జరుగుతుంది. 8-50a. m.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి (గద్వాల):—ఎఫిక్టివ్, అడల్ట్రేషన్ను సెరిన్ను విజయవాడలోని ఒక పెద్ద కంపెనీవారు సప్లయి చేసినందువల్ల ఆ డ్రగ్స్ తీసుకొని కొందరు చనిపోయిన విషయం వాస్తవమా? దానికి కారకులైన కంపెనీలమీద, అధికారులపైన ఏమిచర్యలు తీసుకున్నారు. ఆ కంపెనీలను బ్లాక్ లిస్టులో పెట్టినారా? లేక ఆ కంపెనీలు యింకా ఆ డ్రగ్సునే సప్లయి చేస్తున్నదా? ఆ కంపెనీల పేర్లు ఏమిటి?

డాక్టర్ ఎం.ఎస్.ఎస్. కోటేశ్వరరావు:— ఈ సెరైన్ను తయారు చేసే కంపెనీలు హైదరాబాదు, విజయవాడ, ఒంగోలులోనూ యింకా రాష్ట్రంలో యితర చోట్ల ఉన్నాయి అవన్నీ యీ డ్రగ్స్ తయారీలో అనుభవం ఉన్న కంపెనీలు. అందువల్లనే వాటిని . రేటు కాంట్రాక్టుతో ఇంక్లూడ్ చేయడం జరిగింది. ఇపుడు యీ డ్రగ్స్ ఇంప్యూరిటీ డ్రగ్స్ అయి ఉండవచ్చును. . అంతే కాని డ్రగ్స్లో కల్తీ జరిగేది ఉండదు. అయినా వారిమీద చర్య తీసుకోవడం జరిగింది. ఆ యూనిట్ ఉన్నది విజయవాడలో కాదని అనుకుంటాను. అది ఒంగోలులో ఉంది. ఒంగోలు డిస్ట్రిక్టు హెడ్క్వార్టర్సు హాస్పటల్స్ నుంచి ఒక కంప్లయింట్ వస్తే దానిమీద విచారణ చేయడం జరిగింది.

శ్రీ ఆర్. శోభనాద్రీ చౌదరి (గుడివాడ):—ఈ సబ్ స్టాండర్డు మందులు డ్రగ్స్ వ్యాపారం విచ్చలవిడిగా జరుగుతున్నది. బజార్లలో అమ్మే మందు విషయంలో, ఆసుపత్రిలలో ఉపయోగించే మందుల విషయంలో అజమాయిషీ లేకుండా కల్తీ మందుల సప్లయి జరుగుతున్నది. ఇపుడు నిఘా విభాగాలు ఏమి చర్యలు తీసుకుంటున్నారో తెలియడం లేదు.

డాక్టర్ ఎం.ఎస్.ఎస్. కోటేశ్వరరావు:—నిఘా విభాగాలను ఏర్పాటు చేసి విజిలెన్స్ను పటిష్టము చేయడం జరుగుతోంది. ఇపుడు కల్తీ మందుల సప్లయి కాదు. సబ్ స్టాండర్డు మందులు సప్లయి అవుతున్నాయి. ఇట్లా ఎందుకు జరుగుతున్నదంటే స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్లో యీ మందులు తయారీకి సాఫిస్టికేటెడ్ మెషనరీ ఉండదు. అందువల్ల 10 మిల్లీ గ్రాములు ఉండవలసిన క్వాంటిటీ 8 మిల్లీ గ్రాములు ఉండడం జరుగుతూ ఉంది. ఈ విధంగా మందులు సప్లయి అయినపుడు కొందరిచేత వెరిఫై చేయించగా అందులో కొంత సబ్ స్టాండర్డు ఉన్నట్లు కనుగొనబడింది. అందువల్ల ఆ మందులు తయారుచేసే మ్యానుఫ్యాక్చరర్స్ మీద చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ ఎ. నరేంద్ర (హిమాయత్నగర్):—నేను మెడికల్ షాపుకు వెళ్ళినపుడు స్వయంగా చూసాను. ఒక మందు కావాలని అడిగితే షాపు ఓనరు యీ మందు కాదు ఆ మందు తీసుకురా అని దుకాణంలోని పనివానిని అడుగుతూ ఉంటాడు. ఈ మెడికల్ షాప్స్ద్వారా యీ సబ్ స్టాండర్డు మందులు సప్లయి చేస్తూ ఉంటే వాటిని పట్టుకోకుండా అధికార్లు కమీషన్స్ తీసుకొని వదిలేస్తున్నారు. అదే విధంగా సబ్ స్టాండర్డు మందులు గవర్నమెంటు హాస్పటల్స్కు సప్లయి అవుతున్నాయి. ఆ సప్లయిచేసిన మందులకు పేమెంట్సు మెడికల్ డిపార్టుమెంటుకు సంబంధించిన సెంట్రల్ స్టోర్సు నుంచి కోట్ల రూపాయలు తీసుకుంటున్నారు.

మనం 18 కోట్ల రూపాయలు మందులు రాష్ట్రంలోని హాస్పటల్స్‌కు కొంటున్నాము. కాబట్టి ఆ విధంగా జరిగిన ట్రాన్సాక్షన్స్ విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిందా? అంతే కాకుండా సెంట్రల్ స్టోర్సునుంచి సప్లయి చేసే మందులు ఇక్కడికి వచ్చిన 4,5 మాసాల తరువాత వస్తున్నవి అవి వాస్తవానికి ఇట్లా సబ్ స్టాండర్డు మందులు సప్లయి చేస్తున్నప్పుడు సెంట్రల్ స్టోర్సు సూపరింటెండెంటు. డి.ఎం.ఓ కాల్యూడ్ అయి కమిషన్స్ తీసుకుంటున్నారు. ఆ విధంగా సబ్ స్టాండర్డు మందులు హాస్పటల్స్‌కు సప్లయి అవుతున్న మాట వాస్తవమా? దాని మీద ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకుంటున్నారు?

డాక్టర్ ఎం. ఎస్. ఎస్. కోటేశ్వరరావు:— మెడికల్ డిపార్టుమెంటులో సెంట్రల్ స్టోర్ నుంచి సప్లయి పద్ధతి యింతవరకు ఉండేది. కాని యిప్పుడు అది లేదు. ఒక మాన్యుఫ్యాక్చరింగు కంపెనీ రేటు కాంట్రాక్టులో ఇన్‌క్లూడ్ అయిన తరువాత వారి నుంచి కావలసిన మందులు కొనుక్కునే అధికారం హాస్పటల్స్ సూపరింటెండెంట్స్‌కు యిచ్చాము. ఇప్పుడు అలా కల్తీ మందులు వచ్చినట్లు కనపడలేదు కాని సబ్ స్టాండర్డు డ్రగ్స్ స్మాల్ స్కేల్ యూనిట్స్ నుంచి వారికి సాఫిస్టికేటెడ్ పరికరాలు లేకపోవడంవల్ల తయారీ కుదరడంలేదు. హాస్పటల్స్‌కు మందులు సప్లయి అయిన తరువాత వాటిని చెక్ చేయడానికి డ్రగ్స్ కంట్రోలర్స్‌ను ఏర్పాటు చేయడం జరిగింది. ఆ విధంగా ఎక్కువ కాన్‌సెంట్రేషన్ చేసే మాన్యుఫాక్చరర్స్ మీద చెక్స్ పెట్టడం జరిగింది.

### Occupation of Forest Lands in Mahaboobabad Taluk

83—

*5421–Q.–Sarvasri M. Omkar (Narsampet) C. Vittal Reddy (Narsapur) and G. Mallesh (Asifabad) :—Will the Minister for Forests be pleased to state :

(a) whether it is a fact that some land lords have illegally occupied nearly 6 thousand acres of Forest land in Buruvaada, Penugonda etc., villages of Mahaboobabad taluk, Warangal District ;

(b) whether it is a fact that the Conservator of Forests has enquired into the matter ; and

(c) if so, the action taken thereon ?

అటవీ శాఖా మంత్రి (శ్రీ ఎ. మహిపాల్ రెడ్డి):—

(ఎ) (బి) (సి) సమాధానం సభా సమక్షంలో వుంచడమయింది.

The late Sri Chenna Krishna Reddy was the Ijaradar of Beruvada and Vemur villages. In settlement of Ijara, Patta was granted in favour of Ijaradar in the year 1292 F (Some time in 1882) on the death of Sri Chenna Krishna Reddy, his sons and daughters i.e., Sri J. Manmohan Reddy and others of Mahabubabad Taluk. As the Ijaradars were not in the possession of land, as such the

Forest Department proposed to include in Forest Block Dhanasari and notified the said area u/s. 4 of the Hyderabad Forest Act on 22-3-57. An area of 2,900 Acres was proposed to be included in the Reserve Forest from both the above villages. As these lands attracted the provisions of Section 3 of Andhra Pradesh Telengana Area Ijara and Kowli Lands Cancellation of Irregular Pattas and Abolition of Concessional Assessment Act 1961, the then Tahsildar, Mahabubabad had cancelled the patta over an area of 1025.10 Acres and an area of 909.10 Acres respectively. The Ijaradars went in writ to the High Court of Andhra Pradesh and the Tahsildar, Mahbubabad was asked to start fresh enquiry. The then Tahasildar enquired on 16-2-76 and passed orders that Forest Department failed to prove that the pattadars were not in possession and the cultivation on the spot before the commencement of the Act and the Ijaradars were in actual possession on the date of commencement of the Act etc.

Aggrieved by the above orders, the Forest Department filed an appeal before the Joint Collector, Warangal on 26–5–80 on 10–8–80 the Joint Collector, has been pleased to issue stay on the orders of the Tahsildar, Mahbubabad. The Ijaradars again filed W. P. in the High Court on 31–1–81 and the High Court directed the Joint Collector not to proceed with the appeal pending disposal of the writ petition. The matter is thus subjudice.

శ్రీ ఎం. ఓంకార్ :- అధ్యక్షా, మంత్రిగారు సభా సమక్షంలో యీ భూము లకు సంబంధించిన రిపోర్టు పెట్టామన్నారు. ఇపుడు యీ రిపోర్టులో ఈ భూమి 6,000 ఎకరాలు ఉంటే దానిని సుమారు 2,000 ఎకరాలుగా చిత్రించి 4,000 ఎకరాల వరకూ అసలు ప్రభుత్వం పరిశీలనా పరిధిలోనే లేకుండా చేస్తున్నారు. అదే ఇక్కడ పెద్ద చిక్కు. ఈ సమస్య మీద నేను శాసన సభలో అడుగుపెట్టినప్పటి నుంచి వస్తున్నది. 1972వ సంవత్సరంలో నా మీద హత్యా జరగడానికి కారణం కూడా యీ భూముల సమస్య మీదనే. అంతే కాకుండా తెలుగు దేశం కార్యకర్త గండు యాదయ్య మరణం కూడా యీ భూముల సమస్య మీదనే. ఈ భూమి మంత్రిగారు చెప్పిన లెక్కల ప్రకారం 1292 ఫస్లీలో యివ్వబడింది. ఈ భూమి శ్రీ చెన్న కృష్ణారెడ్డికి సంబంధించిన ఇజార్ దారీ భూమి సమస్య. ఇపుడు 1957 సంవత్సరపు ఫారెస్టు యాక్టు ప్రకారంగా యీ భూమిని ఫారెస్టు లాండులో యిన్క్లూడ్ చేసుకోవడానికి ప్రపోజల్స్ చేసినది. అయితే 1961 సంవత్సరంలో ఒక యాక్టు ఉంది. ఆదేమంటే ఏ.పి. తెలంగాణా ఏరియా ఇజారా మరియు కౌలీలాండ్స్ కాన్సిలేషన్ ఆఫ్ ఇర్రెగ్యులర్ పట్టాస్ మరియు అబోలిషన్ ఆఫ్ కన్సెషనల్ ఎసెస్మెంటు యాక్టు 1961 క్రింద పట్టాలు యిచ్చినవాటిని అవి ఫాల్స్ పట్టాలని యిజారాదార్స్ పట్టాలని కొట్టిపారేసిన తరువాత సంఘటన యిది. ఇందులో ఫారెసు ఆఫీసర్స్, రెవెన్యూ ఆఫీసర్సు కుమ్మక్కు అయి భూస్వాములకుమద్దతు పలికి లక్షల రూపాయలు

గడించుకొన్నారు. అందులో భాగంగా కోర్టులు, కేసులు యీ విధంగా యింకా కోర్టులో కేసులు నడుస్తూనే ఉన్నాయి. ఇప్పటికైనా యీ భూముల వ్యవహారం మీద ఒక హౌవుస్ కమిటీని వేయండి. ఇక్కడ 6,000 ఎకరాల భూమికి సంబంధించిన సమస్య కాబట్టి ఒక సీనియర్ ఆఫీసరునైనా పంపి విచారణ జరిపించండి. ఇక్కడ గవర్నమెంటు ల్యాండు అని, పట్టా ల్యాండు అని డిస్‌ప్యూట్స్ ఉన్నాయి. ఇవన్నీ విచారణ జరపడానికి గాను ఒక హౌవుస్ కమిటీని గాని, ఒక ఆనెస్టు ప్రభుత్వ ఐ.ఏ.ఎస్. ఆఫీసరునుగాని విచారణకు పంపి ఒక నెల రోజులలో యీ సమస్యను తేల్చాలి. అది పట్టా భూమి అనుకున్నా సీలింగు యాక్టు ప్రకారం డబ్బుకు అర్హుడు అవుతారు గాని భూమికి అర్హులు కారు కదా ?

శ్రీ ఎ. మహిపాల్ రెడ్డి :—గౌరవ సభ్యులు కోరినట్లు ఇంతకు ముందు 1981 సంవత్సరంలో యీ హౌవుస్‌లో యిది ప్రస్తావనకు వచ్చింది. ఆ తరువాత కమిషనర్ లాండు రికార్డ్సు విచారణకు వేస్తే ఆయన ట్రాన్స్‌ఫర్ అవడం మూలంగా ఆ పని కాలేదు. ఇపుడు వై డిజిగ్నేషన్ ఎ(డసు చేసి మేము ఎంక్వయిరీకి వేసాము. ఆ రిపోర్టు యింకా రావలసి ఉంది. కమిషనర్ ఫర్ ల్యాండ్ రెవెన్యూ చేత దర్యాప్తు చేస్తున్నాము కాబట్టి వారి రిపోర్టు వెంటనే తెప్పిస్తాను. సాధ్యమైనంత త్వరలో యీ సమస్యను పరిష్కారము చేస్తాము. సాధ్యమైనంత త్వరలో రిపోర్ట్సు తెప్పించడానికి ప్రయత్నం చేస్తాను. 9-00 a. m.

శ్రీ సి.హెచ్. విఠల్ రెడ్డి :—అధ్యక్షా, 1957 నాడు (22-3-57) ఫారెస్టు ల్యాండును ఎవరూ సేద్యం చేస్తారేరు. వాస్తవంగా నోటిఫికేషన్ చేసింది అధీనంలోకి తీసుకున్నారు. రెవిన్యూ తహసిల్దారుగారిని ట్రాన్స్‌ఫర్ చేశారు. అప్పటినుంచి ఇప్పటివరకూ విచారణ జరుగుతూనే ఉంది. దీని గురించి డిస్పోజల్ చేయడానికి, 6 వేల ఎకరాలకు సంబంధించింది కాబట్టి వెంటనే మంత్రి గారు హౌసు కమిటీని వేసి విచారణ చేయడానికి ఒప్పుకుంటారా ? ఇది చాలా సీరియస్ కేసు. ఇది మన గవర్నమెంటు లాండు......

శ్రీ ఎ. మహిపాల్ రెడ్డి :—అధ్యక్షా, ఈ విషయం అంతా కూడా కోర్టు పరిధిలో ఉంది. ప్రస్తుతం హైకోర్టులో ఉంది. వాస్తవాలు ఏమిటో తెలుసుకోవడానికి, దీని వెనకాల ఉన్న పూర్తి రెవిన్యూకు సంబంధించిన వాస్తవాలను తెలుసుకోవడానికి సిఎల్ఆర్‌ను కమిషనర్ ఆఫ్ ఎంక్వయిరీగా వేయడం జరిగింది. కాని, దీనిపై ఏమి చర్య తీసుకోవడానికి వీలు లేదు. ఎందుకంటే ఇది ప్రస్తుతం ఆంధ్ర ప్రదేశ్ హైకోర్టు అధీనంలో ఉన్నదని మనవి చేస్తున్నాను.

శ్రీ జి. మల్లేష్ :—అధ్యక్షా, ఆరు వేల ఎకరాల భూమికి సంబంధించిన విషయం. క్రింది స్థాయిలో ప్రభుత్వ అధికారులు భూస్వామితో మిలాకత్ అయినందున ఈ సమస్య పరిష్కారం కాకుండా ఉండడానికి వినిపిస్తున్న మాట వాస్తవమా ? ఇది ప్రభుత్వ దృష్టికి వచ్చిందా ? ప్రభుత్వం తక్షణమే ఆ సమస్య మీద తీసుకోబోయే చర్య ఏమిటో మంత్రిగారు తెలుపుతారా ?

శ్రీ ఎ. మహిపాల్ రెడ్డి :—అధ్యక్షా, అప్పట్లో ఏమి జరిగింది, ఏవరు మిలాకత్ అయిన వివరాలు నా దగ్గర లేవు. ప్రస్తుతం మాత్రం హైకోర్టులో ప్రభుత్వం వైపున ఛాలెంజ్ చేయడం జరిగింది, తరువాత దీనిమీద సమగ్రమైన విచారణ జరపడానికి సిఎల్ఆర్ కమిటీ వేయడం జరిగిందని మనవిచేస్తున్నాను. ఇప్పుడు, కొల్యూడ్ అయ్యే సమస్య గాని, వారితో సంబంధాలు పెట్టుకునే సమస్య ఉత్పన్నం కాదని మనవిచేస్తున్నాను.

శ్రీ వి. శ్రీరాములు (వర్ధన్నపేట) :—అధ్యక్షా, వరంగల్లు జిల్లాలో 6 వేల ఎకరాల భూమికి సంబంధించిన ఈ విషయంలో మీరు సి ఎల్ ఆర్ ను ఎంక్వయిరీకి వేశారని చెప్పారు. దానికన్నా మీరు హౌసు కమిటీ వేసి నిర్ణయం తీసుకోవచ్చు. సబ్ జుడిస్ అవుతుంది, హైకోర్టులో ఉన్నదని చెప్పినప్పటికీ హౌసు కమిటీగాని, ఒక సీనియర్ ఐ.ఎ.ఎస్. ఆఫీసరును, మంచివారిని వేసి మొత్తం విచారణ చేసి ఫారెస్టు ల్యాండును కాపాడే ఆలోచన చేస్తారా? మీ నిర్ణయం ఏది అయినా, కోర్టు తరువాతే మీరు నిర్ణయించండి?

శ్రీ ఎ.మహిపాల్ రెడ్డి :—అధ్యక్షా, సీనియర్ ఐ.ఎ.ఎస్. అధికారని మనవి చేశారు. సి ఎల్ ఆర్ గారు సీనియర్ ఐ. ఎ. ఎస్. అధికారిని గౌరవసభ్యులకు మనవి చేస్తున్నాను.

శ్రీ ఎం. ఓంకార్ :—నేను రెండు విషయాలు మంత్రిగారి దృష్టికి తెచ్చాను. మొదటి సంగతి-ఇది సి ఎల్ ఆర్ గారిని రెగ్యులర్ పనుల్లో ఈ పని చెప్పితే కాదు. 1984 లో వేశారు, ఇప్పుడు 1987లో ఉన్నాము. మూడు సంవత్సరాలు గడిచింది. ఇంకా 30 సంవత్సరాలు అయినా మీకు ఇది రాదు. వారు తరచూ మారుతూనే ఉన్నారు. ఈ ఒక్క సమస్యను విచారించడానికే మీరు ప్రత్యేకంగా ఒక హౌసు కమిటీని గాని, సీనియర్ ఆఫీసరును గాని ఇంకో పని చెప్పకుండా, వేరే పని చెప్పకుండా 2, 3 నెలలు ఇచ్చి చేస్తారా? రికార్డు అంతా ఉంది. అందుకు మీరు ప్రత్యేకించి ఈ పని కోసం విచారణ నిమిత్తం ఒక సీనియర్ రెవిన్యూ ఐ.ఎ.ఎస్. ఆఫీసరును చేస్తారా? లేక హౌసు కమిటీ వేస్తారా? రెండవది-2,980 ఎకరాలకు మాత్రమే ఈ వివాదం ఉన్నట్లు చెప్పారు. ఆరు వేల ఎకరాలు దీనికి సంబంధించిన రికార్డు అంతా నేను అఫిషియల్ గా కూడా రాసి ఇచ్చాను. అది అంతా ఉన్నది. దీని గురించి విచారణ చేస్తారా?

శ్రీ ఎ. మహిపాల్ రెడ్డి :—వారు అడిగిన ప్రశ్నను దృష్టిలో పెట్టుకుని ప్రత్యేక అధికారిని నియమించడానికి ప్రభుత్వం తీవ్రంగా పరిశీలిస్తోందని ఎందుకంటే, ఇది చాలా తీవ్రమైన విషయం. అని ప్రభుత్వం భావిస్తోంది. సి ఎల్ ఆర్ విచారణ చేయాలని కోరడం జరిగింది. సాధ్యమైనంత త్వరలో పూర్తి చేయాలని కోరడం జరిగింది. ఇది వారు ఏ కారణం వల్లనైనా ఇది సాధ్యం కాదు అంటే కొత్త సీనియర్ అధికారిని ప్రత్యేకంగా నియమించడానికి పరిశీలిస్తాము.

శ్రీ కె. బుజ్జి (భద్రాచలం) :—అధ్యక్షా, ఖమ్మం జిల్లాలో, భద్రాచలం డివిజన్‌లో చిత్తూరు......

మిస్టర్ స్పీకర్ :—దీనికి సంబంధం లేదు.

శ్రీ కె. బుజ్జి :—రిజర్వు ఫారెస్టులో గ్రామాలు కట్టేస్తున్నారు. అది మీ దృష్టికి తీసుకురావద్దంటే మానేస్తాను....

మిస్టర్ స్పీకరు :—తీసుకురావచ్చు. కానీ, వేరే మార్గాలున్నాయి.

శ్రీ కె. బుజ్జి :—అధ్యక్షా, వరి చేను నుంచి లేబరు వచ్చేసి చిత్తూరులో రిజర్వు కొట్టేసి గ్రామాలకు గ్రామాలు నిర్మిస్తున్నారు అక్కడ. భూస్వాములే డబ్బులు తీసుకుని మొత్తం రిజర్వు కొట్టేసి అక్కడ గ్రామాలు ఏర్పాటు చేసుకుని నివసిస్తున్నారు. మూడు సంవత్సరాల నుంచి, అది మీ దృష్టికి వచ్చిందా?

శ్రీ ఎ. మహిపాల్ రెడ్డి :—అధ్యక్షా, ఈ ప్రశ్నకు సంబంధం లేదు.

శ్రీ మహమ్మద్ రజబలి :— అధ్యక్షా, చెన్నారెడ్డి వారి కుటుంబం తెలంగాణాలోనే ఒక పెద్ద ఫ్యూడల్ కుటుంబమని తమకు తెలియని విషయం కాదు. ఒక లక్షా 50 వేల ఎకరాలకు అధిపతిగా ఈ ప్రాంతంలో ఒక ప్రఖ్యాతి చెందినవారు. మా ఖమ్మానికి అనుకుని ఉన్న వినోబా నగర్‌ను ఈయన ఆక్రమించిన భూములు కొన్ని వున్నాయి. కొన్ని వినోబా గారిని పిలిచి కొంత దానం చేశారు. వేలాది ఎకరాల భూములు ఉంటే అందులో ట్రైబల్స్, గిరిజనులు ఇళ్ళు కట్టుకుని ఉంటున్నారు. నిజంగా, ఇప్పటివరకు మీరు వేసినటు వంటి విచారణ కమిటీ ఎట్లా ఉందంటే, వీరిని బేదఖలు చేశారు. అక్కడ భూమిని వారి స్వాధీనంలో ఉంచారు. ఎంత అవమానకరంగా ఉందంటే-వినోబాను పిలిచి వారికి దానం చేశారు. 'అత్త సొమ్ము అల్లుడు దానం చేసినట్లుగా' ఇన్ని లక్షలాది ఎకరాల భూమిని తీసుకుని....

శ్రీ ఎ. మహిపాల్ రెడ్డి : — గౌరవసభ్యులు ఇంకో క్వశ్చన్ వేసి రెవిన్యూ మినిస్టరుద్వారా అన్సర్ రాబట్టుకుంటే బాగుంటుంది.

శ్రీ మహమ్మద్ రజబలి :—రెవిన్యూ వారు చేయడం లేదు. ఇదే కుటుంబం దానం చేసింది. వినోబా నగర్‌లో 2 వేల ఎకరాల భూమిని........

శ్రీ ఎ. మహిపాల్ రెడ్డి :—దిస్ క్వశ్చన్ పర్టేనింగు టు ఓన్లీ వేమూరు విలేజి......

( ఇంటరప్షన్ )

మిస్టర్ స్పీకర్ :—మంత్రిగారి దగ్గర ఇన్‌ఫర్మేషన్ లేదు. ఒత్తిడి చేస్తే లాభం లేదు కదా.

శ్రీ మహమ్మద్ రజబలి :—జంగ్లాత్ వారు పేదవారి ఇల్లు లేకుండా కూలగొట్టారు. 15 వందల, 2 వేల ఎకరాలలో ఉన్నారు. 6 వేల ఎకరాలలో నగరంలో ఈ రకంగా ఉన్నది, మీరు వేసిన కమిటీ గతంలో అప్రభుత్వం చేయకపోయినా ఇపుడు అయినా మీరు అయినా త్వరితగతిన ఈ విషయాన్ని పరిష్కరించడానికి పూనుకుంటారా అని మనవిచేస్తున్నాను.

శ్రీ ఎ. మహిపాల్ రెడ్డి :—తప్పకుండా పూనుకుంటాను.

## Motor Launch at Nagarjunasagar

84—

*5382-Q.—Sarvasri G. S. S. Sivaji (Sompet) and K. Yerrannaidu (Harischandrapuram) :—Will the Minister for Women, Child Welfare and Tourism be pleased to state :

(a) whether it is a fact that the Motor Launch at Nagarjunasagar is not in position to serve the demands of the piligrims ; and

(b) if so, whether there is any proposal to increase the number of launches ?

పర్యాటకశాఖ మంత్రిణి (శ్రీమతి పి మణెమ్మ) —ఎ. వాస్తవము కాదు. బి. ప్రస్తుతము అటువంటి ప్రతిపాదన లేదు.

శ్రీ జి. శ్యామ్ సుందర్ శివాజి :—అధ్యక్షా, మంత్రిగారు ప్రశ్నకు సమాధానం చెప్పుతూ వాస్తవం కాదు అన్నారు. కాని 1986 మార్చినెలలో నేను మరి ఇద్దరు శాసనసభ్యులం కలిసి స్వయంగా వెళ్ళడం జరిగింది. అప్పుడు ఆ లాంచీలో ప్రయాణం చేయడం జరిగింది. లాంచీలో నియమాలకు మించి ఎక్కువ మందిని ఎక్కించడమే కాకుండా మరి ఎక్స్‌ట్రా చేర్స్‌లో కూర్చోబెట్టి తీసుకెళ్ళడం జరిగింది. వాస్తవానికి భయపడుతూ వెళ్ళాము. ఈ పరిస్థితి గురించి మంత్రిగారు విచారించారా ? లేదా అని మనవిచేస్తున్నాను.

శ్రీమతి పి. మణెమ్మ :—అప్పుడు కొన్ని లాంచీలు రిపేరులో ఉండడం వల్ల ఆ పరిస్థితి ఏర్పడి ఉండవచ్చు గాని, ఇప్పుడు 4 లాంచీలు, ఒక జరియా బోటు తిరుగుతోంది. యాత్రికులకు ఎట్టి ఇబ్బందులు కలగడం లేదు.

శ్రీ కె. యెర్రన్నాయుడు :—అధ్యక్షా, నాగార్జునసాగర్ లో ప్రత్యేకంగా శ్రీశైలం నుంచి నాగార్జున సాగర్ వరకూ ఈ పర్యాటకుల సౌకర్యార్థం జరియా బోటు అప్పుడు ప్రభుత్వం పర్చేజ్ చేయడం జరిగింది. మేము వెళ్లేటప్పుడు ఆ జరియా బోటు ఎక్కడ ఉందో గాని అక్కడ నాగార్జునసాగర్ నుంచి శ్రీశైలం వరకు తిరగడం లేదు. అంత డబ్బుతో కొనిన బోటు అక్కడ పనిచేయక పోవడానికి కారణం ఏమిటి? మంత్రిగారు సెలవిస్తారా ?

10 a.m. శ్రీమతి పి. మణెమ్మ :— అధ్యక్షా, ఝరియా బోటును నాగార్జునసాగర్ నుంచి శ్రీశైలం వరకు నడుపుటకు వుద్దేశించబడినది. కానీ 1986 వ సంవత్సరం ఫిబ్రివరి నెల నుంచి కృష్ణానదిలో తగినంత నీటిమట్టం లేకపోవడం వలన ఝరియా బోటును శ్రీశైలం వరకు నడుపుటకు సాధ్యపడలేదు. ఈ బోటును ఖాళీగా వుంచకుండా నాగార్జునసాగర్ నుంచి నాగార్జున కొండ వరకు నడుపుచున్నాము.

డాక్టర్ ఆర్. రవీంద్రనాథ్ రెడ్డి (అలంపూర్) :— ఈ నెల 17 వ తేదీన అలంపూర్ తాలూకా ప్రయాణీకులు ఒక చిన్న అరిగలో నదిలో ప్రయాణము చేస్తూ శ్రీశైలం ప్రాజెక్ట్ మధ్యలోకి వచ్చిన తరువాత అరిగ మునిగిపోయి 17 మంది దుర్మరణం పాలయినారు. ఈ అరిగలో ప్రయాణం చేయడం వలన

ఇలాంటి దుస్సంఘటనలు జరుగుతున్నాయి. అలంపూర్, గద్వాల తాలూకా ప్రయాణీకులు శ్రీశైలం ప్రాజెక్ట్‌లో ఈ ఒడ్డు నుంచి ఆ ఒడ్డుకు ప్రయాణం చేసే వారి సౌకర్యార్థం మోటార్ లాంచీ ఏర్పాటు చేసే అవకాశము వుందా?

శ్రీమతి పి. మహమ్మ :— అధ్యక్షా, ఈ ప్రశ్నకు సంబంధం లేదు.

శ్రీ పి. వెంకటపతి :— శ్రీశైలం, నాగార్జునసాగర్ మధ్య నీటి లెవెల్ లేకపోయినట్లయితే ఆ పద్ధతి ఎందుకు ?

## Prohibition of Consultants to Participate in A.P.S.E.B. Contracts

85—

*5406-Q.-Sarvasri G. Prathapa Reddy (Allagadda) and M.V. Mysoora Reddy (Kamalapuram):-Will the Minister for Power be pleased to state:

(a) whether the institutions acting as consultants of the A.P.S.E.B. are prohibited to participate in the contracts of the Board;

(b) the institutions which are acting as consltants; and

(c) whether any of the institutions have participated at any time in the contracts?

విద్యుచ్ఛక్తి శాఖా మంత్రి (శ్రీ ఎం. నరసింహులు):—(ఎ) లేదండీ.

(బి) ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర విద్యుచ్ఛక్తి బోర్డుకు చెందిన వివిధ ప్రాజెక్టు పనులకూ విద్యుచ్ఛక్తి బోర్డుకు సలహాదారులుగా వ్యవహరిస్తున్న సంస్థలను ఈ క్రింద పేర్కొనడమయింది:-

(1) మెస్సర్స్ దెసీన్ (న్యూఢిల్లీ) ప్రయివేటు లిమిటెడు.

(2) ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ మద్రాసు (కేంద్ర ప్రభుత్వం)

(3) ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, బొంబాయి.

(4) ఆంధ్రప్రదేశ్ ఇంజనీరింగ్ రీసెర్చి లేబరేటరీ, హైదరాబాదు.

(5) కేంద్ర జల సంఘం, జల విద్యుచ్ఛక్తి సంస్థ.

(6) మెస్సర్స్ డెవలప్ మెంటు కన్సల్టెంట్సు, కలకత్తా.

(7) మెస్సర్స్ టాటా కన్సల్టింగ్ ఇంజనీర్స.

(8) మెస్సర్స్ రాజగోపాలన్ అండ్ కో., మద్రాసు.

(సి) లేదండీ.

శ్రీ జి. ప్రతాపరెడ్డి :— మంత్రిగారు సమాధానం చెబుతూ 'ఎ' ప్రశ్నకు లేదండీ అన్నారు. మరి నిషేధించినట్లుగా ఒకటి వున్నది. ఇండోర్ లిమిటెడ్ కంపెనీ ఈ కన్‌స్ట్రక్షన్‌లో వున్నదా ?

శ్రీ ఎం. వి. మైసూరారెడ్డి :— మంత్రిగారు విద్యుచ్ఛక్తి మండలి సలహాదారుగా వ్యవహరిస్తున్నారు. మరి సంస్థలను మండల్ కాంట్రాక్ట్‌లో పాల్గొనుటకు నిషేధించబడినాయా అంటే లేదన్నారు. కానీ దేసిన్ ఇండియా లిమిటెడ్ వారు విజయవాడ థర్మల్ స్టేషన్ రెండవ స్టేజ్‌కి కన్‌సల్టెంట్సుగా వున్నారు. వారి సిస్టర్ కన్‌సల్టెంట్సు ఇండోర్ ప్రవేట్ లిమిటెడ్. మరి బోర్డులో కన్‌సల్టెంట్సు వుంటే వారికి టెండర్స్ అవార్డ్ చేయకూడదనే నియమము ఉన్నది. ఒక వేళ వాళ్లు పాల్గొంటే కూడా వాళ్ళకు అవార్డ్ ఇవ్వ కూడదని వుంది. అందులో ఇండోర్ లిమిటెడ్ కంపెనీకి దేసిన్ లిమిటెడ్ కన్‌సల్టెంట్స్ కంపెనీ సిస్టర్ కంపెనీ. ఆ కంపెనీ వారికి విజయవాడ థర్మల్ స్టేషన్ ఆప్ హాడ్లింగ్ ప్లాంట్ కాంట్రాక్టును మంజూరు చేశారు. అందులో వీరు, కొంత డబ్బు పే చేయలేదు.

మిస్టర్ స్పీకర్ :— వాళ్లు కూడా డీఫాల్టర్స్ గదా ?

డాక్టర్ ఎం. వి. మైసూరారెడ్డి :— డీఫాల్టర్స్‌కు కాంట్రాక్ట్ అలాట్ చేసినారు. ఇది స్పెసిఫికేషన్ నంబర్ 15/84 లో అలాట్ చేసినారు. అలాగే గ్రామీణ విద్యుద్దీకరణకు కూడా ప్రపంచ బ్యాంక్ ఎయిడ్‌తో కొనుగోలు చేసిన పరికరాలు స్పెసిఫికేషన్ నంబర్లు 7/85, 8/85 లోయస్టు టెండర్సుకు ఇవ్వకుండా మరి ఎస్. ఎన్. ఎస్. పవర్ స్వియర్ కంపెనీ వారు సప్లయి చేయుటకు ఇచ్చిన మాట వాస్తవమా ? దీని వలన కోటి రూపాయలు బోర్డుకు నష్టం వచ్చిన మాట వాస్తవమా ? చైర్మన్ గారికి ఈ కంపెనీకి ఏమయినా సంబంధం వున్నదా ?

శ్రీ ఎం. నరసింహులు :— అధ్యక్షా, ఈ కన్‌సల్టెంట్స్‌కు సంబంధించినంత వరకు ఎవరికి కూడా ఎక్కడా కాంట్రాక్ట్ ఇవ్వబడలేదు. చెప్పిన ఈ ఎనిమిది కన్‌సల్టెంట్స్‌కు మాత్రం ఎక్కడా కూడ కాంట్రాక్ట్ ఇవ్వబడలేదని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. ఏదయినా, ఎక్కడయినా అలాంటివి వుంటే ప్రభుత్వ దృష్టికి తెచ్చినట్లయితే తప్పకుండా చూస్తాము.

శ్రీ ఎం. వి. మైసూరారెడ్డి :— ఈ సిస్టర్ కంపెనీకి దాదాపు కొన్ని కోట్ల రూపాయలు చేసే కాంట్రాక్ట్‌ను స్పెసిఫికేషన్ నంబర్ 15/84లో అవార్డు చేసినారు. దీని వలన కోటి రూపాయలు నష్టం విశాఖపట్టణంకు వస్తున్నది. మరి మంత్రిగారేమో లేదంటారు. నేను ఏమి చెప్పాలి. నా దగ్గర ఇన్‌ఫర్మేషన్ వుంది. ఈ ఇన్‌ఫర్మేషన్ ప్రకారం ఇండోర్ కంపెని దేసిన్ కంపెనీకి సిస్టర్ కన్‌సల్టెంట్స్, ఆ సిస్టర్ కన్‌సల్టెంట్ కూడా డీఫాల్టరు. దానికి కాంట్రాక్టు అవార్డు పాస్ చేసినారు కాబట్టి విజయవాడ థర్మల్ స్టేషన్ స్టేజ్ టు కు ఎలాంటిది ఇచ్చారు ?

మిస్టర్ స్పీకర్ :— వారు డిసైడ్ చేస్తున్నారు కాబట్టి పర్‌దర్‌గా ఏమయినా ఇన్‌ఫర్మేషన్ వుంటే దానిని పాస్ అన్ చేయాలి.

శ్రీ ఎం. వి. మైసూరారెడ్డి :— మినిష్టర్ గారు నా దగ్గర ఏలాంటి ఇన్‌ఫర్మేషన్ లేదంటే ఏలా ?

శ్రీ జి. ప్రతాపరెడ్డి :— మంత్రిగారు, వారు చెప్పిన ఈ కన్‌సల్టెంట్స్ కంపెనీలకు వేటికి యివ్వలేదని, అలాంటిది ఏదయినా వారి దృష్టికి వస్తే అది మాకు తెలిపితే దాని మీద విచారిస్తామని అంటున్నారు. అసలు మొదట్లో ఈ సలహాదారుగా వ్యవహరిస్తున్న సంస్థలు ఈ కాంట్రాక్టులో పాల్గొనడానికి నిషేదం అంటూ ఏమీ లేదని అంటున్నారు. నిషేదం అంటూ ఏమీ లేనప్పుడు వాళ్ళు పాల్గొనకూడదని లేదు గదా. వారిలో ఎవ్వరయినా పాల్గొనివుంటే ఆ విషయం తెలిపితే చర్య తీసుకొంటామంటున్నారు. కాంట్రడిక్టరీగా వున్నది. దయచేసి వివరిస్తారా ?

శ్రీ ఎం. నర్సింహులు :— ఇప్పుడు లేదని తెలియచేస్తున్నాను. 9-20 a. m.

శ్రీ బి. బాల్ రెడ్డి (కారవాన్):— విద్యుచ్ఛక్తి మండలి సలహాదారులుగా వ్యవహరిస్తున్న సంస్థలు మండలాభివృద్ధికి, విద్యుచ్ఛక్తికి, సంబంధం ఉన్న పాజెక్టుల పని చేయడానికి, వారికి టెండర్లు ఇచ్చే బాధ్యత ప్రభుత్వానికి ఉంది. రూల్స్ ప్రకారం టెండర్లు కాల్‌ఫర్ చేస్తే లోయస్టు టెండర్‌కి ఇవ్వవలసిన బాధ్యత ఉంది. అట్లా కాకుండా హయస్టు ఇచ్చిన వారికి ఇచ్చారు. మైసూరారెడ్డిగారు కోటి రూపాయలు నష్టం వచ్చింది అంటే మంత్రిగారు చెప్ప లేదు. ఎందుకు ? ఈ విజయవాడ థర్మల్ స్టేషన్ ద్వారా ఏమైనా పనులు చేయిస్తున్నారా ?

శ్రీ ఎం. నర్సింహులు :— లోయస్టు టెండర్‌కి ఇవ్వకపోయే ప్రశ్నే లేదు. ఎక్కడయినా అట్లాగే జరుగుతుంది. తప్పకుండా ఆ రకంగానే ఇవ్వడం జరుగుతుంది.

శ్రీ మహమ్మద్ రజాబ్ అలీ:— అధ్యక్షా, మంత్రిగారు ఈ ప్రశ్నకు సమాధానం చెప్పబోయేముందు నేనొక విషయం అగదలచుకొన్నాను. మీరు పర్టిక్యులేట్ చేసిన ప్రశ్న నేను ముఖ్యమంత్రిగారిని అడిగాను. రామచంద్రా రెడ్డిగారిని మీరు సమాధానం చెప్పమంటున్నారు. అసలు ముఖ్యమంత్రిగారు రానికారణం ఏమిటి ? వారు ఏమైనా "బ్రహ్మర్షి విశ్వామిత్ర" వేషంలో ఉన్నారా ? కారణాలు ఏమైనా చెప్పారా ?

మిస్టర్ స్పీకర్ :— ఈ సెషన్ ప్రారంభము కాకముందే, ఈ ఏర్పాట్లు జరిగాయి. నేను పర్మిషను ఇచ్చాను. అంతే. ఈరోజు అనికాదు. ముఖ్యమంత్రిగారు రిక్వెష్టు చేశారు...

శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి:— అధ్యక్షా, "ఏ" ప్రశ్నకి సమాధానం...

శ్రీ మహమ్మద్ రజాబ్ అలీ:— నేను రీజన్సు అడిగాను. వారి షుటింగులో ఉండి రాలేకపోయారా ? ఏ కారణంతో రాలేదో చెప్పమనండి.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి:— అధ్యక్షా, నేను చెబుతాను. ఈ సాంప్రదాయం ఇప్పటినుంచి కాదు ఇంతకుముందు ముఖ్యమంత్రుల నుంచే వస్తున్నది. అన్ని పోర్టుఫోలియోలకు సంబంధించిన ప్రశ్నలకు జవాబులు ఒక్క ముఖ్యమంత్రిగారే చెప్పకుండా, డెలిగేషన్ ఇచ్చే సంప్రదాయం ఉంది. ఎసెంబ్లీలో ఆన్సర్ చేయడానికి, నాకు అర్బన్ సీలింగ్, వారికి ఇండస్ట్రీస్, వసంత నాగేశ్వర రావుగారికి లా అండ్ ఆర్డర్, ఈ రకంగా ఇవ్వడం జరిగింది. ఈ విధంగా డెలిగేషను ఇవ్వడం జరిగింది. అంజయ్యగారి టైములోనూ, గత ముఖ్యమంత్రుల టైముల కూడా ఇచ్చారు. ప్రతిరోజూ, ప్రతిక్షణమూ వారు ఇక్కడ ఉండి తీరాలి అంటే సాధ్యం కాదు. ఆ నిబంధన లేదు. మేము ఉన్నాము జవాబు చెప్పడానికి. వీలయినంతవరకూ వారు హాజరు కావడానికే ప్రయత్నం చేస్తున్నారు. అంతేకాని "విశ్వామిత్ర" వేషములో ఉన్నారా అంటే లేరు అని మనవిచేస్తున్నాను. ప్రతిదీ దానికి ఆపాదించడానికి ప్రయత్నం చేయవద్దు.

శ్రీ మహమ్మద్ రజాబ్ అలీ:— కారణం అడగడం మాది తప్పా ? తమ ద్వారా శ్రీనివాసుల్ రెడ్డిగారిని అడుగుతున్నాను.

మిస్టర్ స్పీకర్ :— తప్పు లేదు.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి :— అధ్యక్షా, ఇప్పటికే డెలిగేషన్ ఇచ్చారు. అప్పుడే ఇచ్చారు. ఎప్పుడో నాలుగు సంవత్సరాల నుంచే జరుగుతోంది. గత ముఖ్యమంత్రులు కూడా డెలిగేషన్ ఇచ్చారు. ఎసెంబ్లీలో ఆన్సర్స్ ఇచ్చే వరకే పరిమితం ఇది

శ్రీ సి హెచ్. విద్యాసాగరరావు :— అధ్యక్షా, ప్రజా పరిషత్ బిల్లు సందర్భంలో ముఖ్యమంత్రిగారు తప్పకుండా వస్తారని మీరు ఎస్యూరెన్సు ఇచ్చారు. ఎస్యూరెన్సు ఇచ్చిన తర్వాత అయినా, అమలు జరగలేదు.

మిస్టర్ స్పీకర్ :— రజాబ్ అలీగారు పర్టినెంట్ క్వశ్చన్ వేశారు. డెలిగేషన్ ఆఫ్ పవర్స్ ఇచ్చినప్పుడు కారణాలు చెబుతారన్నారు. నేను చెప్పడం జరిగింది. శ్రీనివాసులురెడ్డిగారు చెప్పకముందే, సెషన్ ప్రారంభము కాంముందే ముఖ్యమంత్రిగారి నుండి నాకు రిక్విజిషన్ వచ్చింది. ఫలానా పోర్టుఫోలియోలు పర్టిక్యులర్ మినిస్టర్ కి ఇస్తున్నాను అని ఉంది. దానికి నేను పర్మిట్ చేయడము జరిగింది.

శ్రీ సి హెచ్. విద్యాసాగరరావు:— ముఖ్యమంత్రిగారు సభకు వస్తారని నిన్న మీరు హామీ ఇచ్చారు.

మిస్టర్ స్పీకర్ :— ఏ స్టేజీలో వస్తారని ?

శ్రీ సి హెచ్. విద్యాసాగరరావు — ఏ స్టేజిలో అయినా, ప్రజా పరిషత్ బిల్లులో ముఖ్యమంత్రిగారు ఉంటారు అని అన్నారు.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి:— సంబంధిత మంత్రిగారు ఉండితీరాలి కాని ప్రతిదానికీ...

మిస్టర్ స్పీకర్ :— అవసరం లేనపుడు ఎందుకు ?

శ్రీ సిహెచ్. విద్యాసాగర రావు:— అవసరం ఉన్నప్పుడే.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి:— అధ్యక్షా, సంబంధిత మంత్రిగారు ఉంటారు. ఇన్‌చార్జి ఉంటే చాలు. ముఖ్యమంత్రిగారే ఉండి తీరాలి అంటే అది ఇంపాసిబుల్. సంబంధిత మంత్రిగారు బిల్లు మూవ్ చేసే టైంలో, చర్చ టైంలో, పాసింగ్ టైంలో ఉంటారు అని మనవిచేస్తున్నాను.

(ఇంటరప్షన్)

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి:— అధ్యక్షా, శ్రీనివాసుల్ రెడ్డి గతములో కూడా జరిగిందని చెబుతున్నారు. వాస్తవానికి అయితే, క్వశ్చన్ అవర్ వరకూ చాలా వరకూ అందరూ ముఖ్యమంత్రులు సభని అగౌరపరచలేదు. చెన్నారెడ్డి గారి టైంలో క్వశ్చన్ అవరులో ఎప్పుడూ వేరేవారికి ఇవ్వలేదు. ఎప్పుడయినా ఢిల్లీకి వెళ్ళవలసివచ్చినా, ఎక్కడయినా జిల్లాలకు ప్రజాపనుల మీద అవసరంగా వెళ్లవలసివచ్చినా, బయటికి పోడితే తప్ప వేరే ఎవరికి ఇవ్వలేదు. క్వశ్చన్ అవర్‌లో ఏ ముఖ్యమంత్రి కూడా హౌస్‌ని అగౌరపరచ లేదు. ఆ పద్ధతి లేదు. అంజయ్యగారి టైములో, శ్రీనివాసులు రెడ్డిగారు మంత్రిగా ఉన్నారు. లీడర్ ఆఫ్ ది అపోజిషన్‌గా అయ్యపురెడ్డి గారిని పెట్టి, ప్రతీ సభకు చెప్పే విధంగా చేశారు. కానీ భవనం వెంకటరాంగారు ఖచ్చితంగా సభలో ఉండేవారు. విజయభాస్కరరెడ్డిగారి టైములో సభ జరగనే లేదు. ఇప్పటికైనా మించిపోయినది లేదు. క్వశ్చన్ అవర్‌లో అయినా, సభని వచ్చి, సభకి గౌరవించాలి.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి :—అధ్యక్షా, విజయభాస్కరరెడ్డిగారు అసలు అసెంబ్లీకి రాకుండానే వెళ్ళిపోయారు. అంజయ్యగారి టైములో - క్షమించాలి ఆయన కీర్తి శేషులయినారు. ఆయన నాకు గురువుగా ఉండే వారు. రారెప్పుడూ ఉదయం 10 గంటల తరువాతే వచ్చేవారు. ఆయన క్వశ్చన్స్‌కి మేమే ఆన్సర్స్ చెప్పేవారము. ఒక్క ప్రశ్నకి కూడా వారు ఆన్సర్ చేసి ఎరగరు. అది అప్పటి నుంచి వస్తున్న సాంప్రదాయం. ముఖ్యమంత్రిగారు ఎన్నో ఇంపార్టెంట్ క్వశ్చన్స్‌కి ఆన్సర్ చేస్తూనే ఉన్నారు.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి (గద్వాల) :—అధ్యక్షా, అంజయ్యగారు లీడర్ ఆఫ్ ది హౌస్‌గా అయ్యపురెడ్డిగారిని పెట్టారు. శ్రీనివాసుల్ రెడ్డిగారిని లీడర్ ఆఫ్ ది హౌస్‌గా నామినేట్ చేశారా ?

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి :— వారి టైములో లీడర్ ఆఫ్ ది హౌస్‌గా పెట్టారు అంటే, ముఖ్యమంత్రిగా వ్యవహరించలేక పెట్టి ఉండచ్చు. కానీ ముఖ్యమంత్రిగారు ముఖ్యమంత్రిగా వ్యవహరించగలరు కనుక ఇంకొకరిని పెట్టలేదు. అయినా, సాంప్రదాయం ఏమిటంటే, రాంక్స్ ఫిక్స్ చేశారు. నెక్ట్స్ సి. ఎం.గా నాకు అవకాశం ఇచ్చారు. కనుక వారు లేనప్పుడు నేను ఆన్సర్ చేస్తే అవకాశం ఉంది. నేను లేనప్పుడు ఫైనాన్స్ మినిస్టర్ మహేంద్రనాథ్ గారు ఆన్సర్ చేయవచ్చును. మాది జాయింట్ రెస్పాన్సిబిలిటీ. ఎవరైతే

బిల్లుకి ఇన్‌ఛార్జిగా ఉన్నారో, ఆయన ఇక్కడే ఉండి జవాబులు చెబుతున్నారు. మా ప్రభుత్వం విఫలం అయ్యే ప్రశ్నే లేదు. మేము బ్రహ్మాండంగా సమాధానం చెబుతాము.

శ్రీ సి.హెచ్. విద్యాసాగరరావు (మెట్‌పల్లి) :—అధ్యక్షా, శ్రీనివాసులు రెడ్డిగారు ముఖ్యమంత్రికి మానవాతీత శక్తులు ఉన్నాయి అన్నారు. ఆ శక్తులతో అయినా అసెంబ్లీ ప్రొసీడింగ్స్ చూసే అవకాశం కలిగిస్తారా ?

Mr Speaker :-We are doing lot of injustice to the persons who put the questions. Everybody should come to my rescue. Unless you do it, we cannot complete the remaining agenda. Whenever the presence of the Chief Minister is required, I will see that he comes here, but every time you cannot expect the Chief Minister to be present in the House.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి : — అధ్యక్షా, కనీసం క్వశ్చన్ అవర్‌లో అయినా మేము ఎక్స్‌పెక్ట్ చేయవచ్చు కదా ?

మిస్టర్ స్పీకర్ :—ఎక్కడుంది ఆ రూల్ ?

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి :—ఇది సాంప్రదాయం. We expect the Speaker to raise to the level of Movlankar,

డా. వై. ఎస్. రాజశేఖరరెడ్డి (పులివెందల) :— శ్రీనివాసుల్ రెడ్డిగారిని డెప్యూటీ ఛీఫ్ మినిస్టర్‌గానో, కోప్రైలెట్‌గానో చేస్తే మాకు ఇబ్బంది లేదు. బాధ లేదు. కానీ హౌస్‌లో సి.ఎం. గారి తరపున వారిని చెప్పమంటే, లీడర్ ఆఫ్ ది హౌస్‌గా వారిని చేయబోతున్నారా ? ఇంతకు ముందు ఆ కన్వెన్షన్ ఉంది. అది లేకపోతే ముఖ్యమంత్రిగారి హౌస్‌కి ఖచ్చితంగా వచ్చి కూర్చోవాలి. దానిపై మీరు రూలింగ్ ఇవ్వండి.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి :—అధ్యక్షా, లీడర్ ఆఫ్ ది హౌస్‌గా ఎన్.టి. రామారావుగారే ఉంటారు. నాకు ఇవ్వవలసిన అవసరం లేదు. లీడర్ ఆఫ్ ది హౌస్‌గా ఉన్నప్పుడు ముఖ్యమంత్రిగారు ప్రతి క్షణమూ అక్కడ ఉండి తీరాలి అన్నది లేదు నేను ఒకటి మనవి చేస్తున్నాను. ప్రతిపక్షాల వారు, కాంగ్రెస్ పార్టీకి చెందిన సభ్యులు ఎంత వరకూ రోజూ సభకు ఎటెండ్ అవుతున్నారని అడుగుతున్నాను. నేను 15 సంవత్సరాల నుంచీ ప్రతిరోజూ ఎటెండ్ అవుతున్నాను. ఎవరైనా ఆ రకంగా ఎటెండ్ అయినారా అని అడుగుతున్నాను. వారు ఇంట్లో ఉండవచ్చును. ముఖ్యమంత్రిగారు మాత్రం ఇక్కడ ఉండి తీరాలి అంటే ఎట్లా సాధ్యం అని మనవి చేస్తున్నాను.

Mr. Speaker :-I will give a comprehensive ruling on your point or order.

శ్రీ సి. నర్సిరెడ్డి ( మక్తల్ ) :—అధ్యక్షా, శ్రీనివాసుల్ రెడ్డి గారు చెప్పారు ఎక్కడా నిబంధన లేదని, హౌస్‌లో ముఖ్యమంత్రిగారు ఎప్పుడూ

ఉండాలని అన్నారు. కాని ఒక విషయం వారు గమనించాల్సిన అవసరం వుంది. హౌస్‌లో ఉండరాదనే నిబంధన కూడా ఎక్కడా లేదు. ముఖ్యమంత్రిగారు హౌస్‌కి ఎక్కౌంటబుల్ అనే విషయం వారు గుర్తించాలి అని మనవిచేస్తున్నాను.

Mr. Speaker :—I am going to give a ruling on that. You don't expect me to be a computer.

District Level pollution Boards

86—

*1479-Q.-Sri Md. Rajab Ali:- Will the Chief Minister be pleased to state:

a. whether the Government have set up districts Level pollution Boards in the State;

b. if so, the powers and functioning of the said districts pollution Boards;

c. whether the function of the pollution Boards includes dust and sound pollution also; and

d. whether a copy of the disteict-wise pollution boards with the names of members be placed on the table of the House?

ముఖ్యమంత్రి తరుఫున, చిన్నతరహా పరిశ్రమల శాఖ మంత్రి (శ్రీ ఎస్. రామచంద్రా రెడ్డి):- (ఎ) లేవండి.

(బి) ఈ ప్రశ్నకు తావులేదు.

(సి) 1981, వాయు (కాలుష్య నివారణ, నియంత్రణ) చట్టం ప్రకారం ఆ పరిశ్రమల నుండి వెలువడే, ధూళి కాలుష్యం కూడా సదరు చట్టం పరిధి క్రిందికి వస్తుంది. 1986. పరిసరాల (ప్రరిరక్షణ) చట్టంలో ధ్వనితో పాటు వివిధ కాలుష్యాల పరిమాణాలను గరిష్టంగా అనుమతించదగిన పరిమితులను నిర్ణయించేందుకు ఒక నిబంధన వుంది.

(డి) పై (ఎ) అంశంలో తెలిపిన సమాధానం దృష్ట్యా ఈ ప్రశ్నకు తావులేదు.

శ్రీ మహమ్మద్ రజాబ్ అలీ :—అధ్యక్షా, ఈ కాలుష్య నివారణకోసం విదేశాలలో జరిగిన నష్టాన్ని దృష్టిలో పెట్టుకొని చాలా ఎక్కువ అనర్థాలు ఉన్నాయి అని మన రాష్ట్రంలో దీనిని నివారించడానికి ముఖ్యమంత్రిగారు ఒకసారి శపథం చేశారు. వాగ్దానం చేశారు. ఎందుకు చేయలేదని అడుగుతున్నాను. మంత్రిగారు చేయలేదని అంటున్నారు. అంటే అటువంటి ప్రమాదం భవిష్యత్తులో లేదనా ? రోజు రోజుకీ రాష్ట్రంలో పరిశ్రమలు పెరిగిపోయి, వాతావరణం

కలుషితం అవుతున్నది. ముఖ్యంగా ఖమ్మం జిల్లాలో చాలా పరిశ్రమలు వచ్చాయి. పాల్వంచ మొదలైన పట్టణాలలో బయటపడుకొనే వీలులేదు. కిన్నెరసాని ప్రాజెక్టు క్రింద భూములు ఈ కాలుష్యం వలన పాడైనాయి. పంటలు పండడం లేదు. కాలుష్యం వలన జరిగే నష్టాన్ని చెప్పడానికి వీలులేదు. దానికి మందులు లేవు. దీనిని నివారించడానికి ఇంపార్టెన్స్ ఇచ్చిన ప్రభుత్వం, చర్యలు తీసుకోవడంలో ఎందుకు విలంబన జరుగుతోందో మనవిచేయాలి.

శ్రీ ఎస్. రామచంద్రా రెడ్డి :—అధ్యక్షా, జిల్లా స్థాయిలో కాలుష్యం నివారించడానికి బోర్డ్సు ఏరాటు చేశారా అన్నది ప్రశ్న. దీనికి సంబంధించి కమిటీలు లేవు.

శ్రీ ఎ. లక్ష్మినారాయణ (మిరియాలగూడ) :—ఈ సంవత్సరం నల్గొండ జిల్లాలో చాలా ఎక్కువగా కాలుష్యం ఉంది. దీని విషయం గత ఎసెంబ్లిలో కూడా ప్రభుత్వం నుంచి వాగ్దానాలు కూడా ఉన్నాయి. ఈ ధూళి అట్టల ఫ్యాక్టరీ నీటి వరదవల్ల వచ్చి, పొలాలు పండడం లేదు. దీని నివారణకోసం కఠినమైన చర్యలు తీసుకొంటామని కూడా ప్రభుత్వం వాగ్దానం చేశారు. చర్యలు ఏమైనా తీసుకొన్నారా అంటే మంత్రిగారు చెప్పడము లేదు. ఇప్పటికైనా కాలుష్య నివారణకోసం, జిల్లాలవారిగా తీసుకొన్న చర్యల వివరాలు చెపుతారా?

శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి :—అధ్యక్షా, సెపరేట్ క్వశ్చన్ వేస్తే సమాధానం చెబుతాను.

శ్రీ బి. హనుమంతు (పాలేర్) :—ఖమ్మం జిల్లాలో కాగితం మిల్లు నుండి వచ్చే నీరు గ్రామాలలో ఏటిలో కలుస్తుంది. దానివల్ల పశువులకి జబ్బులు వస్తున్నాయి. ఆ వాసన ఫలితంగా ఎన్నో జబ్బులు వస్తున్నాయి. గత ఎసెంబ్లిలో కూడా ఈ ప్రశ్న వేశాను. ఆ నీటిని రాకుండా చేసే అవకాశం ఉందా? ఆ వాసన రాకుండా చేస్తే వీలుందా?

శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి :—ఇండివిడ్యువల్ కేసులకి సంబంధించి, వేరే ప్రశ్న వేయాలి.

శ్రీ పి. వెంకటపతిరాజు :—అధ్యక్షా, రాష్ట్రం మొత్తానికి ఒక్క సమాధానం సరిగ్గా చెబితే బాగుంటుంది.

శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి :—జిల్లాలలో దీనికి గాను కమిటీలు వేసి ఉన్నారా అనే దానికే ప్రశ్న పరిమితం.

శ్రీ ఎం.బి. చౌహాన్ (దేవరకొండ) :—రాష్ట్రంలో జిల్లా స్థాయిలో నివారణకి బోర్డులని ఏర్పాటు చేసిందా అంటే లేదు అని రెండవ ప్రశ్న ఉత్పన్నం కాదని అన్నారు. అటువంటి టెక్నికల్ జవాబులు చెప్పి, తప్పించుకోవడం కాదు. ఈ ప్రశ్నకు సంబంధించినదే. డైవర్టు చేసి మాట్లాడడం లేదు. దీని వల్ల హుజూర్ నగర్ తాలూకా, మిర్యాలగుడా తాలూకాలలో అనేక సిమెంటు ఫ్యాక్టరీలు, జాన్‌పాడులో దక్కన్ సిమెంట్ ఫ్యాక్టరీ వల్ల ఆ ప్రాంతాలకి చెందినరైతాంగం దివాలా తీసే ప్రమాదం ఉంది.

సిమెంటు ధూళి వల్ల పంటలు పాడైపోతున్నాయి. జనానికి రోగాలు వస్తున్నాయి. ఇటువంటి ఇబ్బందులుండగా లేదనే, ఉత్పన్నం కాదని, వేరే ప్రశ్న వేయండి అనేటటువంటి అర్థరహితమైన...

మిస్టర్ స్పీకర్ :—చౌహాన్ గారూ, మీరు పద్ధతి మార్చుకోండి. డైరెక్టుగా సప్లిమెంటరీ వేసి జవాబు తీసుకోండి. రాకపోతే నేను టైము ఇస్తాను.

శ్రీ ఎం.బి. చౌహాన్ :—ఈ రకంగా రైతాంగం కాలుష్యం వలన బాధపడడం, పంటలు నాశనం కావడం జరుగుతోంది. మిర్యాలగూడా తాలూకా, హుజూర్‌నగర్ తాలూకాలలో ఏమి చర్యలు తీసుకొన్నారు ? ఎప్పుడు చేస్తారు?

శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి :—సెపరేట్ క్వశ్చన్.

డా. జి. కుతూహలమ్మ (వేపంజెరి) :—అధ్యక్షా, చిత్తూరు జిల్లాలో చక్కెర ఫ్యాక్టరీ ఉంది. దీని వల్ల పాల ఫ్యాక్టరీ వలన వచ్చే కాలుష్యం వలన చుట్టు ప్రక్కల పంటలు పాడవుతున్నాయి. మంచినీటికి ఏర్పాటు చేసిన బోర్స్ లోకి ఈ కాలుష్యం వెళ్లి, ఆ నీరు త్రాగడంతో ప్రజలు జబ్బులకు లోనవుతున్నారు. ఈ విషయం ప్రభుత్వం యొక్క దృష్టికి వచ్చిందా? నివారణకి చర్యలు తీసుకొన్నారా ?

శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి :—సెపరేట్ ప్రశ్న.

శ్రీ ఎం. రామకృష్ణారావు (ఖమ్మం) :— ఖమ్మం జిల్లాలో నవభారత్ మీద, కాలుష్యం ఉందని కాలుష్యం బోర్డు అపారు. కాని దగ్గర గల కె.టి.పి.ఎస్ కాలుష్యం చేస్తున్నది అని రిపోర్టు ఉంది. అయినా వాటి మీద చర్యలు తీసుకోవడం లేదు. పాక్షికంగా ఈ బోర్డు వ్యవహరిస్తున్నది. ఏమి చర్యలు తీసుకొంటారు ?

శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి :—అధ్యక్షా, రాష్ట్రంలో కొన్ని వేల పరిశ్రమలున్నాయి. ప్రతి పరిశ్రమకి సంబంధించి చెప్పడం దుర్లభం. సెపరేట్‌గా ప్రశ్న వేస్తే చెప్పడానికి ఆక్షేపణ లేదు. జనరల్‌గా చెప్పాలి అంటే రాష్ట్ర కాలుష్య నివారణ బోర్డు శాయశక్తులా నివారణకి కృషి చేస్తునే ఉంది. మిగతా రాష్ట్రాలలో కంటే మన రాష్ట్రం రెండవ స్థానంలో ఉందని చెబుతున్నాను. స్పెసిఫిక్‌గా సభ్యులు ప్రశ్న వేస్తే సమాధానం చెప్పడానికి వీలుంటుంది.

## Dust Condition Tower In Kesoram Cement Factory

87—

*2638-Q—Sarvasri M. Mallesh, (Maidaram) S. Venugopalachary (Nirmal) and M. Damodar Reddy (Kamalapur):— Will the Chief Minister be pleased to state:

(a) whether the Kesoram Cement factory at Thakkallapalli is utilizing the dust condition tower;

(b) if not, the reasons therefor ; and

(c) the action taken by the Government thereon?

ముఖ్యమంత్రి తరపున చిన్నతరహా పరిశ్రమల శాఖ మంత్రి (శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి):—

(ఎ) అవునండీ.

(బి) (సి) ఈ ప్రశ్నలకు తావులేదు.

శ్రీ ఎ. లక్ష్మీనారాయణ:—అధ్యక్షా, దాదాపు ఒక్క నల్గొండ జిల్లాలోనే 20 ఫ్యాక్టరీలున్నాయి. గుంటూరు నుండి కృష్ణా జిల్లా బార్డర్ వరకూ మొత్తం ధూళి మయంఅయింది. పంటలు లేకుండా పోయాయి. గతంలోనే చర్యలు తీసుకొంటామని వాగ్దానం చేశారు. దానిని ఖాతరు చేయకుండా ఉత్పన్నం కాదు అంటే సమస్యకి న్యాయం చేసినట్లు కాదు. ఎటువంటి చర్యలు తీసుకొన్నారు? ప్రభుత్వం వాగ్దానం చేసిన తరువాత తీసుకొన్న చర్యలు ఏమిటి? ముందు తీసుకోబోయే చర్యలు ఏమిటి అన్న విషయంలో హామీ ఇవ్వాలి.

9.40 a.m. శ్రీ ఎస్. రామచంద్రా రెడ్డి:— అధ్యక్షా స్పెసిఫిక్ గా శేశీరాం సిమెంటు ఫ్యాక్టరీకి సంబంధించి దీనిలో 3 బట్టీలు కలవు. 1వ బట్టీ, రెండవ బట్టీకి అమర్చిన కాలుష్య నివారణ యంత్రాలు సరిగా పని చేయుచున్నవి. రెండవ బట్టీ మాత్రం సరిగ పనిచేయడం లేదు. కావలసిన సామర్థ్యం అందించడం లేదు. దీనిని ఇమీడియట్ గా రెక్టిఫై చేయడానికి నోటీసులు ఇచ్చారు. రెండవ బట్టీ కాలుష్యం నివారించడానికి అమలు జరిగేలా నోటీసు ఇచ్చారు. అది అప్పిలెట్ అధారిటీ వద్ద పెండింగు ఉంది. అది డిసైడ్ అయ్యాక 1వ బట్టీ 3వ బట్టీ లాగే రెండవ బట్టీ కూడా పూర్తిగా పని చేయడానికి కార్యక్రమం చేబడుతుంది.

## Central Grain Quota Under NREP and RLEGP

88

*5308-Q.-Sarvasri V. Sreeramulu, Ch. Vidyasagar Rao. P.Ramchandra Reddy (Sangareddy) and C. Vittal Reddy:—Will the Minister for Panchayat Raj be pleased to state:

(a) whether it is a fact that the State Government have not utilised the Central Free Grain Quota under NREP and RLEGP from December, 1985; and

(b) if so, the reesons therefor?

(పంచాయతీరాజ్ శాఖామాత్యులు) శ్రీ కె. రామచంద్ర రావు:—

(ఎ) 1985-86 లో కేంద్ర ప్రభుత్వం ఎన్.ఆర్.ఇ.పి. క్రింద 49,600 మెట్రిక్ టన్నుల గోధుమలు, ఆర్.ఎల్.ఇ.జి.పి. క్రింద అంతే పరిమాణం కేటాయించింది. ఆ విధంగా ఎన్.ఆర్.ఇ.పి. ఆర్.ఎల్.ఇ.జి.పి. క్రింద లభ్యంచేసిన ప్రస్తుత వనరులకు అదనంగా 1985 నవంబరులో మొత్తం 99,200 మెట్రిక్

టన్నులు ఉచితంగా ఇచ్చింది. ఈ మొత్తం పరిమాణంలో 1986 మార్చి చివరి నాటికి 82,498 మెట్రిక్ టన్నుల గోధుమలను తీసుకోవడం జరిగింది.

(బి) కొద్దిగా తక్కువ తీసుకోవడానికి గల కారణాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి:

(1) ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా గోదాములలో తగిన నిల్వలు లేకపోవడం.

(2) కొన్ని స్థలాలలో లోడ్ చేయడానికి తగినంత కూలీలు లేకపోవడం.

(3) సకాలంలో రవాణా చేయడానికి లారీలు లభించకపోవడం.

(4) రాత్రిపుట ఎఫ్.సి.ఐ. కు లారీలు వెళ్ళడానికి గల నిబంధనలు. జంటనగరాలలో నిలపడానికి గల నిర్బంధాలు.

శ్రీ వి. శ్రీరాములు: — దాదాపు 3, 4 వేల టన్నుల గోధుమలు తక్కువ తీసుకొన్నారు అనే దానికి కొన్ని కారణాలు చెప్పారు. అది సబబుగా లేదు. వాస్తవంగా ఈ స్కీము జనతా హయాములో పనికి ఆహారం పథకం క్రింద ఆరోజు సంవత్సరానికి 12 లక్షల మందికి పని కల్పించడం కొరకు ఈ పథకం తీసుకొన్నారు. అదే పద్ధతి ఎన్. ఆర్. ఇ. పి., ఆర్. ఎల్. ఇ. జి. పి క్రింద కంటిన్యూ అవుతోంది. వచ్చిన వాటిని వినియోగించుకోకుండా లాప్స్ చేసి ఏవో కొన్ని కారణాలు, కుంటిసాకులు చెబుతున్నారు. ఇక ముందయినా ఈ విధంగా గ్రామీణ ప్రాంతంలో ఉండే వారికి పనికి ఆహారం పథకం క్రింద ఇస్తున్న ధాన్యాలు వేస్టు చేయకుండా కనీసం ఫ్యూచర్ లో నయినా సరయిన నిర్ణయాలు తీసుకొంటారా?

శ్రీ కె. రామచంద్రరావు :—తప్పకుండా అన్ని విధాల చర్యలు తీసుకొని వచ్చిన మొత్తం తీసుకోవడానికి ఏర్పాటు చేస్తాము.

## Women Co-operative Urban Banks

89—

*5980-Q.-Sri K. Adenna (Santhanuthalapadu) :-Will the Minister for co-operation be pleased to state :

(a) whether there is any proposal to establish Women Co-operative Urban Bank for every district ; and

(b) if so, the details thereof ?

సహకార శాఖ మంత్రి (శ్రీ వై. రామకృష్ణుడు) :—

(ఎ) మరియు (బి) విషయము ప్రభుత్వ పరిశీలనలో ఉన్నది.

శ్రీ కె. ఆదెన్న :— ఈ సింగిల్ విండో విధానాన్ని అనుసరించి రానున్న కాలంలో మహిళలకు సహకార సంఘాలలో రిజర్వేషన్లు పాటిస్తారా?

శ్రీ వై. రామకృష్ణుడు :— మహిళల అర్బన్ బ్యాంక్సు పెట్టడానికి అని ప్రశ్న వేశారు. రిజర్వేషన్సు గురించి అడుగుతున్నారు అది సపరేట్ క్వశ్చన్.

Fixation of Prices for Tobacco, Cotton, Etc.

90—

*5543 Q.—Sarvasri J. Venkaiah (Allur), P. Ramaiah (Nidumolu) U. Ramachandra Raju (Vijayawada West), V. Narayana Rao (Sirpur) and P.V. Krishna Rao (Kovvur) :—Will the Minister for Agriculture and Animal Husbandry be pleased to state:

(a) the prices recommended and accepted by the Government of India for Tobacco, Cotton, Sugar cane and paddy for the year 1986-87;

(b) whether the State Government are paying any additional support price or bonus to the Ryots in addition to the prices fixed by Central Government ; and

(c) If so, the details thereof and the expenditure incurred by the State Government on account of the same during 1986–87 ?

వ్యవసాయ పశుసంవర్ధక శాఖ మంత్రి (శ్రీ ఆర్. రాజగోపాల రెడ్డి):—

(ఎ) 1986 87 సంవత్సరానికి రాష్ట్రప్రభుత్వం సిఫారసు చేసిన ధరలు కేంద్రప్రభుత్వం అంగీకరించిన ధరలు సరుకులవారీగా ఈ క్రింది విధంగా వున్నాయి:—

| సరకు | రాష్ట్రప్రభుత్వం సిఫారసుచేసినధర | కేంద్రప్రభుత్వం నిర్ణయించిన ధర |
|---|---|---|
| 1. ప్రత్తిరకం పేరు | క్వింటాలు ఒక్కింటికి | క్వింటాలు ఒక్కింటికి |
| i హెచ్ 4, జె.కె.హెచ్-వై-1 | రూ. 580/- | రూ. 540/- |
| ii డి.సి.హెచ్ 32, | రూ. 530/- | రూ. 605/- |
| iii యం. సి. యు. 5 | రూ. 650/- | రూ. 555/- |
| 2. చెరకు | మెట్రిక్ టన్ను ఒక్కింటికి రూ. 250 - | మెట్రిక్ టన్ను ఒక్కింటికి రూ. 170 - |
| 3. ధాన్యం రకం పేరు | | |
| (ఎ) అతి మేలు రకం | క్వింటాలు ఒక్కింటికి రూ. 222 - | క్వింటాలు ఒక్కింటికి రూ. 154 - |
| (బి) మేలురకం | క్వింటాలు ఒక్కింటికి రూ. 212 - | క్వింటాలు ఒక్కింటికి రూ. 150 - |
| (సి) మామూలురకం | క్వింటాలు ఒక్కింటికి రూ. 205 - | క్వింటాలు ఒక్కింటికి రూ. 146 - |

పొగాకు విషయంలో ధర లేవీ మనం అడగలేదు. మనం రికమెండు చేయలేదు.

వాళ్లకు చేసే దగలున్నాయి. పొగాకు కే.జీ.కి ఇంత అని గ్రేడు ప్రకారం ఉంది. దానిలో చాలా గ్రేడ్స్ ఉన్నాయి. ముఖ్యంగా దాని విషయంలో ఏసీ రికమెండు చేయలేదు. ధరలు నిర్ణయించి పొగాకు బోర్డు వారే కొనుగోలు చేస్తున్నారు. బ్లాక్ కాటన్ సాయిల్ ఒక రకం రేట్లు, మామూలు సాయిల్ వేరే రేట్లు ఉన్నాయి. 12 రూపాయల నుంచీ రెండు రూపాయలు, మామూలు సాయిల్ 10 రూపాయల నుంచి 4.50 వరకూ ఈ విధంగా రేట్లు ఉన్నాయి

శ్రీ ఐక్కా వెంకయ్య :— అధ్యక్షా, ఈ రైతాంగానికి గిట్టుబాటు రేట్లకు సంబంధించి మన రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించినవి కానీ, కేంద్ర ప్రభుత్వం అంగీకరించినవి కానీ రైతాంగానికి గిట్టుబాటు అయ్యే రేట్లు కాదు అన్న విషయం రాష్ట్ర ప్రభుత్వానికి తెలుసా ? అట్లా తెలిసినప్పుడు గిట్టుబాటు రేట్లు సాధించడానికి రాష్ట్ర ప్రభుత్వం తీసుకొన్న చర్యలు ఏమిటి ? ఈ ధరల నిర్ణయిక సంఘంలో మన రాష్ట్ర ప్రతినిధులు ఎవరయినా ఉంటే ఏమయినా కృషి చేస్తున్నారా ? దీనిలో రైతులను ప్రతిపాదించే దానికి ఏమి చేస్తున్నారు ? ఆ నిర్ణయించిన గిట్టుబాటు ధరలకు కూడా సరుకులు కొనే ఏర్పాట్లు రాష్ట్ర ప్రభుత్వం తీసుకొన్న చర్యలు ఏమిటి ? వాటిని సమగ్రంగా వివరించవలసినదిగా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఆర్. రాజగోపాల రెడ్డి :— మనం ఎప్పుడయితే రేట్లు రికమెండు చేసామో అంతకంటే తక్కువ ఉంటే గిట్టుబాటు కాదని అర్థమవుతోంది. మనకు గిట్టుబాటు కాదు అన్నా కేంద్ర ప్రభుత్వం వారు అంగీకరించడం లేదు. వారికి అనేక రాష్ట్రాల నుంచి వివరాలు వస్తుంటాయి. మరి ఎందుకు చేస్తున్నారో ? మనం రికమెండు చేసే రేట్లకు వాళ్లు అంగీకరించే రేట్లకు సంబంధం ఉండడం లేదు. ఆ విషయం అనేక సార్లు స్పష్టీకరించాము. ఏమి చేయాలనేది బోధపడడం లేదు. అందుకే చెరకుకు ప్రోత్సాహక ధర ఇస్తున్నాము. రు. 35/- లు అదనంగా ఇస్తున్నాం. అదే విధంగా పర్చేజ్ టాక్స్ నుంచి కూడా రు. 16 లు నుంచి రు 10 లు ఇస్తున్నాము. ఎవరయితే పంట పండించిన ఉత్పత్తిలో 75 శాతం ఫ్యాక్టరీకి అందిస్తున్నారో వారికి అదనంగా 15 శాతం ఇస్తున్నాం. ఈ విధంగా కేంద్ర ప్రభుత్వం వారు నిర్ణయించిన ధర కంటే 60 శాతం అదనంగా ఇస్తున్నాము. 8.5 శాతం రికవరీ ఉండే చోట ఇస్తున్నాము. ఈ విధంగా కేంద్ర ప్రభుత్వం వారు నిర్ణయించిన దాని కంటే ఎక్కువ ఇస్తున్నాం. మన రాష్ట్ర ప్రభుత్వం ప్రతినిధులు అగ్రికల్చర్ ప్రైస్ కమీషన్ లో ఉండాలని అన్నారు. మనం ప్యానల్ పంపించాము. ఈ విషయంలో ముఖ్యమంత్రి గారు ఉత్తరం వ్రాసారు మా వాళ్లు ప్రతినిధులుగా ఉండాలని., మీరు ఇచ్చిన రేట్లు గిట్టుబాటు జరగడం లేదని. ఎర్రమంజలి శివాజీ గారిని, ఎం నారాయణ రెడ్డి గారిని, మల్లికార్జున రావు గారిని ఈ విషయంలో బాగా అనుభవం కల వారినీ, బాగా చదువుకొన్న వారనీ, బాగా తెలిసిన వారనీ వారి పేర్లు రికమెండు చేసాము. ఇంతవరకూ ఆమోదం రాలేదు. వచ్చే సంవత్సరం ఎవరినయినా కమీషన్ లో ఉంచుతారని ఆశిస్తున్నాము. ఈ విధంగా సకల చర్యలు తీసుకొంటున్నాము.

శ్రీ జక్కా వెంకయ్య :— రాష్ట్ర ప్రభుత్వ నిధుల నుంచి వరికి కానీ, ప్రత్తికి గానీ సహాయం చేయడానికి చర్యలు తీసుకొంటారా ?

శ్రీ ఆర్. రాజగోపాల రెడ్డి :— సాధ్యం కాదు. అటువంటి ఆలోచన ప్రభుత్వానికి లేదు.

L.A.Q. Postponed from 7-1-1987

In-Well Bores

20—

*6203-Q.-Sarvasri J. C. Divakara Reddy (Tadipatri) and M.V. Mysoora Reddy :—Will the Minister for Minor Irrigation be pleased to state :

(a) whether it is a fact that A.P.I.D.C. has taken up the Scheme of drilling in-well bores to deepen the wells ;

(b) whether it is also a fact that the said work is given to private rig owners on rate contract basis ; and

(c) if so, the rate fixed for drilling bores of 6" and 4" diameter?

సహకార శాఖ మంత్రి (శ్రీ వై. రామకృష్ణుడు) :—

(ఎ) ఇంతకుముందే త్రవ్విన బావులలో బోరులను వేసే పథకాలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార గ్రామీణ నీటిపారుదల సంస్థ చేపట్టింది.

(బి) అవునండి.

(సి) 4½ అం. వ్యాసంగల డ్రిల్లింగు వేయటానికి నిర్ణయించిన రేటులో ఒక జిల్లాకు మరో జిల్లాకు తేడా ఉంటుంది. అయితే, అట్టి తేడా మీటరు ఒక్కంటికి రూ. 85-ల నుండి రూ 110-ల వరకు ఉంటుంది. 6 అంగుళాల వ్యాసం గల బోరుబావుల త్రవ్వకం పనిని కార్పొరేషను చేపట్టలేదు.

9-50 a. m. శ్రీ జె. సి. దివాకర్ రెడ్డి :—రెవిన్యూ ఇన్‌స్పెక్టర్స్ వేసే రేట్లు పంచాయతీ రాజ్ డిపార్ట్‌మెంట్ వేసే రేట్లకు సమానంగా వున్నాయా ? అలా లేకుంటే సవరిస్తారా ? అంతేగాకుండా రెవిన్యూ ఇన్‌స్పెక్టర్స్ వేసిన బోర్ల విషయంలో చాలా అవకతవకలున్న విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిందా ? క్రొత్త బోర్లు వేయకనే పూర్వం వేసిన బోర్లకు ఈవాళ డబ్బు ఇచ్చిన విషయం వాస్తవమా ?

శ్రీ వై. రామకృష్ణుడు :— రెవిన్యూ ఇన్‌స్పెక్టర్లు వేస్తున్న నాలుగున్నర అంగుళం వ్యాసం గల బోర్ల రేటు చెప్పడం జరిగింది. డిస్ట్రిక్టునుంచి డిస్ట్రిక్టుకు 85 రూపాయల నుంచి 110 రూపాయల వరకు తేడా వుంటుంది. అందుచేత పంచాయతీ రాజ్ డిపార్టుమెంటు రేట్లకు, రెవిన్యూ ఇన్‌స్పెక్టర్లు వేసే రేట్లకు

తేడా వుంటుంది. పంచాయతీ రాజ్ డిపార్టుమెంటు కానీ, ఎ.పి.ఎస్.ఐ.డి.లు కానీ సర్ ప్లస్ బోర్లు వేస్తారు. కో ఆపరేటివ్ ఆర్గనైజేషన్ వారు ఇన్ వెల్ బోర్లు వేస్తారు. అయినప్పటికీ కూడా బహుశ ఆ రేట్లు నాకు సబ్ జక్ట్ టు కరక్షన్, రూరల్ కో ఆపరేటివ్ సొసైటీ వారు వేసే రేట్లు తక్కువగా వున్నాయని గౌరవ సభ్యులకు మనవిచేస్తున్నాను. ఏవో కొన్ని అవకతవకలు జరిగాయని వారి దృష్టికి వచ్చినట్లయితే తప్పకుండా ఎంక్వయిరీ చేస్తాను.

డాక్టర్ ఎం. పి. మైసూరారెడ్డి :— ఆంధ్రప్రదేశ్ స్టేట్ రెవెన్యూ ఇన్ స్పెక్టర్లు బోర్లు వేస్తున్నారు. ఇంతకు మునుపే త్రవ్వకున్న బావులలో బోర్లు వేసే స్కీము ఈ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిందన్నారు. అందులో రైతుకు దాదాపు మూడు వేల రూపాయల వరకు సబ్సిడీ ఇస్తున్నారు. ఈ సబ్సిడీ అమౌంటు రైతుకు చెందడంలో ఈ నాలుగున్నర అంగుళం వ్యాసం గల బోర్ మీటరు 85 రూపాయల నుంచి 110 రూపాయల వరకు కాంట్రాక్టు ఉంది. ఒక్కొక్క జిల్లా వారిగా రేటు వుందని చెప్పారు. కానీ ప్రైవేటు మాత్రం రిగ్గు ఓనర్లు వేస్తున్న ఇన్ వెల్ బోర్లు అడుగుకు 30 రూపాయలు అంటే దాదాపు 90 రూపాయలు అన్నమాట. ఇప్పుడు మా జిల్లాలో దాదాపు 110 రూపాయల రేటు కాంట్రాక్టు ఉంది. ప్రైవేట్ ఓనర్స్ వేస్తున్న ఇన్ వెల్ రిగ్గులకు ప్రభుత్వం చేపట్టిన కాంట్రాక్టుకు దాదాపు 40 రూపాయలు తేడా వుంది. 40 రూపాయలంటే, 30 మీటర్లు వేస్తే 1500 రూపాయలు దగ్గర, దగ్గర రైతుకు ఇచ్చిన సబ్సిడీ పోతూవుంది కాబట్టి ఈ రేటు తగ్గించేదానికి యూనిఫార్మిటీ మెయిన్ టైన్ చేస్తూ బయట వున్న ఓనర్లతోపాటు ప్రభుత్వం కూడా రేటు కాంట్రాక్టు ఫిక్స్ చేస్తుందా ? అనంతపురం జిల్లా మంత్రివర్యులు అనంతపురం జిల్లానుంచి తక్కువ రేటుకు రిగ్గులు తీసుకొనివచ్చి ఎక్కువ రేటుకు వేయించి కమీషన్ తీసుకొన్న మాట వాస్తవమా ? ఇతర రాష్ట్రాల నుంచి తెప్పించిన రిగ్గులు ఏమయినా వున్నవా ?

శ్రీ వై. రామకృష్ణుడు :— ప్రవేట్ రిగ్గులకు సంబంధించినంతవరకు యూనిఫార్మిటీ రేటు చెప్పారు. ఇరిగేషన్ సొసైటీకి సంబంధించినంతవరకు 47 రిగ్గులు వుంటే ఆ 47 రిగ్గులు పని చేయని కారణంగా, డిమాండ్ ఎక్కువగా ఉందనే ఉద్దేశ్యంతో ప్రవేట్ రిగ్గులు దాదాపు 120 వరకు తీసుకోవడం జరిగింది. ఐతే జిల్లాకు, జిల్లాకు కొంత తేడా వున్నమాట నిజమే. ఎందుకంటే కొన్ని జిల్లాలలో ఎక్కువ రిగ్గులు వుండడం వలన, ఎక్కువ కాంపిటేషన్ వుండడం వలన వాళ్లు తక్కువ రేటుకు పెట్టుకోవడం జరిగింది. అందుచేత కొన్ని జిల్లాలలో 86 రూపాయలు మాత్రమే వచ్చింది. కొన్ని జిల్లాలలో ఎక్కువగా వచ్చింది. గౌరవనీయ సభ్యులు, ప్రవేట్ వాళ్లు వేస్తున్న ఇన్ వెల్ బోర్ల తేడా చెప్పారు. అది నేను ఎగ్జామిన్ చేస్తాను. రెండవది అనంతపురం జిల్లాకు చెందిన మంత్రిగారు తక్కువ రేటుకు రిగ్గులు తెచ్చి ఎక్కువ రేటుకు వేయిస్తున్నారనేది ఏ మాత్రం నిజం కాదు. అలాంటిది నా దృష్టికి రాలేదు. తరువాత యూనిఫార్మిటీ రేటు ప్రతి జిల్లాలో ఒక్కటే మెయిన్ టైన్ చేయడానికి బహుశ వీలుపడదని గౌరవ సభ్యులకు మనవిచేస్తున్నాను.

Minister for Law (Sri H. B. Narse Goud) :—There is an allegation against the Minister. I am here. I will answer that. Why do you deny me.

(Mr. Speaker maintained silence about permission)

డాక్టర్ ఎం. వి. మైసూరారెడ్డి:— నేను ఏ మంత్రిగారని చెప్పకముందే నర్సేగౌడ్ గారు సమాధానం చెప్పడానికి లేస్తున్నారు కాబట్టి అందులో ఏదో సత్యం వున్నట్లుంది గనుక సమాధానం చెప్పనియ్యండి.

శ్రీ హెచ్. బి. నర్సేగౌడ్:— అధ్యక్షా, కర్నాటక నుంచి రిగ్గులు తెప్పించిన మాట వాస్తవమే. దానిని అడ్మిట్ చేస్తున్నాను. డబ్బులు ఎక్కువగా అలాట్ చేయడం వల్ల తెప్పిస్తున్నాము. బోర్లు వేయడానికి అనంతపురంలో మిషన్ల ధర తక్కువగా వున్నందువలన పిలిపించాము. ఒక్కొక్క బోర్ వెల్ కు దగ్గర, దగ్గర 1000, 500 రూపాయలు ప్రభుత్వానికి ఆదా అవుతుంది.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి:— వారు ఏ కేపాసిటీతో చెబుతున్నారు? యాజ్ ఎ మినిష్టర్ గా చెబుతున్నారా?

Sri H. B, Narse Goud:— As a Minister I am telling because there is an allegation against the Minister. వాస్తవంగా ఒక రిగ్ బావికి వేస్తే 4,000 రూపాయలు అయ్యే దానిలో 1000, 500 ల రూపాయలు ప్రభుత్వానికి ఆదా చేయడానికే కర్నాటక నుంచి తెప్పించడం జరిగింది. రాష్ట్రంలో ఎక్కడా లేకున్నా అనంతపురం జిల్లాలో మాత్రం ఒక మీటర్ 88 రూపాయల ప్రకారం బోర్లు వేస్తున్నామంటే, దీనిని ఎవరయినా ప్రశంసించాలి కానీ ఈ విధంగా చార్జెస్ చేయడం మంచిది కాదని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

## SHORT NOTICE QUESTIONS AND ANSWERS

### Hole in the Bund of Nagarjunasagar Right Canal

90-A.—

S. N. Q. No. 7021-(W)-Sri P. Venkatapathi :—Will the Minister for Major and Medium Irrigation be pleased to state :

(a) whether a big hole has occured in the bund of the Nagarjunasagar Right Canal at 11th Kilo-Meter, in the year 1983-84;

(b) if so, whether any enquiry was conducted in the matter;

(c) whether the enquiry report be placed on the Table of the House; and

(d) the action taken against the per sons responsible for the same ?

పెద్దతరహా, మధ్యతరహా నీటి పారుదల శాఖామంత్రి (శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి):— (ఎ) 28-8-84వ తేదీన నాగార్జున సాగర్ కుడి వైపునగల ప్రధాన

కాల్వ కుడి గట్టుకు 10-7-540 యం. వద్ద పైపింగు చర్యమూలంగా గండిపడింది.

(బి) అవునండీ.

(సి) లేదండి.

(డి) ఏక సభ్యసంఘం విచారణ పూర్తయింది. విచారణ నివేదిక ఖరారు అవుతున్నది. విచారణ నివేదిక అందిన తరువాత ఇందుకు బాధ్యులైన వ్యక్తులపై చర్య తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ పి. వెంకటపతి :—నాగార్జునసాగర్ కుడి కాలువ ఒక పెద్ద కట్ట. దానికి పెద్ద సొరంగము పడింది. ఆ సొరంగము పడడానికి కనీసం కొన్ని రోజులు పడుతుంది. ఈ సొరంగము పడినందువలన ఆ కాలువ మాసము రోజులకుపైగా మూసివేయబడింది. కాలువ మూసివేయడానికి ముందు నాటు వేసిన పొలాలు ఆ సంవత్సరం ఎకరాకు 25 లేక 30 బస్తాలు పండగా, ఆ తరువాత నాటు వేసిన లక్షన్నర ఎకరాలు ఎకరాకు 3 బస్తాలకు మించి పండలేదు. ఆ విధంగా పాతిక కోట్ల రూపాయల నష్టానికి కారణమయిన, ఇంత ముఖ్యమయిన, విచారకరమైన చర్యా ? లేక బాధ్యతారహితమైన ప్రవర్తన వలన వచ్చిన చర్యా ? అంత ముఖ్యమైన కాలువ, పైగా ఎంబాంక్‌మెంట్ ఏరియా అది. పైన మట్టిపోసి తయారుచేసిన ప్రదేశము. అలాంటి చోట కాపలా ఎందుకు లేరు. దానిని విచారించడానికి మూడు సంవత్సరాలు ఎందుకు కావలసివచ్చింది ? ఇలాంటి ముఖ్యమైన విషయం మూడు సంవత్సరాలు విచారణలో వుడేటట్లు చేయడానికి ప్రభుత్వానికి ఇంతకన్నా అత్యవసరమయిన పని ఏమిటి ? ఎప్పటిలోగా వారిపైన చర్య తీసుకొంటారు ? ఆ నివేదిక సభ ముందు వుంచడానికి అభ్యంతరం ఏమిటి ?

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి :—1963 వ సంవత్సరంలో తయారయిన ఈ నాగార్జునసాగర్ కెనాల్ దాదాపు 23 సంవత్సరాల తరువాత పైపింగ్ ఏర్పడి, టన్నల్ మాదిరి ఏర్పడిన మాట వాస్తవమే. ఈ పైపింగ్ ఏర్పడడానికి మూడు, నాలుగు దినాలు అయినదని చెబుతున్నారు. అది వాస్తవం కాదు. పైపింగ్ ఏర్పడిన రెండు గంటలలోనే నీటిపారుదలను అపుచేసి దాదాపు రింగ్‌బండ్ ఫామ్ చేసి కేవలం ఆరు రోజులలోనే నీరు రెగ్యులేట్ చేయడం జరిగింది. చీఫ్ ఇంజనీర్‌గారి రిపోర్టు కూడా వుంది. దీని ముందు ఏ బ్రాన్‌కు ఎక్కడా కూడా డామేజ్ జరగలేదని క్లియర్‌గా మాకు రిపోర్టు అందినది. రెండు సంవత్సరాలయినా రిపోర్టు ఎందుకు పైనలైజ్ కాలేదని వారు అడుగుతున్నారు. ఆ తేదీలలోనే దాదాపు నాగార్జునసాగర్ లెఫ్ట్ కెనాల్‌కు మేజర్ బ్రీచ్‌లు పడడం వలన ఒకటే ఆఫీసర్‌ను ఎంక్వయిరీకి చేయడం వలన మొదటి ఆ రెండు మేజర్ బ్రీచ్‌లపైన రిపోర్టు ఇవ్వడం జరిగింది. రిపోర్టు కూడా తయారయింది. సభ ముందు వుంచడానికి మాకు ఏ ఆటంకము లేదు. దానికి బాధ్యులైన ఆఫీసర్‌లపైన చర్య తీసుకొంటాము.

శ్రీ పి. వెంకటపతి :—అధ్యక్షా, 'ఆరు రోజుల్లోనే నీరు యిచ్చారు,
10.00 a.m. ఆ సంవత్సరం పంట నష్టపడలేదు' అన్న రెండు విషయాలపైన ప్రత్యేకమైన విచారణ జరపాలని నేను కోరుతున్నాను. ఇది వాస్తవమైన విషయం, పంటలకు నష్టం జరగలేదన్న మంత్రిగారి సమాధానం సరికాదు. నెల రోజులు ఆలస్యంగా నాటిన పొలాలు–లక్షన్నర ఎకరాలు వున్నాయి; నేను రుజువు చేస్తాను; పంటకు తీవ్రంగా నష్టం జరిగింది; ఆ సంవత్సరం, అందులో అనుమానమేమీ లేదు. ఆ విచారణ నిలేదిక బయటకు వస్తే తెలుస్తుంది. రంధ్రం చిన్నదేమీ కాదు; చిన్న రంధ్రం పడితే రెండు గంటలలో సొరంగం ఏర్పడుతుందా ? సాంకేతికంగా కూడా అది సాధ్యమయ్యేది కాదు, నాకు స్పష్టంగా తెలుసు, అక్కడ బాధ్యతాయుతంగా, రెగ్యులర్ కాపలా లేని ఫలితమిది, దీనిపై స్పష్టమైన విచారణ, నిశితమైన విచారణ జరగలేదని మంత్రిగారి సమాధానంవలన అర్థమవుతున్నది. దీనికి వారు సూటిగా సమాధానం చెప్పాలి.

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి :—సభ్యులు చెప్పింది శుద్ధమైన అబద్ధం......

(ఇంటరప్షన్)

శ్రీ పి. వెంకటపతి :—'అబద్ధం' అన్నదానికి నేను అభ్యంతరం తెలియజేస్తున్నాను .....

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి :— సభ్యులు చెప్పింది వాస్తవదూరం. తప్పకుండా ఒక నెలలోనే పూర్తి విచారణ రిపోర్టు వస్తుంది. ఆ రిపోర్టు సభ్యులకు అందజేయడం జరుగుతుంది. బాధ్యులైన ఆఫీసర్సుపై చర్య కూడ తీసుకుంటాము. మాకు సి.ఇ. రిపోర్టు వుంది. అందులో క్లియర్‌గా వుంది. సైపింగ్ వలన ఇది జరిగిందని, ఆరు రోజులలోనే రెస్టోర్ చేశాము వాటర్, పైర్ల నష్టం ఏమీ లేదని వుంది. ఇప్పుడు వచ్చింది ప్రెలిమినరీ రిపోర్టు. ఫైనల్ రిపోర్టు కొరకు వెయిట్ చేస్తున్నాం. ఫైనల్ రిపోర్టు వచ్చిన తరువాత సభ్యులకు అందజేయడం జరుగుతుంది. దానిపై, బాధ్యులైన ఆఫీసర్సుపై చర్య తీసుకోవడం జరుగుతుంది. క్రాప్స్ ధ్వంసం అయినవని అంటున్నారు. సభ్యులు చెప్పింది వాస్తవదూరం, ధ్వంసం కాలేదు. ఇది సత్యదూరమని మరొకసారి మనవిజేస్తున్నాను.

శ్రీ పి. వెంకటపతి :—వాస్తవదూరం అంటున్నారు; ఏది వాస్తవదూరం ? సొరంగం పడడం వాస్తవదూరమా ? లేక నెల రోజులతరువాత నాట్లు వేస్తే, పంటలకు తాటాకు తెగులు తగిలి లక్షన్నర ఎకరాలు పోవడం వాస్తవదూరమా ? ఈ నీళ్ళు పొలాలపైన పారడంవల్ల పంటలకు నష్టం జరిగిందని మేము అనలేదు. ఈ కాల్వ నెల రోజులబట్టి పారుదల లేకపోవడం, లేట్ ప్లాంటేషన్‌వల్ల, తాటాకు తెగులువల్ల లక్షన్నర ఎకరాల పంటకు నష్టం జరిగిందని నేను చెబుతున్నాను. దీనిపై విచారణ జరిపించాలి. ఏది వాస్తవదూరం ?

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి :—గండిపడి, నీటి ప్రవాహం వలన పంటలు నాశనం అయినవనేది వాస్తవదూరమని మనవిచేస్తున్నాను. వారు చెప్పినదానిలో

లేట్ ప్లాంటేషన్ వల్ల క్రాప్స్ యీల్డ్ తక్కువ అయినదని, రైతులు నష్టపోయారని, ఇప్పుడు వచ్చింది ప్రిలిమినరీ రిపోర్టు, ఫైనల్ రిపోర్టు వచ్చినతరువాత దాని ప్రకారం చర్యలు తీసుకుంటాము.

శ్రీ పి. వెంకటపతి :— మంత్రి గారు తొందరపడుతూ సమాధానం చెబుతున్నారు. సర్వ సాధారణంగా తొందరపడే మంత్రి గారు కాదు ఆయన. ఎందుకు తొందరపడుతున్నారో అర్థం కావడం లేదు. ఇటువంటి విషయాలు సభ ముందుకు రావడమే తక్కువ, వచ్చినప్పుడు వారు సమాధానాలు యిట్లా చెబితే ఎట్లా ? మేము ప్లానింగ్ బోర్డులో అడిగాం, రెండున్నర సంవత్సరాల నుంచి అడగుతూనే వున్నాం. 25 కోట్ల రూ.లు రైతుల పంట నష్టపడడానికి పరోక్షంగా కారణమైన విషయమిది, నేను వేసిన అనుబంధ ప్రశ్నను సరిగా, పూర్తిగా వినకుండా, బాధ్యత గలిగిన మంత్రిగారు, ఆ విధంగా నీళ్ళు పడినవని నేను అన్నట్టుగా భావించుకుని సమాధానం చెప్పడానికి కారణమేమిటి ? ఆ ఆదుర్దా ఏమిటి ? ఇందులో కారకులైన వారిపై విచారణ చేసి చర్య తీసుకోవడానికి వారికేమైనా యిబ్బంది వున్నందువల్లా ? ఎందుకు యిట్లా పక్కదారి పట్టించారు ? నాకు అర్థం కావడం లేదు. ఆ నీరు పంటపై పడిందనేంత మూర్ఖుణ్ణి కాదు నేను.... అసలు అక్కడ సాగుబడి వుందా... సభ్యులు ఏమి అడుగుతున్నారో అర్థం చేసుకోకుండా మంత్రి గారు సమాధానం చెప్పడం సరియైనది కాదు.

(నో ఆన్సర్)

## Financial Assistance to Municipalties for low cost Sanitation schemes

79-B.—

S. N. Q. No. 7020-(O)—Sarvasri M. Gopalakrishna, I. S. Raju (Kothapeta) and Ch. Ramachandra Rao (Tallarevu) :—Will the Minister for Municipal Administration be pleased to state :

(a) whether it is a fact that Government has granted financial assistance to various Municipalities to implement Low Cost sanitation schemes such as, Septic latrines to Weaker Section houses and Community latrines in Backward areas; and

(b) is it true that a mass contract is given to a company at Hyderabad at 20% excess rate on scheduled estimates to construct these community latrines in various Urban areas ; add

(c) if so, the reasons for the same ?

మునిసిపల్ పరిపాలనా శాఖ మంత్రి (శ్రీ కె. కళా వెంకటరావు) :—

(ఎ) అవునండీ.

(బి) యూనిటు అంచనా వ్యయంపై అదనంగా 5 శాతం కంటింజెన్సీ చార్జీలు, 20 శాతం అమలు చార్జీలు చెల్లించే షరతుకు లోబడి స్వచ్ఛంద సంస్థ అయిన "సులభ్ ఇంటర్ నేషనల్" అనే కంపెనీకి

తక్కువ ఖర్చు అయ్యే పారిశుధ్యం పథకాలను అప్పగించడం జరిగింది.

(సి) ప్రత్యేకంగా ఈపనిని చూడడానికి మునిసిపాలిటీలలో తగిన సిబ్బంది లేదు. ఈ పనిని చేపట్టడానికి మునిసిపల్ కంట్రాక్టర్లు కూడా తగిన ఉత్సాహం చూపించలేదు. అందువల్ల ఆ పనిని ఈ కంపెనీకి అప్పగించడం జరిగింది. ఈ కంపెనీ ఉత్తరాది రాష్ట్రాలలో బాగా పనిచేసి మంచి పేరు ప్రఖ్యాతులు సంపాదించింది.

శ్రీ ఎం. గోపాలకృష్ణ:—ప్రభుత్వం యీ మునిసిపాలిటీస్‌కు 40-50 లక్షల చొప్పున గ్రాంట్సు యిచ్చింది. కాని, దానిని వాడుకోవడానికి వీలు లేకుండా, యిక్కడ ఒక కంపెనీకి యివ్వడంవల్ల—సుమారు సంవత్సరం క్రిందట వారికి ఆర్డరు యిచ్చారు— ఇప్పటివరకు వారు ఎక్కడా పని స్టార్టు చెయ్యలేదు. ఈ డబ్బు అంతా బ్యాంకులలో మూలుగుతున్నది. కాబట్టి, మంత్రిగారికి కోరేది, లోకల్ కాంట్రాక్టర్లు ద్వారా టేకప్ చేసే ఆప్షన్ యివ్వడానికి ఆలోచిస్తారా?

శ్రీ కె. కళా వెంకటరావు:—98 మునిసిపాలిటీలలో 48 మునిసిపాలిటీలకు సంబంధించి సులభ్ వారికి యివ్వడం జరిగింది. 1983-84 నుంచి ప్రారంభించిన స్కీము యిది. అప్పటి నుంచి యిప్పటివరకు చాలాడబ్బు విడుదల చేసినప్పటికి ప్రతి ఇంటికి పోయి కాంపెయిన్ చేసి, వారి పర్మిషన్ తీసుకుని కన్‌స్ట్రక్టుచేసేది కాదు—ప్రతి మునిసిపాలిటీలోను కష్టమవుతున్నది; ఈ సులభ్ ఇంటర్నేషనల్ వారికి—బీహారు, ఇతర రాష్ట్రాలు, కర్ణాటక రాష్ట్రంలో కూడా వీరికి ఇవ్వడం జరిగింది. అదేవిధంగా, మనం మొట్టమొదటిసారిగా హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్‌లో కొన్ని వారికి యిచ్చాము. వారికి యిచ్చినవి, స్లమ్ ఏరియాస్‌లో నేను కూడ కొన్ని చూశాను; బాగానే వున్నావనుకున్నాం. ఇది తక్కువ సొమ్ము కాబట్టి, కాంట్రాక్టర్లు కూడ ముందుకు రావడం లేదు, ఈ పర్సెంటేజీ ప్రకారమే వారికి యిచ్చి చేయించాలని, యీ సులభ్ ఇంటర్నేషనల్ వారిని తీసుకురావడం జరిగిందని తమ ద్వారా గౌరవసభ్యులకు మనవిచేస్తు
10-10 a.m. న్నాను. కొన్ని మునిసిపాలిటీలకు డబ్బు యిచ్చినప్పటికీ అక్కడ ప్రారంభించ లేదని గౌరవ సభ్యులు తెలిపారు. 17 మునిసిపాలిటీలలో ప్రారంభించారు. అక్కడ సైటు ఎవైలబుల్‌గా వుండాలి. హౌస్ ఓనర్సును ఒప్పించి, వారి పర్మిషన్ తీసుకుని వీరికి అప్పగించవలసివుంది. మునిసిపాలిటీలలో లేటు అవుతున్న విషయం వాస్తవమే. దానికి గవర్నమెంటులో ప్రత్యేకంగా ఒక జాయింటు సెక్రటరిని పెట్టటం కూడా జరిగింది. ఇప్పటికి 17 మునిసిపాలిటీలలో సైటు హ్యాండోవర్ చేసుకుని పని ప్రారంభించడం జరిగింది. మిగిలిన మునిసిపాలిటీలలో కూడా త్వరగా అమలు చేయటానికి అవకాశం కల్పింపబడుతుందని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎమ్. గోపాలకృష్ణ:—కాకినాడలో అక్కడివారు చేసుకునే పరిస్థితి వుంది. డబ్బు ఇచ్చి సంవత్సరంన్నర అయింది. దానిని వినియోగించుకోలేక

పోతున్నాము. లోకల్ కంట్రాక్టర్లు చేసుకునే పరిస్థితి వున్నప్పుడు ప్రభుత్వానికి వున్న అభ్యంతరం ఏమిటని అడుగుతున్నాను. 20 పర్సెంటు కూడా అక్కరలేదు. తక్కువకు చేసే పరిస్థితులు అక్కడ వున్నాయి. 20 పర్సెంటు ఎక్కువ ఇచ్చి వీరి చేతనే చేయించాలనే ఆంతులు ఎందుకు పెడుతున్నారు?

శ్రీ కె. కళా వెంకటరావు:—ఇది ఇదివరకు ఎసెంబ్లీలో చర్చకు కూడా వచ్చింది. సబ్ స్టాండర్డ్ వర్కు అయి వేసిన మూడు రోజులు కూడా పని చేయడం లేదు. లోకల్ కంట్రాక్టర్లు చేసింది పని చేయడము లేదని మా దృష్టికి వచ్చిన తరువాత ఈ నిర్ణయం తీసుకోవడం జరిగింది. 40 మునిసిపాలిటీలలో కాకినాడ కూడా వుంది. అక్కడ త్వరగానే సైటు తీసుకొని పని ప్రారంభిస్తామని మనవిచేస్తున్నాను.

శ్రీ ఐ. ఎన్. రాజు:—ఎన్ని కంట్రాక్టర్లకు ఇచ్చారు? ఎన్ని పూర్తి అయ్యాయి? లోకల్ కంట్రాక్టర్లకు ఇస్తే తొందరగా అవుతుంది కనుక అలా ఇవ్వటానికి ఆలోచిస్తారా?

మిస్టర్ స్పీకర్:—సబ్ స్టాండర్డు వర్కు అయితే మీరు టాలరేటు చేస్తారా?

శ్రీ కె. కళా వెంకటరావు:—1983-84లో 190లక్షలు, 1984-85లో 213 లక్షలు, 1985-86 లో 214 లక్షలు, 1986-87 లో 379 లక్షలు రిలీజ్ చేశాము. అంతా ఖర్చు కాలేదు అంటే ఏజన్సీలద్వారా స్టాండర్డ్ వుండేట్లుగా పని చేయించాలి. 40 టౌన్స్‌లో ఇవ్వడం జరిగింది.

Sri G. Butchiah Chowdary (Rajahmundry):—Mr. Speaker, allow us also to put supplementaries.

Mr. Speaker :—No, time is short at our disposal.

శ్రీ జి. బుచ్చయ్యచౌదరి :—ఇది అత్యంత ప్రధానమైన సమస్య. ప్రజలకు సమాధానం చెప్పలేకుండా వున్నాము.

Mr. Speaker :—You are trying to put pressure on us. That I will not allow. I have already called two names.

Sri G. Butchiah Chowdary :—You are allowing others, but not me.

Mr. Speaker :—I am sorry. You are raising your voice too much. You can make a submission ; I understand the importance and anxiety. Every day because of prolonged time for questions, the House is not able to take up other matters like 304 etc. If you feel it is that important, you can even ask for Half An Hour Discussion. This is a matter which you cannot finish in 5-10 minutes.

Mr. Venkatapathi also wanted to put some more supplementaries, but when I requested him, see, how quietly he occupied the Chair. You must co-operate.

శ్రీ ఎస్. ఇంద్రసేనారెడ్డి :—జనవరి 15 న మండల్స్ ఫారమ్ అయిన తరువాత సమితులకు వున్న ఫండ్స్‌ను సీజ్ చేశారు, అందువల్ల రాష్ట్రం మొత్తం మీద డెవలప్‌మెంటల్ యాక్టివిటీస్ బంద్ అయ్యాయి. కనుక సీజ్ చేసిన ఫండ్స్‌ను వెంటనే రిలీజ్ చేయకపోతే ఇబ్బంది అవుతుంది.

శ్రీ ఎమ్. రామకృష్ణారావు :—హోమ్ మినిష్టరుగారు స్టేట్‌మెంటు చేస్తామన్నారు......

మిస్టర్ స్పీకర్ :—ఈ రోజు చేస్తారు.

## MATTERS UNDER RULE 304:

re: Boat accident in Krishna river at Kovvur Gutta, Mahboobnagar District on 17-1-1987.

10-20 a.m. శ్రీ సి. నర్సిరెడ్డి:—అధ్యక్షా, మహబూబ్‌నగర్ జిల్లాలో చుక్కాపురం నుంచి సింగవటంలోని నరసింహస్వామిని దర్శనం చేసుకోవడానికి కొవ్వూరుగుట్ట దగ్గర కృష్ణానదిని దాటడానికి 24 మంది పడవలో ప్రయాణిస్తూ వుండగా పడవ నది మధ్యలో మునిగిపోయి 17 మంది చనిపోయారు. జరిగిన 3, 4 రోజులకు కూడా శవాలు ఎక్కడున్నాయో కనుగొనలేదు, కనీసం ప్రయత్నం కూడా చేయలేదు. ఈ మధ్యనే ఆర్థిక శాఖమంత్రిగారు, వెనుకబడిన తరగతుల శాఖకు సంబంధించిన మంత్రిగారు ఆ ప్రాంతానికి వెళ్ళి వచ్చారు. మరణించినవారందరూ హరిజనులు. పెద్ద వారికి రు. 1000/-లు, పిల్లలకు రు. 500/-లు చొప్పున కలెక్టరు ఎక్స్‌గ్రేషియా యిచ్చారు. మంత్రిగారు వెళ్ళి మరణించినవారి కుటుంబాలకు ఎలాంటి సహాయం చేయలేదని ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాను. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లనే ఈ ప్రమాదం జరిగిందని చెప్పడానికి సాహసిస్తున్నాను. శ్రీశైలం ప్రాజెక్టు నిర్మాణం జరిగిన తరువాత ఈ ప్రాజెక్టు రిజర్వాయరు చుక్కాపురం వరకు వచ్చింది. కృష్ణా నదిలో 100 అడుగుల లోతున నీరు నిలిచి వుంది. చుక్కాపురం, సింగవటం కొల్లాపూర్, నుంచి అలంపురం వెళ్ళాలన్నా అక్కడున్న గ్రామాల వారు 2, 3 మైళ్ళు ప్రయాణించి ఒక గ్రామం నుంచి ఇంకొక గ్రామానికి వెళ్ళేవారు. కాని ఈనాడు 160 కి.మీ. ప్రయాణిస్తే కాని 2 మైళ్ళ దూరములో వున్న గ్రామానికి చేరుకొనలేరు. బ్యాక్ వాటర్స్ రంగాపురం వరకు వచ్చాయి. అక్కడ మెకనైజ్డు బోట్స్‌ని ఏర్పాటు చేయవలసిన బాధ్యత ప్రభుత్వంపైనవుంది. చనిపోయిన వారి కుటుంబాలకు 10 వేల చొప్పున అయినా ఎక్స్‌గ్రేషియా మంజూరు చేయాలని కోరుతున్నాను.

శ్రీ బి. వెంకటేశ్వరరావు (మధిర) :—అధ్యక్షా, అలంపూర్ దగ్గర జరిగిన పడవ ప్రమాదం దురదృష్టకరమైనది. ఆ పడవలో ఎక్కువ మంది కెపాసిటీకి మించి ఎక్కడమే కాదు, ఎలాంటి జాగ్రత్తలు తీసుకోనకుండా ఇలాంటి పడవలను నడిపించడానికి అనుమతి యివ్వడం విచారకరం. లైసెన్సు

వున్న పడవంలో కెపాసిటీకి మించి ఎక్కించుకోకుండా వుండే చర్య తీసుకోవాలి. ఎక్కించుకుంటే కఠినమైన చర్యలు తీసుకొనడం అవసరం. చనిపోయిన వారిలో 7 మంది ఒక కుటుంబంలోని వారే. వీరంతా హరిజనులు. వీరంతా హరిజనులు కావడంవల్ల వారి కుటుంబాలకు 10 వేలకు తక్కువ కాకుండా ఎక్స్‌గ్రేషియాను యివ్వాలని కోరుతున్నాను.

శ్రీ ఆర్. రవీంద్రనాథ్ రెడ్డి:—అధ్యక్షా, ఇది నా నియోజక వర్గములో జరిగిన ఘోర దుర్ఘటన. శ్రీశైలం సరస్సు ఏర్పడిన తరువాత ఇంత ఘోర ప్రమాదం ఎన్నడూ జరగలేదు. ఈ నెల 17వ తేదీ నాడు 20 మంది ఎక్కిన పడవ నది మధ్యలోకి పోయిన తరువాత మునిగిపోయింది. చనిపోయిన 17 మంది హరిజనులు ఇందులో ముగ్గురు పెద్దవారు పురుషులు, 8 మంది స్త్రీలు, 6 మంది పిల్లలు. వీరంతా బ్రతుకు తెరువు కోసం కూలి చేసుకొంటున్నవారు. కొన్ని వేల మంది ఈ నదిని దాటుతూ వుండడం పరిపాటి. కుడి బ్యాంక్ ఎడమ బ్యాంక్ గ్రామాల మధ్య సంబంధ బాంధవ్యాలు వున్నాయి. ఈ సరస్సు 100 కిలో మీటర్ల పొడవున ఏర్పడి వుంది. జాలర్లు చేపల వేటకు వెడుతూ వుంటారు. మంత్రిగారు వచ్చి ప్రమాద స్థలాన్ని చూశారు. ఒక మంత్రిగారు కారులో వచ్చారు, ఒక మంత్రిగారు జీపులో వచ్చారు. అక్కడకు వచ్చిన తరువాత వీరికి లైసెన్సు ఎవరు యిచ్చారని ఒక మంత్రిగారు అన్నారు. 100 కిలో మీటర్ల పొడవున వున్న సరస్సులో ఎన్నో పడవులలో ప్రయాణం చేస్తూ వుంటారు. జాలర్లు పొద్దుట నుంచి సాయంత్రం వరకు చేపలు పడుతూ వుంటారు. గత్యంతరం లేక నదిపైన ప్రయాణం చేస్తూ వుంటారు. చాల మంది ప్రయాణీకులు. రోడ్ ప్రయాణం చేయాలంటే సుమారు 160 కి. మీటర్ల దూరం ప్రయాణం చేయవలసి వుంటుంది. నది దాటి ప్రయాణం చేయాలంటే 6 కి. మీ. కంటే ఎక్కువ దూరం వుండదు. మంత్రిగారు రోడ్ కండిషన్స్ చూశారు. బెస్టు అవైలబుల్ రోడ్‌పైన వారు ప్రయాణం చేశారు. తీరాన వున్న 18 గ్రామాలకు ఆ రోడ్ నుంచి అప్రోచ్ రోడ్స్ లేవు. బస్ సదుపాయం లేదు. నది పైన ప్రయాణం చేయడమే మార్గము కనుక నది దాటి ప్రయాణిస్తున్నారు. బస్ సదుపాయముంటే బస్‌లలోనే ప్రయాణం చేసే వారు. మంత్రిగారు వచ్చి పెద్దవారికి రు. 1000/–లు, పిల్లలకు రు. 500/-లు చొప్పున ఎక్స్‌గ్రేషియా యివ్వడం జరిగింది. వేయి రూపాయలు ఏ మూలకు సరిపోతాయో మీకు తెలుసు. హరిజన కుటుంబాలు అని వేయి రూపాయలు యిస్తున్నారా ? ఎక్కడ ఏక్సిడెంట్ అయినా అయిదు వేలు, పది వేలు యిస్తున్నారు. కనుక వారికి కూడా ఎక్స్‌గ్రేషియా వేయి రూపాయల చొప్పున యిప్పించాలని విజ్ఞప్తి చేస్తున్నాను. 8 కుటుంబాలలో పోషణ చేసే వ్యక్తులు మరణించడం జరిగింది. చిన్నపిల్లలు మిగిలిపోయారు. వారికి ఎటువంటి ఆధారం లేదు. వారి జీవనాధారము కొరకు ఫుల్ గ్రాంటుతో కొన్ని స్కీములను ఏర్పాటు చేసి ఆ కుటుంబాలవారికి పునరావాసం జీవనభృతి

కల్పించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. పండుగల సమయంలో అక్కడ కొన్ని వేలమంది ప్రయాణం చేస్తూవుంటారు, రోజుకు వంద మందికి పైగానే ప్రయాణం చేస్తూ వుంటారు. అందుకని అక్కడ మోటారు లాంచీని ఏర్పాటు చేసి ప్రయాణ సౌకర్యాలు కల్పించాలి. శ్రీశైలం మునక గ్రామాలకు ఎప్రోచ్ రోడ్స్‌ను త్వరగా పూర్తిచేస్తే ప్రమాదాలు జరుగకుండా వుంటుంది. భవిష్యత్తులో నిఘా విభాగాన్ని ఏర్పాటుచేసి యిటువంటి ప్రమాదాలు జరుగకుండా చూడాలని కోరుతున్నాను.

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి:— అధ్యక్షా, ప్రమాదం అతి ఘోరమైనటువంటిది. ఎవరు బాధ్యులు, ఎవరిది తప్పు అని చెప్పదలచుకోలేదు. ఒకటిమాత్రము చెప్పకతప్పదు. ఆ ప్రజలకు ఆ విధంగా ప్రయాణంతప్ప వేరే గత్యంతరములేదు. శ్రీశైలం ప్రాజెక్టు పుణ్యమా అని ఏర్పడినటువంటి బ్యాక్ వాటర్స్ వచ్చిన తరువాత యింత పెద్ద దుర్ఘటన జిల్లా చరిత్రలో మొట్టమొదటిసారి. కొన్ని కుటుంబాలలో చిన్నపిల్లలకు ఆఖరుకు మంచినీరు త్రాగించేవాడు లేని పరిస్థితి ఏర్పడింది యీ దుర్ఘటన వల్ల. వారు పేద హరిజన కుటుంబాలకు చెందినవారు అవతల కొల్లాపూర్, అలంపూర్ లే గాకుండా కర్నూలుపోయేవారు ఇక్కడినుండి పోయేదానికి అవకాశము వుంది. అలంపూరులో విద్యావంతులు వున్నారు, వెనుకబడిన విద్యార్థులు వున్నారు, వారికి వుద్యోగాలు లేవు. చదువుకున్నారు వారందరికి ఆ ప్రాంతములో శ్రీశైలం బ్యాక్ వాటర్సులో లాంచీ సౌకర్యము ఏర్పాటుచేయడానికి ఎస్. సి. కార్పొరేషను ద్వారా లాంచీలు ఇప్పించి ట్రైనింగు యిప్పిస్తే వారికి జీవనభృతి కల్పించడమేగాకుండా భవిష్యత్తులో యిటువంటివి ఎవాయిడ్ చేయడానికి అవకాశం వుంటుంది. మిత్రులు చెప్పినట్లుగా వేయి రూపాయలు, అయిదు వందలు, యిస్తే వారికి ఏ మూలకు చాలదు. ఆ పిల్లలకు హాస్టలు సౌకర్యాలు కలుగజేస్తూ చనిపోయినవారికి పదివేల రూపాయలు యివ్వడమే గాకుండా జిల్లా కలక్టరు యొక్క అధీనములో కేంద్రప్రభుత్వం స్కీము ద్వారా ఒక్కొక్కరికి మూడు వేలు యిప్పించడానికి అవకాశం వుంది. కాబట్టి ప్రభుత్వం చిత్తశుద్ధితో ఎంత తొందరగా యిప్పించాలనుకుంటే అంత తొందరగా యిప్పించవచ్చు. వారములోగా యిప్పించవచ్చు. అది కూడా యిప్పిస్తే బాగుంటుంది. నేను చెప్పిన ప్రకారం ఎస్. సి. లలో నిరుద్యోగులయిన విద్యావంతులకు లాంచీల ట్రైనింగు యిస్తూ కార్పొరేషను ద్వారా సబ్సిడీ యిచ్చి లాంచీలను ఏర్పాటుచేస్తే బాగుంటుంది. ఈ ప్రయాణాలను రెగ్యులేట్ చేయడానికి చర్య తీసుకోవలసిన అవసరం వుందని మనవిచేస్తున్నాను.

శ్రీ యం. బి. చౌహాన్:—గౌరవసభ్యులు దాని పూర్వాపరాలు చెప్పారు. రిపీటు చేయదలచుకోలేదు. కాని ఆ పడవ మునకవల్ల చనిపోయినవారి సంఖ్య 17 అని తేలింది. అందులో 8 మంది ద్వారా కుటుంబ పోషణ జరిగేది అని తేలింది. మొత్తం హరిజనులు అని గౌరవ సభ్యులు చెప్పారు. ఈ పడవను నడిపేవాడు లైసెన్సు లేనటువంటివాడు. అందులోనుండి, ప్రావీణ్యత లేనివాడు

వారి జీవనభృతి కొరకు నడిపిస్తూ వుంటారు. దాని కెపాసిటి 5 మంది ప్రయాణీకులను తీసుకుపోయేది. 25 మందిని తీసుకువెళ్లారు. 17 మంది ప్రాణాలను ఆయన తీశాడనేది అర్థం అవుతుంది. వారు వారి జీవనభృతికొరకు పుట్టిని నడిపితే ప్రయాణీకులేమో 150 కిలోమీటర్లు చుట్టూ తిరిగి ట్రాన్స్‌పోర్టేషను ఖర్చులు పెట్టుకోలేక యిది చౌకగా అవుతుందని పోయి ప్రాణాలు పోగొట్టుకున్నారు. అందుకని తర్ఫీదు, ప్రావీణ్యత కలిగినవారు, లైసెన్సు వున్నవారు నడిపేలాగా కట్టుదిట్టమైనటువంటి చర్యలు తీసుకోవాలి. 8 మంది పోషణ చేసేవారు చనిపోతే, వేయి రూపాయల చొప్పున యిస్తే వాళ్లు చచ్చిపోయి ఏడుస్తూ వుంటే, అంత్యక్రియలు చేసి త్రాగి సంతోషపడు బిడ్డా అని చెప్పడానికా— హరిజనులు గాబట్టి— అందుకని ఎక్స్‌గ్రేషియాను పదివేల రూపాయల చొప్పున యివ్వాలి. అన్ని కుటుంబాలలో వున్నవారికి, చదువుతో నిమిత్తం లేకుండా పదవ తరగతి పాసు కావాలనేది వున్నప్పటికీ, ఏడవ తరగతి పాసు అయినప్పటికీ— కుటుంబానికి ఒక వుద్యోగం కల్పించాలి. ఆ కుటుంబాలలో వున్న చిన్న పిల్లలకు హాస్టలు వసతి కల్పించాలి. అయితే యిద్దరు మంత్రిలు వెళ్ళారు, రెవెన్యూవారు వెళ్లారు, ఎక్స్‌గ్రేషియా యిచ్చారు అని మంత్రిగారు జవాబు చెబుతారు. కాని అది శాశ్వతమైనటువంటి ఆధారము కాదు. వేయి రూపాయలు గాకుండా పది వేలు యిచ్చే ఏర్పాటు చేయండి, వారి కుటుంబాలలోని పిల్లలకు వుద్యోగాలు యిచ్చే ఏర్పాటు చేయాలని కోరుతున్నాను.

శ్రీ పి. చంద్రశేఖర్ :— అధ్యక్షా, శ్రీశైలం బ్యాక్ వాటర్సు వున్న ప్రతి చోట యిలాంటిది జరగడానికి ఆస్కారం వుంది. ఎక్కడైతే తిరునాళ్లు జరుగుతాయో ఆ సమయములో జనము ఎక్కువగా వస్తారు. అలాంటి చోట్ల స్పెషలు బస్సులు, స్పెషలు ట్రేన్సుగూడ వేస్తున్నారు. జనం ఎక్కువ వస్తున్నప్పుడు యిక్కడ కూడ స్పెషల్‌గా లాంచీలను ఏర్పాటు చేయండి. చనిపోయినవారికి వేయి రూపాయలు యిచ్చారు, సెంట్రల్ గవర్నమెంటు నుండి మూడు వేలు వస్తుంది. అంతటితో ఆగిపోకుండా, ప్రభుత్వ భూములు వుంటే ప్రతి కుటుంబానికి అయిదు ఎకరాల భూమిని యివ్వండి కుటుంబాలను పోషణ చేసే వారు చనిపోయారుగాబట్టి వీకరు సెక్షన్సు హౌసింగు ప్రోగ్రాం క్రింద ప్రతి ఒక్కరికి పర్మనెంటు హౌస్ కట్టించి యివ్వండి. ఎస్.సి. కార్పొరేషను నుండి నిధులు యిచ్చి హరిజనులకు పౌల్ట్రీ ఫార్మ్స్ పెట్టిస్తున్నారు, వారికి కూడ అటువంటిది ఏర్పాటు చేయండి. వారి చిన్న పిల్లలు ఆర్ఫన్స్ అయిపోయారు గాబట్టి వారిని ఆర్ఫనేజెస్‌లో గాని హాస్టళ్లలో గాని చేర్పించి చదువు చెప్పించాలని కోరుతున్నాను.

శ్రీ యం. ఓంకార్ :—అధ్యక్షా, ఘోర దుర్ఘటన జరిగింది. ఇది కేవలం ప్రకృతిరీత్యా సంభవించింది లేకపోతే అనుకోకుండా జరిగిన యాక్సిడెంటు అని

అనుకోడానికి వీలు లేదు. ఒక విధంగా చెప్పాలంటే మానవ నిర్లక్ష్యం, అందులోను ప్రభుత్వ నిర్లక్ష్యం అని చెప్పవలసి వుంటుంది. శ్రీశైలం ప్రాజక్టు నిర్మాణం తరువాత నీళ్ళు వదలడం వుంది. రిజర్వాయరు ఒడ్డున వున్న ప్రజల రాకపోకలకు సదుపాయం కల్పించవలసిన అవసరం యీ ప్రభుత్వానికి వుంటుంది. ఆ ప్రాజక్టు నిర్మాణం చేస్తున్నప్పుడే అది కూడ ఆలోచించి చేయవలసిన పని వుండెను. పది సంవత్సరాలు గడిచినప్పటికీ చేయకుండా వున్న పొరపాటు, క్షమించదగిన పొరపాటు కాదు. లైసన్సు వుండి నడుపాలి అంటే లైసన్సు కొరకు ఆగరు. అవతల యివతల వున్నవారు పోవడానికి నాటు పడవలో పోతారు. శాశ్వతమైనటువంటి పరిష్కారం ఏమంటే సరైనటువంటి రవాణా పడవలను సమకూర్చడమే. తిరునాళ్ళు వచ్చినప్పుడు సహజంగా స్పెషలు బస్సులు, స్పెషల్స్ వేస్తారు. ఇటువంటి చోట కూడ అదనంగా బోట్సును పంపిస్తే ప్రయాణికుల అవసరం తీరుతుంది. చచ్చిపోయినవారికి ఎంత డబ్బు యిచ్చినా ప్రాణం రాదు. కాని వారి మీద ఆధారపడిన కుటుంబాలు బ్రతకడానికి ఒక్కొక్కరికి పది వేల రూపాయల ఎక్స్‌గ్రేషియా యిచ్చి వారికి జీవనాధారం ఏర్పాటు చేసి గృహ వసతి కల్పించాలి. అయితే అక్కడ రవాణా సదుపాయాలు ఏర్పాటు చేయకుండా మాత్రం మామూలు పద్ధతిలో వున్న ఏర్పాట్లకు భంగం కలిగించ కూడదు. కానివల్ల యింకా అనర్థం ఏర్పడుతుంది.

హోం, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి (శ్రీ వసంత నాగేశ్వర రావు) :—అధ్యక్షా, ఆలంపూరు పోలీసు స్టేషనుకు 8 కిలో మీటర్ల దూరాన కృష్ణానది కుడి గట్టు ఒడ్డున బుక్కాపురం గ్రామ వాసులైన హరిజన కులానికి చెందిన ఆరు మంది పురుషులు, ఏడు మంది స్త్రీలు, ఏడు మంది బాలురు, ముగ్గురు బాలికలు మొత్తం 23 మంది 17-1-1987 తేదీన ఉదయం సుమారు 8 గంటలకు ఉట్కూరు గ్రామం నుండి కృష్ణానదిని దాటటానికై నాటు పడవను ఎక్కారు. ఆనాటు పడవ అదే గ్రామ నివాసి బీసన్న కుమారుడైన హరిజన సుంకన్నకు చెందినది. అదే గ్రామానికి చెందిన 30 సంవత్సరాల హరిజన సుంకన్న, 35 సంవత్సరాల హరిజన హుసేన్ అనే వ్యక్తులు ఆ పుట్టిని నడిపారు. పుట్టి (అరిగి) నదిలో సగం దూరానికి చేరుకోగానే ప్రయాణికులలో ఆందోళన కలిగింది. పుట్టి ప్రక్కకు ఒరిగి మునిగి పోయింది. హరిజన సుంకన్న, హరిజన హుస్సేన్ హెచ్చరిక చేశారు. బుక్కాపురం తెలుగు పాపన్నకు చెందిన మరో పుట్టి వారిని కాపడటానికి అక్కడకు చేరుకుంది. ఇద్దరు పురుషులను, నలుగురు బాలురను కాపాడటం జరిగింది. కాగా 17 మంది వ్యక్తులు నదిలో మునిగి పోయారు. వారిని రక్షించడానికి వీలు పడలేదు. ఈ ప్రమాద సమాచారం 17-1-87 తేదీన మధ్యాహ్నం మూడు గంటలకు ఆలంపూర్ పోలీసు స్టేషనుకు అందింది. ఐ.పి.సి. 304 (ఎ) సెక్షను క్రింద నేరం నెం. 11/87 లో ఒక కేసును రిజిష్టరు చేయడమయింది. ఆలంపూరు మండల రెవిన్యూ అధికారితో పాటు ఆలంపూర్ సబ్ ఇన్‌స్పెక్టరు వెంటనే అక్కడకు చేరుకొని బ్రతికున్న వారిని

వెతకడం కోసం ఏర్పాట్లు చేసారు. ఆ దరిమిలా బ్రతికి యున్న వారిని ఎవరినీ కనుకోలేదు. మృతదేహాలను కనుకొని తొలగించడానికి స్థానిక గ్రామస్థుల అగ్ని మాపక సిబ్బంది సహాయంతో అన్ని విధాల కృషి తీవ్రంగా సాగుతున్నది. పుట్టికి ఎటువంటి లైసెన్సు లేదు. ఆ పడవలో ప్రయాణించడం న్యాయ విరుద్ధం పుట్టిలో అక్రమంగా ప్రయాణీకులను తీసుకు వెళుతున్న ఇద్దరిని అంటే హరిజన హనుమన్నను నిర్బంధంలోకి తీసుకోవడమయింది. పునరుద్ధరణ కార్యకలాపాలకు యాంత్రిక పడవల సహాయాన్ని కోరడమయింది. కేసు దర్యాప్తులో ఉంది. చనిపోయిన 17 మందిలో పెద్దవారికి వెయ్యి రూపాయలు చొప్పున, చిన్నవారికి 10-40 a.m
500 రూపాయలు చొప్పున ఇవ్వడం జరిగింది. గౌరవసభ్యులు శ్రీ నమరసింహారెడ్డిగారు, చంద్రశేఖర్ గారు చెప్పినట్లు అప్పుడప్పుడు ఆ విధంగా తిరనాలకు వెళుతూ ఉంటారు. ఇప్పుడు చనిపోయినవారికి వెయ్యి, 500 రూపాయలతే కాకుండా పర్సనల్ యాక్సిడెంటు ఇనుస్యూరన్సు సోషల్ సెక్యూరిటీ స్కీము క్రింద 3 వేలు ఇచ్చేదానికి అవకాశం ఉంది. 3 వేలు చొప్పున 17 మందికి ఇప్పించడానికి చర్యలు తీసుకుంటాము. అప్పుడు ఒక వెయ్యి ప్లస్ 3 వేలు, మొత్తం 4 వేలు చొప్పున వారికి అందజేయడం జరుగుతుంది. రెగ్యులేషను చేయాలని, రికగ్నయిజ్డు ఫెర్రీస్ పెట్టించాలని గౌరవ సభ్యులు అన్నారు. కొన్ని ఫెర్రి పాయింట్సు తెరిపించడం జరుగుతుంది. ఈ సందర్భంలో కలెక్టర్ గారిని ఆదేశించడం జరిగింది. అక్కడున్నటువంటి హరిజనులకు లాంచీలు ఇప్పించే ఏర్పాటు చేయాలని శ్రీ నమరసింహారెడ్డిగారు చెప్పారు. జిల్లా కలెక్టరుగారు ఎస్. సి. ఫైనాన్సు కార్పొరేషన్‌నుంచి లాంచీలు కొని ఇవ్వడానికి అవకాశం ఉంది. దీనికి కొంతమంది బెనిఫిషరీస్‌ను ఫైండ్ అవుట్ చేస్తాము. తిరనాల సమయంలో ఏ పడవలు దొరికినా జనం వెళ్లాలని అనుకుంటారు. ఇకముందు ఇటువంటి దుర్ఘటనలు జరుగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకొంటుందని మనవి చేస్తున్నాను. గౌరవసభ్యులు చెప్పిన సూచనలను దృష్టిలో ఉంచుకొని, ఈ దుర్ఘటనను దృష్టిలో ఉంచుకొని భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు జరగకుండా తగు చర్యలు తీసుకుంటామని మనవి చేస్తున్నాను.

శ్రీ సి. నర్సిరెడ్డి:—అధ్యక్షా, మేము ఏవైతే విషయాలు మీకు చెప్పామో అవే మంత్రిగారు మీకు చెప్పారు. 3 వేల రూపాయలు ఎవరితోనో ప్రభుత్వం ఇప్పిస్తుందని మంత్రిగారు చెబుతున్నారు.

శ్రీ వసంత నాగేశ్వర రావు:—వారికి అందేది చెబుతున్నాను.

శ్రీ సి. నర్సిరెడ్డి:— ఇదివరకు వ్లడ్సులో చనిపోయినవారికి ఎంతో సహాయం చేసారు. ఇది మహబూబ్‌నగర్ జిల్లాలో హరిజన కమ్యూనిటీకి జరిగిన ప్రమాదం. ఎన్నో హరిజన కుటుంబాలు పోతే ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా ఏమీ ఇవ్వకపోతే ఎలాగ? ఈ విషయంలో మంత్రిగారికి అధికారం ఏమీ లేదు. ఇది ముఖ్యమంత్రి గారికి సంబంధించిన విషయం. అధికారాలు లేనటువంటి మంత్రులు ఏమి చేయగలరు? ఈ సభకు బాధ్యత వహించి చెప్పలేనటువంటి మంత్రులకు వివర్సు డెలిగేషను చేయడంవల్ల ప్రయోజనమేమిటి?

శ్రీ వసంత నాగేశ్వర రావు:— శ్రీ నర్సిరెడ్డిగారు మాట్లాడిన తీరుకు నేను తీవ్రమైన ఆక్షేపణ తెలియజేస్తున్నాను. క్యాబినెట్‌కు జాయింట్ రెస్పాన్సిబిలిటీ ఉంది. గౌరవసభ్యులు సూచనలు చేయవచ్చు కాని ముఖ్యమంత్రి గారు చెప్పాలి. లేక మరొకరు చెప్పాలని ఆదేశించే అధికారం గౌరవసభ్యునికి లేదని మనవి చేస్తున్నాను. ఇటువంటి ప్రమాదాలు జరిగినప్పుడు హోం మినిస్టరుగా చెప్పవలసిన బాధ్యత నాకు ఉంది కనుక నేను చెబుతున్నాను. గౌర. సభ్యుడు సూచన చేయవచ్చు. ఇవ్వడం, ఇవ్వకపోవడమనేది బాధ్యత ప్రభుత్వం మీద ఉంది. ఈ సంఘటనలో చనిపోయిన వారికి—పెద్దవారికి వెయ్యి రు. లు చిన్నవారికి 500 రు. లు, సోషల్ సెక్యూరిటీ క్రింద 3 వేల రు. లు ఇవ్వదలచుకున్నాము. రికగ్నయిజ్డు ఫెర్రి పాయింట్సు గురించి, లాంచీలు ఇప్పించడం మొదలైన విషయాల గురించి జిల్లా ఎడ్మినిస్ట్రేషనుకు తెలియజేయడం జరుగుతుంది.

శ్రీ సి. నర్సిరెడ్డి:—నేను మాట్లాడేటప్పుడు మధ్యలో మినిస్టరుగారు ఈ విధంగా లేచి చెప్పడం మంచిది కాదు.

శ్రీ వసంత నాగేశ్వరరావు:— మీ పరిధిని మీరు అతిక్రమించి మాట్లాడుతున్నారు.

శ్రీ సి. నర్సిరెడ్డి:—మా పరిధిని మేము ఏమీ అతిక్రమించలేదు.

శ్రీ వసంత నాగేశ్వర రావు:— మీ పరిధులు మీరు తెలుసుకోలేనందుకు విచారిస్తున్నాను.

శ్రీ సి. నర్సిరెడ్డి:—మా పరిధులు మాకు తెలుసు. కలెక్టరు పరిధిలో కలెక్టరు వెయ్యి రూపాయలు, 500 రూపాయలు చొప్పున ఇచ్చారు కాని ఈ ప్రభుత్వం ఏమీ ఇవ్వలేదు.

(ఇంటర్రప్షన్సు)

శ్రీ ఎస్. నరసింహా రెడ్డి:—హోం మినిష్టరుగారు తన అధికారాలను మించి మాట్లాడుతున్నాడు.

శ్రీ వసంత నాగేశ్వర రావు :—అధికారాలు లేని మంత్రులు అనడం మంచిది కాదు. క్యాబినెట్‌కు జాయింటు రెస్పాన్సిబిలిటీ ఉంది.

శ్రీ సి. నర్సిరెడ్డి : — అధికారాలు లేని మంత్రులు అంటే అది అన్‌పార్లమెంటరీ కాదు.

శ్రీ వసంత నాగేశ్వరరావు :— నేను కన్‌సరండు మినిస్టరును. క్యాబినెట్‌కు జాయింటు రెస్పాన్సిబిలిటీ ఉందని చెబుతున్నాను.

0-50 a.m శ్రీ ఎమ్. బాగారెడ్డి :—నర్సిరెడ్డి గారు మాట్లాడుతున్నప్పుడు హోమ్ మినిష్టర్ గారు ఇంటర్‌ఫియర్ అయి మాట్లాడటం మన సభా సాంప్రదాయానికి

అనుగుణంగా లేదు. మంత్రిగారికి సమాధానం చెప్పే అవకాశం తరువాత ఉంటుంది. సభ్యులు మాట్లాడేటప్పుడు సంతృప్తికరమైన సమాధానం రావాలని మాట్లాడటం జరుగుతుంది. ఆయన పూర్తి చేయలేదు. ఒక వాక్యం పూర్తి చేస్తే అర్థం ఏమి వస్తుంది — మధ్యలో ఆపితే ఏమి అర్థం వస్తుంది తెలుసుకుని — మంత్రి కాస్త ఓపిక పెట్టి మాట్లాడితే బాగుంటుంది.

రెవెన్యూ శాఖ మంత్రి (శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులరెడ్డి) :—అధ్యక్షా, పాయింట్ ఆఫ్ ఆర్డర్ — రెండు విషయాలు. ప్రస్తావిస్తాను నర్సిరెడ్డిగారు ప్రస్తావించిన విషయాల మీద — నర్సిరెడ్డిగారు ఏమంటున్నారు — ఈ ప్రభుత్వం రూపాయి కూడా ఇవ్వలేదు, కలెక్టరు ఇచ్చారు అంటున్నారు. కలెక్టరును ప్రభుత్వం నుంచి వేరుచేసి మాట్లాడటం సరైనది కాదు. ప్రభుత్వానికి ప్రతినిధిగా కలెక్టరు జిల్లాలో ఉండి రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన డబ్బునే అక్కడ డిస్ట్రిక్ పర్సన్సుకు ఇచ్చారు. చనిపోయిన వారి కుటుంబాలకు ఇచ్చిన డబ్బు కలెక్టరుకు ప్రభుత్వం ఇచ్చిన డబ్బే - కలెక్టర్ ఇంటి నుంచి తెచ్చి ఇచ్చిన డబ్బు కాదు....

(ఇంటరప్షన్స్)

శ్రీ నాయని నరసింహారెడ్డి (ముషీరాబాద్) :— అది పాయింట్ ఆఫ్ ఆర్డరా ?

(ఇంటరప్షన్స్)

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులరెడ్డి :—నా పాయింట్ ఆఫ్ ఆర్డర్ పూర్తి కాలేదు. ఐ యామ్ ఆన్ ఏ పాయింట్ ఆఫ్ ఆర్డర్ — నర్సిరెడ్డిగారు రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించి తీవ్రమైనటువంటి దుర్మార్గం కానటువంటి ఆరోపణ చేస్తున్నారు.

(ఇంటరప్షన్స్)

శ్రీ నాయని నరసింహారెడ్డి :—మీకు ఎవరికీ అధికారాలు లేవు-అది నిజం

(ఇంటరప్షన్స్)

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులరెడ్డి :— మా ముఖ్యమంత్రి మా ఫోర్ఫోలియోలకు సంబంధించి పూర్తి అధికారాలు ఇచ్చారు. మీరు వేసిన ప్రశ్నలకు హామీలు ఇస్తేనే అధికారాలు ఉన్నట్లా ? మీ మనస్సును తృప్తి పరచడానికి కాదు మేము సమాధానాలు ఇచ్చేది. మాకు ఉన్న పరిధిలో, మాకు ఉన్న బడ్జెటును బట్టి చెప్పడం జరుగుతుంది. మీకు ఎష్యూరెన్సు ఇస్తేనే మాకు అధికారం ఉన్నట్లు, మీకు ఎష్యూరెన్సులు ఇవ్వ పోతే మాకు అధికారాలు లేనట్లూనా ? వారు దాన్ని విత్‌డ్రా చేసుకుంటే బాగుంటుంది.

శ్రీ ఎమ్. బాగారెడ్డి :—శ్రీనివాసులరెడ్డిగారు చెప్పిన విషయాలలోనికి పోయి సమయం వేస్టు చేయదలచుకోలేదు. ఒక విషయం వారు కూడా దృష్టిలో

పెట్టుకోవాలి. నర్సిరెడ్డిగారు మాట్లాడిన తరువాత మంత్రిగారు సమాధానం చెప్పే అవకాశం ఉంది. కలెక్టరు డిస్క్రిషనులో ఒక వెయ్యి రూపాయలు పెట్టాము, ఆయన ఇచ్చాడు. దాని మీద ప్రభుత్వం తన డిస్క్రిషను మీద ఇంకా కొంత ఇవ్వాలి, ఆ ఎమౌంట్ ను పెంచాలి అనే ఉద్దేశంతో వారు చెప్పారు. నర్సిరెడ్డి గారిని పూర్తి చెయ్యనియ్యండి.

శ్రీ పి. వెంకటపతి :—అధ్యక్షా, పాయింట్ ఆఫ్ ఆర్డర్ - ఇప్పుడు జరుగుతున్న చర్చ, మంత్రులకు సభ్యులకు మధ్య ఉన్న అధికారం పరిధి గురించా? లేకపోతే పడవ ప్రమాదంలో చనిపోయిన వారి గురించా? మొత్తం విషయం డైవర్ట్ అయిపోయింది. చర్చ అధికార పరిధి గురించా పడవ ప్రమాదంలో చనిపోయిన వారికి సహాయం గురించా - ఇదీ నా పాయింట్ ఆఫ్ ఆర్డర్.

మిస్టర్ స్పీకర్ :—ఒక విషయం — ఏ సభ్యులు మాట్లాడిన గానీ కొంత సబ్జక్టు దాటి మాట్లాడుతున్నారు — అది రోజూ జరుగుతున్న విషయమే. అయితే ఇది ఇంపార్టెంట్ విషయం — ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలన్న విషయం మాట్లాడకుండా వేరే విషయం గురించి చెప్పాడు. అది ముగించి....

శ్రీ సి. నర్సిరెడ్డి :—నా ఉద్దేశం ఒకరిని కించపర్చాలని కాదు. ఒకరి అధికారాలను ఛాలెంజ్ చేసే అభిప్రాయం నాది కాదు. ఆ పేద హరిజనులకు వారికి ఎక్స్‌గ్రేషియా రావాలి. ముఖ్యమంత్రి ఉంటే, వారు ఎప్పటి కప్పుడు - వరదలలో నష్టపోయిన వారికి వేలకు వేలు పంచిపెట్టారు. మహబూబ్‌నగర్‌లో చనిపోయిన వారికి కలెక్టర్ ఇచ్చిన వెయ్యి రూపాయలు, అయిదు వందల రూపాయలతోనే సరిపెట్టుకోవాలి అంటే - వీరికి అధికారాలు ఉన్నాయా అని - అధికారం ఉంటే వరదలలో ఎంతో డబ్బు ఇస్తే ఇక్కడ ఎందుకు ఇవ్వరని - అందువల్ల అధికారం లేని మంత్రులు కదా - నాకు నాగేశ్వరరావుగారంటే చాలా గౌరవం - వారిపట్ల వ్యక్తిగత దురభిప్రాయం లేదు — ఇది ప్రజల సమస్య — పేద హరిజనులకు సంబంధించిన సమస్య - వారికి ఏవిధంగానైనా సహాయం చేయాలనేదే నా ఆవేదన. మీకు అధికారాలు ఉంటే సంతోషిస్తాను. ఇతర ప్రాంతాలలో చనిపోయిన వారికి ఎలా ఎక్స్‌గ్రేషియా ఇచ్చారో ఇక్కడ కూడా ఇవ్వాలని కోరుతున్నాను. అలా కోరడం తప్పయితే నేను చేసే దానికి క్షమార్పణ చెప్పడానికి సిద్ధంగా ఉన్నాను లేకపోతే వారు క్షమార్పణ చెప్పాలి.

మిస్టర్ స్పీకర్ :—ఈ 304లో చర్చ జరిగేటప్పుడు సభ్యులకు అవకాశం ఇవ్వడం - సబ్జక్టు దాటి చెప్పడం - ఇంత వేడి సృష్టించడం - అందువల్ల సమస్యలు ఏవి చర్చించాలనుకున్నామో అవి డైల్యూట్ అయిపోయే పరిస్థితి ఉంది - కాబట్టి ఇంత ముఖ్యమైన సమస్య వచ్చినప్పుడు - నర్సిరెడ్డిగారు ఇప్పుడు కలెక్టరు ఇచ్చింది సరిపోదు, మూడు వేల రూపాయలు ఇన్‌ష్యూరెన్సు వస్తుంది, అంతా

కలిపి మొత్తం అయిదు వేల రూపాయలే వస్తుంది. వారికి ప్రభుత్వం ఇంకా ఎక్కువ ఇవ్వాలి. ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి అని దానిని పర్స్యూ చెయ్యాలి గాని వేరే విషయాలు చెపితే ఎలా ? What all the Members want is that more money may be given. For that they may persuade and try to get more.

శ్రీ సి. నర్సిరెడ్డి :—ఈ సమస్య ముఖ్యమంత్రికి సంబంధించినది— వారు ఉంటే మాకు లాభం కలుగుతుంది, వారు లేకపోవడంవల్ల మాకు నష్టం కలుగుతున్నది— వారు లేనందువల్ల మీరు చెప్పగలరా అని అనుమానంగా ఉంది.

మిస్టర్ స్పీకర్ :—ఇంతటితో సమస్య అయిపోలేదు— మీరు మెమోరాండం ఇవ్వండి అది సి.ఎమ్. చెయ్యాలంటే....

( ఇంటరప్షన్సు )

శ్రీ పి. రామచంద్రా రెడ్డి :—ముఖ్యమంత్రిగారు యీ సభలో ఉండకుండా సినిమా స్యూటింగ్‌కు పెడితే యెట్లా ?.... 11–00 a. m.

మిస్టర్ స్పీకర్ :—జనార్దనరెడ్డి గారూ, I will not allow. ఇప్పటికే చాలా టైము అయిపోయింది, దాని వల్ల ఉపయోగం యేమిటి ? ఇక మాట్లాడడానికి నేను అనుమతించడం లేదు.

(ఇంటరప్షన్సు)

శ్రీ ఎం. బాగారెడ్డి :—ఇప్పుడు నర్సిరెడ్డిగారి ఆవేదన కాని శాసన సభ్యులు అందరి ఆవేదన కాని తమరు అన్నట్లుగా యీ శాసన సభలో యేన్నో సార్లు చూసినాము. ఒక డి.ఎస్.పి. ప్రశ్న వచ్చినప్పుడు దానిని ఒక గంట సేపు చర్చిస్తే వసంత నాగేశ్వరరావుగారు దానిని ఒప్పుకోలేదు. సాల్వ్ చేయలేదు, ముఖ్యమంత్రిగారు వచ్చి దానిని ఒక నిముషంలో ఒప్పుకున్నారు, సాల్వ్ చేసినారు. ఇప్పుడు ముఖ్యమంత్రిగారు వస్తే దీనికి యెక్కువ డబ్బు దొరికేది, సాల్వ్ అయ్యేది అని తప్ప....

(ఇంటరప్షన్స్)

శ్రీ యమ్. సాంబయ్య (నేరెళ్ళ) :—ఈ ఎక్స్‌గ్రేషియా రూ. 10,000 లకు పెంచాలని మా పార్టీ తరపున నర్సిరెడ్డిగారు అడగడం జరిగింది. కరీంనగర్‌లో నాంపల్లి కుటుంబానికి సజీవ దహనం జరిగినప్పుడు కాంగ్రెసు హయాంలో ఐదుగురికి రూ. 50,000లు డిక్లేర్ చేసినారు. ఇప్పుడు ముఖ్యమంత్రిగారు యిక్కడ ఉండి ఉంటే యీ హరిజన సమస్యకు న్యాయం జరిగేదని మా ఆవేదన. ఏదైతే కాంగ్రెసు హయాంలో రూ. 10,000 లు యివ్వడం జరిగిందో, దీనికి అది పాటిస్తే బాగుంటుంది.

( ఇంటరప్షన్ )

శ్రీ ఎం. బి. చౌహాన్ :— మా ప్రాంతంలో హరిజనులకు స్థలములు నడుపుకోవడానికి పర్మిషన్ యిస్తామని అన్నారు........

మిస్టర్ స్పీకర్ :— ఇస్తామన్నారు కదా.

( ఇంటరప్షన్ )

మనము 304 లో ఒక పద్ధతిని అవలంభిస్తున్నాము. పార్టీ లీడర్స్ కాని, ఒక్కొక్క రిప్రజంటేటివ్ కాని మాట్లాడడానికి అవకాశం వుంది. ఇప్పుడిది డిస్కషన్‌కు కాని, డిబేట్‌కు కాని ఆస్కారం లేదు. దీనిని ప్రొలాంగ్ చేయకండి. దీనికి 15 నిముషములు టైము యిస్తే గంట టైము తీసుకుంటే యెట్లా ? ఈ విషయంలో నాకు సహాయం చేయాలి.

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి :— వారికి యెక్కువ డబ్బు యిప్పించాలని అడిగినాము కాని అంతకన్నా వేరే యేమీ లేదు. మన ప్రక్కన ఉన్న కర్ణాటక రాష్ట్రంలో సిమిలర్ యిన్సిడెంట్స్‌లో రూ. 18,000 లకు ఎక్స్‌గ్రేషియా యిచ్చినారు. ఇక్కడ ఆ విధంగా యిమ్మని అడగ లేదు. కాని యింతకు ముందు యీ రాష్ట్రంలో రూ. 10,000 లు ఏ విధంగా యిచ్చినారో అంతవరకు యిమ్మని అడిగినాము.

( ఇంటరప్షన్ )

శ్రీ సి. నర్సిరెడ్డి :— మాకు అస్యూరెన్స్ అవసరం లేదు. దీనిని గురించి వారిని చెప్పమనండి.

శ్రీ వసంత నాగేశ్వరరావు :— గౌరవ సభ్యుల ఆవేదనతో పాటు ప్రభుత్వానికి కూడా ఆవేదన ఉంది. కొన్ని విషయాలలో కర్ణాటక ప్రభుత్వం యెక్కువ డబ్బు యివ్వవచ్చును. కొన్ని విషయాలలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం యెక్కువ డబ్బు యివ్వవచ్చును. నేచురల్ కెలామిటీస్ వచ్చినప్పుడు మన రాష్ట్ర ప్రభుత్వం యితర రాష్ట్ర ప్రభుత్వాలకంటే యెక్కువ చేసినది గతంలో మనందరికీ తెలుస్తూనే ఉంది. గౌరవ సభ్యులు అడిగిన దానికి యిప్పుడు తమరు చెప్పినట్లు యిప్పుడు యీ సోషల్ సెక్యూరిటీ స్కీము క్రింద రూ. 3,000 లు, మన ప్రభుత్వం అప్పు యిచ్చిన రూ. 1,000 యీ రూ. 4,000 లు తతిమ్మా విషయాలు చెప్పినారు, దానిని గురించి పరిశీలన చేస్తానని మనవిచేస్తున్నాను.

శ్రీ సి. నర్సిరెడ్డి :— నేను యేమన్నాను ? అధికారం లేని మంత్రి అని అంటే తప్పు యేమి వుంది ? ఇంత జరిగితే కూడా యింకా పరిశీలన అంటే యెట్లా ? వేరే ప్రాంతంలో యిచ్చిన తర్వాత కిదత్వంతో యీ పీడిత ప్రాంతంలో బాధపడుతూ ఉంటే........

శ్రీ వసంత నాగేశ్వరరావు :—I take objection. నాకు అధికారం ఉంది కనుకనే జాగ్రత్తగా మాట్లాడుతున్నాను. అధికారం లేకపోతే యిష్టం వచ్చేటట్లు మాట్లాడే వానిని. నాకు అధికారం ఉంది కనుకనే మాట్లాడే ముందు జాగ్రత్తగా మాట్లాడినాను. జాగ్రత్తగా, బాధ్యతగా యెట్లా మాట్లాడాలో నాకు తెలుసు. యిష్టం వచ్చినట్లు మాట్లాడడం కాదు. మాట్లాడే ముందు వెనుకముందు ఆలోచించి మాట్లాడాలి. కనుక వారు ఒకటికి రెండుసార్లు...

re : Closure of A.P. Carbides, Kurnool.

శ్రీ పి. వెంకటపతి :— అధ్యక్షా, ఈ విషయం గురించి యీ సభలో ఎన్నో సార్లు ప్రస్తావనకు రావడం జరిగింది. ఇప్పుడు దీనికి యీ ప్రభుత్వం యిస్తున్న జవాబులు, ఆ ఫ్యాక్టరీ యాజమాన్యం యిస్తున్న జవాబులు యీ రెండింటిమధ్య యీ కార్మికులు నిరుద్యోగులై వీధులలో అడుక్కుతినే పరిస్థితిలో నెట్టబడిన విషయం యీ సభ దృష్టికి తెస్తున్నాను. ప్రభుత్వం పనిలేకుండా ఉన్న వీరికి పని కల్పించి, తక్షణం ఆ ఫ్యాక్టరీని స్వాధీనం చేసుకొని, వారి నుంచి వసూలుచేసి అయినాసరే, యీ కార్మికులు తమ నేరం వల్ల నిరుద్యోగులు కాలేదు కనుక ఆ ఫ్యాక్టరీని తెరిపించే బాధ్యత ప్రభుత్వం తీసుకోవాలి. అందుకు ప్రభుత్వం యే విధమైన చర్యలు తీసుకోవాలో ఆలోచించాలి తప్ప బాధ్యత లేదని, వారు ఎలక్ట్రిసిటీ బిల్లులు కట్టక సంవత్సరాల తరబడి రూ 40 లక్షలు, 50 లక్షలు పేరుకుపోతూ ఉంటే వారు డిఫాల్టర్స్ కనుక వారు అది చెల్లించేవరకు కరెంటు కనెక్షన్ పునరుద్ధరించము అని ప్రభుత్వం చెప్పడము కాని దానిని బాధ్యత తీసుకోవడానికి ప్రభుత్వం నిరాకరించడం కాని, దానివల్ల నష్టపోతున్నది కార్మిక వర్గం. కాబట్టి కనీసం ప్రభుత్వం దాని బాధ్యతను తాత్కాలికంగా తీసుకొని ఆ కార్మికులకు పని కల్పించాలని, యింత కాలం నిరుద్యోగులుగా ఉన్నారు కాబట్టి వీరికి కొన్ని మాసాలు జీతాలు యిచ్చి ఆకలి బాధనుంచి బయటపడడానికి సహాయం చేయాలి, అనేక సందర్భాలలో కర్నూలు పట్టణములో సమ్మెలు, బంద్‌లు జరిగినవి. నిన్నటి రోజున హైదరాబాదు పట్టణానికి వందలమంది కార్మికులు కర్నూలు నుండి పాదయాత్రగా నడచివచ్చి యిచ్చట ప్రదర్శన చేశారు. సభా కార్యకలాపాలు వలన నిన్న రాలేదు ఈ ఇష్యూ. నిన్ననే ఈ ఇష్యూ వచ్చిఉంటే బాగుండేది. వారు హైదరాబాదు పట్టణానికి కర్నూలు నుంచి ఎన్నో కష్టాలు పడి నడిచి వచ్చారు. ఈ విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకొని వస్తున్నాను. వారు తయారుచేసి యిచ్చిన విజ్ఞప్తిని సభ ద్వారా తమరికి సమర్పిస్తున్నాను. 11-10 a.m.

( అర్జీని స్పీకరుగారికి అందజేసిరి )

మిస్టర్ స్పీకర్ :—దీనిని పిటిషనుగా ట్రీట్ చేస్తున్నాను.

శ్రీ వి. రాంభూపాల్ చౌదరి :— కర్నూలులో ఉన్నటువంటి ఎ. పి. కార్బైడ్సు ఫ్యాక్టరీ పవరు బేస్డు ఇండస్ట్రీ. అది ముఖ్యంగా బ్యాక్‌వర్డు ఏరియా అయినటువంటి రాయలసీమలో ఏర్పాటు చేయబడినటువంటి ఇండస్ట్రీ

అనే విషయాన్ని ప్రభుత్వం గుర్తుంచుకోవాలి ఆ విషయాన్ని ఈ ప్రభుత్వము గమనించవలసి ఉంది. ఏ పి కార్బైడ్స్ ఫ్యాక్టరీ స్థాపించి ఆరు సంవత్సరములు నాలుగు మాసాలు అయినది. అందులో రెండు సంవత్సరాల ఎనిమిది నెలల 29 రోజులు మూత పడి ఉంది. అప్పుడున్నటువంటి శ్రీ కె. శ్రీనివాసరావు గారి టైములో, జనార్ధనరావుగారి టైములో దీనిని సిక్ ఇండస్ట్రీగా చేశారు. ఈ ప్రభుత్వము మొదట 11 పైసలకు కరెంటు సప్లయి చేసి తరువాత 14 పైసలకు మార్చుకుని జి.ఓ. ఇస్యూ చేశారు. ఇప్పుడు అది సిక్ ఇండస్ట్రీ అయినది, రెండవసారి సిక్ ఇండస్ట్రీ అయినది. ఈ రోజు ఉన్న పరిస్థితులను బట్టి ఏ. పి. కార్బైడ్సు విషయంలో తీసుకోవలసిన చర్యలు గురించి సూచిస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ :- దీనిమీద హౌస్ కమిటీ ఉన్నది.

శ్రీ వి. రాంభూపాల్ చౌదరి : — ఈ రోజున ఉన్నటువంటి మేనేజిమెంటు ఎవరైనా కోరితే స్వాధీనము చేసే దానికి యిష్ట పడుతున్నారు ఇండియన్ ఆక్సిజన్ వారు అంటే తాతా కంపెనీకి సంబంధించిన వారు దీనిని తీసుకోవడానికి ముందుకు వస్తున్నారు, ప్రభుత్వము కనుక అనుమతి యిస్తే యింతవరకు చేసినటువంటి ఎలక్ట్రిసిటీ సప్లయి విషయంలో ప్రభుత్వ పరంగా గ్యారంటీ యిస్తే తప్పకుండా వారు తీసుకుంటారు. ఈ ఇండస్ట్రీని రివైవ్ చేసినట్లయితే 80 లక్షల రూపాయలు ప్రభుత్వానికి సేల్సుటాక్సు రూపములో వస్తుంది. దాదాపు ఎక్సైజు డ్యూటీ రెండు లక్షల రూపాయలలో ఈ ప్రభుత్వానికి 20 పర్సెంటు వరకు వస్తుంది. 50 లక్షల రూపాయలు కరెంటు బిల్లుద్వారా ప్రభుత్వానికి వస్తుంది. ఈ విధంగా చేసినట్లయితే దాదాపు 1000 మంది కార్మికులకు ఎంతో చేయూత నిచ్చినవారమవుతాము. ఈ ఫ్యాక్టరీ మూత పడితే కర్నూలు దాదాపు రెండు సంవత్సరాలు దాటి ఈ కార్మికులు వీధిలో వున్నారు, కాని ఇంతవరకు ఈ ఫ్యాక్టరీని మేనేజమెంటు లాకౌటు ప్రకటించలేదు ప్రభుత్వము ఇప్పుడైనా సహృదయంతో వారి పట్ల ప్రవర్తించి ముందుకు వస్తే బాగుంటుంది ఆ ఫ్యాక్టరీని తీసుకోవడానికి బ్యాంకర్సు ముందుకు వస్తున్నారు ఫైనాన్సియల్ ఇన్‌స్టిట్యూషన్సు ముందుకు వస్తున్నాయి ఈ ప్రభుత్వానికి నేను ముఖ్యంగా మనవి చేసేది ఏమిటంటే ఈ ఇస్యూను పొలిటికల్ ఏంగిల్‌లో చూడకుండా యిది ఒక కాంగ్రెసు యం. యల్. ఏ. కు సంబంధించిన ఫ్యాక్టరీ అనే దృక్పథంతో కాకుండా కార్మికుల యొక్క శ్రేయస్సును దృష్టిలో పెట్టుకుని రాష్ట్రానికి వచ్చే ఇండస్ట్రీని దృష్టిలో పెట్టుకుని ఆలోచించవలసిందిగా కోరుతున్నాను. సిక్ యూనిట్ అయినందువలన వారికి యిచ్చే కన్‌సెషన్స్ విత్‌డ్రా చేసుకోవడం వలన, జి. ఓ. ను విత్‌డ్రా చేసుకున్నందువలన నష్టాలకు దారి తీసింది. దీనిని తిరిగి నడిచేటందుకు ప్రయత్నం చేయండి. it is aviable Institution's వారికి బకాయీలు కట్టడానికి ఇన్‌స్టాల్‌మెంట్సు యివ్వండి. యూనిట్ తాతా కంపెనీ వారు తీసుకోవడానికి అంగీకరించం ప్రభుత్వానికి రావలసినటువంటి బకాయీలు విషయంలో రాయితీలు యివ్వండి. గవర్నమెంటు. రావలసినటువంటి సేల్సుటాక్సు విషయంలో ఇన్‌స్టాల్‌మెంట్సు యిస్తే బాగుంటుంది

ఇండస్ట్రీని రివైవ్ చేయాలనే దృక్పథంతో, ఆలోచనతో ప్రభుత్వము
వ్యవహరించాలని నేను విజ్ఞప్తి చేస్తున్నాను, డిమాండు చేస్తున్నాను.

శ్రీ నాయని నర్సింహారెడ్డి:—ఏ. పి. కార్బైడ్స్ కంపెనీ గత రెండు
సంవత్సరాలపైన నుంచి మూతపడి వున్నది. సుమారు 1000 మంది కార్మికులు
నిరుద్యోగులై వీధినపడి వస్తులుపాలై అనేక ఇబ్బందులకు గురి అవుతున్నారు.
అనేకసార్లు ఈ విషయాన్ని ఈ ప్రభుత్వము వచ్చిన తరువాత చర్చల రూపములో
ఈ హౌస్‌లో తీసుకుని రావడం జరిగింది. గత కాంగ్రెసు ప్రభుత్వ హయాములో
శ్రీ చెన్నారెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఈ ఇండస్ట్రీ గురించి ప్రస్తావన
వచ్చినప్పుడు ఈ ఇండస్ట్రీని బాగు చేయమని ఈ సభలో కోరడం జరిగింది. గత
ఆరు సంవత్సరాలలో రెండు సంవత్సరాల పైగా మూతపడి ఉంది. కాని
ఇండస్ట్రీ పొజిషను అట్లాగే ఉంది. ఈ ప్రభుత్వము యొక్క ఇండస్ట్రీ పాలసీ
ఏమిటో అర్థము కావడం లేదు. ఈ విషయం పట్ల ముఖ్యమంత్రిగారు గాని,
ఇండస్ట్రీస్ మంత్రిగారు గాని ఎక్కువ శ్రద్ధ తీసుకోవడం లేదు. ఆ ఫ్యాక్టరీ
కాంగ్రెస్ పార్టీ శాసనసభ్యునిది అయి ఉండవచ్చు. ఆ కంపెనీలో సుమారు 1000
మంది కార్మికులు పని చేస్తున్నారనే విషయాన్ని ప్రభుత్వము గమనించాలని
కోరుతున్నాను. ఆ కంపెనీని వెంటనే ప్రభుత్వము చేపట్టనైనా చేపట్టాలి, లేదా
వేరే ఎవరికైనా అమ్మి వారికి అన్ని సదుపాయాలు కల్పించి 1000 మంది
కార్మికులకు ఉపాధి కల్పించే కార్యక్రమం తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరు
తున్నాను. ఈ తెలుగు దేశం ప్రభుత్వము అధికారములోనికి వచ్చిన తరువాత
చాలా ఇండస్ట్రీస్ మూతపడిపోయినవి. ప్రభుత్వము ఎక్కువ శ్రద్ధ తీసుకోవడం
లేదు. దీని గురించి ప్రభుత్వము ఎక్కువ సీరియస్‌గా ఆలోచించడం లేదు.
ఉప్పల్‌లో ఉన్నటువంటి నాలుగైదు యూనిట్స్ మూత పడినవి. ఆల్టి కంపెనీ,
గంగప్ప కేబుల్స్, యూనిచల్, కృషి మొదలైన కంపెనీలు మూత పడినవి.
సర్ సిల్క్ ఫ్యాక్టరీ. డి.బి.ఆర్. మిల్స్ మూతపడినవి. ఈ మధ్యన డి.బి.ఆర్. 11-20 a.m
మిల్స్ తిరిగి తెరిచి మూడువేల మంది కార్మికులలో 1000 మంది కార్మికులనే
తీసుకున్నారు. అక్కడున్నటువంటి ఎంప్లాయీస్ నిరుద్యోగులైతే
ప్రభుత్వానికి నూతోమా చీమకుట్టినట్లయినా లేదు. మంత్రి రామచంద్రా రెడ్డి
గారు సమాధానం ఇస్తున్నారు. వారు చురుకయిన మంత్రివర్యులు.
కాని అధికారాలు లేవని అంటే మంత్రులకు కోపం వస్తుం
దేమో. మీరు అధికారాలను కల్పించి, ప్రజల సౌకర్యాలు కల్పించండి.
మీరు పది కాలాలపాటు వుండాలని మా ఆకాంక్ష. కాని ప్రజలకు లాభము
కలుగజేయకుండా చేసే పద్ధతి మాత్రం బాగులేదు. నేను చెప్పిన పరిశ్రమలను
వెంటనే తెరపించేదానికి ముందు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. అదే
విధంగా నిరుద్యోగులుగా వున్న కార్మికులను వెంటనే పని కల్పించే కార్యక్రమం
తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ ఎం. రామకృష్ణారావు:—అధ్యక్షా, కార్బైడ్ మొదలయిన అనేక
రకాల పరిశ్రమలు అనేకచోట్ల మూతపడి వున్నాయి. అనేకసార్లు వాటిని

గురించి ప్రభుత్వ దృష్టికి తెచ్చాము. కర్నూలులో వున్న కార్బైడ్ కంపెనీ సిక్ యూనిట్. ప్రభుత్వము 10-6-83 న ఒక జి.వో. నెం. 62 ఇష్యూ చేసింది. అప్పటి నుండి ఈ కంపెనీ పూర్తిగా మూత పడింది. ఇంతవరకు తెరవలేదు. గౌరవ సభ్యులు సూచించినట్లుగా దానిని టేకప్ చేయుటకు ముందుకు వచ్చిన కంపెనీ వారితో చర్చలు జరిపి ఏదో మార్గం అన్వేషించి మూతబడిన కంపెనీని తెరపించుటకు వెంటనే చర్యలు గైకొనాలి. మావైపు నుండి వచ్చిన సూచనలను ప్రభుత్వము ఆలోచించి మిగతా తగాదాలు ఎలా వున్నప్పటికీ, ఈ సిక్ యూనిట్‌ను ప్రారంభించడానికి దీనికి వున్నటువంటి ఎలెక్ట్రిసిటీ బకాయిలను-ఇండస్ట్రీస్ డిపార్టుమెంటు కమిషనర్ దీన్ని ప్రారంభించడానికి చేసిన సూచనలు దృష్టిలో పెట్టుకొని, 35-40 లక్షల రూపాయల కరెంటు బకాయిలను మూడు సంవత్సరాలలో వాయిదాల రూపంలో తీర్చే అవకాశం కల్పించాలి. ఇది నడవడానికి పరిశ్రమల కార్పొరేషన్ రెకమెండ్ చేసింది. దీనియొక్క వర్కింగు మానేజరు, ఇపుడున్న చైర్మన్ దీన్ని కంట్రోల్ చేయవచ్చు. ప్రభుత్వము యొక్క షేర్స్ ఎక్కువగా ఉన్నాయి. ప్రభుత్వమయినా దీన్ని టేకప్ చేయవచ్చు. దీని మానేజింగ్ డైరెక్టరు ఎవరన్నది దృష్టిలో పెట్టకోకుండా, దీన్ని ముందు నడిపించాలి. 20 కోట్ల రూపాయలు విలువచేసే ఈ కంపెనీ మూత పడడం వల్ల, అంత డబ్బు డెడ్ కాపిటల్ అయినందున అది ప్రభుత్వానికి మంచిది కాదు. దీన్ని అయినా దృష్టిలో పెట్టుకొని ఆలోచించాలి. వెయ్యి మంది నిరుద్యోగులుగా వున్న కార్మికుల పరిస్థితి ముఖ్యంగా ముందు ఆలోచించాలి. ఆ కార్మికులు కాలినడకన ఇక్కడకు వచ్చారంటే ఎంత శ్రమ పడ్డారో ప్రభుత్వము ఆలోచించాలని మనవి చేస్తున్నాను. వారు సి.ఎం. గారికి కలిసి మెమరాండమును యివ్వాలని వచ్చారు. కార్మిక శాఖ మంత్రి గారు ఆ మెమోరాండమును రిసీవ్ చేసుకొన్నారు. చాలా కాలం నుండి ఈ పరిశ్రమ మూతపడి వుంది, కనుక 2-3 నెలల ఎక్స్‌గ్రేషియా కార్మికులకు వెంటనే మంజూరుచేసి, ఫ్యాక్టరీ ఓపెన్ చేయుటకు తగిన చర్యలు తీసుకోవలెను. ప్రయివేటు మేనేజిమెంటు తీసుకోవడానికి వారికి అవకాశం కల్పించండి లేదా ప్రభుత్వమయినా టేకప్ చేయడానికి వెంటనే చర్యలు గైకొనాలి. అమరనాథరెడ్డి గారు చెప్పినట్లుగా, ప్రయివేటు మానేజిమెంటు వారు ముందుకు వచ్చినపుడు ఎలక్ట్రిసిటీ బోర్డు వారు వారిని నిరుత్సాహపరుస్తున్నట్లు తెలిసింది. అట్లా చేయనీయవద్దని కోరుతున్నాను. కార్మికుల పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని వెంటనే వారికి ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని కోరుతున్నాను.

చిన్నతరహా పరిశ్రమల శాఖమంత్రి (శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి) :— అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్ పారిశ్రామికాభివృద్ధి కార్పొరేషన్ లిమిటెడ్ వారు మెసర్స్ ఎ. పి. కార్బయిడ్ లిమిటెడ్‌ను 1975 లో ఉమ్మడి రంగములో ప్రమోట్ చేశారు. కంపెనీకి ప్రమోటర్‌గా శ్రీ కె. శ్రీనివాసరావును నియమించడం జరిగింది. రు. 623 లక్షల వ్యయంతో 27 వేల టి.ఎఫ్.టి. కాల్షియం కార్బయిడ్‌ను ఉత్పత్తి చేస్తుంది. కార్బయిడ్ లిమిటెడ్ నడవడానికి

అవసరమైన అదనపు నిధులను ఒరిజినల్ ప్రమోటర్స్‌ను సమాకూర్చనందున, వై.ఎస్. సుధాకర్ రెడ్డిని మరి కొంత మంది సహచరులను కంపెనీలో కొత్తగా ప్రమోటర్స్‌గా చేర్చుకోవడం జరిగింది. ప్రాజెక్టు వ్యయాన్ని 900 లక్షల రూపాయలకు తిరిగి మొత్తం మదింపు చేయడం జరిగింది. ఈ యూనిట్ 5-9-82 న ఉత్పత్తి ప్రారంభించింది. దక్షిణాది కంపెనీలతోబాటు ఇతర యూనిట్లకు విపరీతంగా పోటీ వున్నందువల్ల, 31-3-85 తో అంతమయ్యే కాలంతో అనగా 9 నెలల ఉత్పత్తులను సక్రమంగా వినియోగించ లేకపోయింది. ఈ కాలంలో కంపెనీ వినియోగ సామర్థ్యత చాలాతక్కువగా వుంది. అమ్మకాలు అధికంగా తక్కువగా వుండడంవల్ల బకాయిల మొత్తాన్ని వసూలు చేయడంలో కొన్ని యిబ్బందులు ఎదుర్కొవడంవల్ల, ఎ.పి. కార్బయిడ్ లిమిటెడ్ తీవ్రమయిన మూలధనం, పెట్టుబడుల మొదలగు సమస్యలకు గురయింది. కాల్షియం కార్బయిడ్ ఉత్పత్తి చేయడానికి బదులుగా, ఇతర విధమునైన వాటిని ఉత్పత్తి చేయాలా వద్దా అనేదాన్ని పరిశీలన చేసిన తరువాత, ఈ కంపెనీ ఫెర్రోసిలాకాన్ ఉత్పత్తి చేయడానికి నిర్ణయించింది. 12 వేల సి.పి.ఎ. ఫెర్రో సిలాకాన్ ఉత్పత్తి చేయడానికి అనుమతి పత్రాన్ని పొందిన తరువాత, దాన్ని ఉత్పత్తి చేస్తున్నది. ఈ కంపెనీకి భారతీయ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నిర్వహణ మూలధనం సదుపాయాలు సమకూర్చుచున్నది. బ్యాంక్‌లోని జమ ఖాతాలలో లెక్కలు సక్రమంగా లేనందువల్ల విద్యుచ్ఛక్తి వినియోగానికి గాను, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుచ్ఛక్తి బోర్డు మండలికి 1985 జూన్ మాసానికి బిల్లు చెల్లించలేదు. అందుచేత, 20-7-85 న ఈ కంపెనీ యొక్క విద్యుచ్ఛక్తి కనెక్షన్‌ను తీసివేశారు. కంపెనీకి వచ్చిన మొత్తం నష్టము 500 లక్షల రూపాయలు వుందని ఎ.పి. పారిశ్రామికాభివృద్ధి తెలియజేసింది. 28-2-1986 నాటికి నిలిచి వున్న అప్పులు 336 లక్షల రూపాయలు. దీనికి అదనంగా, ఎ.పి. రాష్ట్ర ఎలెక్ట్రిసిటీ బోర్డుకు 13.40 లక్షల రూపాయలు వుంది. మరో బకాయి చెల్లింపు విషయం వివాదాస్పదంగా వున్నందున అది కోర్టులో పరిష్కారము కావలసి వుంది. ఆ ప్రకారంగా మొత్తం అప్పులు 23 కోట్ల రూపాయలు వుంటాయి. ఎ.పి. కార్బయిడ్‌కు సంబంధించి పై తెలిపిన విషయాలను పరిశీలన చేసిన మీదట, ఆ పరిశ్రమ పునరుద్ధరణ కోసము, ఎ.పి. పారిశ్రామిక సంస్థ వైస్ చైర్మన్, మానేజింగ్ డైరెక్టరుకు ప్రభుత్వము ఆదేశాలను జారీ చేసింది.

కంపెనీ రాష్ట్ర విద్యుచ్ఛక్తి బోర్డుకు 40 లక్షల రూపాయలు వెంటనే చెల్లించాలి. మిగతా 14 లక్షల మొత్తాన్ని, రెండు నెలల వాయిదాలో చెల్లించాలి. ఇందుకు గాను సకాలంలో మిగులు మొత్తం సక్రమంగా చెల్లించడానికి బ్యాంకు ష్యూరిటీ యివ్వవలసి వుంటుంది. 40 లక్షల మొత్తాన్ని చెల్లించిన వెంటనే కంపెనీకి, రాష్ట్ర విద్యుత్ బోర్డు కరెంటు సరఫరాను ప్రారంభిస్తుంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుత్ బోర్డుకున్న 13.40 కోట్ల బకాయి క్లెయిమ్ కోర్టులో ఇప్పటికి పెండింగుగా వుంది. పై చెల్లింపు ఈ కేసు పరిష్కారానికి లోబడి వుంటుంది. ప్రభుత్వము ఆమోదించిన వృత్తి రీత్యా అనుభవమున్న మానేజింగ్ డైరెక్టరును కంపెనీ నియమించాలి. ఆంధ్రప్రదేశ్ పారిశ్రామి

కాభివృద్ధి సంస్థ నామ నిర్దేశన చేసిన వ్యవహారాలపై యాజమాన్యము ఒక సంఘాన్ని ఏర్పాటు చేయాలి. మానేజింగ్ డైరెక్టరు నిర్వహణా విషయాలను అతి సన్నిహితంగా పర్యవేక్షించాలి. కంపెనీ అధిక వ్యయాలను అదుపు చేయాలి. ఆంధ్రప్రదేశ్ పారిశ్రామికాభివృద్ధి సంస్థ పూర్తి కాలంగా పనిచేసే ఫైనాన్షియల్ డైరెక్టరు-జనరల్ మానేజర్ ఆర్థిక విభాగమును నియమించవచ్చు. ఆంధ్రప్రదేశ్
11-30 a.m. పారిశ్రామికాభివృద్ధి సంస్థ లిమిటెడ్ ఒక సమర్థుడైన ఆడిటర్‌ను నియమించవలసి వుంటుంది. విద్యుచ్ఛక్తి రేట్లలో ఎటువంటి రాయితీలు అనుమతించ రాదు. అమ్మకం పన్ను బకాయిలను ఆపి ఉంచాలి అనే విషయానికి సంబంధించి కంపెని విన్నపాన్ని ప్రభుత్వం అంగీకరించలేదు. వాస్తవంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుత్ మండలి పెద్ద మొత్తాన్ని క్లెయిమ్ చేసినప్పటికి, ఈ విషయంలో కోర్టులో ఉన్నప్పటికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుచ్ఛక్తి మండలి కార్బైడు కంపెనీకి 40 లక్షలు చెల్లించి వెంటనే విద్యుచ్ఛక్తి పునరుద్ధరించాలి ఆ తరువాత మిగతా 14 లక్షలు రెండు నెలవారీ వాయిదాలుగా చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం జరిగింది, గత సంవత్సరం ఆగస్టు సెప్టెంబరులో ఈ నిర్ణయాన్ని తెలియజేసిన ప్పటికి ఫ్యాక్టరీ తిరిగి తెరవడానికి కంపెని ఏ విధమైన కట్టుదిట్టమైన చర్యలు తీసుకొనలేదని తెలియజేస్తున్నాను.

శ్రీ ఎం. బాగారెడ్డి (జహీరాబాద్) :— అధ్యక్షా, ఇది జాయింటు వెంచరు ఫ్యాక్టరీ. ఒక కోటి 5 లక్షల రూపాయల ఎ.పి.ఐ.డి.సి.లి. కూడా దీట్లో ఇన్‌వాల్వు అయి ఉన్నాయి. ప్రభుత్వ పాలసీ, ఇండస్ట్రీస్ విషయంలో ఏ విధంగా పోతుందో నాకు అర్థము కావడంలేదు. ఇది ఒక ఇండస్ట్రీ అనే కాదు, మిగతా ఇండస్ట్రీలో కూడా చూస్తే మన రిసోర్సెస్‌ను పెంచుకోవలసిన టువంటి అవసరం ఎంతైనా ఉంది. కేవలం అల్కహాలే రిసోర్సెస్ అని కూర్చుంటే అది సరియైన పద్ధతి కాదు. మహారాష్ట్ర మనం చూశాము. వాళ్ల రిసోర్సెస్ పెరిగినాయి. ఏ ఇండస్ట్రీకి అయినా అప్స్ అండ్ డౌన్స్ వస్తూ ఉంటాయి. డిమాండు తగ్గుతూ పోతుంది ఈ రోజు కేల్షియమ్ కార్బైడు డిమాండు పెరుగుతూ ఉన్నది. ఒకప్పుడు కాంపిటిషన్ వచ్చి నష్టము వచ్చినా ఈ రోజు లాభానికి వచ్చే పరిస్థితి వచ్చింది. లాభానికి రాకపోయే పరిస్థితి ఉంటే ఇండియన్ ఆక్సిజన్ వారు రెస్పాన్సిబిలిటీస్ అన్ని మేము తీసుకుంటాము అన్నారు. ఫైనాన్సువాళ్లు కూడా వచ్చి మేము ఫైనాన్సు చేస్తామని అని అన్నప్పుడు, 800 మంది లేబర్ ఎంప్లాయి అయ్యే పరిస్థితి ఉన్నప్పుడు ఇది ఎట్లా అనిపిస్తూ ఉంది అంటే కాళిదాసు కథ తీరుగా ఉంది. చెట్టుమీద కూర్చుని అదే కొమ్మను కొట్టినట్లు ఉంది. అదే చెటుమీద కూర్చుని అదే కొమ్మను నరుకుతూ ఉంటే మన రిసోర్సెస్ ఎట్లా పెరుగుతాయి ? కాబట్టి దీనిని పొలిటికల్ యాంగిలులో కాకుండా 800 మందికి ఉద్యోగం కల్పించి కార్బైడ్సు డిమాండు పెరుగుతున్నది కాబట్టి, మనకు సేల్సు టాక్సు రూపముగాను, ఎక్సయిజు రూపముగాను ఎంప్లాయిమెంటు రూపముతోను మనకు ఎన్నో విధాల లాభము అయినప్పుడు, గవర్నమెంటుదే ఎ.పి.ఐ.డి.సి. కే 50 పెర్సెంటుకి మించి షేర్సు ఉన్నప్పుడు

ఎలక్ట్రిసిటీ అని అది అని అనడం బాగాలేదు. మంత్రిగారు తన పరిధిలో ఉన్న విషయం మటుకు చాల ఎఫెక్టివ్‌గా బాగానే చెప్పారు. ఇక్కడ ఉన్నటువంటి సభ్యులు కోరేది ఏమిటంటే ముఖ్యమంత్రిగారు సభలో ఉంటే ఈ ఇష్యూకి ఏదైనా సొల్యూషన్ వచ్చేది అని. ఈ శాసన సభలో కూర్చుని చర్చించి సమయం వృధాకాకుండా ఉండేది. నేను కూడా ఇండస్ట్రీస్ మినిష్టరుగా ఉంటిని. మంత్రిగారు వారి పరిధిలో చెప్పారు. అంతకు మించి మేము ఎంత చెప్పమని కోరినా న్యాయం కాదు. కాబట్టి ముఖ్యమంత్రిగారు ఉండి ఉంటే శాసన సభకు బాగుండేది. ఈ సమస్యలను ఇక్కడ ఎందుకు లేవదీస్తామంటే శాసన సభ సమయాన్ని వేస్టు చేయాలనే ఉద్దేశముతో కాదు సమస్యలకు సొల్యూషన్ కావాలనే ఉద్దేశమే మాకు ఉంటుంది. ముఖ్యమంత్రిగారు సమావేశంలో లేనందు వల్ల ఆ లోటు జరుగుతున్నది. ఏదైనా ఫైనాన్సింగు ఏజన్సీ ముందుకు వచ్చిన ప్పుడు. ఇండియన్ ఆక్సిజన్ వారు అన్నికండిషన్సు మేము ఒప్పుకుంటాము అన్నప్పుడు 800 మందికి ఉద్యోగాలు లభించేప్పుడు మన రిసోర్సెస్ పెరిగేప్పుడు ఊరికే ఎక్కువుంట్సు వ్రాసుకుని ఎలట్రిసిటీ మినిమమ్ చార్జెస్ ఇంత పెరుగుతూ అంత పెరుగుతూ పోతోంది. 60 కోట్లు అవుతుంది, 70 కోట్లు అవుతుంది, 100 కోట్లు అవుతుంది అని ఎక్కువుంట్సు వ్రాసుకుంటే లాభంలేదు. దాని సొల్యూషన్ కనుక్కునేందుకు మనం వచ్చినట్లయితే స్టేటు ఇంటరెస్టులో ఎవరు ముందుకు వస్తే వారికి ఇవ్వండి. లేదంటారా ఎవరికి ఇవ్వకపోతే గవర్నమెంటు తీసుకుని నడిపేయ్యండి, ఏదో విధంగా కొన్ని ఇండస్ట్రీస్‌ని డెవలప్ చేయాలి గాని మూసి వేసేయడమే మా పద్ధతి అనేది సరిఅయినది కాదు. రాష్ట్రానికి నష్టము వస్తుంది. రాష్ట్రం యొక్క రిసోర్సెస్‌ని పడగొడుతుంది అని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎన్. రామచంద్రా రెడ్డి:—అధ్యక్షా, ఆగష్టు, సెప్టెంబరు నెలలలోనే 54 లక్షలకు గాను 40 లక్షల రూపాయలు కట్టి 14 లక్షల రూపాయలకు బ్యాంకు గ్యారంటీ ఇస్తూ మన్త్లీ ఇన్‌స్టాల్‌మెంట్సులో పే చేస్తే గాని ఏవరు కనెక్షను ఇప్పించడానికి ఇండిపెండెంటు ఆడిటర్‌ను, మేనేజింగు డైరెక్టర్‌ను ప్రభుత్వం కొన్ని సలహాలు ఇస్తూ ఆ ప్రకారం నిర్ధారించినట్లయితే రివైవు చేయడానికి ఉన్న అవకాశాన్ని విషయాన్ని తెలియజేసినప్పటికి ఇంతవరకు ఏక్షన్ ఇనిషియేట్ కాలేదు. మించి 13.40 కోట్లు రూపాయలు బోర్డులో ఉంది. లాస్టుటైము తమ యొక్క ఆదేశానుగుణంగా మనం హౌసు కమిటీని కాన్‌స్టిట్యూట్ చేశాము. హౌసు కమిటీ రిపోర్టు వచ్చిన తరువాత దీనిని లోతుగా పరిశీలన చేసి తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

మిస్టర్ స్పీకర్:—ఒక ఎంటర్‌ప్రెన్యూర్ తీసుకోడానికి సిద్ధముగా ఉన్నాడు. ఇండియన్ ఆక్సిజన్ అనే కంపెనీ తీసుకోడానికి సిద్ధముగా ఉంది. మీ కండిషన్సు ఫుల్‌ఫిల్ చేయడానికి సిద్ధముగా ఉంది. మరి మీరు ఏమైనా ఏక్షన్ తీసుకుంటారా? ఇపుడు ఫ్యాక్టరీ క్లోజు అయింది. 800 మంది ఎంప్లాయీస్ సఫర్ అవుతున్నారు. ప్రతి సంవత్సరం ఇంటరెస్టు కూడా పెరుగుతుంది. Our policy is to see that Industries are run.

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి:—అధ్యక్షా, సిక్ ఇండస్ట్రీని రివైవు చేయాలనేటటువంటి ఉద్దేశంతోనే లాస్టు టైము కూడా ఈ నిర్ణయం తీసుకోవడం జరిగింది. అది మేజర్ ఇండస్ట్రీగా గుర్తించబడింది. రీసెంటుగా సిక్ ఇండస్ట్రీస్‌ని రివైవ్ చేయడానికి సెంట్రల్ గవర్నమెంటు కూడా ఒకబోర్డు కాన్‌స్టిట్యూట్ చేస్తున్నాము అన్నారు. ఈ మధ్య కాలంలోపల మన హౌసు కమిటి రిపోర్టు కూడా ఫైనలైజు అయితే దానిని బట్టి తరువాత ప్రభుత్వం ఆలోచిస్తుంది.

మిస్టర్ స్పీకర్:—హౌస్ కమిటీని దీనికి లింకప్ చేయకండి. దాని టరమ్సు వేరే వున్నాయి.

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి:—వాళ్ళ సలహాలను కూడా మనం పరిశీలన లోనికి తీసుకోవచ్చు. ఎందుకు నష్టము వాటిల్లినది. దీనిని రివైవు చేయడానికి అవకాశం ఉందా లేదా, ఎకనామిక్ వయబిలిటీ ఉందా? అని డిటేల్స్ చూస్తాము.

శ్రీ నాయని నరసింహారెడ్డి:—ముందు కంపెనీని ఓపెన్ చేసే పద్ధతి ఆలోచించండి. తరువాత మీ బాకీలు అన్ని వసూలు చేసుకోండి. ఒక పైసా వదిలిపెట్టకండి. ఎలక్ట్రిసిటీవారు పెట్టిన కండిషన్సు అన్ని ఇంప్లిమెంటు చేయండి. కాని మొదట ఇండస్ట్రీ ఓపెన్ చేయండి.

శ్రీ ఎన్. టి. రామారావు:—అధ్యక్షా, ఇప్పుడు ముఖ్యంగా దీని విషయంలో గౌరవనీయ సభ్యులకు అందరికి తెలిసిన విషయమే. ఇది మూత పడిన ఫ్యాక్టరీ అని. పూర్తిగా కార్మికుల మీద కార్మికుల మీద సానుభూతి ప్రభుత్వానికి ఉంది కాబట్టి ఏమిధంగా అయినా సరే ప్రధానమైనటువంటి ప్రాముఖ్యత శ్రామికులకే ఇవ్వబడుతుంది, వర్కర్సుకే ఇవ్వబడుతుంది. ఇప్పుడు ఈ కార్బైడ్సుకి సంబంధించినంత వరకు హౌసు కమిటీకూడా వేసినాము; అన్నది గౌరవనీయ సభ్యులకు అందరికి తెలుసు. వారు ఇంకా రిపోర్టు ఇవ్వలేదు. రెండవది సిక్ ఇండస్ట్రీస్ బిల్లు ఇప్పుడే గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారు ప్రవేశ పెట్టడం కూడా జరిగింది. కాబట్టి దానిని కూడా రిఫిర్ చేయవలసిన అవసరం ఉంటుంది. తమద్వారా వచ్చిన వార్తలనుబట్టి ఎవరైనా వస్తాను అంటే అది కూడా పరిశీలించడం జరుగుతుంది. లేకపోతే ఎవరైనా కనుక ఇప్పుడు తమరు చెప్పినట్లు వివరాలతో ఇచ్చినట్లయితే దానిని కూడా పరిశీలించడం జరుగుతుంది. ఏమైనా ప్రత్యేకంగా ప్రభుత్వం ఏవిధంగా సహాయం చేయాలో అది చేయడం జరుగుతుందని తమ ద్వారా మనవి చేస్తున్నాను.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:—గత శాసన సభ సమావేశంలోకూడా దీని పైన చాల వివరంగా చర్చ జరిగింది. నేను తమద్వారా ముఖ్యమంత్రిగారికి విజ్ఞప్తి చేసేది ఏమిటంటే ఈ విషయాన్ని కార్మికుల పట్ల సానుభూతితోపాటు ఇది కూడా గమనంలో ఉంచుకోవాలి. ఇది చాల కీలకమైన ఇండస్ట్రీ. వెయ్యి కుటుంబాలు సఫర్ అవుతూ ఉన్నాయి. ఇండియన్ ఆక్సిజన్ కంపెనీ తీసుకోడానికి సిద్ధముగా వుంది.

ఇపుడు యీ కార్‌బైడ్ ఫ్యాక్టరీకి ఎలక్ట్రిసిటీ బకాయిలు ఉన్న మాట వాస్తవం. 11-04 a.m.
లక్షల రూపాయలు వారు బాకీ పడ్డారు. ప్రభుత్వం వారు ఆ ఫ్యాక్టరీని తీసుకునే అవకాశం లేనపుడు కరెంటు విషయంలో కన్సెషన్ యిస్తే ఆ ఫ్యాక్టరీని రన్ చేయడానికి ముందుకు రావచ్చును. కాబట్టి ప్రభుత్వం ఆ విధంగా కరెంటు ఎర్రియర్స్ పేమెంటు విషయంలో కన్‌సెషన్ యివ్వాలని కోరుతున్నాను. ఎందుకంటే అక్కడ వెయ్యి మంది కార్మికులతో రెండువందల ఏభయి కుటుంబాలకు సంబంధించిన సమస్య యిది. ఇపుడు ప్రభుత్వం సర్‌సిల్క్ ఫ్యాక్టరీ విషయంలో కార్మికులకు ఎక్స్‌గ్రేషియా యిచ్చారు. అదే మాదిరిగా యీ కార్బైడ్ ఫ్యాక్టరీ కార్మికులకు కూడా ఎక్స్‌గ్రేషియా ప్రభుత్వం యిచ్చి కార్మికులు జీవించే విధంగా చూడాలి. పారిశ్రామిక అభివృద్ధిని రాష్ట్రంలో పెంపొందించడానికిగాను కొంత ఎలక్ట్రిసిటీ కన్‌సెషన్ యిచ్చి యీ ఫ్యాక్టరీ తెరిపించే విధంగా చూడాలని ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను.

డా. యం. వి. మైసూరారెడ్డి (కమలాపురం) :—ఇంతకు ముందు చిన్న తరహా పరిశ్రమల మంత్రిగారు కొన్ని కండిషన్స్ చెప్పారు. అవి ఆ ఫ్యాక్టరీ మేనేజిమెంటు వారికి ఇబ్బందికరంగా ఉంటాయి. ఇపుడు తాతాకు సంబంధించిన ఐ.టి.ఎల్. కంపెనీ వారు ఆ కార్బైడ్ ఫ్యాక్టరీని తీసుకోవడానికి ముందుకు వస్తున్నారు. ఆ ఫ్యాక్టరీ బై ప్రొడక్ట్సు ఆ కంపెనీ వారికి ఉపయోగంగా ఉంటాయి కాబట్టి ఆ విధంగా కంపెనీస్ రన్ చేయడానికి ముందుకు వస్తున్నారు. కాని ఐ.టి.ఎల్. కంపెనీ వారు ఏమి అనుకుంటున్నారంటే ప్రభుత్వం కొన్ని రాజకీయ కారణాలవల్ల యీ కంపెనీని వారికి యివ్వడానికి ఆలోచించవచ్చని అనుకుంటున్నారు. కాబట్టి ఆ కంపెనీవారికి ముఖ్యమంత్రిగారు పిలిపించి వారితో చర్చలు ఇనీషియేట్ చేస్తే వారు ఒప్పుకునే అవకాశం ఉంది. ఆ విధంగా ప్రభుత్వం ముందుకు వస్తే 1000 మంది కార్మికులకు సహాయం చేస్తున్నట్లు కూడా అవుతుంది. సిక్ యూనిట్స్‌కు ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ వారు సహాయం చేస్తామంటున్నారు. కాబట్టి వారిని కూడా పిలిస్తే బాగుంటుంది.

శ్రీ ఎన్. టి. రామారావు :—గౌరవసభ్యులు చెప్పిన దానితో ఏకీభవిస్తున్నాను. దీనిమీద ఒక హౌస్ కమిటీని వేసాము. వారితో సంప్రదించి ప్రభుత్వం యిందులో నిజానిజాలు తెలుసుకున్న తరువాత ప్రభుత్వం యీసమస్యను పరిష్కరించాలి. హౌస్ కమిటీవారితో ఆ కంపెనీవారు మాట్లాడవచ్చును.

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి :—హౌస్ కమిటీకి యీ ఫ్యాక్టరీని ప్రభుత్వం తెరిపించడానికి ఏమీ సంబంధం లేదు.

మిస్టర్ స్పీకర్ :—ముఖ్యమంత్రిగారు దీనిమీద చెప్పినతరువాత యింకా అభ్యంతరం ఏమిటి ?

డా. ఎం. వి. మైసూరారెడ్డి :—హౌస్ కమిటీ వారితో సంప్రదించాలని ముఖ్యమంత్రిగారు అంటున్నారు. కాని హౌస్ కమిటీ టెరమ్స్ అండ్

కండిషన్సు వేరు. కాబట్టి ప్రభుత్వం తరఫున ముఖ్యమంత్రిగారు ఆ ఐ.ఓ.ఎల్. కంపెనీ వారిని చర్చలకు పిలిస్తే ఫ్యాక్టరీ ఓపెన్ అయ్యే అవకాశం ఉంటుంది.

శ్రీ ఎం. నాగారెడ్డి :— ఈ సమస్య సాల్వ్ కావాలని ముఖ్యమంత్రిగారు యిపుడు మాట్లాడినారు. అందువల్ల హౌవుస్ కమిటీ వారు ఆ కంపెనీ వారితో మాట్లాడేకంటే ముఖ్యమంత్రిగారే మాట్లాడితే బాగుంటుంది. ఎందుకంటే యీ కార్బైడ్ ఇండస్ట్రీ మరల స్టార్టు అయితే రాష్ట్రానికి, కార్మికులకు లాభం చేకూరుతుంది కాబట్టి ముఖ్యమంత్రి గారే ఆ కంపెనీ వారితో చర్చలకు యినీషియేట్ చేయాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. టి. రామారావు :— ప్రత్యేకంగా ప్రభుత్వం వారే ఆ కంపెనీ వారితో మాట్లాడితే సానుకూలత ఏర్పడుతుందని సభ్యులు అంటున్నారు కాబట్టి ఆ కంపెనీవారిని పిలిపించి మాట్లాడడం జరుగుతుంది. దానికి అభ్యంతరం ఏమీ లేదు.

## CALLING ATTENTION TO MATTERS OF URGENT PUBLIC IMPORTANCE

### re : Shifting of Magnisium Factory from Srikakulam District

చిన్నతరహా పరిశ్రమల శాఖామంత్రి (శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి) :— అధ్యక్షా, ఏటా 75,000 టన్ను ఉత్పాదక శక్తితో మెగ్నీషియం ఉత్పత్తి చేయడానికి శ్రీకాకుళం జిల్లా టెక్కలి తహశీల్‌లో నెంకోల్పే మెసర్స్ శ్రీ సిలికాన్ కంపెనీకి 1986, సెప్టెంబరు 30వ తేదీన లైసెన్సు యివ్వడం జరిగింది. లైసెన్సు యిచ్చిన తేదీ నుంచి రెండు ఏళ్ళలోగా యీ కంపెనీ దీనిని అమలుచేయవలసి ఉంటుంది. ఈ చోటునుంచి యీ కంపెనీ మరో చోటుకు తరలించడానికి సంబంధించి ఆంధ్రప్రదేశ్ పారిశ్రామికాభివృద్ధి సంస్థ వద్ద ఎలాంటి సమాచారం లేదు. ఈ కంపెనీల వాటా మూలధనంక్రింద 11 శాతం పెట్టుబడి పెట్టేందుకు ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక అభివృద్ధి సంస్థ సూత్రప్రాయంగా అంగీకరించింది. అయితే ఆ పారిశ్రామిక అభివృద్ధి సంస్థ అందుకు ఒక షరతు విధించింది. అదేమంటే వాణిజ్యపరమైన ఉత్పత్తి మొదలయ్యే లోపల కంపెనీ ప్రమోటర్లు ఆంధ్రప్రదేశ్ పారిశ్రామికఅభివృద్ధిసంస్థ వాటాలకు తాము చెల్లించే డివిడెండ్సుకు పోనూ 15 శాతం ప్రీమియం చేర్చి అదే విలువతో లేక మార్కెటింగు విలువతో యీ రెండింటిలో ఏది ఎక్కువ అయితే దాని ప్రకారంగా కొనుగోలు చేస్తామని పారిశ్రామిక అభివృద్ధి సంస్థకు హామీ యివ్వాలి. ఈ ప్రోజెక్టుకు అవసరమైన చర్యలు తీసుకోవలసిందిగా కంపెనీవారిని కోరడం జరిగింది. ఈ ప్రోజక్టు పెట్టుబడి వ్యయం 58.50 కోట్ల రూపాయలు. భూమి కేటాయింపు, నీటిసదుపాయాలు' కొలు మంజూరువంటి వివిధ అంశాల మీద ఆమోదం యిచ్చే విషయం ప్రభుత్వం ముదుకుగా పరిశీలిస్తున్నది.

శ్రీ కె. ఎర్రం నాయుడు (హరిశ్చంద్రాపురం):— అధ్యక్షా, పారిశ్రామిక రంగములో వెనుకబడిన జిల్లా అయిన శ్రీకాకుళంలో సుమారు రూ. 400 కోట్ల రూపాయలతో సముద్రపునీరు ఆధారంగా మెగ్నీషియం తయారుచేసే కర్మాగారాన్ని నెలకొల్పుతున్న విషయాన్ని సభకు ఇపుడే మంత్రిగారు తెలిపారు. నెలరోజుల క్రితం అక్కడ స్థానిక దినపత్రికలలో ఈ మెగ్నీషియం కంపెనీ ఆంధ్రప్రదేశ్ నుండి ఇతర రాష్ట్రాలకు తరలిపోతున్నదని, రెడ్ సిలికాన్ సంస్థ వారు ఈ ఫ్యాక్టరీని కట్టుకోడానికి కొనుగోలు చేసిన భూములను తిరిగి రైతులకు అమ్మివేస్తున్నారని ప్రకటించడం జరిగింది. శ్రీకాకుళం జిల్లాకు రాక రాక ఏదో పెద్ద పరిశ్రమ వచ్చిందని సంతృప్తిచెందిన ప్రజలలో ఈనాడు అసంతృప్తి పేరుకుపోయినందున, మేమీ ప్రశ్న వేశాము. మన రాష్ట్రము నుండి ఇతర రాష్ట్రాలకు తరలిపోతుంది అన్నప్పుడు రైతుల నుండి కొనుగోలుచేసిన భూములను తిరిగి రైతులకు ఎందుకు అమ్ముతున్నారో సభకు స్పష్టంగా తెలియజేయాలని కోరుతున్నాను. అక్కడి మానేజిమెంటు ఏమంటున్నారంటె ప్రభుత్వం దగ్గర కొన్ని సమస్యలు పరిష్కారం కాకుండా వున్నాయి. ఇంకా ఏమీ తేలలేదు, కండిషన్ ప్రకారం మేము 2 సంవత్సరాలలోపల ప్రాజెక్టు పనిని ప్రారంభించాలి, ఇంకా చాలా సమస్యలు జిల్లా కలెక్టరు దగ్గర పెండింగులో వున్నాయి. అవి సత్వరమే పరిష్కారము కావాలని అంటున్నారు. కనుక ప్రభుత్వము దానిని దృష్టిలో పెట్టుకొని టైం లిమిట్ పెట్టి, పెండింగులో వున్న సమస్యలను క్లియర్ చేస్తామని స్పష్టంగా తెలియజేయాలి. ఈ మెగ్నీషియా కంపెనీ ఇతర రాష్ట్రాలకు ఏట్టి పరిస్థితులలోనూ తరలిపోకూడదు. ఒకవేళ మానేజిమెంట్ మానివేస్తే, రాష్ట్రప్రభుత్వమైనా చేపట్టుతుందని సభకు హామీ యివ్వాలని మనవిచేస్తున్నాను. 11-50 a.m.

శ్రీమతి వి. సరోజ (టెక్కలి):— అధ్యక్షా, ఈ మెగ్నీషియంకంపెనీ శ్రీకాకుళం జిల్లాలో టెక్కలికి సంబంధించింది. మెగ్నీషియా కంపెనీ వస్తుందని చెప్పి, ప్రజలు ఒక ధృవతారలాగా ఆశలు పెట్టుకొని వున్నారు. ఆ ఫ్యాక్టరీ ఒక శ్రీకాకుళమునకే కాదు, రాష్ట్రానికి, దేశానికి కూడా ధృవతారగా వుంటుంది. ఈ మెగ్నీషియా ఫ్యాక్టరీ స్థాపన ప్రపంచములో 7వ స్థానంలో ఆక్రమించి వుంది మన దేశం. సముద్రజలాల నుండి మాగ్నీషియా తయారు చేయడం, 400 కోట్ల రూపాయల పెట్టుబడితో సిలికాన్ సంస్థ వారు నెలకొల్పుటకు 1981 లో కేంద్ర ప్రభుత్వము దీనికి లైసెన్సు యిచ్చింది. కొన్ని ఆటంకాలను రాష్ట్ర ప్రభుత్వము కల్పిస్తున్నదని ప్రజానీకం ఆందోళన చేసినపుడు గత సంవత్సరములో ముఖ్యమంత్రిగారిని మేముకలిసినప్పుడు, వారు సహృదయంతో దీన్ని దృష్టిలోకి తీసుకోవడం, అందుకు 5 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగింది. [illegible] రిజర్వాయర్‌ను కట్టిన తరువాత త్వరితగతిన మెగ్నీషియా ఫ్యాక్టరీ వస్తుందని ప్రజలు ఎన్నో ఆశలు పెట్టుకొన్నారు, 1986లో రాష్ట్ర ప్రభుత్వము 132 కె.వి.సబ్ స్టేషన్ కూడా రాయివల్స దగ్గర యిచ్చివున్నారు. రోడ్ల శాంక్షన్ కూడా యిచ్చినారు. స్థల సేకరణ జరిగింది. గత నెలలో పత్రికలలో వచ్చిన

వార్తలను బట్టి ప్రజానీకం ఆందోళన పడుతున్నారు. ఫ్యాక్టరీకి రాష్ట్ర ప్రభుత్వము సహకారం లేనందువల్ల ఇతర రాష్ట్రాలకు తరలి పోతున్నది, ప్రజా నాయకులు చెప్పినదంతా గాలికి పోయిందని ప్రజలు అంటున్నారు. శాసన సభ్యులు ఎం.పి. అయిన అప్పలదొర గారు, వచ్చిన పత్రికా ప్రకటనను ఖండించ వలసి వుంది. అదేవిధంగా ప్రభుత్వము కూడా అన్ని విధాల పరిశ్రమలకు సహాయం చేస్తుందని, ఎక్కడికి తరలించే ప్రసక్తి లేదని పత్రికా ప్రకటన చేయాలని కోరుతున్నాను. తగిన సదుపాయాలు కూడా సిలికాన్ సంస్థకు ప్రభుత్వము అందజేస్తుందని హామీ యివ్వాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ జి. శ్యాంసుందర్ శివాజి (సోంపేట) :— అధ్యక్షా, నేనొక క్లారిఫికేషన్ అడుగుతున్నాను. మెగ్నీషియా ఫ్యాక్టరీకి కేంద్ర ప్రభుత్వము నుండి కావలసిన అనుమతి లభించిందా ? లేకపోతే, ఆ విషయం పెండింగులో వుందా ? ఫ్యాక్టరీ నిర్మాణానికి కావలసిన సదుపాయాలు కల్పించడానికి, మన రాష్ట్ర ప్రభుత్వము, వివిధ శాఖలు ఇంతవరకు ఎంత ఖర్చు చేశారు ? ఫ్యాక్టరీ నిర్మాణాన్ని ఏ ఆర్థిక సంస్థ సహకారంతో చేపట్టుతున్నారు ? అన్నిటి కంటే ముఖ్యంగా మన రాష్ట్ర ప్రభుత్వము ఈ ఫ్యాక్టరీ నిర్మాణానికి కల్పించ వలసిన సదుపాయాలు ముఖ్యంగా 1200 ఎకరాల భూమిని ఇంకా సేకరించలేదని పత్రికలలో వచ్చింది. అది నిజమైతే, స్థల సేకరణ గురించి శ్రీకాకుళం జిల్లా కలెక్టరుకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేస్తారా? సోదర శాసన సభ్యులు చెప్పిన ట్లుగా ఒకవేళ ఏ కారణంచేతనైనా ఫ్యాక్టరీ నిర్మాణానికి ప్రయివేటు సంస్థ వెనుకంజ వేస్తే రాష్ట్ర ప్రభుత్వము దాన్ని చేబడుతుందా ?

శ్రీ ఎన్. టి. రామారావు :—అధ్యక్షా, గౌరవ సభ్యులు తమ ద్వారా తెలిపారు. వెనుకబడిన ప్రాంతముంటే, పారిశ్రామికంగా అభివృద్ధి చేయడం ప్రభుత్వము యొక్క ధ్యేయము. పరిశ్రమల విషయంలో పరిపూర్ణమైన సహకారం చేయడం, ఏదయినా వచ్చేది వుంటే సంపూర్ణమైన సహకారం అందజేయడం ప్రభుత్వము యొక్క బాధ్యత. ఈ కంపెనీని వారికి యిచ్చిన మాట వాస్తవం. ఈ పరిశ్రమ ఏర్పాటు విషయంలో వారు 2 సంవత్సరాల గడువు కావాలని అడిగారు. 1985లో రిన్యూ చేయడం జరిగింది. రెండు సంవత్సరాలలో వారు ఈ సంస్థను ఏర్పాటు చేయవలసి వుంది. అక్కడ నుండి తీసివేసే పద్ధతి లేదు. వారిని మరొకసారి హెచ్చరిస్తాము. వారిచ్చిన హామీని పురస్కరించుకొని, ఆ కంపెనీ వారు ఆ ఫ్యాక్టరీని అక్కడే ఏర్పాటు చేయవలసిన బాధ్యత కంపెనీమీదుంది. ఈ విషయంలో ప్రభుత్వము కట్టుదిట్టమైన చర్యలు తీసుకొంటుందని మనవి చేస్తున్నాను.

శ్రీ జి. శ్యాంసుందర్ శివాజి:—స్థలం సేకరణగురించి రాష్ట్ర ప్రభుత్వము అలక్ష్యము చేస్తున్నది. శ్రీకాకుళం కలెక్టరు 1200 ఎకరాల భూమిని సమకూర్చాలి. అందుకుగాను టైంబౌండ్ ప్రోగ్రాం పెట్టి వెంటనే భూమిని సేకరించుటకు జిల్లా కలెక్టరుకు ఆదేశాలిస్తారా?

శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి:— 85 ఎకరాల పొలాన్ని ఇదివరకే కొన్నారు. అదనంగా 160 ఎకరాలు కావలెనని అప్లయి చేశారు. అది రెవిన్యూ డిపార్టుమెంటు పరిశీలనలో వుంది.

శ్రీ కె. ఎర్రం నాయుడు:—కోటి రూపాయల ఖర్చుతో 82 ఎకరాల స్థలాన్ని కొన్న మాట వాస్తవం. ఆ స్థలాన్ని తిరిగి రైతులే కొనాలని కంపెనీ వాళ్ళు నోటీసు యిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వాను వారు 120 ఎకరాల స్థలాన్ని ఇస్తామని అన్నారు కలెక్టరు ఇంకా క్లియర్ చేయలేదు, మేము కట్టడానికి వేరే ఆలోచన చేస్తున్నాము కాబట్టి మీ భూములను మీకు ఇస్తున్నాము అని చెప్పారు. అది ప్రభుత్వ దృష్టికి వచ్చిందా ?

శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి:—166 ఎకరాల పొలాన్ని యివ్వడం పరిశీలనలో వుంది. కలెక్టరుకు ఆదేశం యివ్వడమే కాకుండా అక్కడ రిజర్వాయర్ పూర్తి చేస్తేగాని ఈ పరిశ్రమను స్టార్ట్ చేయడానికి వీలు లేదు. దానికి సంబంధించిన ఇరిగేషన్ డిపార్టుమెంటు, 50 శాతం, ఇండస్ట్రీస్ డిపార్టుమెంటు 50 శాతం రిజర్వాయర్‌కు ఫండ్సు ప్రొవయిడ్ చేశారు. పరిశ్రమల బడ్జెటు నుండి 85 లక్షలు కేటాయించారు, రిజర్వాయర్ కంప్లీటు అవుతున్నది. ప్రభుత్వమిచ్చిన ల్యాండును సకాలంలో యివ్వడానికి, ఫ్యాక్టరీని అక్కడే ఎస్టాబ్లిష్ చేయడానికి హామీ ఇస్తున్నాను. ఎట్టి పరిస్థితులలోనూ అక్కడ నుండి షిఫ్టు కాదు.

re: Opening of Sirsilk Factory.

శ్రీ ఎ. నరేంద్ర:—నా అభిప్రాయం ఏమిటంటే, ఇంతకు క్రితం అనేక సార్లు చర్చకు వచ్చింది. కాబట్టి ముఖ్యమంత్రిగారు సమాధానం చెప్పితే బాగుంటుంది. 12.00 noon

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులురెడ్డి:—ఈ సభ ఇంత దాకా డిస్కషన్ చేసింది.

మిస్టర్ స్పీకరు:—యు కెన్ క్వశ్చన్... సి. ఎం గారు ఇక్కడే ఉన్నారు.

శ్రీ ఎ. నరేంద్ర:—దాన్ని క్వశ్చన్ చేయడం లేదు అండి. ఈ సమస్య అనేక సార్లు చర్చకు వచ్చింది ముఖ్యమంత్రిగారు రెండు, మూడు సార్లు హామీ ఇచ్చారు. ఈ ప్రశ్న సభలో వచ్చింది కాబట్టి ముఖ్యమంత్రిగారు చెప్పితే బాగుంటుంది. క్లారిఫికేషన్ అడిగే అవసరం లేకుండా ఉంటుంది.

మిస్టర్ స్పీకరు:—అప్పుడు సి.ఎం. గారు ఇంటర్‌ఫియర్ అవుతారు.

(ఇంటరప్షన్)

శ్రీ ఎన్.టి. రామారావు:—అధ్యక్షా, వారు స్టేటుమెంటు చదవకుండా నన్ను చెప్పమంటున్నారు కాబట్టి తమ అనుమతితో చెప్పుతున్నాను.

ఇది మూతపడిన సంగతి సభ్యులందరికి తెలిసిన విషయం. ప్రతిపక్షనాయకులు వారికి ముఖ్యంగా తెలుసు. దాని విషయంలో వర్కింగు క్యాపిటల్ విషయం వచ్చినప్పుడు ప్రభుత్వం ఒక నాలుగున్నర కోట్లు ఇవ్వడానికి సిద్ధంగా వుంది. 3 సంవత్సరాల లోపల నష్టాలను భరించడానికి కూడా, సంవత్సరానికి కోటిన్నర రూపాయలను కూడా ఇదివరకే అంగీకరించడం జరిగింది. కాని దాని వర్కింగ్ క్యాపిటల్ అయిదున్నర కోట్లు వస్తాయి, వచ్చినప్పుడు కంప్లీట్‌గా వారు ఏమో వయబులిటి ఏ విధంగా తీర్చడానికి వీలవుతుంది, అయిదున్నర కోట్లు ఇవ్వాలి అన్నప్పుడు ఏ విధమైన రిపోర్టు మాకు మీరు అందచేసే బాధ్యత ఉన్నది అన్నప్పుడు మొదట మేము సిటాం కమిటీ రిపోర్టు కోరడం, క్షుణ్ణంగా పరిశీలించి దాని విషయం వయబిలిటి చెప్పమన్నప్పుడు గౌరవసభ్యులకు కూడా తెలుసు. అప్పుడు దాని రిపోర్టు వచ్చినప్పటికి కూడా మేము ప్రతిపక్షాల నాయకులను పిలిపించాము. వారు రిపోర్టు కూలంకషంగా చర్చించారు అక్కడ. కొన్ని కండిషన్స్‌లో దాన్ని నడపవచ్చునన్నారు. వారానికి 7 రోజులు పనిచేయాలి, రోజుకు మూడు షిప్టులు పనిచేయాలి. ఇది ఓపెన్ చేసినప్పటికి కూడా లాభాలతో నడుస్తుందని నమ్మకం, విశ్వాసం కలుగడంలేదని నిర్దుష్టంగా వారు రిపోర్టు ఇవ్వడం జరిగింది. అది వారికి కూడా తెలుసు.

(ఇంటరప్షన్)

శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు (సిరిసిల్ల) :— మేము ఇవ్వలేదు.

శ్రీ ఎన్.టి. రామారావు :— సిటాం కమిటీ రిపోర్టు ఇచ్చింది. తమరు ఇచ్చారని కాదు. సిటాం మెంబర్స్ ద్వారా మిమ్మల్ని కూడా ప్రతిపక్షాలందరిని కూడా ఆనాడు సంప్రదించడం జరిగింది. దానిలో ఉన్న విషయాలు ఇవి. వారు చెప్పిన దాంట్లో ఇన్‌క్రీజింగు టర్నోవర్ ఆఫ్ ది ఫ్యాక్టరీ రు. 11 కోట్లు నుంచి 33 కోట్లకు పెంచమన్నారు. మూడు షిప్టులు పని చేయాలన్నారు. వారానికి సెలవు లేకుండా 7 రోజులు పని చేయాలన్నారు. ఇంక్రీజ్ కెపాసిటీ, రేషనలైజేషన్ ఆఫ్ లేబర్ ఫోర్స్ ఇవన్నీ కూడా కండిషన్స్ చెప్పి ఇవి అవలంభించినప్పటికీ కూడా లాభం వస్తుందని విశ్వాసం చెప్పలేమని నిర్దుష్టంగా వారు చెప్పడం జరిగింది ఆ రిపోర్టులో. వేరే మార్గం ఏదీ ప్రభుత్వానికి గోచరించలేదు. పూర్తిగా లిక్విడేట్ చేయడానికి ప్రభుత్వం నిర్ణయించుకున్నది. ఆ శ్రామికులకు, వారికి ఏమాత్రం కూడా నష్టం కలుగకుండా అత్యంత ప్రాధాన్యం వారికి ఇచ్చి పూర్తిగా, సరైన, సర్వసౌకర్యాలు కల్పించడం జరుగుతుందని మనవిచేస్తున్నాను. అదే విధంగా ఆనాడు ప్రభుత్వం వారు ఇచ్చే ఆర్థికపరమైన సహాయం మొదట వారికి వేరే ఉద్యోగాలు లభించకపోతే పని లేకపోతే, పని లభించకపోతే 70 శాతం జీతాలు ఇవ్వడం, రెండవ సంవత్సరం, పాతిక పర్సెంటు ఉద్యోగులకు వేతనాలు సంక్రమింపచేయడం, మన గవర్నమెంటు ఆఫ్ ఇండియా ద్వారా

జరుగుతుంది. కాబట్టి, ఆ విషయాల గురించి సర్వ విధాల న్యాయాలు కల్గించడం జరుగుతుందని మీద్వారా మనవిచేస్తున్నాను.

శ్రీ ఎ. నరేంద్ర :—అధ్యక్షా, ఈ సమస్య చాలా రోజుల నుంచి—మూడు సార్లు సభలో వచ్చింది గత సంవత్సరంలో రెండుసార్లు వచ్చింది. మళ్లీ అంతకు క్రితం ఒకసారి చర్చించడం జరిగింది. అయిన తరువాత ఆలోచిస్తున్నాము, ఆలోచిస్తున్నాము అని కూడా పెద్ద ప్రకటన ఒకటి మే ఒకటిన ముఖ్యమంత్రిగారు స్వయంగా చేశారు. ఇదే సభలో ముఖ్యమంత్రిగారు స్వయంగా ఇదే వేదిక మీద చెప్పడం జరిగింది. వారందరికీ కూడా ఇబ్బంది కలుగకుండా, తిండిలేకుండా వారు బ్రతకడానికి వీలు లేదు. వారికి ఏదో డబ్బుల రూపేణా అందచేస్తామని చెప్పడం జరిగింది. వెంటనే తెరిపిస్తామని అనేకసార్లు స్పష్టంగా హామీ ఇవ్వడం జరిగింది. చివరకు లిక్విడేట్ చేస్తామని ప్రకటించి న్యాయం చేకూరుస్తామని, న్యాయం కొరకు ఇంకా పోరాడుతున్నామని చెప్పు తున్నారు. లిక్విడేట్ అయిన తరువాత రావలసినవి ఎటువంటి స్థితిలో అయినా వస్తాయి. 75. 50 20 శాతం ఏది అయితే వేతనం ఇస్తున్నారో అది ఫస్టు ఇయర్, సెకండు ఇయర్, థర్డు ఇయర్‌లో ఇవ్వాలని ప్రకటించారో, వీరు ఇచ్చేది ఏమీ లేదు. అది సెంట్రల్ గవర్నమెంటు స్కీము, ఒక వేళ సిక్ యూనిట్ అయితే, డిక్లేరు అయితే, వారు ఏక్సెప్టు చేస్తే అప్పుడు ఆ కార్మికులకు వస్తేది. అందులో కండిషన్స్ అనేకం ఉన్నాయి, అవన్నీ ఇక్కడ చర్చించవలసిన అవసరం లేదు. నేను ఒకటే మీద్వారా అడుగుతున్నాను. లిక్విడేషన్ అవడానికి ఇన్ని రోజులటైమ్ ఎందుకు ప్రభుత్వం తీసుకున్నది? ఎందుకు మరి సిట్రా రిపోర్టు రాగానే అప్పుడు జూలై 1986 న ఈ సభలో పెద్దఎత్తున, అందరు అడిగిన తరువాత 22, 23 తేదీలోపల తెరుస్తామని హామీ ఇచ్చారు. తరువాత సిట్రా రిపోర్టు 7, 8 మాసాలు దాటిని తరువాత దీని మీద ప్రభుత్వం నిర్ణయం తీసుకో లేదెందుకు. రెండవది—ఇప్పుడు లిక్విడేట్ చేస్తే కార్మికులు అంతా ఏమైపోవాలి? ఉన్న కంపెనీలు ఇట్లాగే లిక్విడెట్ చేసుకుంటూ పోతే ఎలా? అనేక కంపెనీలు ఇందాక చర్చలకు వచ్చాయి. 7, 8 మూతపడి ఉన్నాయి మన రాష్ట్రంలో. ఈ రాష్ట్రంలో కార్మికులకు ఏ విధమైన ఇబ్బంది కలుగకుండా కార్మికయంత్రాంగం అంతా పని చేస్తున్నదని, లేబరు డిపార్టుమెంటు పని చేస్తున్నదని చెప్పారు. ఈ విధంగా పరిస్థితి ఉన్నప్పుడు ఆ కార్మికులకు మీరు చేస్తున్నటువంటిది, మీరు ఇచ్చిన హామీ ఎంతవరకు నిలుపుకున్నారు? అది క్లియర్ చేయవలసిన అవసరం ఉన్నది.

శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు :—అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రిగారు ఈ సిర్‌సిల్క్ ఫ్యాక్టరిని లిక్విడేట్ చేయడానికి ప్రభుత్వం నిర్ణయించుకుందనే వార్త ఇప్పుడు వింటే నిజంగా చాలా బాధాకరంగా ఉంది. దారుణంగా కూడా ఉన్నది. వారు మమ్మల్ని పిలిపించి మా ముందు సిట్రా కమిటీ రిపోర్టు పెట్టి పరిశీలించాలి అన్నారు. మేము పరిశీలిస్తామని, వెళ్ళి చూసి వస్తామన్నాము. తొందరగా చేయండి, వచ్చే నెల మొదటి వారం అన్నారు. సరే, 2 నెలలు

గడిచాయి, 8 నెలలు గడచిపోతున్నాయి. ప్రభుత్వం వారు అభిప్రాయానికి అప్పుడే వచ్చారు. మరి అవకాశం దొరకలేదు. మేము పరిశీలనచేసి వచ్చిన తరువాత మాకు కలిగిన అభిప్రాయాలు చెప్పడానికి అవకాశం లేకుండా రాష్ట్ర ప్రభుత్వము నిర్ణయం తీసుకున్నది. రాష్ట్ర ప్రభుత్వానికి అధికారం ఉన్నది లేదని చెప్పడం లేదు. వారు నిర్ణయానికి వచ్చారు. వారికి చెప్పిన సలహాదారులు ఎవరో, ఏ కారణం వల్లో గాని మేము స్వయంగా పరిశీలించినప్పుడు, మేము టెక్నోక్రాట్స్ కాకపోయినా, సిట్రా కమిటీ రిపోర్టును పూర్తిగా, క్షుణ్ణంగా చదివే ప్రయత్నం చేస్తున్నాము. టెక్నిషియన్స్, మేనేజరుతోసహా, మిగతా ఎకౌంట్స్ ఆఫీసర్లేకాకుండా టెక్నికల్ స్టాఫ్‌తో మాట్లాడి వివిధ పరికరాలను, యంత్రాలను కూడా స్వయంగా చూసి అవి అన్ని చూస్తే నిజంగా మన రాష్ట్రానికి అదృష్టకరమైన మంచి ఫ్యాక్టరీ నడిచింది, నడుస్తుందని దీన్ని అన్యాయంగా పాడు చేశారని, ఈ ప్రభుత్వం కాదు, ఆ ప్రభుత్వం కాదు, ఆ విధానాలే—ఒక్క బిర్లా కంపెనీకి అప్పచెప్పడం వల్ల, బిర్లా కంపెనీ మేనేజ్‌మెంట్ కంపెనీ ఇన్‌పుట్స్ సంపాదించే పరిస్థితిలో, సరుకులను అమ్ముకునే సందర్భంలో అన్ని సందర్భాలలో కూడా, ఆ ఫ్యాక్టరీని పరిపుష్టం చేసే ఉద్దేశ్యంతో కాకుండా, స్వార్థపరులు తమ కంపెనీ, తమ ఏజెన్సీ, సబార్డినేట్, బంధుమిత్రులు బాగా ఎదిగించుకోవడం, సంపాదించుకోవడానికి, అధికారులు కూడా బాగా సంపాదించడానికి అవకాశం కల్పించే విధంగా పరిశ్రమను పాడుచేయడం జరిగింది. కొన్ని సంవత్సరాలుగా అంటే, రెండు దశాబ్దాలుగా ఆ పరిశ్రమను ఉపయోగించుకుని కంపెనీని పాడుచేయడం జరిగింది. దానికి కారణం బిర్లా మేనేజుమెంటు వల్ల జరిగిందని స్పష్టంగా అర్థమయింది. ఆ వివరాలు, సాక్ష్యాలు చూస్తే బాధాకరంగా వున్నది. ఇన్నాళ్ళు ప్రభుత్వాలు ఎందుకు కళ్లు మూసుకుని ఉన్నది. అటువంటి దుష్టపరిపాలన సాగుతుంటే, దుర్మార్గంగా సాగుతుంటే దానిపై ప్రభుత్వం ఎందుకు కలిపించుకోలేదని బాధ కలిగింది. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత కూడా ఒకటి, రెండు, మూడు పర్యాయాలు తెరిపిస్తామని చెప్పడం జరిగింది. అప్పుడు ప్రభుత్వం ఇంత స్పష్టంగా చెప్పలేదు వారు కూడా బాధపడుతూ పరిశీలిస్తాము, ఆలోచిస్తామన్నారు. అందుకే మే ఒకటిన ప్రారంభం చేస్తామని పబ్లిసిటీ చేసి, అక్కడి కార్మికులకు ఆశ కల్పించడం జరిగింది. ఈనాడు ప్రభుత్వం దాన్ని తిరిగి స్టార్టు చేయడానికి ఆసక్తి ఉన్నదా లేదా ? అని అడుగుతున్నాను. నేను బాధ్యతగా మనవిచేస్తున్నాను. ఈ నాటికి కూడా ప్రభుత్వం నాలుగు, అయిదు కోట్లు పెట్టుబడి పెట్టి పరిశ్రమను పునఃప్రారంభించాలని, ఒక సంవత్సరం నడిపించండి, మేము దాన్ని నష్టాలు లేకుండా చేస్తామని అక్కడి మేనేజరుకు గ్యారంటీగా ఘంటాపథంగా చెప్పాలి.

12—10 p.m. మేము మాత్రమే కాదు అధ్యక్షా, ప్రతిపక్షనాయకులు, అధికార పక్షానికి సంబంధించిన స్థానిక ఎం. ఎల్. ఏ. గారు, ఛీఫ్ విఫ్ నారాయణరావుగారు కూడా మా వెంట వున్నారు. లేబర్ మినిష్టర్ గారు కూడా వున్నారు. వారు కార్మికుల యొక్క సమాధానానికి సంతృప్తి చెందారు. ఏదో ఒక విధంగా

కార్మికులకు ఉపాధి కల్పించి పరిశ్రమలను స్థాపించి నడిపించడానికి, పునర్నిర్మాణం చేసే అవకాశం వున్నది, మనం పునర్నిర్మాణం చేసే ప్రయత్నం చేద్దాము అని వారు మాతో ఎంతో విశ్వాసపాత్రంగా మాట్లాడారు. ఆ విశ్వాసంతోనే మేమూ వున్నాము. కానీ యిప్పుడు ప్రభుత్వం ఎందుకు తొందరపాటు నిర్ణయానికి వచ్చిందో తెలియడం లేదు. తమరి ఆలోచన ఏమిటో నేను చెప్పలేను కానీ, ఈ రాష్ట్రంలో యిప్పటికీ ఈ పరిశ్రమను ప్రారంభించడానికి అవకాశం వున్నది. మా నడుములు బిగించి జీతాలు చాలినా, చాలకపోయినా, ఈ పరిశ్రమను నడిపించి తీరతాము అని మేనేజర్స్ చెబుతున్నారు. కార్మికులు చెబుతున్నారు. వారి జీత భత్యాలకు సంబంధించిన కారణంగా పరిశ్రమ మూతపడిందని విని వారు బాధపడుతున్నారు. మేము జీతం తగ్గించుకుంటాం, కష్టపడతాము, పరిశ్రమను నడిపించుకుంటాము మాకు ఇది కామధేనువు అని చెప్పి కార్మికులు బాధపడుతున్నారు. వారి కష్టసుఖాలను గురించి వేరే చెప్పనవసరం లేదు. నాలుగువేల కుటుంబాలవారు, ప్రక్క ఫ్యాక్టరీలో పని చేస్తున్నవారు కడుపు నిండా తింటూ వుంటే, ఈ కార్మికులు పొయ్యిలో నిప్పు లేక, పొయ్యిమీదకు ఏమీ లేకుండా వున్నారు. ఎందుకు మనకు అన్నం లేదని పిల్లలు అడిగితే తల్లిదండ్రులు ఏడ్వవలసి వస్తున్నది. ఇలాంటి దౌర్భాగ్య పరిస్థితిలో వున్నారు. మీరు మూడు సంవత్సరాల జీతాలు యిచ్చినా, సెంట్రల్ గవర్నమెంట్ వారు ప్రత్యేక రాయితీలు యిచ్చినా, పరిశ్రమను మాత్రం పునరుజ్జీవింపచేయాలి. కార్మికులకు ఉపాధి కల్పించాలి. వేలాది కార్మికులను అత్యంతదయనీయ, దౌర్భాగ్య స్థితిలో, కరువు రాకుసిక గురి చేయవలసి వస్తుంది. ఇది మన రాష్ట్ర గౌరవానికే భంగం. కొన్ని యిబ్బందులు రావడం నిజమే. మూడు, నాలుగు కోట్ల రూపాయలు యివ్వండని చెప్పవచ్చు. రేపు దీన్ని ఎవరికి అమ్మినా, ఏ ప్రయివేట్ పార్టీకి అమ్మినా వారు దాని పునరుద్ధరణ చేసి, పునరుజ్జీవింప చేస్తారు పెట్టుబడి పెడతారు. పెట్టుబడిదార్లుగా కోట్ల రూపాయలను సంపాదిస్తారు. మన ప్రభుత్వం ఎందుకు పేరు సంపాదించకూడదు? మన కార్మికులకు ఎందుకు భృతి కల్పించకూడదు? సిక్ అయిందని భయం వద్దు. సిక్ చేసిన వారు వున్నారు. ఇకముందు మన ప్రభుత్వ రంగంలో పునరుద్ధరించే ప్రయత్నం చేస్తే తప్ప కార్మికులకు న్యాయం జరుగదు, ఈ రాష్ట్రానికి పొలిటికల్ గా ఏ మాత్రం మంచి పేరు రాదు. ముఖ్యమంత్రిగారికి మరొకసారి నా తరపున, నా పార్టీ తరపున, వేలాది కార్మిక కుటుంబాల తరపున విజ్ఞాపన చేస్తున్నాను. మీరు స్వయంగా ఎవరికైతే ఉపాధి కల్పిస్తామని విశ్వాసం కల్పించారో, వారికి మీరు మంచి నిర్ణయం చేస్తారని ఎవరైతే అనుకుంటున్నారో, ఆ కార్మికులందరి తరపునా వారికి మేలు చేయవలసిందిగా కోరుతున్నాను. మిమ్మల్ని ఇరకాటంలో పెట్టి ఆందోళన చేయాలనే వుద్దేశం మాకు లేదు. జీవకారుణ్య దృష్టితో, కార్మికుల శ్రేయస్సు, రాష్ట్ర శ్రేయస్సు, పారిశ్రామిక ప్రగతి దృష్ట్యా సాహసంతో మంచి నిర్ణయం చేయండి. నాలుగు కోట్ల రూపాయలు ఖర్చయినా సరే ఒక సంవత్సరంలో నష్టాలు లేకుండా చేసుకుంటాం అని కార్మికులకు మీరు

వాగ్దానం చేశారు. లేబర్ మినిస్టర్, చీఫ్ విప్ కూడా వున్నారు. వారి మనసులలో కూడా పరిశ్రమను పునఃప్రారంభించి సాహసంతో ముందుకు నడిపించాలని వుంది. దయచేసి ఏమాత్రం అనుమానం వచ్చినా దానికి స్టే ఆర్డర్ యిప్పించి నిలబడేలా చేయండి. తిరిగి మరొకసారి ఆలోచించి, ప్రారంభించండని మనవి చేస్తున్నాను.

శ్రీ యం. బాగారెడ్డి :— అధ్యక్షా, 1986 అక్టోబర్ 24 నాడు ముఖ్యమంత్రి గారు వారిఛాంబర్‌కు అపోజిషన్ లీడర్స్ అందరినీ ఆహ్వానించి ఆ రిపోర్టును గురించిమీ అభిప్రాయం ఏమిటని అడిగారు. నేను డిటెయిల్స్‌లోకి పోవడం లేదు. నిన్న తమరి అనుమతితో డిటెయిల్స్ చెప్పాను. నిన్న ముఖ్యమంత్రిగారు లేరు కనుక నేను యిప్పుడు కొన్ని పాయింట్స్‌ను చెబుతాను. అక్టోబర్ 24 నాడు వారు అడిగినప్పుడు 'దాన్ని మేము చదివి చూశాము. మేము ముఖ్యమంత్రిగారిని 'మాకు కూడా అవకాశం యివ్వండి. మేము కూడా వెళ్ళి చూసి వస్తాము. ఫ్యాక్టరీని' అని రిక్వెస్టు చేస్తే, వారు మంచిది అన్నారు. తరువాత మాట్లాడి, నిర్ణయం తీసుకుంటామనే నిర్ణయం కూడా ఆనాడు తీసుకోవడం జరిగింది. నవంబర్ 8 నాడు, నేను, శ్రీ రాజేశ్వరరావుగారు, శ్రీ రాఘవరెడ్డిగారు, శ్రీ నర్సిరెడ్డిగారు, అందరం కూడా ఫ్యాక్టరీకి వెళ్ళడం జరిగింది. మాతోబాటు చీఫ్ విప్ గారు, లేబర్ మినిష్టర్ గారు కూడా వచ్చారు. నేను ఒక విషయం ఈ సందర్భంగా ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకు రాదలచుకున్నాను. ఫ్యాక్టరీకి వెళ్ళి చూడగా ఆల్ ఆఫ్ సడన్ ఫ్యాక్టరీ ఆగిపోయినట్లుగా కనబడింది. బట్ట కొంత మిషన్‌లోను, కొంత బైట వుండి పోయింది. నడుస్తున్న ఫ్యాక్టరీ ఒక్కసారిగా ఆగిపోయినట్లు కనబడింది. ఈ ఫ్యాక్టరీ నష్టాల వల్ల ఆగిపోయిందికాదు. అందులో ఏ మాత్రం నిజం లేదు. అంతా మిస్ మేనేజ్‌మెంట్. అమెరికా, న్యూయార్కుల దగ్గర నుండి హైదరాబాద్ వరకు వారి ఆఫీస్‌లు వున్నాయి. పూర్తి మిస్‌మేనేజ్‌మెంట్‌తో ఫ్యాక్టరీని నడుపుతున్నారు. వేజెస్‌ను యింక్రీజ్ చేసే విషయంతో మేనేజ్‌మెంట్ వారికి. వర్కర్సుకు మధ్య తగాదా వచ్చి ఫ్యాక్టరీ ఆగిపోయినట్లు తప్ప, ఎక్స్‌పర్ట్స్ ఎవరు రిపోర్టు యిచ్చినా ఫ్యాక్టరీ నష్టాలతో వున్నందువల్ల ఆగిపోయిందని ఎక్కడా లేదు. ఈ మిస్‌మేనేజ్‌మెంట్‌ను ఆపితే లాభాలు వచ్చే ఫ్యాక్టరీ అది నాలుగువేల మంది వర్కర్స్, ఉద్యోగులు అందరూ కూడా 'మేము శాక్రిఫైస్ చేసి లాభాలతో నడిపిస్తాము. ప్రభుత్వం రూ. 4 కోట్ల 60 లక్షలు శాంక్షన్ చేయాలి' అని కోరారు. లేదా బిర్లా వారైనా యివ్వాలని కోరారు. ఆరోజు సాయంత్రందాకా మాతో పాటు ఇంద్రారెడ్డి గారు కూడా అక్కడే, ఫ్యాక్టరీలో వున్నారు. ఆపరేటివ్ సెక్షన్ నుండి మార్కెట్ సెక్షన్ దాకా వున్న వర్కర్స్ అందరూ, వారు ఏ పొలిటికల్ పార్టీకి చెందినవారైనప్పటికి- కాంగ్రెస్ వారు కానివ్వండి, బి.జె.పి. వారు కానివ్వండి, తెలుగుదేశం వారు కానివ్వండి, సి.పి.ఐ. వారు కానివ్వండి-మేము అడిగినప్పుడు వారు ఒకే మాట చెప్పారు. మేము ఎన్ని కష్టాలనైనా భరించి ఈ ఫ్యాక్టరీని నడుపుతామని

వారు అన్నారు. ఆ ఫ్యాక్టరీకి యిన్‌డైరెక్టు యిన్‌కం చూస్తే, సంవత్సరానికి రూ. 2 కోట్లపైన సేల్స్ ట్యాక్స్ కట్టే ఫ్యాక్టరీ, యిన్‌డైరెక్టు యిన్‌కం బాగానే వుంటుంది. రిసోర్సెస్ బాగానే వున్నాయి. ఈ ఫ్యాక్టరీ విషయంలో నిపుణులని తమ అభిప్రాయం చెప్పమని చెప్పి రిపోర్టును యిచ్చిన మీదట ముఖ్యమంత్రి గారు దానిమీదనే డిపెండ్ అయి, అపోజిషన్ లీడర్స్‌ను మరలా పిలిచి, అడిగినప్పుడు, మేమంతా కూర్చొని రిపోర్టును యిచ్చాము. ఇంద్రారెడ్డి గారికి రిపోర్టును పంపించడం జరిగింది. పంపించి కొన్ని నెలలు అయింది. సుమారుగా రెండు, మూడు నెలలు అవుతోంది. తరువాత మేము, అపోజిషన్ వారము ఇంద్రారెడ్డి గారిని కానీ, ముఖ్యమంత్రిని కానీ కలసి చర్చించడం జరగలేదు. ఆ ఫ్యాక్టరీని క్లోజ్ చేస్తాము, లిక్విడేట్ చేస్తాము అనే మాట ఒక విధంగా రాష్ట్రానికి దురదృష్టకరమైన విషయం. అది 4 వేల కుటుంబాలకు చావు దెబ్బగా వుంటుంది. కనుక యిటువంటి నిర్ణయం తీసుకోకుండా ముఖ్యమంత్రిగారు పునరాలోచన చేసి ఈ ఫ్యాక్టరీని నడిపించడానికి పూనుకోవాలి. బిర్లా వారో, మిగతావారో తీసుకుంటామనేది కాదు. ప్రభుత్వం తన చేతిలోకి తీసుకొని, వర్కర్స్‌తో బాటు ప్రభుత్వం కూడా కొంత శాక్రిఫైస్ చేయడానికి సిద్ధపడి నడిపించాలి. ప్రభుత్వానికి నష్టం వచ్చినప్పటికి యిండైరెక్టు లాభాలు, గ్రాస్‌గా లాభాలు వుంటాయి కనుక పునరాలోచించి ఫ్యాక్టరీని ఓపెన్ చేయించాలి. ఈ శాసనసభ ద్వారాను, పత్రికా ప్రకటనల ద్వారాను ప్రజలకు ఆశలు రేకెత్తించడం జరిగింది. పక్క ఫ్యాక్టరీ బాగా నడుస్తూ వుంటే, ఈ ఫ్యాక్టరీ మూతపడి వుంటే, వేలాది కుటుంబాలు అన్నమో రామచంద్రా అని అలమటిస్తుంటే, దాన్ని నడిపించాలనే వుద్దేశం మా పార్టీకి వుందని ప్రభుత్వానికి మనవిచేస్తూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ నాయని నరసింహారెడ్డి :— అధ్యక్షా, ఈరోజు సర్ సిల్క్ ఫ్యాక్టరీ 12-20 p.m. గురించి ముఖ్యమంత్రిగారు చెప్పినటువంటి వార్త వింటే చాలా బాధాకరంగా ఉంది. దాదాపు 20 వేలు, 30 వేల మంది, నాలుగు వేల మంది కార్మికులకు సంబంధించి ఇంటికి 5 చొప్పున అయినా 20 వేల మంది జీవనాధారానికి సంబంధించినటువంటి ఇండస్ట్రీ ఇది. ఇది ఆదిలాబాదు జిల్లాలో ఉంది. తెలంగాణాలో చాలా వెనుకబడిన జిల్లా అది. ఆ జిల్లాకు ముఖ్యమంత్రిగారు ఇచ్చినటువంటి బహుమతి ఇది. ఇది న్యాయం కాదు. మరి అక్కడ ఈ ఫ్యాక్టరీ జనమే మీ ఎమ్.ఎల్.ఏ.ను గెలిపించారు. ఆయన ఇప్పుడు చీఫ్ విప్‌గా ఇక్కడ ఉన్నారు. వారికి ఈ విధముగా చేయడం న్యాయం కాదు. అక్కడ లెక్కలు చూస్తే అది లాభంలో ఉంది. బిర్లా, మేనేజిమెంటు బోర్డువారు లాభాలతో కోటీశ్వరులు అయినారు. కాని కార్మికులకు న్యాయం జరగలేదు. అక్కడ వారికి ఉన్న జీతాలు తక్కువ. ఇది తెలంగాణాలోని బేక్‌వర్డ్ జిల్లాకు సంబంధించిన విషయం. ఆ కంపెనీకి లాస్ లేదు. మోసం చేసి లెక్కలన్నీ ప్రభుత్వానికి చూపించడం జరుగుతోంది. దయచేసి ముఖ్యమంత్రిగారు ఇంటరెస్ట్ తీస్కొని అది తిరిగి వచ్చేటట్టువంటి కార్యక్రమం చేయాలి. కొంతమంది కార్మిక నాయకులు నన్ను కూడా

కలిసాటు. ఇప్పుడు వేజ్ రివిజన్ సమస్య కాకుండా పాత జీతాలతో పని చేసి కనీసం ఒక పూట తిండి తినే అవకాశం అయినా కల్పించాలి అన్నారు. ముఖ్యమంత్రిగారిని రెక్వెస్ట్ చేయాలని మమ్మల్ని అడిగారు. కాబట్టి మేము ముఖ్యమంత్రిగారిని కోరేది ఏమిటంటే వారు దీనిని సహృదయముతో, మంచి భావముతో ఆలోచించి ఆ కంపెనీని తిరిగి ప్రారంభించే కార్యక్రమం తీసుకొని కార్మికులందరకు పని కల్పించేటటువంటి ఏర్పాటు చేయాలి నేను మా పార్టీ తరఫున అపీలు చేస్తూ వారిని కోరుతున్నాను.

శ్రీ ఎమ్. రామకృష్ణారావు :— ఈ సర్ సిల్క్ ఫ్యాక్టరీకి ప్రతిపక్ష నాయకులు అంతా పోయి చూసి వచ్చి ఆ ఫ్యాక్టరీని నడిపించవలసిన అవసరం గురించి ఒక కమిటీగా ఇదివరకే వివరించారు. అక్కడ ఉన్నటువంటి కార్మికుల యొక్క పరిస్థితి, ఆ ఫ్యాక్టరీని తెరవవలసిన పరిస్థితి గురించి వివరించారు. అసలు ఇప్పుడు ఇండస్ట్రియల్ పాలసీలో సిక్ ఇండస్ట్రీస్ అన్నిటిని ఏమిచేయాలనేది, ఏ విధంగా తెరిపించాలనే విషయములో ప్రభుత్వం సరయిన బాధ్యత తీసుకొని వాటిని తెరిపించడానికి సరయిన చర్యలు తీసుకోవాలి. ఒకవేళ సిక్ ఇండస్ట్రీగా ఉంటే ఏవిధంగా తెరిపించాలి, అక్కడ ఉన్నటువంటి కార్మికులకు ఉపాధి ఏ విధంగా కల్పించాలి అనే ఆలోచన చేయాలి. అక్కడ సర్ సిల్క్ ఫ్యాక్టరీ యాజమాన్యం దృష్టితో కాకుండా, వర్కర్స్ను దృష్టిలో పెట్టుకుని వారి పరిస్థితి ఎట్లా మెరుగుపరచాలి అనేది ఆలోచించి చేయాలి. వారు ఉపవాసముతో చావకుండా చూడాలి. మహబూబ్‌నగర్ జిల్లాలో చచ్చిపోతున్నారని చెప్పినప్పుడు ఎంతమందయినా పనికి రమ్మనండి కడుపునిండా తిండిపెడతామని చెప్పి మహబూబ్‌నగర్ దాని మీద ముఖ్యమంత్రిగారు చెప్పారు. ఈ ఫ్యాక్టరీలో పని చేస్తున్నటువంటి కార్మికులు పని చేస్తాము అంటే అక్కడ పనిలేదు, తిండి ఎట్లా, పని కల్పించండి పని చేస్తాము అంటున్నారు. ప్రభుత్వం ఈ విషయములో జోక్యం కల్పించుకొని వారికి పని కల్పించి సరయినటువంటి భృతి కలిగించాలని మీ ద్వారా ముఖ్యమంత్రిగారికి ప్రత్యేకంగా మనవి చేస్తున్నాను.

శ్రీ ఎన్. టి. రామారావు :— గౌరవనీయ సభ్యులు తమ ద్వారా సూచించిన సూచనలను అన్నిటిని కూడా నేను వినడం జరిగింది. అయితే ఒక బాధ వహమైన విషయం. ప్రభుత్వం కూడా ప్రజాసామ్య పద్ధతిలో ప్రజలకు సంబంధించినదే. ప్రజల డబ్బుతో ఇక్కడ వ్యవహారం నిర్వహించుచున్నదే. కాబట్టి ఆ ధనం ఖర్చు పెట్టే విషయములో కూడా సరయినటువంటి న్యాయం భవిష్యత్తులో ఆశాజనకంగా ఉంటుంది అనేటప్పుడు తీసుకోవలసిన నిర్ణయం ఎప్పటికప్పుడు పరిశీలించవలసి ఉంటుందని నేను మనవి చేస్తున్నాను. ఈ సర్ సిల్క్ ఫ్యాక్టరీ విషయం గత వ్యవస్థలో జరిగిన విషయం ఇది. అప్పుడేమో వారు పూర్తిగా బిర్లాలకు ఎందుకు ఇచ్చారో, వారు డబ్బు పెట్టకపోయినా పెత్తనం చెలాయించేందుకు అనేది అర్థం కాని విషయం. ఇప్పటికి అన్యాయం జరిగింది. తెలుగు దేశం ప్రభుత్వం వచ్చిన తరువాత పూర్తిగా, అక్కడ ప్రత్యేకంగా కార్మిక, శ్రామిక సంక్షేమం కోరి రు. 70 లక్షలు ప్రత్యేకంగా

వారికి జీతాలు ఇవ్వడం కూడా జరిగింది. శ్రామికుల విషయములో పూర్తిగా సానుభూతి ఉంది. కేవలం వారు ఇప్పుడు మనవి చేసిన ప్రకారంగా ఆచరించవలసి ఉంటే కార్మికులకు, శ్రామికులకు ఏ మాత్రమూ అన్యాయం జరగదు, వారికి ముట్టవలసిన విధానాలు వారికి ముట్టుతాయి. అదే కాకుండా నేను ప్రత్యేకంగా తమకు మనవి చేసి ఉన్నాను. టెక్స్‌టైల్స్ వర్కర్స్ రీహాబిలిటేషన్ ఫండ్‌లో నుంచి కూడా వారికి మూడు సంవత్సరాలు భృతి కల్పించబడుతుందని మనవి చేశాను. అంతే కాకుండా ఈ ఫ్యాక్టరీలో ప్రత్యేకంగా ఇంకా ఏమైనా మార్పిడి, ఆధునికీకరణ కూడినటువంటి ఏదైనా ఒక పరిశ్రమ అయితే, ఈ టెక్స్‌టైల్స్ పరిశ్రమకు సంబంధించినది కనుక పెట్టినట్లయితే లాభసాటిగా ఉంటుందేమో, ఎక్కువ వారికి కూడా పని కల్పించడానికి వీలవుతుందేమో అనే విషయం కూడా ప్రభుత్వం గమనిస్తుందని తమ ద్వారా మనవి చేస్తున్నాను. ఇక మనవి చేయాలంటే ఈ నాడు శ్రామికులకు, కార్మికులకు ఏ విధమైన విప్లవాత్మకమైన చట్టాలను ప్రభుత్వం తేవాలి, మోసాలకు బలి కాకుండా ఈ శ్రామికులను, కార్మికులను బ్రతికించగలగాలి అనే విషయములో, పారిశ్రామిక వివాదాల విషయములో విప్లవాత్మకమైన చట్టం తీసుకురావడానికి ప్రభుత్వం సిద్ధముగా ఉంది. రేపు దీని విషయములో గౌరవ సభ్యులు మాట్లాడతారు. అంతేకాకుండా సిక్ ఇండస్ట్రీస్ అక్టును సెంట్రల్ గవర్నమెంట్ ప్రవేశపెట్టడం జరిగింది. ఈ విషయం కూడా పూర్తిగా పరిశీలించి, దాని మీద ఏవిధంగా ఈనాడు సిక్‌గా ఉన్నటువంటి పరిశ్రమల విషయములో ఏవిధమైన చర్యలు తీసుకోవడానికి వీలవుతుందో కూడా పరిశీలించడం జరుగుతుందని మనవి చేస్తున్నాను. గౌరవసభ్యులు చూసి వచ్చాము అన్నారు. అక్కడ శ్రామికుల చేతుల్లో ఉన్న పని తీయాలనేది ప్రభుత్వం యొక్క ఉద్దేశం కాదు. దీనిని ఈనాడు కూడా మరొకసారి సవినయముగా మనవి చేస్తున్నాను. ఈనాడు ఏదైనా ఒక కోపరేటివ్ పద్ధతిగా పెట్టి శ్రామికులు, కార్మికులకు మిల్లును నడుపుకొనగలిగిన శక్తి ఉంటే ప్రభుత్వం పూర్తిగా వారికి సహాయం చేస్తుంది. ఆ విధంగా నడుపుకోనుకండి. వారికి మిల్లును ఇవ్వడానికి అభ్యంతరం లేదని మనవి చేస్తున్నాను. ఎందుకంటే ప్రభుత్వం ఎప్పటికప్పుడు ప్రమోటివ్ వ్యవస్థే తప్ప, ఎక్కడికక్కడ పరిశ్రమలు అభివృద్ధి పరిచే వ్యవస్థ తప్ప వ్యాపారాత్మకంగా పరిశ్రమలకు దేనికి దానికి సాగించేటటువంటి వ్యవస్థ కాదన్నది మరొకసారి గుర్తు చేస్తున్నాను. ఈనాడు శ్రామికులు, కార్మికులు కూడా ఇది మంచి వ్యవస్థ, లాభం వస్తుంది అని వారికి ఉద్దేశం ఉంటే పూర్తిగా వారి భవముతో అంగీకరించి వర్కర్స్‌కి ఈ మిల్లును అప్పగెప్పడానికి అభ్యంతరం లేదు. వారికి ఆర్థికంగా సహాయం చేయడానికి, మాకు వీలైనంతవరకు ప్రత్యేకంగా సాయం చేయడం జరుగుతుంది. కాబట్టి ఈ విషయములో గౌరవ సభ్యులు ఆలోచించి చెప్పినట్లయితే ఈ మిల్లును వర్కర్స్ కోపరేటివ్‌కి అప్పచెప్పడానికి నేను సిద్ధముగా ఉన్నానని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎమ్. బాగారెడ్డి :—ఈ మిల్లు 25–11–84 నాడు లేఆఫ్ అయింది. 20–4–85 నాడు లాకౌట్ చేశారు. దాని తరువాత గవర్నమెంట్ మేనేజ్ మెంటును టేకోవర్ చేశారు. ఇప్పుడు వర్కర్స్‌ను నడపమంటున్నారు అనే సమస్య కాదు. మేనేజ్‌మెంట్‌ను టేకోవర్ చేసి ఆఫీసర్స్‌ను అప్పాయింట్ చేసినప్పటి రోజులలో అక్కడ ఉన్నటువంటి వారికి ఒక ఆశ కలిగింది. మానేజిమెంటుని గవర్నమెంటు టేకోవర్ చేసింది కనుక నడిపిస్తారని. వర్కర్స్ నడిపిస్తారనే ప్రశ్న లేదు. మానేజిమెంటు టేకోవర్ చేశారు కనుక బాధ్యత మన మీద ఉంటుంది. ప్రభుత్వం నడిపిస్తే, ప్రభుత్వానికి వారు కోఆపరేట్ చేసి విషయం డిస్కస్ చేస్తే, వారు ఒప్పుకోడానికి సిద్ధంగా ఉన్నారని మనవి చేస్తున్నాను.

12-30 p.m. శ్రీ ఎ. నరేంద్ర:— అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు అన్ని విషయాలలో, రాష్ట్రంలో ఎవరికి ఏ ఇబ్బంది వచ్చినా ఎంతో ఉదార స్వభావంతో చూస్తున్నారు. నిర్ణయాలు ప్రకటిస్తున్నారు. కానీ కార్మికుల విషయంలో ఎందుకు వెనుకంజ వేస్తున్నారు ? బాగారెడ్డి గారు చెప్పారు. ఒక విషయం గమనించాలి. సర్‌సిల్క్ విషయంలోనే వారు ఎందుకు వెనుకంజ వేస్తున్నారో నాకు అర్థం కావడం లేదు. 26–11–81 న లాకవుట్ అయిన తరువాత మే, 5 వ తేదీన ఇది ఇల్లీగల్ లాకవుట్ అని డిక్లేర్ చేసింది ప్రభుత్వం. జూలై, 25 న ఒక త్రీమెన్ కమిటీని అప్పాయింట్ చేశారు. ఈ కమిటీ దీని మానేజిమెంటు బాగోగులు చూస్తుందని అన్నారు. ఈ కమిటీ మేనేజి చేస్తున్న సమయంలో, బోర్డు ఆఫ్ డైరెక్టర్స్‌లో, గవర్నమెంటు 'స్టేక్' ఉండడం లేదని, వారిని పెంచితేనే గవర్నమెంట్ 'స్టేక్' ఉంటుందని, దాని ఆధారంగా నిర్ణయాలు చేసి, ఇండస్ట్రీని నడపవచ్చునని నిర్ణయించారు. ప్రభుత్వపరంగా బోర్డు ఆఫ్ డైరెక్టర్స్‌ని పెంచారు. ఎందుకంటే ఏ నిర్ణయం చేసినా 'నో' అని రాకూడదు అని. అది బాగానే ఉంది. ఎందుకు? రిఓపెన్ చేయాలన్న ఆలోచనతో చేశారు. ఆ తరువాత ఒక మేనేజింగు డైరెక్టరుని చేశారు. ఆయన సెప్టెంబరు, 1985 లో వచ్చారు. ఆ ఎం.డి. అన్ని ప్రయత్నాలు చేస్తున్న సందర్భంలో, అక్కడి నుంచి ఏదో ఒక అభిప్రాయం వచ్చింది. లోన్‌కి అప్లయి చేస్తే, లోన్ రానందున, ప్రభుత్వం వద్దకి వస్తే, వారు శాంక్షన్ చేశారని, బ్యాంక్, ఇతర ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూషన్స్ డబ్బు ఇవ్వడం లేదనే నెపంతో ఎం.డి.ని మార్చారు. మూర్తి, సిట్రా, రిపోర్టు అన్నారు. అది వచ్చింది. దాని మీద ఆలోచన అన్నారు. ప్రతిపక్ష నాయకుల అభిప్రాయం సేకరణకి ఆలోచన చేశారు. ఈ సభలోనే ముఖ్యమంత్రిగారు స్వయంగా అన్నారు. సిట్రా రిపోర్టు వచ్చిన తరువాత సభ్యుల ముందు పెట్టడం జరుగుతుందని, ప్రతిపక్ష నాయకుల, సభ్యుల నిర్ణయం మేరకు పెద్దలు ఎట్లా నిర్ణయిస్తే అట్లా చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని జూలై 26న ముఖ్యమంత్రిగారు హామీ ఇచ్చారు. పెద్దల కమిటీ వేశారు. సి.ఎం. గారు, ఛీఫ్ విప్ గారు, అఫీషియల్స్, అనఫీషియల్స్

కార్మికులు-ఆడా, మగా అందరూ వచ్చి వారి వారి అభిప్రాయాలు చెప్పడంతో ప్రతిపక్ష నాయకులు ఒక రిపోర్టు ముఖ్యమంత్రి గారికి, ప్రభుత్వానికి ఇచ్చారు. ఇది వయబుల్‌గా ఉందని, తెరవడానికి అవకాశం ఉందని అన్నారు. ప్రతిపక్ష నాయకులు, మిగతా వారు అందరూ చెప్పింది చేస్తానన్న హామీ ఇచ్చిన ముఖ్యమంత్రిగారు, ఈ నాడు సడన్‌గా, ఇన్ని రోజుల తరువాత, ఇంత ప్రయత్నం తరువాత, మూడు మాసాలుగా కామ్‌గా ఉన్నారు. చాలా ముఖ్యమైన విషయం మనవి చేస్తున్నాను. రిహాబిలిటేషన్ స్కీం క్రింద వేతనాలు ఇస్తామంటున్నారు. ఇది ఈ మధ్య సెంట్రల్ గవర్నమెంటు చేసిన స్కీము. దీని క్రింద వేతనాలు ఇవ్వాలనే ఆలోచన ఉందని, ప్రయత్నం చేస్తున్నామని అన్నారు. ఆ మెనేజిమెంటు సృష్టించిన పెద్ద లిటిగేషన్ ఒకటి ఉంది. ప్రభుత్వం వద్ద ఉందో లేదో, సి. యం. గారికి తెలుసో లేదో నాకు తెలియదు. వాస్తవంగా ఆ ఇండస్ట్రీ టెక్స్‌టైల్ ఇండస్ట్రీ కాదు. అనే వాదన అప్పటినుంచి ఇప్పటి వరకూ ఉంది. ఇంకా కోర్టులో కేసు ఉంది. టెక్స్‌టైల్ ఇండస్ట్రీ కాదన్నారు. మరి కెమికల్ ఇండస్ట్రీనా? ఏషియాలో ఎక్కడా లేని కెమికల్ యూనిట్ అక్కడుంది. ఎంతో ఎడ్వాన్స్‌డ్ టెక్నాలజీతో తయారైంది. ఎంతో పెద్ద యూనిట్. ఎక్కడ పెట్టాలన్నా, ఇక్కడి టెక్నాలజీ చూసుకొనే వెడతారు. కెమికల్ ఇండస్ట్రీ కాదు, టెక్స్‌టైల్ ఇండస్ట్రీ కాదు, ఇంజనీరింగు ఇండస్ట్రీ కాదుఅంటారు. ఏ కేటగిరీలో లేని ఇండస్ట్రీగా ఇది మిగిలింది. ఇప్పుడు కేంద్రప్రభుత్వం ప్రవేశ పెట్టిన స్కీముద్వారా వారికి బెనిఫిట్ ఇస్తామన్నా ఆశ చూపించి దీనిని లిక్విడేట్ చేస్తున్నాము అని వారు అనడం సమంజసం కాదు. దయా దృష్టితో వారు చూడాలి. వారు ఒకసారి ఎలక్షన్లలో తిరుగుతున్న సమయంలో పఠాన్ చెరువు వైపు వెడుతున్నారు. సిమెంట్, వాటర్ పైపులున్నాయి. వాటిలో అద్దు పెట్టుకొని, నివాసం ఉంటున్న వారిని చూసి "వారి హృదయం ద్రవించింది" 'నా ఆంధ్రప్రదేశ్‌లో ఇటువంటి వారు ఉన్నారా, చెట్ల క్రింద ఉయ్యాల కట్టుకొన్న వారున్నారా? వీరందరికి ఒక నిర్ణయం తీసుకొని, ఏదయినా చేస్తాను' అని బాధపడి, కన్నీరు కార్చారు. అటువంటి హృదయం కలిగిన ముఖ్యమంత్రి గారు 40 వేల మంది కార్మికులు దిక్కులేక, ఆకలితో అలమటిస్తూ, నానా ఇబ్బందులు పడుతూ, రోజుకు ఒక్క రూపాయి కూడా సంపాదించే పరిస్థితి లేని వారిని అనాథలుగా, అడవిలో వదలి వేయడం-ఆరు కోట్ల ఆంధ్రులకు నాయకులుగా ఉన్న ముఖ్యమంత్రిగారికి సబబు కాదు అని తమ ద్వారా వారికి తెలియ చేస్తున్నాను. మరొకసారి పునరాలోచన చేయాలి. కార్మికులకి జీతాలు ఇప్పించామని అన్నారు. ఎన్నిసార్లు, ఎంత ప్రాధేయపడితే అదీ పూర్తి జీతం కాదు ఒక్క నెల సరాసరిగా రు. 400 మూడు సంవత్సరాలలో ఒక్కసారి ఇచ్చారు. రు. 260 వేతనం బట్టి ఇచ్చారు. మూడు సంవత్సరాలలో ఒక్క కార్మికుడికి రు. 400 చొప్పున ఇవ్వడం వల్ల ఏమవుతుంది? ఈ నిర్ణయాన్ని వారు వెంటనే మార్చుకొని, దయాదృష్టితో కార్మికులను ఆదుకొనే ప్రభుత్వంగా పేరుగాంచాలని, కార్మికులకు రక్షణ కల్పించే ప్రభుత్వంగా పేరు తెచ్చుకోడానికి

మే, 1 నాడు ప్రకటించిన ప్రకటన గుర్తు చేసుకొని దానిని నిలుపుకొనే ప్రయత్నం చేయాలని మరొక్కసారి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ సి.హెచ్. రాజేశ్వరం రావు:— అధ్యక్షా, ముఖ్యమంత్రిగారికి అప్పీల్ చేసుకొనే సందర్భంలో అవసరమైన కార్మికుల ఇబ్బందులను మనవిచేశాను. పరిశ్రమలకు సంబంధించి సాంకేతికమైన, ఆర్థికపరమైన ఇబ్బందులను ముఖ్యమంత్రిగారికి రిపోర్టు ఇవ్వడం జరిగింది. దానిపైనే సానుకూల నిర్ణయానికి రావచ్చు అని అంటున్నాను అనుభవం వచ్చిన తరువాత. సాంకేతిక నిపుణులు, మేనేజిమెంటు చేసినవారు, ఎకౌంట్సు ఆఫీసర్లు, వారే కాకుండా ఇతరుల ద్వారా కూడా తెలుసుకొన్నాను. నేను నా పార్టీ తరఫున విశ్వాసము చేసుకొని మిగతా మిత్రులతో చర్చించిన తర్వాత సంపూర్ణమైన విశ్వాసంతో మనవి చేస్తున్నాను. ఈ పరిశ్రమకి రా మెటీరియల్ సప్లయి చేయగలిగితే, దానితో ఉత్పత్తి అయ్యే గుడ్డ వలన ఎంతో అవసరం ఉంటుంది. భారతదేశంలో—ఉత్తరం నుంచి దక్షిణం వరకూ చాలావరకూ ఆర్డర్స్ వస్తున్నాయి గత 25 సంవత్సరాలుగా లెక్కవేస్తే అడిగిన ఆర్డర్స్ సప్లయి చేయలేకపోయారు. ఆ రిపోర్టులు అక్కడ ఉన్నాయి. వీరికి సంబంధించి లాభాలు, లాభాలుగా ఉన్నాయి. కాని బిర్లాకి సంబంధించిన ఏజెంట్లని పెట్టుకొని, మొత్తం సేల్స్ ఏజెంట్స్, కొన్నవి చేసేవారు, ఇండెంట్స్ వేసేవారు అందరిని పెట్టుకొని, కావాలని లెక్కలు అబద్ధంగా, తప్పుడుగా వ్రాసి నష్టాలు చూపారు. ఎప్పుడూ నష్టం రాలేదు. ఇవన్నీ సృష్టించబడిన నష్టాలే. వాస్తవంగా లేవు. కనుక రా మెటీరియల్ అల్కహాల్ ఇస్తే, దానికి సంబంధించిన పరిశ్రమలలో కాలిపోయిన దూది ఉంటుంది. అదీ ముఖ్యమైన రా మెటీరియలుగా ఉంటుంది. మౌలికంగా కెమికల్ పరిశ్రమ, టెక్స్‌టైల్‌గా ప్రత్తి ఉంది కనుక టెక్స్‌టైల్ పరిశ్రమ. ఆధునిక పరిశ్రమే. దానిని ఇంకా మోడర్నైజ్ చేయాలి అన్నారు. దేనిని అయినా చేయవచ్చు. దానికి నేను వ్యతిరేకించను. ఇప్పుడున్న టెక్నాలజీ ప్రకారం దానిలో తయారయిన బట్టకు మార్కెటు ఉంది. ఇటువంటి పరిశ్రమలు పెట్టుకొనేవారు, ప్రపంచవ్యాప్తంగా ఇప్పుడున్న టెక్నిషియన్లని అడుగుతున్నారు. తమ దేశాలకి వచ్చి, వీరి టెక్నాలజీ చెప్పమని అడుగుతున్నారు. ఇది ఔట్ డేటెడ్ కాదు. అబ్సొలెట్ కాదు. ఇప్పటి ప్రపంచంలోను, దేశంలోని అవసరాలని తీర్చగలిగే టెక్నాలజీతో, ఉత్పత్తి చేయగలిగి, లాభాలు సంపాదించగలిగిన, కార్మికులకు ఉద్యోగాలు కల్పించగలిగిన పరిశ్రమ ఇది. ఆధునికం అని చెప్పలేకపోయినా, ఔట్ డేటెడ్ కానే 12-40 p.m. కాదు. ఇటువంటి పరిశ్రమని మళ్ళీ తిరిగి రేపు గుత్త పెట్టుబడిదార్ల పద్ధతిలో పెడితే, తిరిగి రేపు మార్కెటులో ఇది అమ్మితే, ఇంతకంటే ఎక్కువ లాభాలు సంపాదించే ఉద్దేశంతో ఉన్నారు. ఈ పరిశ్రమ స్క్రాప్ కానే కాదు. స్క్రాప్ క్రింద తీసేసేది కాదు. తప్పకుండా కొనేవారు లాభాలు సంపాదించుకుంటారు. కాబట్టి ఈ ప్రభుత్వ లక్ష్యాలు మారినట్లు చెప్పనక్కరలేదు. అందులో ఈ క్రొత్త ప్రభుత్వం, తెలుగుదేశము ప్రభుత్వం ఈరోజు కర్షక బిల్లు తెస్తున్నది ఎందుకు తెస్తున్నది ఈ కర్షక బిల్లు? రైతాంగం అంతా నాశనం అయిపోతుంటే గిట్టుబాటు ధరలు లేక, కాపాడుకొనే

శక్తి లేక దివాలా తీసిపోతుంటే వారికి ఊరట కలిగించడానికి, సహాకరించడానికి ఒక ఆలోచన చేసి పెట్టారు. అది ఎంతవరకూ సార్ధకం అవుతుందో లేదో తరువాత చూద్దాం. అలాగే కార్మికవర్గం ఒకచోట నశించిపోతుంటే, పరిశ్రమ బాగా ఉండి కూడా బాగాలేదనే పద్ధతిలో ప్రచారం చేయబడుతోంది. తప్పనిసరిగా ప్రభుత్వం కనీసం ఒక్క సంవత్సరం కొరకు ఒక్క సంవత్సరం నడిపించండి. కార్మికుల మనస్సులో ఉన్న అభిప్రాయాలు ప్రతిబింబించేలా వాళ్ళంతా చెప్పారు. కనీసం ఒక్క సంవత్సరం నడిపించండి మేము కష్టపడతాము, పనిచేస్తాము, లాభాలు చూపిస్తాము అంటున్నారు. అందుకొరకు దయచేసి మీరు అప్పుడే లిక్విడేషన్ వైపు పోకండి. లిక్విడేషన్ తరువాత వచ్చే ప్రయోజనాలు అంత పెద్దవి కాదు. అది అంతా కర్మకాండ. కర్మకాండ చూచి ప్రేతాలు ఏమి చేస్తారయో గానీ, కర్మకాండ గురించి ఆలోచన చేయడం కాదు. సజీవంగా బ్రతికించడానికి, సంరక్షించడానికి, పరిశ్రమను తీర్చిదిద్దడానికి ప్రభుత్వంవారు దయచేసి పునరాలోచన చేయాలని ముఖ్యమంత్రిగారికి నేను మళ్లీ వారి గుడ్ కాన్సెన్సు అపీల్ చేస్తున్నాను. తప్పనిసరిగా చాలా ఫ్లెక్సిబుల్ గా ఉండి కార్మికులకు అప్పచెప్పి కోఆపరేటివ్ గా పెట్టుకోమంటున్నారు నిజమే. అది మీది కాదా? ఆ కార్మికులు నడవలేకపోతే, చేయలేకపోతే, వాళ్ల కడుపు నిండకపోతే ప్రభుత్వ బాధ్యత కాదా? వాళ్ళు తప్పకుండా కోఆపరేట్ చేస్తారు? హండ్రెడ్ పర్సెంట్ చేస్తారు. అయితే అవసరమయిన మేనేజ్ మెంటు ఇవ్వండి. ఇదివరకు పనిచేసిన మేనేజ్ చేసినవారిని తిరిగి పిలిపించండి. చాలా మంచివారు పనిచేసారట. వారందరినీ పిలిపించండి. కార్మికులకు అప్పచెప్పండి. ఒక కమిటీ వేయండి. కానీ ప్రభుత్వమే కార్మికుల యొక్క సంపూర్ణ సహకారంతో నడపండి. ట్రేడ్ యూనియనిస్టులు అనేక సందర్భాలలో చెప్పారు. మేము కూడా సంపూర్ణంగా చేస్తాము ఇప్పుడప్పుడే జీతాలు కావాలనీ, భత్యాలు కావాలని సమ్మెలోకి పోవడానికి తయారుగా లేమని వారు వాగ్దానాలు చేశారు. అలాంటి పరిస్థితిలో కనీసం ఒక్క సంవత్సరానికి అవకాశం కల్పించి, ప్రభుత్వం తరపున రూ. 5, 6 కోట్లు పెట్టి దానిని ప్రారంభించే ప్రయత్నం చేస్తే చాలా వాస్తవం అయింది. సజీవం అయిన నిర్ణయం తీసుకోండి అని చెప్పి మళ్ళీ మరొకసారి వారి కోమల హృదయానికి అపీల్ చేస్తూ శెలవు తీసుకొంటున్నాను.

శ్రీ ఎం. ఓంకార్ :— అధ్యక్షా, పాయింట్ ఆఫ్ ఆర్డర్ పోయిన సారి ఈ సమస్య చర్చకు వచ్చినప్పుడు గౌరవనీయ ముఖ్యమంత్రిగారు ఏమన్నారంటే సిట్రావారు వచ్చారు. .

మిస్టర్ స్పీకర్ :— పాయింట్ ఆఫ్ ఆర్డర్ చెప్పండి.

శ్రీ ఎం. ఓంకార్ (నరసంపేట) :— సిట్రా వారు వచ్చారు. విచారణ జరిపారు. దానిలో లాభదాయకంగా ఉంటుంది, నడుస్తుంది అన్న విధంగా అభిప్రాయపడుతున్నారు కనుక అది మూతపడే ప్రమాదం ఏమీ ఉండదు అన్న సమాచారం అప్పుడు ముఖ్యమంత్రిగారు ఇచ్చారు. అది రికార్డులో ఉంది,

అలాంటప్పుడు ఆ ఇన్ఫర్మేషనూ ఇప్పుడు ఈ నిర్ణయానికి చాలా దూరం ఉంది. కాబట్టి ఇప్పుడు గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని దృష్టిలో ఉంచుకొని దానిని కాస్త నడిపించే పద్ధతిలో, సిక్ ఇండస్ట్రీగా ఇండస్ట్రీ డిపార్టుమెంటు నడిపించే ప్రయత్నం చేయడం మంచిది.

శ్రీ సి. హెచ్. విద్యాసాగరరావు :— అధ్యక్షా, నేను ఒక్కటే చెప్ప దలచుకొన్నాను. అన్ని విషయాలు ఇదివరకే సవివరంగా చర్చించాము. ముఖ్య మంత్రిగారికి సవినయంగా మీ ద్వారా మనవి చేసుకొంటున్నాను. తిరిగి మంత్రి గారు లేచి మళ్ళీ లిక్విడేట్ చేస్తాము అనో, లేకపోతే దానిని తెరవడానికి వీలు కాదు అనో దయచేసి అనకూడదు. మరీ మరీ మీ ద్వారా కోరుతున్నాను, ఎందుకంటే సిరిపూర్—కాగజ్‌నగర్‌లో దాదాపు సగం పాప్యులేషన్ ఒక విషాద పరిస్థితిలో ఉన్నారు. తిండికి లేక మలమల మాడి చస్తున్నారు. కాబట్టి సిటీ రిపోర్టు అన్నీ కూడా ముఖ్యమంత్రిగారు తలచుకొంటే అవేవీ అక్కరకు రావు. చాలా ఎక్స్‌పర్ట్. ఆలోచించి మొత్తం రాష్ట్ర ప్రజల తరఫున వారి యొక్క దీన పరిస్థితిని చూసి రాష్ట్ర ప్రభుత్వం ఒక్క రు. 5, 6 కోట్లు ఉదనంగా సర్ సిల్క్ ఫ్యాక్టరీకి రాష్ట్ర ప్రజల తరఫున వారు ఖర్చు పెట్టి వారి యొక్క పరిస్థితిని మెరుగు పరచి వారే స్వయంగా శ్రద్ధ తీసుకొని చేస్తే అది అవుతుంది. దానిని అనవసరంగా లిక్విడేషన్ చేయవద్దు, అని మీ ద్వారా ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఎన్. టి. రామారావు :— అధ్యక్షా, గౌరవ సభ్యులు వారి అభి ప్రాయాలు చెప్పారు. రాజేశ్వరరావు గారు చెప్పింది కూడా విన్నాను. అదొక దౌర్భాగ్యమయిన అనుభవం గతంలో జరిగింది. ఈ రాష్ట్ర ప్రభుత్వం 27.35 శాతం ఉండగా, నైజాం చారిటబుల్ ట్రస్టు 46.6 శాతం ఉండగా ఇతర ఆర్థిక సంస్థలు 26 శాతం భాగం ఉండగా కేవలం బిర్లా వారు తీసుకోవడం, ఏజంటుగా ఉండడం, వారు నడిపించడం, వారు తీసుకోవడం దురదృష్టకరమయిన అనుభవం. ఈనాటికి కాదు. పూర్తిగా వారు కావాలన్నప్పుడు అన్ని సౌకర్యాలు ఇవ్వడానికి రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించింది అని కూడా ఈ సందర్భంగా నేను సుస్పష్టం చేస్తున్నాను. ఆల్కహాల్ కావాలి సరయిన సప్లయి సరయినంత లేనప్పుడు మేము బయట నుంచీ ప్లెడ్జు తెచ్చుకుంటాము అంటే దానికి అనుమతి ఇవ్వడం జరిగింది. అదే విధంగా డబ్బు కావాలి, ఆర్థికమయిన వనరులు కావాలి యంత్ర సామగ్రిని మార్టుగేజ్ చేసి తెచ్చుకొంటాము అంటే దానికి కూడా ఆ విధంగా అంగీకరించడం జరిగింది. అంతే కాకుండా పూర్తిగా దురదృష్ట విధానంలో మూతపడ్డప్పుడు, పూర్తిగా ప్రభుత్వం బాధ్యత వహించి ఒక అధికారిని నియమించిరు. 75 లక్షలు కార్మికులకూ, శ్రామికులకూ జీతాలు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంలో అది పూర్తిగా ప్రజా వ్యవస్థ కాదు అని గుర్తు చేస్తున్నాను. ఏదయినా ప్రోత్సాహం ఇవ్వడం బాధ్యత, పరిశ్రమలను అభివృద్ధి చేయడం బాధ్యత కానీ ప్రతి పరిశ్రమా నష్ట పడితే నెత్తిన వేసుకోవ

డానికి ఈ ప్రభుత్వం సిద్ధంగా లేదు. ఆలోచనలో లేదు అని నేను సుస్పష్టం చేస్తున్నాను. ప్రాథమికంగా కార్మికులకూ, శ్రామికులకూ పూర్తిగా మద్దతు ఇవ్వడం జరిగింది. జరుగుతుంది. ఏదయినా సరే వారు నిర్వహించే పద్ధతిలో యాజమాన్యాన్ని మాత్రం సమర్థించడం ఎప్పుడూ జరగదు. వారికి పూర్తిగా సౌకర్యాలు కల్పించబడతాయి. గౌరవ సభ్యులు ఏ విధంగా లాభసాటిగా ఉంటుంది అంటున్నారో, అని వారు ఊహించుకొంటున్నారో ఆ లాభాన్ని ఆ శ్రామికులు పొందగలిగితే నేను ఎంతో సంతోష పడతాను. వారికి ఉచితంగా హేండోవర్ చేయడానికి నాకు ఏమాత్రం అభ్యంతరం లేదు. ఈ సందర్భంగా రాజేశ్వర రావు గారు చెప్పారు. ఫార్మర్స్ కౌన్సిల్ బిల్ ప్రవేశ పెట్టబోతున్నామని. ఇదే సందర్భంలో నేను మనవి చేస్తున్నాను. కో ఆపరేటివ్ చక్కెర ఫ్యాక్టరీస్‌లో ప్రతి ఫ్యాక్టరీ కూడా ఎన్ని కోట్లు నష్టపడి దగావడి ఉన్నదో గౌరవ సభ్యులు రాజేశ్వర రావు గారికి కూడా తెలుసు. ఈ విధమయిన దురదృష్టకరమయిన విధానం ఉండకూడదు. వారు ఎంత చెరకు పండిస్తున్నారో అటువంటి వారికి వారి భాగస్వామ్యంతో వారే పరిశ్రమను నడిపించుకొనే సంపూర్ణమయిన అధికారం వారికే ఇవ్వాలని ప్రభుత్వం యొక్క ఆలోచనగా వారికి నేను స్పష్టం చేస్తున్నాను. కాబట్టి అదే సందర్భంగా, అదే విధంగా ఆ కార్మికులు ఈ పరిశ్రమ నిర్వహించుకొనే పద్ధతిలో పూర్తిగా వారికి సహాయం అందించడానికి ప్రభుత్వం ఏమాత్రం వెనుదీయదు. ఇది విలువయిన ఫ్యాక్టరీ అని చెబుతున్నారు. నాకూ సంతోషంగా ఉంది. అటువంటి విలువయిన ఫ్యాక్టరీ వారు శ్రమ చేస్తాము, కష్ట పడతాము, పని చేస్తాము అంటే వారికి ఉచితంగా అప్పగించి మిగిలిన సహాయ సహకారం ఏది కావాలన్నా ప్రభుత్వం పూర్తిగా ఆలోచిస్తుంది. దాని విషయంలో వెనుకాడడం జరగదు. కార్మిక శ్రామిక శక్తులకు ఎప్పటికీ ద్రోహం చేయడం జరగదు. వారికి పరిపూర్ణమయినభాగస్వామ్యానిచ్చి ప్రోత్సహించి ఉద్యోగాన్ని ఈ పరిశ్రమ అభివృద్ధి చేసే విధానాన్ని తప్పకుండా గమనిస్తామని ఆలోచిస్తామని సభ ద్వారా వారికి హామీ ఇస్తున్నాను. కానీ ఇప్పుడు మీరు పెట్టుకోండి బాధ్యతవహించండి, నడపండి అంటే ప్రజా విత్తం ఈ విధంగా ఇన్ని కోట్లు నష్టపడిందానికి, ఆ పరిశ్రమకు ప్రజల డబ్బును ఈ విధంగా దుర్వినియోగం చేసే పరిస్థితిలో ప్రభుత్వం ఆలోచన లేదు. వారు కనుక ఈ విషయాన్ని గమనించి పూర్తిగా ఆలోచించి శ్రామికులకు, కార్మికులకు వారి నాయకత్వంలో వారికి అప్పగించడానికి, కో ఆపరేటివ్ గా దానిని అప్పగించడానికి మాత్రం ఏమాత్రం అభ్యంతరం లేదు. లిక్విడేషన్ ప్రశ్న అప్పుడు రాదు. కాబట్టి ఈ విషయంలో గౌరవనీయ ప్రతిపక్షనాయకులు వారందరూ కూర్చొని, శ్రామిక కార్మిక నాయకులతో కూడా ముచ్చటించి, ఈ పరిశ్రమను బాధ్యతాయుతంగా వారు నిర్వహించుకొనే పరిస్థితిలో ప్రభుత్వం పూర్తిగా అండదండలు ఇవ్వడానికి సిద్ధంగా ఉంది. ఆదర్శవంతంగా ప్రారంభించబడే తొలి విధానంగా మార్చగలిగితే నేను ముఖ్యంగా సంతోషిస్తానని, సవినయంగా వారికి నేను మనవిచేస్తున్నాను.

శ్రీ ఎం. బాగారెడ్డి:— అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు మంచి మాట చెప్పారు. కో ఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీస్‌కు 80 కోట్లు నష్టం వస్తున్నదని మొన్న చెప్పారు. అయితే వాటిని లిక్విడేట్ చేస్తున్నామా? చేయడం లేదు. రూ. 80 కోట్లు నష్టం వచ్చిన వాటిని లిక్విడేట్ చేయడం లేదు. ఎఫిషియన్సీ లేనందువల్ల నష్టం వస్తుంది. వచ్చిన వాటిని ఇంప్రూవ్ చేసే పద్ధతి చూడాలి. వేరే కారణాలవల్ల కూడా నష్టం వస్తుంది. అయితే లిక్విడేషన్ పెడితే ఎట్లా ఉంటుంది? రోగికి ఖర్చు చాలా చేస్తున్నాము కాబట్టి ఇంజక్షన్ ఇచ్చి చంపేస్తాము. కర్మకాండకు ఖర్చులుంటాయి. మందుకు ఖర్చులూ అవీ మిగులుతాయి అనే ధోరణిలో ఉంటుంది. ముఖ్యమంత్రిగారికి మేము సవినయంగా మనవి చేసేది ఏమంటే ఎక్స్‌పర్ట్ కమిటీ రిపోర్టు మేము కూడా చదివాము. చూసాము. తమరే మాకు ఇచ్చారు. ఆ ఎక్స్‌పర్టు రిపోర్ట్సు రాంగ్ ప్రిన్సిపల్సు మీద ఆధారపడి వాళ్ళు ఇచ్చారు. రాజేశ్వరరావుగారు ఇదివరకు చెప్పారు. నష్టాలు వస్తే వారికి రాలేదు. ఎక్కౌంట్సుకు, ఇన్‌కంటాక్సు వాళ్ళకు చూపించడానికి నష్టాలు చూపించారు. యాక్చుయల్‌గా బిర్లా మేనేజ్‌మెంటుకు నష్టం రాలేదు.

12-50 p.m.

అధ్యక్షా, ఏ తెలివిగల వ్యాపారస్థుడు వున్నా, అతను బిజినెస్‌మ్యాన్ కనుక నష్టాలు వస్తే ఫ్యాక్టరీని ఎందుకు నడుపుతాడు? నేను చెప్పేది ఏమంటే నష్టం వచ్చిందని ఫ్యాక్టరీ క్లోజ్ కాలేదు. ముఖ్యమంత్రిగారు ఆ విషయం తెలుసుకోవాలి. మేనేజ్‌మెంట్‌కూ వర్కర్సుకూ మధ్య డిస్‌ప్యూట్ వల్ల క్లోజ్ అయింది. వారు నష్టం వచ్చిందని చెబుతూ వచ్చారు. కానీ నడిపిస్తూ వచ్చారు. డిస్‌ప్యూట్ వల్ల క్లోజ్ అయింది కనుక రికన్‌సిడర్ చేసి నడిపించాలని మనవి చేస్తున్నాను.

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు:— అధ్యక్షా, ఈ ఇష్యూలో ప్రతిక్షణం అత్యంత విలువయినది. ముఖ్యమంత్రిగారు తమ ఇబ్బందులు చెప్పారు. ప్రజాధనం అనవసరంగా నష్టపరచడం, నిష్కారణంగా ఖర్చు చేయడం ధర్మం కాదని అన్నారు. నేను అంగీకరిస్తున్నాను. నేను మనవి చేసేది ఏమంటే ప్రజాధనం నిష్ప్రయోజనం కాదు. నిష్కారణం కాదు; కాబోదు. కార్మికుల యొక్క సహాయ సహకారాలతో ఈ ఫ్యాక్టరీని ప్రభుత్వంలో వున్న మంచి అధికారులకు అప్పగిస్తే ఈ పరిశ్రమను మంచి పరిశ్రమగా నడిపించగలరు అనే సంపూర్ణ విశ్వాసం నాకు వుంది. దయచేసి మీరు చేయబోతున్న ఈ నిర్ణయాన్ని ప్రక్కకు పెట్టి వాయిదా వేసి మరొక్కసారి మీరందరూ ఆలోచించండి. ముఖ్యమంత్రిగారు ప్రభుత్వము యొక్క సహాయముతో, కార్మికుల సహకారంతో, ముఖ్యంగా అధికారపక్ష నాయకులతో కూడిన ఒక కమిటీని వేయండి, మేము కూడా అందులో ఉంటాము. ఒక హౌస్ కమిటీని వేయండి. ఒక హౌస్ కమిటీని వేసి వచ్చే నెల రోజులలో ఒక రిపోర్టును సమర్పించి దాన్ని పునరుద్ధరించే అవకాశాలను పరిష్కరించే పద్ధతిలో ఒక ప్రయోగం చేయండి ఇది ఆఖరు ప్రయత్నం. ఇది తప్ప మరో మార్గం లేదు. ఇవాళ మీరు లిక్విడేట్ చేస్తే, కృష్ణానదిలో దూకి

వేల కుటుంబాలు అక్కడ ఆత్మాహుతి చేసుకునే పరిస్థితి ఏర్పడుతుంది. ఈ పరిస్థితి రాకుండా రక్షించాలంటే మరొక మార్గం లేదు.

శ్రీ ఎన్. టి. రామారావు:—అధ్యక్షా, గౌరవనీయులైన సభ్యులు రాజేశ్వరరావుగారు చెప్పారు తమ ద్వారా. అవి నవవాలే గానీ పూర్తిగా సహాయం చేయడానికి ప్రభుత్వానికి ఏమాత్రమూ అభ్యంతరం లేదు. ఎప్పుడూ ప్రభుత్వం అభివృద్ధి వ్యవస్థగానే పరిగణిస్తున్నది గానీ పూర్తిగా బాధ్యత వహించి వ్యాపారాత్మక వ్యవస్థగా మారదని నేను సుస్పష్టం చేశాను, వారు అడిగారు. కొంత పునఃపరిశీలన చేసి, కార్మిక శక్తిని కూడగట్టి వారు నడిపేటట్లు, ప్రతిపక్ష నాయకులంతా వెళ్లేటట్లయితే....

(ఇంటరప్షన్స్)

ప్రభుత్వం పరిశ్రమలను నడిపించదని నేను సుస్పష్టం చేశాను ప్రభుత్వం అభివృద్ధి వ్యవస్థే కానీ వ్యాపార వ్యవస్థగా మాత్రం మారదు, మారబోదు. కాబట్టి నేను సుస్పష్టం చేస్తున్నాను, ప్రతిపక్షాల వారు కనుక దయచేసి వెళ్లి, వారు అక్కడ కార్మిక నాయకులతో సమాలోచనలు జరిపి, బాధ్యతను కార్మిక నాయకులకు యిచ్చి, వాళ్ల కోఆపరేషన్‌తో నడిపేటట్లు కనుక వారు చేసే ప్రయత్నం ఏదైనా వున్నట్లయితే, వారికి అవకాశం యివ్వడానికి నాకు ఏమాత్రం అభ్యంతరం లేదు. కాబట్టి వారు ప్రయత్నం చేయవచ్చు సుమారుగా ఒక 30 రోజుల లోపల వారి నిర్ణయం చెప్పేటట్లయితే, ఈ 30 రోజులు ప్రభుత్వం నిర్ణయం ఆపి వుంచుతుందని నేను వారికి సవినయంగా మనవి చేస్తున్నాను.

శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు :—అధ్యక్షా, మేము చేయలేము. మాతో ఏమి అవుతుంది? నేను మనవి చేసింది ఏమిటంటే, ప్రభుత్వం యొక్క ప్రత్యక్ష సహాయంతో, కార్మికుల సహాయంతో నడిపించడం కొరకు, అధికారపార్టీ సభ్యులు అక్కడి శాసన సభ్యులు,—మేము కూడా సహాయం చేస్తాము—అందరూ కూర్చొని, నెల రోజుల్లో దానికి సంబంధించిన విషయాలను పరిశీలన చేసి రిపోర్టు యిస్తే ఉపయోగంగా వుంటుంది. ఇప్పుడే లిక్విడేట్ చేస్తామని ముఖ్యమంత్రిగారితో అనిపించుకునే బదులు, అటువంటి నిర్ణయానికి వచ్చేముందు, కార్మికులను బలి చేసే బదులు తిరిగి ప్రాణం పోయడానికి ఆస్కారం వుందని నేను ఈ ప్రతిపాదనను పెట్టాను. ముఖ్యమంత్రిగారు అసంపూర్ణమైన సమాధానం చెప్పారు. అధికార పార్టీకి, ప్రతిపక్షాలకు చెందిన సభ్యులతో కూడిన కమిటీని వేసి, ప్రభుత్వ సహాయంతో ఈ పరిశ్రమను ప్రభుత్వం నడిపించే ప్రయోగం మీరు చేయండి.

శ్రీ యన్. టి. రామారావు :— అధ్యక్షా, నేను ముందే మనవి చేశాను. ప్రభుత్వం అటువంటి నష్టపడే విధానంలో, ప్రజలకు నష్టం తెచ్చే వాటిగా మాత్రం రూపొందించదు. వారి యొక్క క్షేమం మాత్రం చూస్తాము. వారు గనుక పరిశీలించి, గౌరవనీయులైన సభ్యులు, ప్రతిపక్షనాయకులు, వారు పరిష్కార

మార్గం ఆలోచించి ఏదయినా కోఆపరేటివ్ వ్యవస్థ ద్వారా ఆ కార్మిక శక్తిని, శ్రామిక శక్తిని ఈ ఫ్యాక్టరీకి అప్పగించి వారు నిర్వహించుకొనేటట్లు, వారు సంపూర్ణంగా పాటుపడేటట్లు, పారిశ్రామిక శక్తికి విలువ వచ్చేటట్లు, ఇది ప్రథమ పర్యాయంగా విజయవంతం అయ్యేటటువంటి వ్యవస్థగా రూపొందించేందుకు వారు కృషి చేస్తే నా నిర్ణయాన్ని మాత్రం ఆపడంలో ఏమీ అభ్యంతరం లేదు. వారికి అటువంటి అవకాశం కలిగించబడుతుందని సవినయంగా మనవి చేస్తున్నాను.

శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు :— ముఖ్యమంత్రి గారికి మనవి చేస్తున్నాను అధ్యక్షా. పరిశ్రమను ప్రతిపక్ష నాయకులుగా మేము వెళ్లి కార్మికులకు బాధ్యత యిచ్చే పునరుజ్జీవింపజేసే కృషి మేము చేయలేము. ప్రభుత్వము సహాయంతో అధికారపార్టీ సభ్యులు సహకరించడంతో అందుకు కూడా సిద్ధము కాకపోతే మేము ఏమి చేస్తాము? ఏమీ చేయలేము. మనం అంతా కలిసి చేయాలి.

శ్రీ యన్. టి. రామారావు :— అధ్యక్షా, సహాయం యిస్తాము. నష్టం భరించలేము. సహాయం కావాలంటే పూర్తిగా, ప్రభుత్వపరంగా యిస్తాము. వసతులు, సౌకర్యాలు అన్నీ కలిగిస్తాము. వాళ్లు వెళ్లి పరిశీలించవచ్చు. అక్కడి విషయాలు అన్నీ గమనించి పూర్తిగా ప్రభుత్వానికి ఒక నిర్ణయాన్ని వారు అందించవచ్చు.

శ్రీ ఎ. నరేంద్ర :— అధ్యక్షా, పెద్దలు రాజేశ్వరరావుగారు ఒక విధమైన నిర్ణయాన్ని తీసుకోండని ఒక సలహా చెప్పారు. ఎవరు సలహా చెబితే వారికే, వారి మెడ మీదకే తాడు వేయడానికి ముఖ్యమంత్రి గారు ప్రయత్నిస్తున్నట్లు కనబడుతోంది. నేను మనవి చేసేది ఏమిటంటే ప్రభుత్వపరంగా వ్యాపార కేంద్రంగా ప్రభుత్వం వుండదని ఘంటాపథంగా చెబుతున్న ముఖ్యమంత్రి గారిని సభాముఖంగా మీ ద్వారా అడగదలచుకున్నాను. ఎన్ని ఇండస్ట్రీస్ ను, నష్టపడుతున్న వాటిని ప్రభుత్వం నడపడం లేదు? రిపబ్లిక్ ఫోర్జ్ కంపెనీ, కృషి ఇంజన్స్ ప్రభుత్వ సంస్థలు కావా? అల్విన్ కూడా ఒకప్పుడు నష్టంతో నడిపింది. ఎంత నష్టం వచ్చినప్పటికీ కూడా ప్రభుత్వం నడిపింది. మేనేజింగ్ డైరెక్టర్ ను ప్రభుత్వం నిర్ణయించి మమ్మల్ని అందరినీ సహకరించండి అంటే సహకరిస్తాము. కాగజ్ నగర్ లో వున్న రెండు యూనియన్లకు నేను అధ్యక్షుడిని. సిర్ సిల్క్ కూ, పేపర్ బోర్డుకు కూడా నేనే అధ్యక్షుడిని. కార్మికుల సహాయం కోసం ప్రభుత్వానికి సహకరించడానికి మేమంతా నిలబడతాము, కానీ మేనేజింగ్ డైరెక్టరును ఎవరినయినా మీరు నియుక్తి చేసి మీ ద్వారా సూపర్ విజన్ చేసే ప్రయత్నం చేస్తే తప్ప అది సాధ్యం కానటువంటిది. వెంటనే యం.డి.ని ఫిక్స్ చేసి అన్ని పార్టీల వారితో, అన్ని పక్షాల వారితో, ఒక కమిటీని ఏర్పాటు చేసుకొని పని చేయడానికి ఆలోచించండని మనవి చేస్తున్నాను. ముఖ్యమంత్రి గారు ఎందుకు నష్టంతో వుంది, నష్టంలో వుంది అంటున్నారు? జానారెడ్డిగారు బిర్లాస్ అండర్ డీలింగ్ చేశారని చెప్పారు. ఆ వివరాలలోకి వెళ్ళవలసిన అవసరం వున్నది. తమ డిపార్టుమెంట్ లో లేబర్ కమీషనర్ గా వున్న పార్థసారథి గారు

88 పేజీల రిపోర్టు యిచ్చారు. ఆ రిపోర్టులో బిర్లా మేనేజ్‌మెంట్ వారు కోట్ల రూపాయల అండర్ డీలింగ్‌తో ఈ ఇండస్ట్రీని ఈ విధంగా తీసుకురావడం జరిగిందనేది స్పష్టంగా చెప్పారు. మేనేజ్‌మెంట్ వారు పొరపాట్లు చేస్తూ, నష్టాలు చూపిస్తున్నారని వారు చెప్పారు. వాటిని పరిశీలనలోనికి తీసుకోవలసిందిగా నేను మనవిచేస్తున్నాను, స్టాఫ్ రిపోర్టు ఆధారంగా, బలవంతులైన ధనిక వర్గాలు డబ్బు వున్న వాళ్ళ యొక్క ఒత్తిడులకు ప్రభుత్వం పోయి ఈ విధంగా నిర్ణయించడం జరిగితే, 4 వేల కుటుంబాల మీద ఆధారపడి బ్రతుకుతున్న 40 వేల మంది జీవితాలకు ఉరితాడు వేసిన ప్రభుత్వంగా ఆంధ్ర రాష్ట్రంలో చెడ్డ పేరు తెచ్చుకుంటారు. ప్రభుత్వం సరియైన నిర్ణయం తీసుకోవడంవల్ల ఈ కంపెనీకి లాభం చేకూరుతుంది. మేనేజింగ్ డైరెక్టర్‌ను ఫిక్స్ చేయవలసిందిగా మీ ద్వారా నేను మనవిచేస్తున్నాను. యం.డి.ని ఫిక్స్ చేసి కంపెనీని నడిపించేటట్లయితే శేషరతుగా సహాయం చేయడానికి సిద్ధంగా వున్నామని యూనియన్ అధ్యక్షుడుగా ఈ సభాముఖంగా చెబుతున్నాను.

శ్రీ యన్. టి. రామారావు :— అధ్యక్షా, నేను తమద్వారా మనవి చేశాను. ఎక్కడా లేదు ఈ దేశంలో, చారిత్రాత్మకమైనటువంటి శ్రామిక విధానం సృష్టించాలి అన్నది ప్రభుత్వం ఆలోచన. ఏదైనా ఈ విధంగా పరిశ్రమ కుంటుపడినప్పుడు దాన్ని, యజమానికి ఏ మాత్రం మద్దతు యివ్వకుండా, శ్రామికులకే అప్పగించాలి. అలాగే బాధ్యతను అప్పగించి, భాగస్థులను చేసి వారే నిర్వహించుకొనేటట్లు చేయాలి. వారికి, ఆ శ్రామిక శక్తికి గౌరవం యివ్వాలి అనేది ప్రభుత్వ విధానం. కాబట్టి ఈ విషయంలో గనుక గౌరవనీయులైన సభ్యులు అందరూ సహకరిస్తే ఆదర్శవంతమైన పద్ధతిలో కార్మికుడినే యజమానిగా నిర్ణయించే బాధ్యత మనం దక్కించుకున్నట్లు అవుతుంది. కాబట్టి ఈనాడు ఈ పరిశ్రమను మూతపెట్టాలి అనేది ప్రభుత్వం వుద్దేశం కాదు. కాని ఎప్పటికప్పుడు నష్టాలు వస్తున్నాయి కాబట్టి ఈనాడు ఆ కార్మిక శక్తిని గుర్తించి సరియయిన మార్గంలో వారిని నడిపించగలిగితే ఈ పరిశ్రమను వారికి అప్పగించడం జరుగుతుంది. ఇటువంటి ఉదాత్తమైన విధానానికి అందరూ కూడా సరియయిన పద్ధతిలో రూపకల్పన చేయాలని సవినయంగా ప్రతి వారికి మనవిచేస్తున్నాను.

శ్రీ ఎ. నరేంద్ర :— ఉపన్యాసం గంభీరంగా యివ్వడంవలన అది సాధ్యం 1-00 p.m.
కాదు. వారు చెప్పేది అసాధ్యం, ప్రాక్టికల్ కాదు..

శ్రీ ఎం. బాగారెడ్డి :— అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు చెప్పిన ఫిలాసఫీ చాలా బాగుంది, చాలా ఆదర్శవంతంగా వుంది. కాని, నడుస్తున్న ఇండస్ట్రీని మీరు అప్పగించి చెయ్యమంటే బాగా వుంటుందిగాని, మూడేళ్ళ నుంచి బంద్ చేసి, మూడేళ్ళ నుంచి శాలరీస్ లేకుండా చేసి నడపమంటే ఎట్లా నడుపుతారు? ఎట్లాగూ నడిపించలేరు కాబట్టి, 'మేం మంచికి వెళ్లాముగాని, వర్కర్సు ముందుకు రాలేదు' అని చెప్పుకోవడానికి తప్ప మరేమీ దీనివలన వుపయోగంలేదు, మన దృష్టి ఫ్యాక్టరీ నడపాలని, దానినుంచి రాష్ట్రం లాభ పడాలని వున్నప్పుడు- నేను

ఒక పాయింట్ మీ ద్వారా ముఖ్యమంత్రిగారిని అడుగుతున్నారు; వారు అపోజిషన్ లీడర్సును పిలిచారు, పిలిచిన తరువాత అభిప్రాయం అడిగారు; మేము అందుకు చాలా సంతోషించాము; ఒక పెద్ద ఇండస్ట్రీ విషయంలో అపోజిషన్ లీడర్స్ ఓపీనియన్ కూడ ముఖ్యమంత్రిగారు తీసుకుంటున్నారని అనుకున్నాం. వెంటనే మేము అభిప్రాయం చెప్పలేదు, మేము పోయి చూసి వచ్చిన తరువాత చెబుతామన్నాము. అయితే, మీరు పోయి చూసి వచ్చిన తరువాత కలుద్దామన్నారు. మేము రిపోర్టు యిచ్చిన తరువాత, మాతో మీటింగు లేకుండా, మాతో డిస్కషన్ లేకుండా-మాతో డిస్కస్ చెయ్యాలని, చేసి తీరాలని మా అభిప్రాయం కాదు-మంచి నిర్ణయం తీసుకుంటే మేం ఎంతో సంతోషిస్తాం,-కావాలంటే గార్ లెండ్ తీసుకువచ్చి వెయ్యమన్నా వేస్తాం-కాని, మమ్మల్ని కాన్ఫిడెన్స్‌లోకి తీసుకునే ప్రయత్నం చేసికూడా, ఈ రోజు లిక్విడేషన్ అనేటప్పటికి మాకు చాలా బాధాకరంగా వుంది, దీనిని రికన్సిడర్ చెయ్యవలసిందిగా నేను కోరుతున్నాను.

శ్రీ ఎన్.టి. రామారావు :— అధ్యక్షా, గౌరవసభ్యులు కార్మిక శాఖా మంత్రిగారు-ఇంద్రారెడ్డిగారితో మాట్లాడారు. కాబట్టి, నేను వారి అభిప్రాయాలు వారి ద్వారా వినడం జరిగింది. ఈ నాడు వారికి మరొక అవకాశం కావాలంటే ఇవ్వడానికి నాకు అభ్యంతరం లేదని కూడా నేను చెప్పాను. కాబట్టి గౌరవనీయులైన ప్రతిపక్ష నాయకులు 30 రోజులు గడువు తీసుకొని సరియైన నిర్ణయం ప్రభుత్వానికి అందజేస్తే ఆ విధంగా చేయవచ్చు; అంతేగాని, ప్రభుత్వమే నిర్వహించేస్థితిలో మాత్రం లేదని చెబుతున్నాను. ప్రభుత్వం ప్రజాక్షేమమే ధ్యేయంగా అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి ముందుకు వెడుతున్నది. అలాగే, కార్మిక సంక్షేమం ఎట్లా చెయ్యాలో మీరే చెప్పండి. వారి భాగస్వామ్యంతో, పరిశ్రమను పునరుద్ధరించి నిర్వహించే విధానం చెప్పండి. పూర్తిగా ప్రభుత్వమే పునరుద్ధరించి, నిర్వహించమంటే-అది సాధ్యం కాదు; వారు యీ యదార్థాన్ని గ్రహించి, సరియైన విధానం అందజేస్తే, 30 రోజులు వేచి వుండడానికి ప్రభుత్వానికి అభ్యంతరం లేదని నేను మరొకసారి మనవిచేస్తున్నాను.

శ్రీ బి. వెంకటేశ్వరరావు :—అధ్యక్షా, మాదొక విజ్ఞప్తి, ప్రతిపక్షాలు ప్రభుత్వం యొక్క కార్మిక అనుకూల విధానాన్ని, వారి శుద్ధిని శంకించడం లేదు. 'ప్రజల సంక్షేమం' అని అంటే-అందులో పారిశ్రామిక కార్మికులు, వ్యవసాయ కార్మికులు, రైతాంగం అన్ని వర్గాలు కలిసి వున్నాయి అని నేను అనుకుంటాను. యాజమాన్యం, కార్మికుల తగాదాతో ఫ్యాక్టరీ మూతపడింది. బిర్లా ప్రమేయం వుందని అన్నారు. ప్రభుత్వ బాధ్యత లేకుండా తిరిగి పునరుద్ధరింపబడే పరిస్థితిలేదు. ప్రతిపక్షాలు సహకరిస్తామని అంటున్నాయి. ధర్మకర్త లేకుండా చేయడం సాధ్యం కాదు. ప్రభుత్వం బాధ్యతవహించి దీనిని తెరిపించడానికి ప్రయత్నించాలి. ఇది లిక్విడేట్ గాకుండా చూడాలి. ప్రభుత్వం, ప్రతిపక్షాలు కూర్చుని అక్కడ ఎట్లా నడవాలనే వాతావరణం గురించి ఆలోచించాలి. అదే మనవి చేస్తున్నాం తప్ప మరొకటి కాదు, ఐతే ప్రభుత్వం, మీరే ఆలోచించండి, చెయ్యండి, అనడం న్యాయం కాదు, ధర్మం కాదు. ముఖ్యమంత్రిగారు

సహృదయంతో ఆలోచించి, మేము చేసిన యీ ప్రతిపాదనను స్వీకరించి, అక్కడ దానిని నడిపించడానికి చర్య తీసుకోవాలని కోరుతున్నాను. ఇందులో కొన్ని వేల కుటుంబాల సమస్య యిమిడి వుంది. అసలే మనం పారిశ్రామికంగా వెనుక బడి వున్నాం. ఈ పరిశ్రమ మూతపడకుండా చూసే బాధ్యత తీసుకోవాలని, ప్రభుత్వం సానుభూతితో మరొకసారి ఆలోచించాలని విజ్ఞప్తి చేస్తున్నాం.

శ్రీ ఎన్.టి. రామారావు :—అధ్యక్షా, గౌరవ సభ్యులు వెంకటేశ్వర రావు గారు చెప్పారు. తిరిగి ప్రతిపక్ష నాయకులందరూ ఆలోచించి, ఒక నెల రోజుల సమయం తీసుకుని వారు రిపోర్టు యిస్తే పునఃపరిశీలించడానికి మాకు అభ్యంతరం లేదని మనవి జేస్తున్నాను.

శ్రీ సి హెచ్. రాజేశ్వరరావు :—అధ్యక్షా, ఇప్పుడు వారు 30 రోజులని సహృదయతతోనే చెప్పారు, కాని మీకు నేను ప్రత్యేకంగా చెప్పనక్కరలేదు, 30 రోజులు కాదు, 300 రోజులు ప్రతిపక్ష నాయకులు కూర్చుని తపస్సు చేసినా ఇది పరిష్కారమయ్యేది కాదు, ఆ విధంగా యిది జరిగేది కాదు. మేము చెప్పింది వారు అర్థం చేసుకోని—బాధ్యతగా. మీ అధికార పక్షాన్ని కూడా ఇన్‌వాల్వ్ చేసి, ప్రభుత్వ అధికారుల సహాయం అందజేస్తే ఏమైనా జరుగుతుంది. బలహీనపడిన కార్మికులకు అందజేస్తామంటున్నారు; అది సరికాదు, అసలే వాళ్లు బలహీనపడిన వాళ్లు, వారు నడపలేదు, అధికారులను, ధనాన్ని, అనధికారుల సహాయ సహకారాలు అందజేయండి, యిన్ని ప్రయత్నాలు చేస్తే తప్ప ఒక మునిగిపోయే పడవను ఆపలేము, సౌమ్యంగా చెప్పడంవల్లనే సమస్య పరిష్కారం కాదు. ఇందులో బాధ్యత మీకూ వుంది, మాకూ వుంది. అందరం కలసి, సహకారంతో యీ పరిశ్రమను నిలబెట్టాలి. అంతేగాని కఠిన వైఖరితో మాట్లాడితే మాత్రం మా వల్ల కాదు.

శ్రీ ఎన్. టి. రామారావు:—అధ్యక్షా, 27.35 శాతం భాగం వున్నప్పటికి కూడా బిర్లావారి చెప్పుచేతల్లో పెట్టింది గత ప్రభుత్వం. అయినా, పునఃపరిశీలించ డానికి నాకు అభ్యంతరంలేదు. కార్మికశాఖామంత్రి ఇంద్రారెడ్డిగారు వున్నారు. వారు మీతో సహకరిస్తారు. పూర్తిగా మీరు ఆలోచించండి. మేమేమీ దూరం కావడంలేదు. ఏదయినా— యీ పరిశ్రమ బాగుండాలని ప్రభుత్వ ధ్యేయం, ఆశయం, ఆ కార్మికులు, శ్రామికులు ఆనందంగా జీవితం గడపాలనే మా ఆలోచన. కాబట్టి యీ విషయంలో మా సహకారం పూర్తిగా ఎప్పుడూ వుంటుంది కాబట్టి నేను మీకు హామీ యిస్తున్నాను; కార్మిక శాఖామంత్రిగారు, ఇంద్రా రెడ్డిగారు మీతో వుంటారు. మీ ప్రతిపక్ష నాయకులందరూ కలిసి, ఏదయినా సరియైన, న్యాయమైన పరిష్కారానికి రాగలిగితే సంతోషం.

శ్రీ సి హెచ్. రాజేశ్వరరావు :— అధ్యక్షా, కఠినమైన నిర్ణయాన్ని, కఠోరసత్యాన్ని ముఖ్యమంత్రిగారు చాలా వినమ్రతతో, మృదువుగా చెబుతు న్నారు, దీనినిబట్టి ప్రభుత్వం కృత నిశ్చయానికి వచ్చేసినట్లు అర్థమవుతున్నది. ఈ పరిశ్రమను లిక్విడేట్ చేయడం తప్ప మరొక మార్గం లేదనే కఠిన నిర్ణయం

ప్రభుత్వం చెయ్యడం, నేను వినలేకపోతున్నాను. ప్రభుత్వంవారు యీవిషయంలో ఎంత మృదువుగా మాట్లాడినప్పటికి, చాలా పెద్ద పొరబాటు చేస్తున్నారనే అభిప్రాయంతో నేను వున్నాను. ఇప్పటికయినా యీ పొరబాటును యింకా కొనసాగించకుండా, పునఃపరిశీలించమని చెప్పడం తప్ప మరొక్కటేమీలేదు.

శ్రీ ఎన్. టి. రామారావు:— లిక్విడేట్ చేసే ఆలోచన లేదు. వారి ఆలోచన యిచ్చేంత వరకు, 30 రోజులయినా అవుతాను. ప్రభుత్వం నిర్ణయం తీసుకోదు. వారు యిస్తే సంతోషం. బాధ్యత లేకపోవడమేమీ లేదు, మా మంత్రిగారు వుంటారు. మీరు కూడా మీ బాధ్యత నిర్వహించండి. అందరం కలిసి కార్మికులకు తిండి పెడదాము, ఆ పరిశ్రమ వారికి అప్పగిద్దాము. దానిని ఆదర్శవంతంగా నిర్వహించే విధానం ఆలోచించమని మేము చెబుతున్నాము. మధ్యదళారీలు, మధ్యపెత్తనం అక్కరలేదు, వారిని వారే నిర్వహించుకునే వారిలోని శక్తిని అందరం పెంపొందిద్దాం. దీనికి వారందరూ సహకరించాలని తమద్వారా సవినయంగా నేను వారికి మనవిజేస్తున్నాను.

శ్రీ ఎం. బాగారెడ్డి: — అధ్యక్షా, మేము రిపోర్టు సబ్మిట్ చేసింది, బాగా ఆలోచించే. రాఘవరెడ్డిగారు, రాజేశ్వరరావుగారు, నేను అందరం కూర్చుని, బాగా ఆలోచించి రిపోర్టు సబ్మిట్ చెయ్యడం జరిగింది. ఆలోచించకుండా చేసింది కాదని నేను మనవి జేస్తున్నాను.

శ్రీ ఎ. నరేంద్ర:— అధ్యక్షా, మీరయినా, మేమెంత ఆవేదనతో మాట్లాడుతున్నామో గమనించండి. కార్మికులు, శ్రామికులు అందరి యోగక్షేమాల కొరకు, అందరిని పైకి తీసుకురావడం కొరకు ఆలోచిస్తున్నామని అంటూ ఇంత కఠినమైన నిర్ణయాన్ని వారి హృదయాలపై బండపెట్టే విధంగా, హృదయము లేని మనిషిచెప్పే విధంగా ముఖ్యమంత్రిగారు చెబుతున్నారు. 30 రోజులు అవుతాం—అంటున్నారు. మేం అడిగింది ఏమిటి? మీరు దయచేసి మేం చెప్పేది కాస్త అర్థం చేసుకోండి.

1-10 p. m. వారు ప్రభుత్వ పరంగా సహాయం యివ్వండని కోరారు. నేను మనవి చేసేది ఏమంటే మీరు మేనేజింగ్ డైరెక్టరును, ఫిక్స్ చేసి నడిపించండి. లేబర్ మినిష్టర్ వల్ల ఏమీకాదు. అది మాకు తెలుసు. తక్షణమే ప్రభుత్వ పరంగా బాధ్యత తీసుకొని, మీది కార్మికుల కోసం ఆలోచిస్తున్న ప్రభుత్వం కనుక, ఒక ప్రభుత్వ నిర్ణయం తీసుకొని చేయండి. యం. డి. ని నియమించడానికి వెనుకాడే ప్రభుత్వం కార్మికుల పరంగా వారి క్షేమం ఏమి కోరుతుంది? సంవత్సరానికి 365 రోజుల చొప్పున 1000 రోజులు యిప్పటికే ప్రభుత్వం ఆలోచించింది. 30 రోజులలోగా ఆలోచించండని ప్రతిపక్ష నాయకులు, పెద్దలు చెప్పగానే వారి కంఠాలకే ఉరిత్రాడు వేసే ప్రయత్నం ప్రభుత్వం చేయడం, కార్మికులను రక్షించే ప్రభుత్వంగా తమను చెప్పుకోవడం, నిజంగా సిగ్గుతో తలవంచుకోవలసిన పరిస్థితి అనీ, ఇంతకంటే ఆత్మవంచన మరొకటి లేదని సభాముఖంగా మనవిచేస్తున్నాను.

(ఇంటరప్షన్స్)

అధ్యక్షా, నేను అసెంబ్లీ మెంబరుగా పది మాట్లాడలేదు. ఆంధ్రప్రదేశ్‌లో కార్మికుల కోసం ఆలోచించే విధంగా మీరు నిర్ణయం చేయాలంటే ప్రతిపక్ష నాయకుల మెడకు ఉరిత్రాడు వేసే ప్రయత్నం చేయకుండా, కార్మికుల రక్షణ కోసం, వారి ఉపాధి కల్పన కోసం ప్రభుత్వం ఒక ఆఫీసర్‌ను నియమించి ఆయన ద్వారా సహకారం అందించాలని, ఫ్యాక్టరీని నడపాలనీ మీ ద్వారా కోరుతున్నాను. కేవలం ఆత్మవంచన చేసుకుంటున్నారు మీరు. సమస్యకు సమాధానం ఏమిటి ?

( ఇంటరప్షన్స్ )

మిస్టర్ స్పీకర్ :— డిస్కషన్‌కు ఒక ఎండ్ అంటూ వుండాలి. ప్రభుత్వం ఒక డెఫినెట్ స్టేట్‌మెంట్ చేశాక కూడా, యింకా ఏమి చేయాలంటారు ? ఆల్‌రెడీ జవాబు యివ్వడం జరిగింది. నేను అంతకంటే ఏమీ చేయలేను.

( ఇంటరప్షన్స్ )

శ్రీ యం. బాగారెడ్డి :— అధ్యక్షా, తమరు దయతలచి సమయం యిచ్చారు. ఇంత సమయం యిచ్చిన తరువాత అయినా అసెంబ్లీ ద్వారా ఒక సొల్యూషన్ రావాలి. ఒక సొల్యూషన్ అంటూ రావాలనే సదుద్దేశంతో ప్రతిపక్షాల సభ్యులందరూ కో ఆపరేట్ చేయడం జరిగింది. ఈ యిస్యూ విషయంతో ముఖ్యమంత్రిగారు మమల్ని పిలిచారు, ఇంద్రారెడ్డిగారితో కూర్చోని ఆలోచించండని చెప్పారు. మరలా ఇంద్రారెడ్డితో కూర్చోని యింకా ఆలోచించి ఒక రిపోర్టు యివ్వండని అంటారు. ఆ రోజు యిచ్చిన రిపోర్టును ఆలోచించే యిచ్చాము. ఆలోచించకుండా యివ్వలేదు. అన్ని డిటెయిల్స్ లోకి పోయి మూడు రోజులు రాత్రీ పగలూ కూడా ఆలోచించి, సిట్రా రిపోర్టును కూడా ముందు పెట్టుకొని, రాష్ట్రశ్రేయస్సును దృష్టిలో వుంచుకొని ఆలోచించి రిపోర్టును యివ్వడం జరిగింది. ఇంకా చర్చించవలసిన బాధ్యత లేదు. నేను ముఖ్యమంత్రిగారికి డైరెక్టుగా చెప్పేది ఏమంటే పరిశ్రమను లేబర్‌కు అప్పగించండి, ప్రతిపక్షాల వారు నడిపించుకోండని వారు అనడం, అయ్యేదీ. పోయ్యేదీ. కాదు. వర్కర్స్ కూడా శాక్రిఫైస్ చేయడానికి సిద్ధంగా వున్నారు. కనుక, ప్రభుత్వం కూడా కొంత శాక్రిఫైస్ చేసి నడిపించడానికి ప్రయత్నిస్తుందా? లేదా ?

శ్రీ సి హెచ్. రాజేశ్వరరావు :— అధ్యక్షా, మార్గాంతరం వున్నది. ఈ యిస్యూ ప్రభుత్వం ముప్పది రోజుల పేరిట వాయిదా వేయడం మంచిది కాదు. దీన్ని పరిష్కారం చేయాలి.

శ్రీ కె. సత్యనారాయణ :— అధ్యక్షా, పెద్దలు బాగారెడ్డిగారు, రాజేశ్వరరావుగారు, చెప్పిన కారణాలతో కంపెనీ మూతపడలేదు. మూతపడడానికి కారణం జీతాల సమస్యలు. కొంత ప్రతిపక్షాయికూడా బాధ్యత వహించాలి

అధ్యక్షా, ఎవరయితే కార్మిక వర్గానికి నాయకత్వం వహిస్తున్నారో వారు కూడా కొంత వరకు ఫ్యాక్టరీ సజావుగా నడవడానికి తోడ్పడాలి. కంపెనీ మూతపడడానికి కారణం కార్మిక నాయకులు. ప్రతి దానికి గవర్నమెంట్, గవర్నమెంట్ అంటే ఎలా? వారికి కూడా బాధ్యత వుంది. అది కూడా ఆలోచించండి.

(ఇంటరప్షన్స్)

శ్రీ నరేంద్ర :— అధ్యక్షా, వాళ్లకు కూడా మాట్లాడడానికి అవకాశం యిచ్చి సమస్యను యింకా జటిలం చేస్తున్నారు.

శ్రీ కె. సత్యనారాయణ :— అధ్యక్షా, కార్మికులకు ఉద్యోగాలు పోవడానికి కారణం వారు. కార్మికులు బజారున పడడానికి కారణం వారు (కార్మిక నాయకులు).

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్ :— నేను మాట్లాడడానికి అందరికీ పర్మిషన్ యివ్వలేదు. బాగారెడ్డి, రాజేశ్వరరావు, విద్యాసాగర్ రావు, నరసింహారెడ్డి గారూ, ఈ సభ నడిచే మార్గం నాకు చెప్పండి.

శ్రీ నాయిని నరసింహారెడ్డి :— అధ్యక్షా, ప్రభుత్వం ఈ యిండస్ట్రీని నడిపించే బాధ్యత తీసుకోవాలి.

(ఇంటరప్షన్స్)

శ్రీ జి. బుచ్చయ్య చౌదరి :— అధ్యక్షా, ఈ యిష్యూ గురించి రెండు గంటల పాటు చర్చించడం జరిగింది. ఇది ప్రధాన సమస్య కాదని నేను అనడం లేదు. దాదాపు మూడు సంవత్సరాలుగా ఈ శాసనసభలో ఈ యిష్యూను గురించి చర్చించడం జరిగింది. ముఖ్యమంత్రిగారు స్వయంగా ప్రతిపక్ష నాయకులకు చెప్పిన తరువాత కూడా, వారు....

శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు :— అధ్యక్షా, ముఖ్యమంత్రిగారి అభిప్రాయంతో మౌలికంగా ఏకీభవిస్తున్నాను. కార్మికులే నడుపుకుంటారు. కానీ, ప్రభుత్వం సహాయం లేనిదే కార్మికులు నడుపుకోలేరని నాకు బాగా తెలుసు. కార్మికులే నడుపుకోవాలంటే, మేనేజింగ్ డైరెక్టరును ఏర్పాటు చేయడంతో సహా పెట్టుబడి బాధ్యతతో సహా అన్ని విధాలా ప్రభుత్వం తోడ్పాటు యివ్వాలి. ఆ తోడ్పాటును యివ్వడాన్ని తప్పించుకోవడానికి ప్రతిపక్ష నాయకుల మీద బాధ్యతను పెట్టడం న్యాయ్యం కాదు. ప్రభుత్వం తమ సహాయంతో కార్మికులు తమ కాళ్ల పై తాము నిలబడడానికి, పరిశ్రమను నడిపించుకోవడానికి కావలసిన ఏర్పాట్లను చేయమనండి. మార్గాంతరం లేకపోలేదు, వున్నది. మేము సహకరిస్తాము. ప్రతిపక్షాల వారికి 30 రోజుల సమయం యిచ్చి, గడువు అయిపోయిందని లిక్విడేషన్ చేయడం అన్యాయం.

శ్రీ యన్. టి. రామారావు :— అధ్యక్షా, గౌరవనీయులైన సభ్యులు చెప్పారు, వారికి నేను సమాధానంగా చెబుతున్నాను. ఒక కోటి రూపాయలు

ఆర్థిక సహాయం యిస్తాము వారు కోరినటువంటి కోఆపరేటివ్స్‌ను మేనేజ్‌మెంట్‌లో వేసుకొని, వారినే నిర్వహించుకోమనండి. పూర్తిగా, ప్రభుత్వపరంగా ఒక కోటి రూపాయలు ఆర్థికపరమైన సహాయం చేయడానికి ప్రభుత్వం ముందుకు వస్తుందని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎ. నరేంద్ర :— అధ్యక్షా, అనేకమైన ఆలోచనలు చెప్పిన మీదట, వారి హృదయం స్పందించి. ఎంతో పుణ్యాత్మమైన నిర్ణయం తీసుకొని సభలో ప్రకటించారు. నేను వారిని ఒకటి అడగదలచుకొన్నాను అధ్యక్షా, ఎప్పుడయితే . .

(ఇంటరప్షన్స్)

అధ్యక్షా, మీరు నాకు మాట్లాడడానికి అనుమతి యిచ్చిన తరువాత, మాట్లాడ నివ్వకపోతే ఎలా ? నన్ను క్లారిఫికేషన్ అడగనివ్వండి.

(ఇంటరప్షన్స్)

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు :— అధ్యక్షా, లిక్విడేషన్ చేయడం అనేది అన్యాయం. నడిపించవలసిన బాధ్యత ప్రభుత్వంపైన వున్నది. ప్రభుత్వం యొక్క కార్మికవర్గ వ్యతిరేక విధానానికి నిరసనగా మా పార్టీ వాకౌట్ చేస్తున్నది.

(సిపిఐ సభ్యులందరూ వాకౌట్ చేశారు)

శ్రీ ఎమ్. బాగారెడ్డి :— 4 వేల మంది కార్మికుల జీవితాలలో ఆటలు ఆడుకోవడం మంచిది కాదు. లిక్విడేషన్ చేయడం అన్యాయం, దానిని నడిపించవలసిన బాధ్యత ప్రభుత్వంపై వుంది. మమ్మల్ని ఇన్‌వాల్వ్ చేసి ఇప్పుడు మమ్మల్ని ఇన్‌సల్ట్ చేసి ప్రభుత్వం కఠిన హృదయంతో ప్రవర్తిస్తున్నది. ఈ పరిస్థితిలో ఇక్కడ కూర్చుని లాభం లేదు కనుక మేము వాకౌట్ చేస్తున్నాము. 1–20 p.m.

(కాంగ్రెస్ (ఐ) పార్టీ సభ్యులు వాకౌట్ చేసిరి).

శ్రీ ఎ. నరేంద్ర :— కోటి రూపాయలు ప్రకటించారు. ప్రభుత్వమే నడపాలని అనుకుని ఒకప్పుడు 4 కోట్ల 80 లక్షలు ఇవ్వటానికి సిద్ధపడిన ప్రభుత్వం ఇప్పుడు దానిని వాపస్ తీసుకొని***

మిస్టర్ స్పీకర్ : — దోస్ రిమార్క్స్ ఆర్ ఎక్స్‌పంజ్డ్.

శ్రీ నాయని నరసింహారెడ్డి :— ఈ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానం అవలంభిస్తున్నది కనుక దానికి మా ప్రొటెస్ట్ తెలియచేస్తూ జనతా పార్టీ తరఫున ప్రొటెస్ట్ తెలియచేస్తూ వాకౌట్ చేస్తున్నాము.

(సభ నుండి నిష్క్రమించారు.)

శ్రీ సి. హెచ్. విద్యాసాగరరావు :— ఇటువంటి పరిస్థితికి దారితీస్తుందని మేము అనుకోలేదు, ఈనాడు వేలాది కార్మికుల కష్టసుఖాలు ఆలోచించకుండా

వారికి అన్యాయం చేస్తున్నట్లు స్పష్టమవుతున్నది. కేవలం 4 కోట్ల 80 లక్షలు కాదు, 11 కోట్లు ఇచ్చి ఆ ఫ్యాక్టరీని నడిపిస్తామని ముఖ్యమంత్రిగారు వాగ్దానం చేశారు. ఇప్పుడు ఒక కోటి ఇస్తామంటూ చిత్తశుద్ధితో కల్లోల పరిస్థితి సృష్టిస్తున్నది. వేలాది కార్మికులకు ఈ సభ ద్వారా న్యాయం చేయలేకపోతున్నాము. ప్రభుత్వ ధోరణికి నిరసనగా మా పార్టీ సభ్యులమందరం వాకౌట్ చేస్తున్నాము.

(బి.జె.పి. సభ్యులందరూ వాకౌట్ చేసిరి)

శ్రీ ఎం. ఓంకార్:—అధ్యక్షా, ప్రభుత్వం ఉదారంగా వుంటే బాగుండేది. అలా లేనందుకు నేను కూడా వాకౌట్ చేస్తున్నాను.

(సభ నుండి నిష్క్రమించారు.)

శ్రీ పి. వెంకటపతి:—అధ్యక్షా, మా పార్టీ తరపున ఒక స్టేటుమెంటు ఇవ్వదలచుకున్నాను. కార్మికవర్గం యొక్క శ్రేయస్సు గురించి జరగవలసిన చర్చ దురదృష్టవశాత్తూ రాజకీయ చర్చగా మారడం కార్మిక వర్గానికి ఉపయోగపడదని నేను భావిస్తున్నాను. ఇక, రెండవ విషయం ఇక్కడ కూర్చుని చర్చించుకోవడం, ఏదో కోటి రూపాయలు ఇస్తామనడం, ఎమ్.డి. ని మీ కిష్టమైనవారిని వేస్తామనడం బయటవారికి హాస్యాస్పదంగా కన్పిస్తుంది. ఇక్కడ ఖచ్చితమయిన నిర్ణయాలు చేయలేదు. దీనిని పునరుద్ధరించే ఉద్దేశం ప్రభుత్వానికి వున్నదా? ముఖ్యమంత్రిగారు ఇది కొట్టులాగా ఖర్చు పెట్టడం కాదన్నారు. దానితో మేము ఏకీభవించడం లేదు. ఇది దుకాణం కాదు, ఇక్కడ సరకు అమ్మటం లేదు. మానవత్వంతో చూడాలి. ఆ దృష్టితో కొంత డబ్బు సమాజం కోసం నష్టం అయినా సరే ఏ మేరకు అవకాశం ఉంటే ఆ మేరకు సహాయపడి కార్మికుల జీవితాలను కాపాడవలసి వుంది. దీనికి అవసరమయితే కొంత సమయం తీసుకోవలసిందిగా, తగు నిర్ణయం తీసుకోవలసిందిగా మనవి చేస్తున్నాను.

శ్రీ ఎన్.టి. రామారావు:— గౌరవ సభ్యులు చెప్పిన దానితో నేను ఏకీభవిస్తున్నాను. ప్రజాసంక్షేమం కోసం ఖర్చు పెట్టేది ఖర్చు కాదు. అది అభివృద్ధి కార్యక్రమం క్రిందనే ప్రభుత్వం భావిస్తుంది. కాకపోతే ఒక ఆదర్శవంతమైన విధానాన్ని సృష్టించాలి. కార్మిక శక్తి గుర్తించి శ్రామికులకు సరయిన భాగస్వామ్యం ఇవ్వాలి అలా చేస్తేనే వారు అభ్యుదయ పథంలో ముందుకు సాగుతారనే భావంతో వారిని భాగస్వాములను చేసి వారేనిర్వహించుకొనే అవకాశం ఇవ్వాలనే ఆలోచన ప్రభుత్వానికి వుందని సవినయంగా మనవి చేస్తున్నాను. ఎమ్.డి., ఐ.ఏ.ఎస్ ఫలానా వారు వుండాలని నేను కోరడం లేదు. వారినే నిర్ణయించుకోమనండి. వారి భాగస్వామ్యంలో మూడు పువ్వులు ఆరు కాయలుగా నడుపుకోమనండి. దానికి సహకరించండి అని చెబుతున్నాను కాని రాజకీయం చేయదలచుకోలేదు. కార్మిక శ్రామిక సంక్షేమం కోరటమే

*** Expunged as ordered by the chair.

ప్రభుత్వ విధానము. ప్రతి విషయంలో వారిని భాగస్వాములుగా చేద్దామనేదే నా కోర్కె అని మనవిచేస్తున్నాను.

శ్రీ ఎమ్. రామకృష్ణరావు:—కోటి ఇస్తాము, అరకోటి ఇస్తాము అని బేరాలు ఆడటం మంచిది కాదు. వారి ప్రకటనకు మా అసంతృప్తి తెలుపుతున్నాము.

మిస్టర్ స్పీకర్:—ఎంత సహాయము అయినా ఇస్తాం నడిపించండి అని ముఖ్యమంత్రిగారు ముందే చెప్పారు. ఏమయినా ఐ యామ్ క్లోజింగు దిస్ సబ్జెక్టు అండ్ దేర్ ఈజ్ నో ఫర్దర్ డిస్కషన్ ఆన్ ఇట్.

## PAPERS LAID ON THE TABLE OF THE HOUSE

Mr. Speaker:—All the Papers are deemed to have been laid and placed on the Table of the House.

The Reports to be presented are deemed to have been presented.

The following Papers were laid.

1. Fourth Annual Report of the A. P. Electronics Development Corporation Ltd., 1984.

Copy of the Fourth Annual Report of the Andhra Pradesh Electronics Development Corporation Limited for 1984–85 together with the Comments of the Comptroller and Auditor General of India, as required under section 619-A (3) of the Indian Companies Act, 1956.

2. Special Report of the A. P. Lok Ayukta & Upa Lok Ayukta :

Copy of the Special Report of the Andhra Pradesh Lok Ayukta under sub-section (a) of section 12 of the Andhra Pradesh Lok Ayukta and Upa Lok Ayukta Act, 1983, in complaint No. 2115 of 1984 together with the Memorandum on the Special Report, as required under sub-section (6) of section 12 of the Andhra Pradesh Lok Ayukta and Upa Lok Ayukta Act, 1983.

3. A. P. Lok Ayukta and Upa Lok Ayukta Service Rules, 1986.

Copy of the Andhra Pradesh Lok Ayukta and Upa Lok Ayukta (Officers and Employees) Service Rules, 1986, issued in G. O. Ms. No. 495, G. A. (SC. D) Department, dated 25–9–1986, as required under sub-section (3) of section 20 of the Andhra Pradesh Lok Ayukta and Upa Lok Ayukta Act, 1983.

4. Andhra Pradesh Civil Services (Disciplinary Proceedings Tribunal Rules, 1961.

Copy of the amendments to the Andhra Pradesh Civil Services (Disciplinary Proceedings Tribunal) Rules, 1961, issued in G. O. Ms. No. 105, G. A. (Ser-C) Department, dated 27-2-1986, as required under sub-section (2) of section 10 of the Andhra Pradesh Civil Services (Disciplinary Proceedings Tribunal) Act, 1960.

5. Andhra Pradesh Administrative Tribunal :

Copies of the orders issued in G.O. Ms. No. 539 F & A (Coop. II) Department, dated 29-9-1986 and G. O. Ms. No. 609, F & A (Coop II) Department. dated 26-11-86, annulling the orders of the A. P. Administrative Tribunal, as required under clause (6) of article 371-D of the Constitution of India.

6. Andhra Pradesh Administrative Tribunal :

Copy of the order issued in G. O. Ms. No. 413, Ind & Commerce (W & M) Department, dated 19-7-1986, annulling the orders of the A. P. Administrative Tribunal as required under clause (6) of article 371-D of the Constitution of India.

7. A. P. General Sales Tax Rules, 1957.

Copy of the amendments to the A. P. General Sales Tax Rules, 1957 issued in G. O. Ms. No. 1445, Revenue, Dates 5-11-1986, as required under sub-section (4) of section 39 of the Andhra Pradesh General Sales Tax Rules 1957.

8. Andhra Pradesh Administrative Tribunal :

Copy of the order issued in G. O. Ms. No. 857, Revenue, Dated 21-7-1986 annulling the orders of the Andhra Pradesh Administrative Tribunal, as required under clause (6) of article 371-D of the Constitution of India.

9. A. P. Foreign Liquor & Indian Liquor Rules, 1970:

Copy of the amendment to the A. P. Foreign Liquor and Indian Liquor Rules, 1970 issued in G. O. Ms. No. 1295, Revenue, dated 7-10-1986, as required under sub-section (4) of section 72 of the Andhra Pradesh Excise Act, 1968.

10. Andhra Pradesh Administrative Tribunal:

Copies of the orders issued in G. O. Ms. No. 450 M & H, dated 10-7-1986, G. O. Ms. No. 566, M & H, dated 9-9-1986 and G. O. Rt. No. 1552, M & H dated 3-9-1986, annulling the orders of the A. P. Administrative Tribunal as required under clause (6) of article 371-D of the Constitution of India.

Papers Placed on the Table of the House :

A copy of the statement in pursuance of an assurance given while answering LAQ No. 5834 (Starred) on 6-1-1987 (by Finance Minister).

A copy of the Enquiry Report on the Collapse of godown at Agricultural Market Committee, Banganapalli in pursuance of an assurance given while answering LAQ No. 2306 (Starred) on 24-2-1986 (by Minister for Small Scale Industries).

Presentation on The Report of the Committee on Welfare of Scheduled Castes.

A copy of the Second Report of the Committee on Welfare of Scheduled Castes for 1985-87 (Chairman of the Committee on Welfare of Scheduled Castes, Sri K. Vivekananda.

GOVERNMENT BILLS

The Andhra Pradesh Devadasis (Prohibition of Dedication) Bill, 1987. 1.20 p.m

The Minister for Social Welfare (Smt. K. Prathiba Bharathi): Sir, I move:

"That leave be granted to introduce The Andhra Pradesh Devadasis (Prohibition of Dedication) Bill, 1987.

Mr. Speaker:—Motion moved.

The question is:

"That leave be granted to introduce The Andhra Pradesh Prohibition of Dedication) Bill 1987.

(Pause)

The motion was adopted and the Bill was introduced.

Mr. Speaker :--The House now stands adjourned to meet again at 4 00 p.m. today.

The House adjourned at 1.30 p.m. to meet again at 4.00 p.m. on the seme day.

The House reassembled at 4-00 p.m.

(Mr. Deputy Speaker in the Chair.)

PAPER PLACED ON THE TABLE 4,00 p.m

Sri R. Rajagopala Reddy :-- Sir, I beg to place on the Table a corrected statement to the Answer to the L.A.Q. No. 3305 (Unstarred) placed on 17-3-1986.

Mr. Deputy Speaker :-- Yes. Corrected statement placed.

---

*Five cyclostyled copies of the Report are kept on the Table of the Secretary.

## GOVERNMEXT BILLS

The Andhra Pradesh Rashtra Karshaka Parishad and Allied Bodies Bill, 1987. (L.A. Bill No. 15 of 1987.)

Minister for Agriculture (Sri R. Rajagopala Reddy) :–Sir, I beg to move that :

"The Andhra Pradesh Rashtra Karshaka Parishad and Allied Bodies Bill, 1987 be taken into consideration."

Mr. Deputy Speaker :–Motion moved.

Sri D.K. Samarasimha Reddy :–Mr. Deputy Speaker, Sir. A perusal of this Bill will make anyone feel that this is nothing but 'old wine in the new bottle ! All the while, the Rules that were in force, in existance, in operation, contain so many provisions, in so many enactments, as well as in so many G.Os. issued by the Government hitherto, have been codified and brought into one Act. This Bill deals with regard to that. Though the object is quite laudable, there is nothing new in it.

Before I go into the provisions and make my submission, I have got some technical objections in this Bill.

Clause 37 proposes to amend the Andhra Pradesh (Agricultural Produce and Livestock) Market Act, 1966. Clause 38 proposes to amend the Andhra Pradesh Mandala Praja Parishad, Zilla Praja Parishad and Zilla Pranalika Abhivrudhi Mandal Act, 1986 and Clause 39 proposes to amend the Andhra Pradesh Co-operative Societies Act, 1964, Let the Minister checkup whether certain amendments can be brought without repealing the provisions of the Act. No doubt, we can say that not withstanding the provisions of so and so enactment. . . .we can do it but in this Act, they propose to goaway straightly amending the main provisions of the Act. This defect, in this provision, should be rectified. Otherwise, our exercise, will be an exercise in futile. This must be taken care of.

Clause 39 ;–You may remember that yesterday for the Andhra Pradesh Mandala Praja Parishad, Zilla Praja Parishad and Zilla Pranalika Abhivrudhi Mandal Act, 1986, you have brought another amendment by way of amending the Bill. Already, there is an amendment. Why don't you consider that amendment here.. You are still introducing amendments oneday after another, without looking into the amendments already affected. Probably, this has been lost sight of. This is my technical objection.

(శ్రీ) డి.కె. సమరసింహారెడ్డి:— అధ్యక్షా, మీకు బాగా తెలుసు–వ్యవసాయదారుడి పరిస్థితి కొనబోతే కొరివి అమ్మబోతే అడవిలాగా వుంది. వానకు నాని ఎండకు ఎండి నానా అవస్థలు పడి కష్టపడి, శ్రమించి పగలు అనక రాత్రి అనక పొలాలలో పని చేసి పండించిన పంట చేతికి వచ్చేసరికి, ఆ పండించడములో ఎన్ని యిబ్బందులకు గురి అవుతున్నాడో అంతకు మించి యిబ్బందిని అది తీసుకు

పోయి అప్పుడాసికి గురి అవుతున్నాడు. మధ్య దళారీలు—మార్కెటు కమిటీలు గాని లేకపోతే కమొడిటీస్‌ను తీసుకుపోయి, మామూలుగా సొమ్ము చేసుకునే వ్యక్తులు గాని లేకపోతే ముందుగానే కొంత డబ్బు అప్పు పెట్టి దాని క్రింద మదరగా తీసుకుపోయే వ్యక్తులు గాని—యీలాంటివారు పెట్టే నానా యిబ్బందులకు రైతు గురి అవుతున్న సంగతి అందరికీ తెలుసు. వాటి అన్నింటిని దృష్టిలో వుంచుకొని 1981 వ సంవత్సరములో జి.ఓ.యం.ఎస్. నెం. 160 ద్వారా అప్పటి ప్రభుత్వం విలేజ్ అగ్రికల్చరల్ డెవలప్‌మెంట్ కమిటీస్‌ను ఫార్మ్ చేసింది. దానిని దృష్టిలో పెట్టుకునే మనవి చేశాను-దిస్ ఈజ్ ఓల్డ్ వైన్ ఇన్ ది న్యూ బాటిల్ అని,

It is nothing but old wine in the new bottle. The functions of the Federation are--

(1) To highlight the local agricultural problems and to review the progress of the agricultural programmes for effective implementation of the agricultural schemes;

(2) To advise the Department at local level on all matters relating to agriculture to act as laison body;

(3) To act as Laison Body between the Deparlment and the farming community;

(4) To undertake all promotional measures in respect of agriculture; to undertake measures to step up food grains; to undertake assessment of inputs, seeds, fertilizers for the villages. Even the inputs aspect has been taken care of. You will appreciate that this does not find place to undertake farm education with the assistance of the farmers at the head quarters. You have to bring all the marketting and processing problems to the notice of the farmers for immediate followup action and the crop improving technic methods. The functions of the Committee were brought into the Bill are those which we find in G.O. Ms. No. 163 of 1981. There is nothing new. While preparing this Government should have taken all this (G.O. Ms No. 160) into consideration

Under this proposed Bill, you will find--

Rashtra Karshaka Parishad, Mandala Karshaka Parishads and Allied Organisations. Above all, there is a Supreme--the Competent Authority. The Government have got its own prerogative, inherent powers. The powers that have been given to the Competent Authority or the powers that have been retained with the Government are sweeping. As a matter of fact, the purpose of this Bill is to

decentralise the powers and to give them to the locally elected agriculturists and not to interfer with them with regard to marketing, production or any problem pertaining to agriculture. But where as the Government have retained the sweeping powers with them and with the Competent Authority to interfer with the locally elected bodies of agriculturists at every stage whenever they want. That is the spirit behind this Bill.

Mandala Karshaka Parishad consists of--

(i) farmers who are owners of agriculturai lands and engaged in agricultural operations, as also tenants, share-croppers, lessees and cultivators;

(ii) persons engaged in pissiculture, and in such other occupations as may be notified, from time to time;

11 (2) There shall be an executive committee for the parishad consisting of--

(i) a President and ten other members to be elected by the members of the parishad from among themselves in the manner prescribed;

(ii) Presidents of the Primary Agricultural Co-operative Societies in the Mandal, ex-officio:

Provided that ex-officio members shall have a right to speak in and otherwise to take part in the proceedings of any meeting of the parishad but shall not be entitled to vote at any such meeting.

Why do you deny them theright?

(3) The term of the office of the president and the members of the Executive Committee shall be three years from the date of election. If you just refer to Clause 3 (2) 'Save as otherwise provided in this act, the term of office of the President shall be three years from the date of election and a member shall hold office so long as he continues to be the President of a Federation. Here the member continues to be the member till he continues to be the President of the Federation. Whereas here, the term of the office of the President of the members of the Executive Committee shall be three years from the date of election even if they are not members of the Primary Agriculture Society. Between Rule 3 (2) and here, you will find the difference. They should have brought the very same provision here also.

Three tier system:—Under this system, whatever endeavour has been made is only to see that the agriculturists are given proper priec

for their produce and proper facilities for storing, marketing etc. but for processing, storing, grading, marketing and export, it requires lot of financial. assistance. Now, in this Bill, they have kept an enabling provision empowering the Karshaka Parishad to purchase 25% of the produce. Even to purchase the 25% of the produce, where is the money? there is no point in simply enabling them to purchase the produce without making financial sources and without showing them the resources. To purchase 25% of the produce what amount is required, from where they get it, that is not clear. The resources are very meagre. In some cases, they may not be able to meet the establishment charges.

I had an occasion to see in some of the European countries the system of agriculturists being given the facilities as well as powers to deal with agricultural produce and taking it to the market. In some countries, we had seen that there has been no interference from the Government at any stage; whereas here, you are interfering with them by virtue of this Bill at every stage.

Clause 31:—If you see it, you will find—"The competent authority may of its own mention, and shall, on the application of a body which is a member of another body, or of not less than one third of the members of the executive committee or of not less than one fifth of the total number of members of the body hold an enquiry or direct some person authorised by it by an order in this behalf to hold an inquiry into the working of the body. Such inquiry shall be completed in such time as may be prescribed.

Clause 32:—The competent authority, may, of its own motion or otherwise inspect or direct any person authorised by it by general or special order in this behalf to inspect the books of anybody constituted under this Act.

Clause 33 (1):-If any dispute arises relating to the constitution, management or business of anybody constituted under this Act, such dispute shall be referred to the competent authority for its decision.

How the competent authority has been made a Supreme Body in this Bill?

Clause 29:—Any member of a Parishad who disobeys or contravences or attempts to contravene or abets the contravention of any lawful directions given by the Parishad shall be punishable with a fine which may extend to rupees one thousand:

Provided that the Executive Committee of the Parishad may compound any such offence for an amount not exceeding rupees five hundred.

Kindly go back to Clause 18 (i) : It reads as under. "With the previous approval of competent authority the bodies constituted under this Act may appoint such officers and employees as they consider necessary for the performance of their functions under this Act.

My submission is that for every act of omission or commission either bonafide or otherwise. you expect the member of a Mandal Praja Parishad or the Federation or Rashtra Parishad to approch the Competent Authority. What is the power have you given to them? You have kept a provision that the Competent Authority can remove any member or President at his whims and fancies. If the Government is really isterested in giving full freedom to these bodies, I am one who support this Bill. Give them full freedom. If you find them either they have misappropriated the funds or misutilised the funds or abused their position, there are other enabling provisions under I. P C. You can initiate action against them. With this provision, you are making every body subservient to the Competent Authority. The position is in danger. Just by a stroke a pen, they can be removed; they can be suspended. This type of retaining of powers with him is not good and not in the best interest of the institution.

We have got facilities to export our produce to other countries by Air India Cargo flights from Hyderabad. We must have storage, grading and processing facilities. In case. the agriculturist is not able to secure the price which he is entitled to. in such an event, one of the bodies must come to his rescue by storing his produce and by providing him sufficient money. Now you do not have facilities either for storing or for grading. In some of the countries to where we export the onions, garlics, ginger etc. the price we pay for them is 50 times less. If you are really interested in the agriculturist community, put a provision keeping some amount at the disposal of the farmers.

With these observations, I take leave. Thank you.

4-20 p.m. శ్రీ బి. వెంకటేశ్వరరావు:— అధ్యక్షా, రాష్ట్ర ప్రభుత్వం రైతాంగం యొక్క సంక్షేమం కోసం ఈ మండల కర్షక పరిషత్తు, రాష్ట్ర కర్షక పరిషత్తు ఏర్పాటు చేసి ఎరువులు, విత్తనాలు, నీటివసతులు మున్నగునవి కల్పించుకునే పద్ధతిలో తమకు అవసరమైన పద్ధతిలో తమను బాగు చేసుకునే పద్ధతిలో ఈ

కర్షక పరిషత్తు పనిచేయాలని ప్రభుత్వం అనేక నియమ నిబంధనలు జోడించి తెచ్చిన ఈ చట్టంతో రైతులకు ఏదోవిధంగా లాభం కలుగజేయాలనే ఆందోళన, తపన దీని వెనక ఉంది—దానిని అర్థం చేసుకోవచ్చు. కానీ ఈ రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్న పరిధులు కూడా గమనంలోకి ఉంచుకోకుండా ఈ చట్టం ద్వారా రైతులకు చాలా పెద్ద ఎత్తున లాభాలు లభిస్తాయనేది ఆచరణలో సాధ్యం కాదని చెప్పక తప్పదు. అంతే ప్రభుత్వ చిత్తశుద్ధిని శంకించడం అని కాదు. రైతులకు సహాయం చేయాలనే ఆతురత కనిపిస్తూనే ఉంది కానీ మన వ్యాపారం అంతా కూడా మన చేతిలో లేదు. మనం పండించే పంటలకు ఉన్నటువంటి పరిస్థితులు గానీ దిగుమతులు ఎగుమతులు విధానం గానీ, ధరలు కంట్రోలు చేసే విధానం గానీ మన చేతిలో లేదు. ప్రధానంగా కేంద్రప్రభుత్వం చేతిలో ఉంది. ఈ కేంద్ర ప్రభుత్వం యొక్క ఆర్థిక విధానం ఈ దేశంలో ఎవరికి ఎంత కష్టంగా ఉన్నా- వచ్చి నిజం, చేదు నిజం ఏమంటే- ఇక్కడ ఉన్న గుత్త పెట్టుబడి దారులకు లాభం చేకూర్చేదిగా నడుస్తున్నది. ఇది వాస్తవమైన విషయం. ఇప్పుడు ఎగుమతులు, దిగుమతులు విధానం దేశీయ విదేశీయ వ్యాపారం మొత్తం అంతా కంట్రోలు చేసే పరిస్థితి మన చేతిలో లేదు. అవసరమైన కొన్ని పద్ధతులు— 25 శాతం కొనడం మొదలైనవి చెప్పారు.

ఒక చిన్న ఉదాహరణ చెబుతాను. పొగాకు ఉన్నదంటే యిది మన రాష్ట్రానికి పరిమితమా? పొగాకు ఎగుమతి చేస్తున్నాము; యిది కేంద్ర ప్రభుత్వం యొక్క నియమ నిబంధనలకు లోబడి లేదా? ప్రత్తిని పండిస్తున్నాము, అది ఎవరి చేతిలో ఉంది? ఇది 1985లో ఒక క్వింటాల్ రూ. 650 లకు అమ్మితే, 1986 వచ్చేప్పటికి ప్రభుత్వం నిర్ణయించిన రేటు కంటే పడిపోయి కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా నాయు మార్కెటులోకి వచ్చి వరంగల్లు, గుంటూరు ప్రయివేటు వ్యాపారస్థులతో లాలూచీ పడి కుమ్మక్కు అయి రూ. 425 లకు కొన్న పరిస్థితి మనకు అనుభవం ఉంది. ఎందుకని కొనలేదంటే గుత్తపెట్టుబడి దారుల చేతిలో ఉన్న జౌళి మిల్లు యజమానుల వత్తిడికి లొంగి దిగుమతి చేసుకొని దీనికి ధర తగ్గించినారు. ఈ సంవత్సరం యితర రాష్ట్రాలలో ప్రత్తి ధరలు దెబ్బతిన్నాయి. ఇప్పుడు మన రాష్ట్రంలో ప్రత్తి పంట తక్కువ వేసినారు. మరల యీనాడు అది రూ. 650 లు దాకా అమ్ముతోంది. కాబట్టి యీ ఎగుమతి దిగుమతులు విధానం యేదైతే ఉందో యీ మార్కెటును నిర్ణయించే పరిస్థితి మన చేతిలో లేదు. పారిశ్రామిక వస్తువుల వ్యవసాయ ఉత్పత్తుల ధరలకు కొన్ని ఆదేశిక సూత్రాలు ఉన్నాయి. వీటికి ధరలు నిర్ణయించె పద్ధతి కూడా లేదు. దేశీయ, విదేశీయ వ్యాపారుల యొక్క గుత్త పెట్టుబడిదారుల యొక్క ప్రయోజనాలను మొత్తం కంట్రోలు చేసే విధానం యేదైతే ఉందో అది కేంద్ర ప్రభుత్వం చేతిలో ఉంది. ఈ సందర్భంలో ఒక విషయం చెప్పాలి. 1983లో పొగాకు గుట్టలు గుట్టలుగా పేరుకొనిపోయి ఉంది. ఈ పొగాకు ఉత్పత్తి వల్ల కొన్ని కోట్లు ఎక్సైజ్ వచ్చేది 4-30 p.m.

ఉంటే, అది మన దగ్గర మార్కెట్టులోకి రాలేదు. గుత్త పెట్టుబడిదారులు సమ్మె చేసినారు. వారు కొనడం లేదు. అప్పుడు రాష్ట్ర ముఖ్యమంత్రిగారు స్వయంగా కేంద్ర ప్రభుత్వానికి చెప్పిన సందర్భంలో అప్పుడు వారు మనకు చూపించిన పరిస్థితి మనకు తెలియనిది కాదు. ఆ తర్వాత రాష్ట్ర ప్రభుత్వం తన పెట్టుబడులతో పొగాకు బోర్డును యేర్పాటుచేస్తే యీ పొగాకు బోర్డు యే మేరకు కొనగల్గిందని ప్రశ్నిస్తున్నాను. వారు కొన్నది చాలా తక్కువ. దానిని కొన్న ప్రయివేటువారు కొన్ని కోట్ల రూపాయలు బాకీ ఉన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులను ఆదుకోవాలనే సదుద్దేశ్యంతో యీ పంటల ధరలు నిలబడి, వ్యవసాయాన్ని క్రమబద్ధం చేయాలనే దృష్టితో తెచ్చిన యీ బిల్లు ఉద్దేశ్యాలు మంచివి అయినా నెరవేరడానికి యిది కేవలం మన చేతిలో లేదు. ఈ బ్యాంకింగ్ విధానం కాని వ్యాపారా పద్ధతి కాని దీనిని కంట్రోలు చేసే వ్యవస్థ కేంద్రానిదే. అది మన చేతిలో లేదు. ఈ నాడు రిజర్వు బ్యాంకు లెక్కలు పరిశీలించినా, నేషనల్ సర్వేవారు లెక్కలు పరిశీలించిన రైతాంగం అప్పుల భారంతో కృంగిపోతోంది. నేషనలైజ్ చేయబడే వాణిజ్య బ్యాంకులు కాని, వివిధ సహకార సంస్థలు రూపంలో అప్పులు కాని రైతాంగానికి దొరుకుతున్నాయా అనేది ప్రశ్న. అవి అవసరమైన మేరకు దొరుకుతున్నాయా అంటే యీ నాడు మార్టుగేజ్ పద్ధతి అస్తవ్యస్థంగా ఉంది. అవసరమైన దానిలో 30 పర్సెంటు దొరుకుతోందనేది పచ్చి కఠోరమైన సత్యం. ఇంకా 70 పర్సెంటు ప్రయివేటు వడ్డీ వ్యాపారస్థుల పైన అప్పుల భారంతో రైతు కృంగిపోతున్నారు. ప్రభుత్వం యేర్పాటు చేసే యీ కర్షక పరిషత్తులు ఈ పంటల ధరలు నిలబెట్టడానికి, యే విధంగా అప్పులు తెచ్చుకోవచ్చునో ఉపయోగిస్తుందని అన్నారు. మన దగ్గర 1164 మండలాలు ఉన్నాయి. ప్రతి మండలానికి కర్షక పరిషత్తు యేర్పాటు చేస్తామంటున్నారు. మండల కర్షక పరిషత్తులు యేర్పాటు చేసి తద్వారా ఈ వ్యవసాయాన్ని క్రమబద్ధం చేసి దానికి కావలసిన నీరు, ధరలు యితర మంచి చెడ్డలు చూడడానికి దీనిని పెట్టడం ఈ ఉద్దేశ్యం మంచిదే. కాని అది వారి చేతిలో లేదు. రైతాంగానికి అప్పులు యెక్కడ దొరకాలి? ఇంకా యేమైనా పన్నులు వసూలు చేయాలి అంటున్నారు. ఈ నాడు మన ఆర్థిక పరిస్థితిని మనము అనుమతించే పరిస్థితిలో ఉందా? ఆలోచించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ప్రభుత్వం ఒక సదుద్దేశ్యంతో రైతులకు సహాయం చేయాలని తహ తహ యేదైతే ఉందో అది సమగ్రంగా చర్చించబడాలి. ఈ బిల్లును రైతుల ప్రతినిధులు, మన ఆర్థిక శాస్త్రివేత్తలు సమగ్రంగా చర్చించి, రైతుల అభిప్రాయం తెలుసుకోవడానికి దీనిని సెలక్టు కమిటీకి పంపించండి. ఆ విధంగా దీనిని చర్చించిన తర్వాత వచ్చే శాసన సభలో పెట్టవచ్చును. దీనిని హడావిడిగా పాస్ చేసి యిప్పటికే శాసనం చేయడం మంచిది కాదు. కనుక ఈ బిల్లు సమగ్రమైన పద్ధతిలో వచ్చేటట్లు చూడాలి. ఇంకొకటి యేమిటంటే 1950 ప్రజా ప్రాతినిధ్యం చట్టం క్రింద ఓటర్సు చేరే వారు యెవరో దీనిలో నిర్ణయం

చేసినారు. దీనికి వ్యవసాయ శాఖ డైరెక్టరుకు దీనిని ప్రాపర్‌గా డీల్ చేయడానికి కొన్ని అధికారాలు అప్పగించినారు. మీరు యేర్పాటు చేసిన కమిటీలు ప్రజాస్వామికంగా లేవు. ఈ ఎన్నుకోబడినవాటిలో వ్యవసాయదారుడు, పంట పండించేవారు, పాలేదారు, కౌలుదారు యెట్లా ఉన్నారో అట్లాగే చేపలు, పశుగణాన్ని పెంచే వారు కూడా ఓటర్లుగా ఉండాలి. ఆ విధంగా చేర్చాలి. అది మండల స్థాయిలో ఉంటుంది. 30 వేలు 40 వేలు జనాభా తగ్గకుండా కొన్ని మండలాలు 60,000 లు ఉన్నాయి. సుమారు 15,000 మంది ఓటర్లు వారిని ఎన్నుకుంటారు. అన్ని రకాల పంటలు చెరకు, వేరుశనగ, ప్రత్తి ఉన్నాయి. ఇవన్నీ ఏ రకాల సమాఖ్యలుగా యేర్పడుతాయి. అది ఒక భాగం. దీనికి 10 మంది ఉంటారు. ఈ ఎన్నుకోబడ్డ 10 మంది 3 సంవత్సరములు ఉంటారు. ఆయన యిష్టం వచ్చినట్లు అధికారం చెలాయించ వచ్చును. ఇది ప్రజాస్వామికంగా పని చేయదు, రైతుల అభివృద్ధిని ప్రతిబింబించదు. ఇది కొంత కూడా పెట్టాలని నా అభిప్రాయం. ప్రతి గ్రామానికి రిప్రజెంటేషన్ 4·40 p.m.
ఉండాలి. కనీసం 70 మందికి తగ్గకుండా ఒక కౌన్సిల్ ఏర్పడాలి. ఆ కౌన్సిల్ ఎక్జిక్యూటివ్‌ని ఎన్నుకోవాలి. ఈ కౌన్సిల్ బాధ్యత ఏమిటంటే సంవత్సరానికి మూడు సార్లు సమావేశం కావాలి. ఎగ్జిక్యూటివ్ తీసుకొన్న నిర్ణయాలు, అపెలెట్‌లో ఉన్న కష్టనష్టాలు, మంచి చెడులు చేసేప్పుడు కౌన్సిల్ ముందుకు రావాలి. ఈ కౌన్సిల్ రాటిఫికేషన్ చేయాలి. ఎగ్జిక్యూటివ్ ప్రజాస్వామ్యంగా వ్యవహరించలేకపోవచ్చు. అక్కడ ఉన్న సమస్యలను ప్రతిబింబించలేకపోవచ్చు. అలాంటి కౌన్సిల్ ఏర్పాటు ఉంటే తద్వారా ఈ ఎగ్జిక్యూటివ్ తీసుకొన్న నిర్ణయాలు అమలు జరుగుతున్న తీరు, మంచి చెడులు, రహదారులు, నీటి పంపకం అన్నీ కూడా ప్రాపర్‌గా చర్చించబడడానికి, ఎక్జిక్యూటివ్ తాను ఇష్టం వచ్చినట్లుగా ఉండడానికి, వ్యవహరించడానికి వీలు లేకుండా తోడ్పడే పరిస్థితిలో ఉంటుంది. ఈ 10 మందికే సర్వాధికారాలు ఉండకూడదు. దీనిలో చేపల పెంపకం పెట్టారు. దీనితోబాటు పశుపోషణ చేసే వారిని కూడా సభ్యులుగా చేర్చాలని నా అభిప్రాయం. చాలా అవసరమయినది. వారిని కూడా దీనిలో సభ్యులుగా చేసేట్లు చూడాలి. ఇకపోతే దీనిలో ఉద్యోగానికి సంబంధించినంత వరకూ దీనికి సమర్థ అధికారి ఎవరయితే ఉన్నారో వారి గైడ్‌లైన్సు ప్రకారం తన ఉద్యోగులను తాను నియమించుకోవచ్చు అంటున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా దీనిలో ఆర్థిక వనరులు తేలలేదు. ఇది ఆర్థికంగా ఎలా పని చేస్తుందో తెలియ లేదు. రాష్ట్ర ప్రభుత్వం చేత నియమింప బడిన ఉద్యోగులను వీటికి బదిలీ చేయాలి. ఆరకమయిన పద్ధతిలో ఉండాలి. ఇప్పటికి దాని ఆర్థిక పరిస్థితి, మంచి చెడు ఏమీ లేదు. ఏ విధంగా నిర్వహించేది లేదు. అలాగే ఆడిట్ చేసే విషయంలో కూడా సమర్థ అధికారి నిర్దేశించిన నమూనాలోనే జరగాలి; లెక్కలు మంచి చెడు అన్నారు. అది కూడా తప్పు అని నా అభిప్రాయం. ప్రస్తుతం ఇతర ప్రభుత్వ సంస్థలలో ఏ రకంగా ఆడిట్ జరుగుతున్నదో వారి పద్ధతిలోనే ఈ

లెక్కల తనిఖీ కూడా ఉండాలి. వారి చేతికే అంతా వదిలి పెట్టకూడదు. ఇకపోతే ఈ సమర్థ అధికారి అధ్యక్షుడు తాను విపక్షపాత రహితంగా వ్యవహరిస్తున్నాడని అభిప్రాయం కలిగితే ఆయన చర్య తీసుకోవడానికి వద్దు పడే పరిస్థితి ఏదయితే ఉన్నదో ఇది సరిగా లేదు. నేను చెప్పానే కౌన్సిల్ ఉండాలని. ఆ కౌన్సిల్‌కి అధికారం ఉండాలి. మూడింట రెండు వంతులు పెట్టండి. సింగిల్ మెజారిటీ కాదు. ఏదయినా విధాన నిర్ణయం చేయాలన్నప్పుడు ప్రతి గ్రామానికి రిప్రజెంటేషన్ ఉండే పరిస్థితి ఏర్పడుతుంది. మూడవ భాగంగా ఈ 10 మందే 40, 50 వేలు మంది నివసించే ప్రాంతం మొత్తాని తీసుకొన్న నిర్ణయాలలో పొరపాటు ఉండవచ్చు. నాలుగు మాసాలకు ఒకసారి కౌన్సిల్ జరిగితే విధాన నిర్ణయాలలో, ఎగ్జిక్యూటివ్ తీసుకొన్న విధాన నిర్ణయాలలో ఏమయినా మార్పులూ, చేర్పులూ అవసరమయితే సింగిల్ మెజారిటీతో చేయకుండా మోర్ రిప్రజెంటేషన్‌గా ఉంటుంది. అందుచేత సమర్థ అధికారి చేతిలోనే మండలి పరిషత్తు, జిల్లా ప్రజా పరిషత్తులకు ఏదయితే పెట్టారో ఆ అధికారి చేతిలో పెట్టడం అన్నది, ఇంతమంది ఎన్నుకోబడిన ప్రెసిడెంటు భవిష్యత్తు వాళ్ల చేతులలో పెట్టడం ఏమాత్రం సమంజసం కాదు. కొన్ని సవరణలు ఉన్నాయి. అందువల్ల ఏదయినా మాట్లాడవలసి వస్తే సవరణలు, వివరణలు తరువాత అడుగుతాను. నేను ప్రధానంగా విజ్ఞప్తి చేసేది మీ ఉద్దేశాన్ని కానీ, ఆశయాన్ని కానీ శంకించడం లేదు. మా పార్టీ శంకించడం లేదు. ఏదో ఒకటి రైతులకు చేయాలనే తహ తహ మీలో ఉంది. కానీ ఈరోజు బ్యాంకింగ్ వ్యవస్థ మీద ఎవరి అదుపు అజమాయిషీ ఉంది? వ్యాపార విధాన నిర్ణయాల మీద అదుపు అజమాయిషీ ఎవరి చేతులలో ఉంది? వ్యవసాయ ధరలు నిర్ణయించే పరిస్థితి, అధికారం ఎవరి చేతులలో ఉంది? అవి కూడా మన గమనంలో ఉండాలి. 25 శాతం కొనాలి అన్నారు. డబ్బు విషయంలో మీరు అనుసరించ పోయే వైఖరి మీద మరింత స్పష్టంగా ఉండాలి. పన్నులు వేసుకొనే అధికారం ఉంది అనే పేరుతో సర్వాధికారాలు అప్పచెబితే మీ నెత్తి మీద మీ చేయి పెట్టుకొన్న పరిస్థితి ఉంటుంది. రైతు ఉద్ధరించబడడం ఉండదు. కేవలం కాగితాల మీద పరిస్థితిగా ఉండ కూడదు. అందుకని నా అభిప్రాయం, మా పార్టీ అభిప్రాయం ఇది చాలా కీలకమయిన బిల్లు. వ్యవసాయం చాలా కీలకమయినది. భారతదేశంలో కానీ, ఆంధ్రలో కానీ 100కి 80 మంది గ్రామీణ ప్రాంతంలో నివసిస్తున్నారు. మనది వ్యవసాయక దేశం. తీవ్రమయిన సంక్షోభం ఉంది. అందుచేత రాష్ట్ర గవర్నమెంటు తనకు ఉన్న పరిధిలో పోయినా, పోయేముందు అవసరమయిన, సరయిన సూచనలు చేయనివ్వండి; దీనికి అనుగుణంగా. అంతే కానీ హడావుడిగా, ఇదే శాసన సభలో ఆమోదించే పద్ధతిలోకి పోవద్దు. మరింత చర్చించడానికి, అనుభవజ్ఞులు తమ అనుభవాన్ని వెల్లడించడానికి అవకాశం కల్పించే పద్ధతిలో ఉండాలని మనవి చేస్తున్నాను.

శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు :— అధ్యక్షా, కర్షక పరిషత్తు, కమొడిటీ ఫెడరేషన్ మండలి పరిషత్తు బిల్లు ఉద్దేశం చాలా ఉదాత్తమయినదని చెప్పడానికి నాకు ఎలాంటి సందేహం లేదు. వ్యవసాయరంగం మన రాష్ట్రం ప్రధానంగా, దేశం జనరల్‌గా, మన 70, 80 శాతం జనాభా యొక్క జీవనోపాధికి మూలాధారంగా ఉన్నప్పుడు, పెరుగుతున్న జనాభా వల్ల ఏర్పడుతున్న నిరుద్యోగ సమస్యలు పరిష్కారం కావాలంటే వ్యవసాయోత్పత్తి ప్రధానంగా పెరగాలి, పారిశ్రామికీ కరణ కావాలి. ఉత్పత్తి పెరగాలి. కానీ ఇంతవరకూ మనం నిమగ్నమై ఉన్న వ్యవసాయ వృత్తిని ఇంకా విస్తరింప చేయాలి. ఫల ప్రదం చేయాలి. ఉత్పత్తిని పెంచి, ఉత్పాదక శక్తిని పెంచి తద్వారా ఉపాధి కల్పన కూడా చేస్తే తప్ప పెరుగుతున్న జనాభా, పెరుగుతున్న బాధ్యతలు పరిష్కరించడం మన వల్ల కాదు. కాబట్టి బిల్లులో చెప్పిన ఉద్దేశాల మేరకు మనం నిజంగానే ఇంతవరకూ అనేక దశాబ్దాల నుంచీ అనేక ప్రయోగాలు చేసాము. అనేక ప్రయత్నాలు చేసాము. చేస్తున్నాము. కాకపోతే డిపార్టుమెంటు స్వతంత్రంగా ఉంది. వెనుకటి అగ్రికల్చరల్ డిపార్టుమెంటు కాదు. హంగులు పెరిగాయి, విస్తరణ అధికారులు వచ్చారు. వ్యవసాయ పరిశోధన కూడా పెరిగింది టెక్నాలజీ పెరిగింది. మంచి విత్తనాలు; ఎరువులు వాడుతున్నాము. నీటి వసతులు పెంచాము. వ్యవసాయాభివృద్ధికి గత 39 సంవత్సరాల నుంచీ కృషి చేసినప్పటికీ, 2 1/2 శాతం జనాభా పెరుగుదల అయితే వ్యవసాయ ఉత్పత్తి రెండున్నర శాతం ఉంది. కొన్ని సంవత్సరాలలో ఎక్కడక్కడా మహా అయితే మూడు శాతం మించి లేదు. ఈ మూడు శాతం సరిపోవడం లేదు. 7వ పంచ వర్ష ప్రణాళికలో 4 శాతం వ్యవసాయ ఉత్పత్తి కావాలని లక్ష్యంగా పెట్టుకొన్నాము. సాధిస్తామో లేదో చెప్పలేదు. కానీ ప్రయత్నం, ఆలోచనా దిశలో ఉండడం మంచిదే. ఆ దిశలోనే ఇప్పుడేమయినా చేస్తే, ఈ లక్ష్యాలను సాధించుకోవడానికి ఉపయోగపడుతుంది. ఈ బిల్లు ద్వారా ఇంకా రైతాంగాన్ని జాగృత పరచి, అందులో ఉన్న చైతన్యవంతులను, మంచి వ్యవసాయం చేసే వారిని సమీకరించి, వివిధస్థాయీ సంఘాలను కమిటీలను ఏర్పాటు చేసి, భాగస్వాములను చేసి, డిపార్టుమెంటుద్వారా కాకుండా, సహకార సంఘాల ద్వారా కాకుండా అనేక ఇతర ప్రక్రియల ద్వారా చేస్తున్న కార్యక్రమాలలో రైతులను కూడా భాగస్వాములుగా చేసి, బాధ్యులుగా చేసి, మంచి చెడులు వారి చేత నడిపించాలనే పద్ధతిలో ఆలోచించడం చాలా సమంజసమయినది చిత్తశుద్ధిని శంకించడం లేదు. తప్పకుండా దానిని సంతోషంగా చెబుతున్నాను. వ్యవసాయ రంగంలో గత 40 ఏళ్ళుగా వచ్చిన పరిణామాక్రమాలు, వచ్చిన ఓటమి దుష్ఫలితాలు, కష్ట నష్టాలు ఈ కారణాల గురించి మన దేశంలోని అర్థ శాస్త్రవేత్తలు, ప్రపంచ ప్రఖ్యాతి గల వాళ్ళు మన వ్యవసాయాన్ని పరిశీలించిన వాళ్లు, వాళ్లు చెబుతున్న పరిష్కార మార్గాలు చూచినప్పుడు మనం ఇవ్వాళ అనుకుంటున్న

పరిష్కారగ మార్గం ఏదయినా ఉన్నదో అని ఉత్పత్తిని పెంచడానికి, ఉత్పాదక శక్తిని పెంచడానికి, సర్వతోముఖాభివృద్ధిని పెంపొందించడానికి ఈ బిల్లు ఉపయోగ పడుతుంది అని అంటున్నారో, అది అశాస్త్రీయమయినది అని నేను సవినయంగా మనవి చేస్తున్నాను. ప్రజలను దగ్గరగా తీసుకుపోవడానికి ఉపయోగపడుతుంది. సమస్యలను అందరూ కలిసి ఆలోచించడానికి ఉపయోగపడుతుంది. కానీ మౌలిక సమస్యల పరిష్కారం, వ్యవసాయ రంగ పునరుజ్జీవనానికి, వ్యవసాయ ఉత్పత్తికి, పెరుగుదలకు, వ్యవసాయంలో ఉత్పాదక శక్తుల పెరుగుదలకు మందకొడిగా ఉన్నదానిని వెనుకకు లాగడానికి గల ప్రతిబంధకాలను ఎదిరించడానికి ఈ బిల్లు తోడ్పడదు. ఈ బిల్లు చేసే మంచి పని ఒకటి ఉంది. కానీ మౌలికమయిన పనులు పరిష్కరించే శక్తి ఈ బిల్లులో లేదు.

4-50 p.m. ఈ బిల్లులో ఆ వుద్దేశం కూడా లేదు. కాబట్టి దాన్ని గురించి నేను మనవి చేయకతప్పదు. వ్యవసాయ రంగాన్ని గురించి వచ్చినప్పుడు భూసమస్య ప్రధానం అయిందని చెప్పారు. నేను యిప్పుడు ఆ చర్చలలోకి పోను. భూమి పంపకం చేశారా లేదా అనేది ఉత్పత్తికి సంబంధించిన ప్రధాన సమస్య. రెండవది నీటి పారుదల, విద్యుచ్ఛక్తికి సంబంధించినది. ఈ శాఖల క్రింద కూడా అనేక సంవత్సరాలుగా 40 నుండి 50 శాతం దాకా బడ్జెటులో కేటాయిస్తున్నాము. రేపు రాబోయే బడ్జెటులో కూడా పెద్దఎత్తున కేటాయించబోతున్నట్లు ముఖ్యమంత్రిగారుచెప్పారు. మూడవముఖ్యవిషయం వ్యవసాయోత్పత్తిని పెంచడానికి వినియోగించవలసిన ఉపకరణాలనుగురించి క్రిమి సంహారక మందులు, ఎరువులను ముఖ్యంగా ఉపయోగించవలసి వుంటుంది. దానికి డబ్బుకావాలి, పరపతి కావాలి. మన రాష్ట్రంలో పరపతి సౌకర్యాలను చూసినట్లయితే, అన్ని రంగాలలో పరపతి సౌకర్యం, షార్టుటెరమ్, లాంగ్ టెరమ్, మీడియం టెరమ్ లోన్సు, కోఆపరేటివ్ బ్యాంకుస్సు, కమర్షియల్ బ్యాంకుస్సు, యిన్‌స్టిట్యూషన్సు యివన్నీ యిస్తున్న అన్నిరకాల రుణాలు చూస్తే రూ. 600 కోట్లను మించడంలేదు. ఈ రూ. 600 కోట్లు 20 నుండి 25 శాతం దాకా మాత్రమే అవసరాలను తీరుస్తున్నాయి. రూ. 2000 కోట్ల నుండి రూ. 3,000 కోట్ల దాకా ప్రతి సంవత్సరం పరపతి అవసరం వుంటే మనం అందులో 20 శాతం మాత్రమే తీసుకుంటున్నాము. దానిని యివ్వడానికి, యిప్పించడానికి, లేక పంపకం కావడంలో యిబ్బందులు ఏవన్నా వస్తే దాన్ని ఈ బిల్లు తగ్గిస్తుందా ? ఆ బాధ్యతను తీసుకుంటుందా ? దానిపైన పరిశీలించడానికి, నిర్వహించడానికి, అడ్మినిస్ట్రేట్ చేయడానికి అధికారాలు వున్నాయే తప్ప పరపతి సౌకర్యం యితోధికం చేయడానికి, యిబ్బడి ముబ్బడి చేయడానికి ఏమయినా ఆధారాలు వనరులు వున్నాయా ? ప్రయత్నాలు చేస్తున్నదా ? లేదు. నాల్గవ ముఖ్య విషయం. ప్రధానమైన విషయం ఈ వ్యవసాయ రంగం ఈ విధంగా కుంటుపడిపోవడానికి ముఖ్యకారణం గిట్టుబాటు ధరలు లేకపోవడం, నేను మనవిచేస్తున్నాను. యావత్ భారతదేశంలో

మన ఆంధ్రదేశంలో వ్యవసాయం కుంటుపడడానికి ముఖ్యకారణం రైతుకు గిట్టుబాటు ధర లభించకపోవడం, ఇది అర్థశాస్త్రవేత్తలు ఎంతో అనుభవముతో చెప్పిన విషయం. అదేమంటే ఈ రాష్ట్రం ఇలా వుండవలసిన అవసరం వుండేది కాదు. కమర్షియల్ క్రాప్స్-ప్రత్తి, పొగాకు, చెరకు- మొదలుకొని, ఆహార ధాన్యాలు, పప్పు ధాన్యాలు మొదలగు అన్ని రకాల ధాన్యాలకు గిట్టుబాటు ధరలు లేవు. ఇది ఒక్క మన ఆంధ్రప్రదేశ్‌కు మాత్రమే సంబంధించినది కాదు. మహాఅయితే ఆంధ్రప్రదేశ్‌లోని చైతన్యవంతమైన ప్రజాభిప్రాయానికి ప్రతిస్పందించే ప్రభుత్వం వుండి, ఆ ప్రభుత్వం కొన్ని కోట్ల రూపాయలను ఖర్చు పెట్టి అఖిలభారతస్థాయిలో వచ్చే యిబ్బందులను తట్టుకోవడానికి, రైతాంగాన్ని ఆదుకోవడానికి, డబ్బు కేటాయించినట్లయితే ఈ పోటీలో ఆంధ్రప్రదేశ్ రైతాంగం నిలబడగలరేకాని లేనిచో యావద్భారతంగా వున్న వ్యావసాయిక వ్యవస్థలో ఒక రాష్ట్రం దాన్ని అధిగమించే ప్రసక్తి, సమస్య పరిష్కారము కావు. ఆ సమస్య పైన నేను లోతుగా పోదలుచుకోలేదు. ఈనాడు గిట్టుబాటు ధర లేకపోవడము వల్ల ఆంధ్రరాష్ట్రంలో ప్రతి సంవత్సరం కనీసం ఒక వేయి కోట్ల రూపాయలు రైతు పెట్టుబడి కోసం చేసే ఖర్చుకు, రైతుకు అమ్మకం ద్వారా లభించే ధరకూ తేడా వస్తోంది. మనం జీవితావసర వస్తువుల కోసం, వినియోగం కోసం చేసే ఖర్చుకు, రైతుకు పంటలు అమ్ముకోగా లభించేదానికి వున్న తేడా చూసుకుంటే 8, 10, 15, 20 శాతం వరకు ప్రతి సంవత్సరం వస్తూ వుంది. మనం కొనే పారిశ్రామిక సరకుల ధరలు ఎక్కువ, అమ్ముకునే ధరలు క్రిందికి వుంటున్నాయి. రైతాంగం కష్టపడి, చెమటోడ్చి, సర్వావస్థలు పడి పండించే పంటలో సుమారు రూ. 1,000 కోట్ల రూపాయలు పెట్టుబడిదారీ వర్గానికి, మధ్యదళారీలకు, బహుళజాతి వర్గాలకు, ఎగుమతిదార్లకు హస్తగతం చేయక తప్పడంలేదు. ఈ దుర్మార్గమైన దోపిడీ, రైతాంగం కేవలము ముడిసరుకు ఉత్పత్తి చేసే వారని, ఆనాడు బ్రిటిష్‌వారు పెట్టిన సిద్ధాంతం ఈనాటికీ కొనసాగుతోంది. ముడిసరుకును ఉత్పత్తి చేసేవాడు అలా చేస్తూనే ఉండాలి. దాన్ని పరిపూర్ణంగా పరిశ్రమలలో ఉపయోగించి పరిశ్రమదారులు ప్రయోజనం పొందుతూ వుండాలి. ఈ సిద్ధాంతం ఏ విధమైన ఆటంకం లేకుండా ఈనాడు కొనసాగుతున్నది. అటువంటి పరిపాలన, అధికారం గుత్త పెట్టుబడిదార్ల చేతులో వుండడం వారే శాసనాలు చేయడం, వారికి యిష్టంవచ్చిన వారినే అగ్రికల్చరల్ ప్రైస్ కమిషన్‌లో పెట్టడం, అధ్యక్షులుగా వారే వుండడం, వారు నిర్ణయం చేసిన తరువాత ఏదో ఒక రాష్ట్రంలో సపోర్టు ప్రైస్ మీద నాలుగు రూపాయలో మరో ఆరు రూపాయలో చెరకు మొదలగు వాటికి ట్రాన్స్‌పోర్టు చార్జెస్ అంటూ యిచ్చి ఆదుకోవడమే తప్ప ఆర్థిక వ్యవస్థను శాసించగల శక్తి ఒక రాష్ట్రానికి వుండేది కాదు. అది ఎంత ప్రయత్నించినా కష్టం. రాష్ట్రాన్ని వేరు పరిస్తే తప్ప అది సాధ్యం కాదు. వేర్పాటు సిద్ధాంతం మాకు లేదు. అటువంటి పరిస్థితులలో జాతీయంగా, అంతర్జాతీయంగా కూడా అంతగా ముడిపడి వున్నప్పుడు,

దోపిడీని అదేశూలంఅని మీరంతా అంగీకరించినప్పుడు, అది శాస్త్రీయంఅని కూడా అనలేనప్పుడు ఎన్ని ప్రయత్నాలు, ఎందరు చేసినా ఆ ప్రయత్నాలు ఈ దుర్గతను ఈ రోగాన్ని పరిష్కరించలేవు. దానికి చికిత్స చేయలేవు. కాంపోజ్ వేసుకొని తాత్కాలికంగా నిద్రపోయినట్లు ఏది చేసినా ఉపశమనం మాత్రమే అవుతుంది. రోగానికి శాశ్వత చికిత్సను ఇందులో చూపించామనుకొంటే, అది పొరబాటు. అలా అనుకుంటే ప్రజలకు పొరబాటు చెప్పినవారం అవుతాము. చిత్తశుద్ధితో ఒక వుద్దేశాన్ని సాధించే ఒక ప్రక్రియగా మాత్రమే యిది వున్నది. అంతే, అంతకు మించి మనం చేయలేము. ఈనాడు యింతపెద్ద దోపిడీ జరుగుతున్నప్పుడు, దానికి పరిష్కార మార్గం లేదా? మనం అనేక కోఆపరేటివ్స్ పెట్టాము. ప్రధమంగా కోఆపరేటివ్ క్రెడిట్ సొసైటీలతో మొదలయి, తదుపరి ఎగ్రికల్చరల్ మార్కెటింగ్ సొసైటీస్, వాటికి రాష్ట్రవ్యాప్తంగా మార్కెటింగ్ కార్పొరేషన్స్ పెట్టాము. ఇవన్నీ పెట్టిన తరువాత వీటి ద్వారా చేయగలిగిన పని అయినా చేశారా?

చక్కెర వ్యాపారి గానీ, పొగాకు వ్యాపారి గానీ, ప్రత్తి వ్యాపారి గానీ రాష్ట్రంలో కొనుగోలు ఎంతవరకు చేస్తున్నాడనేది చూడాలి. నేను సి. సి. ఐ. చైర్మన్‌గారిని 4 సంవత్సరాల క్రితం ఈ విషయం అడిగితే ఆంధ్ర రాష్ట్రంలో అవసరమైన సరకులు కొనడానికి, ప్రత్తిని కొనడానికి సుమారు 200 కోట్ల రూపాయల పెట్టుబడి మాకు కావాలి అని చెప్పడం జరిగింది. కాని సిసిఐ (కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా) వారికి భారత ప్రభుత్వంవారు యిచ్చింది కేవలం 50 కోట్ల రూపాయలు మాత్రమే. వారు చెప్పింది ఏమంటే భారత ప్రభుత్వం వారు యిచ్చిన రూ. 50 కోట్లతో ఏదో కొన్నట్లుగా చేసాము. ఏదో, మూడు, నాలుగు రోజులు కొంటాము, తదుపరి స్థానిక వ్యాపారస్థులు ప్రజలనుండి కొంటే వారి దగ్గర మేము కొంటాము అని చెప్పడం జరిగింది. ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా వారు ఏమి చేస్తున్నారు నూటికి 70, 80 సందర్భాలలో మార్కెట్ నుండి మిల్లర్లు కొనుక్కున్న తరువాత వాళ్ల దగ్గర బియ్యం కొని కేంద్ర ప్రభుత్వానికి లెక్క చూపిస్తున్నారు. రైతు ప్రయోజనం కోసం మాత్రం కాదు. రైతుకు గిట్టుబాటు ధర యిచ్చి కాదు. కేవలం రైతుకు గిట్టుబాటు ధర యిచ్చే బాధ్యత కూడా ఈ కార్పొరేషన్‌కు లేదు; ముఖ్యంగా డబ్బు లేదు. పైగా లంచగొండితనం బాగా వుంది. వారు రైతు బాంధవులు కారు. రైతుల యెడ అభిమానం లేదు. మనకు కార్పొరేషన్స్ వున్నాయి. మార్కెటింగ్ కమిటీస్ వున్నాయి. తాలూకా, జిల్లా స్థాయిలలో అగ్రికల్చరల్ కోఆపరేటివ్ సొసైటీస్, ప్రైమరీ కోఆపరేటివ్ సొసైటీస్, వున్నప్పటికీ వారు రైతుల అవసరాలు తీర్చడం లేదు. సంస్థలు లేక కాదు, వాటికి డబ్బు లేక కొంత, చిత్తశుద్ధి లేక, తగిన నాయకత్వం లేక సరిగా అసలు జరగడంలేదు. ఇప్పుడు మీరు ఏమిచేస్తున్నారు? మండల స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు ఫెడరేషన్స్ పెట్టారు. వాటిపైన కంట్రోలింగ్ అథారిటీస్ పెట్టారు. ఎక్కడెక్కడ ఏవ సమస్యలు వున్నాయి.

అనేది ఎత్తి చూపించడానికి, యింటర్‌వీన్ కావడానికి తప్ప, కొనుగోలు చేయడానికి డబ్బును ఏర్పాటు చేయడం మీకు సాధ్యం కాదు. మౌలికమైన బలహీనతలను పరిష్కరించే మార్గం ఈ బిల్లులో లేదు. 25 శాతం కొనుగోలు చేయాలని పెట్టారు. కొనడానికి అధికారం యిచ్చారు. ఏ ధరకు? మార్కెట్లో వున్న ధరకు పోటీపడి, పిర్రియెమ్ అయి, మీరు 25 శాతం వరకు కొనుక్కోవచ్చు అని అన్నారు. రకరకాల ఫీజులు పెట్టి అనేక రకాల లెక్కలు వేస్తున్నారు. స్వచ్ఛందంగానే కావచ్చు. బలవంతం ఏమీ కాకపోవచ్చు. ట్యాక్స్ వేయకపోవచ్చు. ట్యాక్స్ వేస్తే తిరుగుబాటు చేస్తారు. సంఘాలె వుండవు. ఈ సంఘాలలో చేరే సభ్యులు మాకు గిట్టుబాటు ధర కావాలి, రుణాలను ఇప్పించండి అంటారేతప్ప చందాలు వేసుకుంటాము, పెట్టుబడి పెడతాము, ఒకకోటి రూపాయలు ఒక్కొక్క మండలానికి వసూలుచేస్తాము, కనీసం రూ. 10 లక్షలయినా వసూలుచేస్తాముఅనే స్వచ్ఛందసంఘం లేదు. మీరు డబ్బు ఇప్పించలేరు. ఇదీ పరిస్థితి. రైతులకు గిట్టుబాటు ధర లేకుండా పోవడం, ఆర్థికపరంగా వనరుల సేకరణ లేకపోవడం జరుగుతోంది. ఇవి రెండూ ప్రాణప్రదమైనవి. జీవనాధారమైనటువంటివి. మీరు ఈ ఆశయసాధనకు ఏమయినా ప్రయత్నించారా? ఈ రెండూ చాలా ప్రధానమైన అంశాలు. ఈ రెండు విషయాలు మీ చేతిలో లేకపోవడం అనేది సగం. మీ వల్ల కాకపోవడం అనేది మిగతా సగం. ఈ రెండు మినహాయించి అన్ని ఏర్పాట్లు చేసుకోండి, సవరించుకోండి, చర్చించుకోండి, వాదించుకోండి. అగ్రికల్చరల్ డైరెక్టరుగారు ఉన్నారు, వారు అథారిటీ, వారే చేస్తారు అంటే అది అయ్యేది కాదు, పోయేది కాదు. 5-00 p. m. నిజమైన పరిష్కారమార్గం ఈ బిల్లు కాదు అని మనవిచేస్తూ విచారిస్తున్నాను. అయితే ఈ బిల్లు నిష్ప్రయోజనమా? లేదు. సమస్యలను ఎత్తి చూపించడానికి, సమస్యలలో రైతాంగాన్ని ఇన్‌వాల్వు చేయడానికి వారి సాధకబాధకాలు గుర్తించడానికి తరువాత వాళ్ళకి ఇంకా బాధ్యతగా ఆలోచించడానికి అవకాశం కల్పించడం ఆ మేరకు సంతోషం తప్ప అంతకంటే మించి దీనివల్ల ప్రయోజనం లేదని నేను మనవిచేస్తూ ఈ రాష్ట్ర ప్రభుత్వం ఇందులో తలపెట్టిన కొన్ని క్లాజులను గురించి క్లాజు 4, 16, 25, 39 కొన్ని సవరణలు నేను ప్రతిపాదించాను. ఇది మౌలికమైన విషయం కాదు అని చెప్పిన తరువాత సవరణలు కూడా అంత మౌలికమైనవి కావు. కాని ఆ విధంగా అయినా సవరిస్తే ఇంకా ఏమైనా ఉపయోగము పొందవచ్చును అని చెప్పి నేను కోరుతున్నాను. ఇందులో రెండు చట్టాలను సవరించారు. మార్కెటింగు చట్టము, జిల్లా పరిషత్తు పంచాయతీ చట్టాన్ని సవరించారు. ఈ బిల్లులోనే ఆ సెక్షన్సు పెట్టడం అంత న్యాయబద్ధము అనిపించదు. ఈ బిల్లు బిల్లుగా పెట్టి ఈ బిల్లు ఏ ఉద్దేశాన్ని అయితే కోరుతున్నదో, దానికి ఆ రెండు చట్టాలను సవరిస్తే బాగుంటుంది తప్ప ఈ బిల్లులో, కర్షక పరిషత్తు అని బిల్లు పెట్టి పంచాయతీ పరిషత్తు బిల్లు సవరిస్తున్నాము, కర్షక పరిషత్తు బిల్లు పెట్టి మార్కెటింగు బిల్లు సవరిస్తున్నాము, సవరించినట్లు

భావించుకోండి, కోపరేటివ్ చట్టాన్ని సవరించినట్టు భావించుకోండి అని పెట్టడం ఉందే, అది అంత ప్రాప్రయిటీ కనిపించడంలేదు. ఆ చట్టాలను సవరణలు తీసుకువచ్చి పెడితే అది కూడా ఆమోదించడానికి మాకు ఏమీ అభ్యంతరం లేదు, దానికి దీనికి సంబంధించినంతవరకు. కాబట్టి ఇప్పుడు ఉన్నటువంటి వ్యవస్థలు అన్నిటిని కూడా పగడ్బందీగా అమలు పరచడానికి వాటితో ఇంకా ప్రజానీకాన్ని, మొత్తం వోటర్లను, మొత్తం రైతాంగాన్ని కూడా సమ్మిళితం చేసి ఒక నూతనంగా ఒక ఉద్యమంగా వాళ్ళలో చైతన్యం తేవడానికి మనకు అందరికి ఉపయోగపడుతుంది కాబట్టి నేను సర్వసాధారణంగా ఈ బిల్లును ఆమోదిస్తూ ఉన్నాను. అంతేకాని మీరు ఏ ఉద్దేశాలు లక్ష్యాలకి తలపెడుతున్నారో వాటిని పరిష్కరించడానికి ఇది శాస్త్రీయమైన పరిష్కారం మార్గం కాదు. మళ్లీ మనం 6 సంవత్సరాలు తరువాతనో ఒక సంవత్సరం తరువాతనో దీనిని రెప్యూల్ చేసేప్పుడు అనేక బిల్లులు లాగానే ఈ బిల్లు కూడా పోయింది తప్ప ఈ ప్రయోజనాన్ని సాధించలేదు. అని మళ్లీ తిరిగి ఆలోచించవలసిన పరిస్థితులు మనకు వస్తాయి, పొరబాటున కూడా మనం రావని నమ్మకంతో ఉండకూడదు అని మనవి చేస్తూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఆర్. శ్రీనివాస రెడ్డి (రామాయంపేట్):—అధ్యక్షా, ప్రభుత్వం ప్రవేశపెట్టినటువంటి రాష్ట్ర కర్షక పరిషత్తు, మండల కర్షక పరిషత్తు తదితర ఫెడరేషన్‌కు ఈ బిల్లు ప్రవేశపెట్టడం సంతోషకరమైన విషయం. కాని అధ్యక్షా, ప్రభుత్వం అంటున్నట్టు ఈ రాష్ట్ర రైతు సంక్షేమానికి ఇది ఒక పరమౌషధం లాంటిది అనడం మాత్రం వాస్తవం కాదు. ఈ రాష్ట్రంలో 80 నుంచి 85 శాతము మంది వ్యవసాయము, వ్యవసాయ ఉత్పత్తులు మీద ఆధార పడినటువంటి సామాన్య జనం ఈ వ్యవసాయానికి గత ప్రభుత్వమే గాని కేంద్ర ప్రభుత్వాలే గాని ఎంతవరకు ప్రోత్సాహాన్ని ఇచ్చాయి అని మనం ఒక సారి పరిశీలించినట్లయితే రైతు పండించే పంటకు కేంద్ర ప్రభుత్వం ధరలను నియంత్రణ చేస్తుంది. ఆ ధరలను శాస్త్రీయ పద్ధతులనుగాక వాస్తవ పరిస్థితులకు విరుద్ధంగా, రైతు అనేక కష్టనష్టాలకు ఓర్చి తను పండించిన పంటను అక్కడ ఎ.సి. గదులలో కూర్చుని ధరలు నిర్ణయించడం వల్ల వాస్తవానికి పూర్తిగా విరుద్ధమైన ఫలితాలు ఈ 38 సంవత్సరాల నుంచి మనం ఎదుర్కొంటున్నాము. ఈ దేశంలో అందరి కంటే ఎక్కువ ఓపికమంతులు కేవలం ఒక్క రైతులే. ఆ రైతు తనకు గిట్టుబాటు ధర రాకున్న తన యొక్క బ్రతుకు భారాన్ని ఈడవాలని కష్టమో నిష్టూరమో అప్పులు తీస్తూ తన రుణ భారాన్ని మోస్తూ తన కార్యక్రమాన్ని ముందుకు కొనసాగిస్తున్నాడు. కాని అధ్యక్షా, దీనిలో, రాష్ట్ర పరిస్థితిలోగాని దేశ పరిస్థితులలో కూడా ఒక విధమైన వ్యతిరేకం ఏర్పడే పరిస్థితి ఏర్పడింది. రైతాంగం తమకు ఉన్నటువంటి జీవనాధారం వ్యవసాయం మీద అసంతృప్తి వల్ల నిరాశా వాదముతో పట్టణాల వైపు వలస సాగుతూ ఉన్నది. ఏ ప్రభుత్వాలు గాని ఈ ప్రమాదాన్ని గుర్తించే పరిస్థితిలో లేవు. కాని ప్రతి నాయకుడు కూడా

స్టేజిల మీద రైతులను మినహాయించి ఇంకొకరిని ప్రస్తుతించరు. ఎందుకని అంటే రైతులే కదా ఎక్కువ వోటర్లు. ప్రతి నాయకుడు కూడా తన ముందు మాటలో రైతు నాయకుడు రైతు వల్లనే రాజ్యం అని వాళ్లను స్తుతించడం వరకే గాని వాస్తవంగా ఈ దేశంలోని మన రాష్ట్రంలోని రైతులకు జరిగిస్తున్నటువంటి పరిస్థితి ఏమీ లేదు. ఈ పరిస్థితులతో తనకు ఉన్నటువంటి పరిధిని దాటి అప్పుల భారముతో మోయలేక కృంగి కృషిస్తున్నటువంటి ఈ రైతుకి ఈ బిల్లు వల్ల మనం ఊహిస్తున్నటువంటి ప్రభుత్వం చెబుతున్న అంత పెద్ద ఎత్తున సహాయం లభిస్తుంది అనుకోవడం హాస్యాస్పదం. అయినా ఏదో కొంత రైతులలో ఒక సంచలనం తీసుకురావాలి అని రైతులను జాగృతం చేయాలి అనే ఒక తపన తోటి ఈ బిల్లుని ప్రతిపాదించడం జరిగినందుకు సంతోషకరమైన విషయం. కాని ఈ బిల్లును పరిశీలించినట్లయితే మన రైతు పండించినటువంటి పంట ధర నిర్ణయం చేసేది ఈ రాష్ట్ర పరిధిలోనిది కాదు. కేవలం ఇది కేంద్ర పరిధిలోని మాట. దీనితో రాష్ట్రంలో ఉన్నటువంటి ఈ రైతు కర్షక సంఘ పరిషత్తులు. మండల పరిషత్తు ధాన్యం ఖరీదు చేయాలి అంటే ఖరీదు చేసి రైతుని ఆదుకోవాల అంటే వాటికి ఆర్థిక వనరుల విషయంలో పూర్తిగా నిస్సహాయంగా ఉండడం జరిగింది. అధ్యక్షా, ఏనాడు అయితే రైతుకి మంచి విత్తనం, మంచి నీటి సదుపాయం ఉంటుందో తన పంటకి ధర ఉంటుందో ఇప్పుడు ఉన్నటువంటి నిరుద్యోగ పరిస్థితి కూడా తారుమారు అయి ప్రోత్సాహకరమైన వాతావరణం వ్యవసాయంతో ఉంటుందో నిరుద్యోగ భూతము అనేది రాష్ట్ర ప్రభుత్వాల మీద గాని కాకపోతే పల్లెలను స్మశాన వాటికలుగా మార్చే టటువంటి వాతావరణం ఉండదు. గ్రామసీమలను దూరము చేసే వాతావరణం ఉండదు. గాంధీజి కలలు కన్నటువంటి గ్రామ రాజ్యమే మనం మళ్లీ చూడ వలసినటువంటి అవసరం ఉంది. వాటి మవుళికమైన పరిస్థితిని ఏ ప్రభుత్వము కూడా గుర్తించలేని పరిస్థితిలో ఈ రైతాంగానికి ఈ దురదృష్టకర పరిస్థితి ఉన్నది. అధ్యక్షా, వ్యవసాయమే ప్రధానమైనటువంటి పంజాబు మన భారత దేశంలో తలసరి ఆదాయంలో ప్రథమంలో ఉంది. కాని మన ఆంధ్రప్రదేశ్, అన్నపూర్ణ, భారత దేశ ధాన్యాగారము ఇటువంటి అనేకమైన వనరులు సారవంతమైన భూమితో ఉన్నటువంటి మన వద్ద ఈ కరువు కాటకాలతో రైతు ఈనాడు దురవస్థ పరిస్థితులలో విలపిస్తు ఉన్నాడు. తన సంసారాన్ని ఈదలేని పరిస్థితిలో ఉన్నాడు. కాని ఈనాడు ప్రభుత్వం రైతులకు జరుగు తున్నటువంటి అవకతవకలు సరిదిద్ది రైతులను అందరిని ప్రోత్సహించాలి అనే ఉద్దేశంతో ఈ బిల్లును ప్రవేశపెట్టడం జరిగింది. పూర్తిగా ఈ బిల్లుని పరిశీలించి నట్లయితే అనేక బిల్లుల మాదిరిగానే ఈ బిల్లులో తనకు ఉన్నటువంటి ప్రభుత్వ అధికారాన్ని వికేంద్రీకరిస్తున్నాము అంటూ తిరిగి అధికారాన్ని కేంద్రీకృతం చేయడం అనేది ఈ సమర్థ అధికారుల యొక్క అధికారాలను ప్రకటించడం ద్వారా ఈ బిల్లు యొక్క పూర్తి ఉద్దేశం మారిపోవడం జరిగింది. సమర్థ

అధికారి తనకు వాడు తప్పు చేశాడు అని తెలిస్తే, తను అనుకుంటే తను తృప్తి 5-10 p. m. పడితే అతనిని తీసివేయవచ్చు. ఇది చాల అన్యాయం. ఇపుడు రైతులచే ఎన్నుకోబడిన ప్రతినిధి తప్పు చేసాడు అని చెప్పి తీసివేసే విధానం మంచిది కాదు. ఇపుడు వికేంద్రీకరణ అంటూ కేంద్రీకరణ చేస్తూ పవర్‌ను ప్రభుత్వం చేతిలో ఉంచుకోవడం మంచి పద్ధతి కాదు. కాబట్టి రాజకీయాలతో కూడుకున్న యీ క్లాజును తొలగించి రైతులను అయినా యీ రాజకీయ వాతావరణం నుంచి తప్పించి వారిని పరిరక్షించాలనీ ముఖ్యమంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ రైతుల కొరకు ఎన్నో రకాల ఫెడరేషన్స్ ఏర్పాటు చేయడం జరిగింది. ఆ ఫెడరేషన్స్ రైతులు పండించే ప్రత్తి, పొగాకు, చెరకు వాటికి సంబంధించి ఉన్నాయి. ఇపుడు ప్రభుత్వం ఆలోచిస్తున్న విధంగా యీ చెరకు ఫ్యాక్టరీలను రైతులకు అప్పచెప్పే విధానం వస్తుందో రాదో తెలియదు కాని కనీసం చెరకు రైతులకు సంబంధించిన ఫెడరేషన్‌కైనా ఆ ఫ్యాక్టరీల నిర్వహణ అప్పచెబుతారో లేదో చెప్పవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను. ఏది ఏమైనా యీ రైతు శ్రేయస్సు కొరకు యీ కర్షక పరిషత్తు బిల్లు ఏది అయితే తెచ్చారో దానిని వికేంద్రీకరణ చేసి రైతులచే ఎన్నుకోబడిన ప్రతినిధులకు ఎక్కువ అధికారాలు యిచ్చి రైతులకు ఎక్కువ ఉత్సాహం కలిగించాలని కోరుతున్నాను. రైతుల ఆశలకు భిన్నంగా ఉన్న క్లాజు 22, 25 లను యీ ప్రభుత్వం మార్చవలసిన ఆగత్యం ఎంతైనా ఉందని తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ సి. నర్సిరెడ్డి:-అధ్యక్షా, యీ కర్షక పరిషత్తు బిల్లు గురించి ఆలోచించినపుడు నిజంగానే ప్రభుత్వానికి రైతాంగాన్ని గురించి, కర్షకుల గురించి ఒక తపన, ఒక ఆలోచన, ఒక సానుభూతి ఉందని వారికి ఏదో విధంగా సహాయం చేయాలనే ఆలోచన ప్రభుత్వానికి వచ్చింది కాబట్టి మంత్రిగారికి కంగ్రాట్యులేషన్స్ చెప్పవచ్చును. కాని ఒక విషయం చెప్పదలచుకున్నాను. అంటే నేను యీ బిల్లును వ్యతిరేకిస్తున్నానని కాదు. ఈ బిల్లు సక్రమంగా పొందుపరచలేదు. ఈ బిల్లు ద్వారా ప్రభుత్వం వూహించిన లాభాన్ని అందులో పొందుపరచలేదని మాత్రమే మనవిచేస్తున్నాను. ఎందుకంటే సాధారణంగా యిలాంటి ముఖ్యమైన బిల్లులు ప్రవేశపెట్టినపుడు అందులోని మంచి చెడులను ఆలోచించి రైతులకు న్యాయం కలిగేలా చూడాలని కాని తొందరగా యీ బిల్లులు పాస్ చేయడం మంచిది కాదు. పాలకపార్టీ వారు అపోజిషన్ పార్టీ సభ్యులూ అందరూ కలిసి చర్చించినపుడే యీ బిల్లులోని లోటుపాటులు తెలుస్తాయి. లోటుపాట్లను సవరించి మంచివాటిని సవరణలు యీ బిల్లులో పొందుపరచడానికి అవకాశం ఉంటుంది. కాబట్టి నా సలహా ఏమిటంటే యీ బిల్లును సెలక్టు కమిటీకి రిఫర్ చేయాలని కోరుతున్నాను. ఈ బిల్లును ఈరోజే పాస్‌చేయనక్కరలేదు. రైతులకు యిపుడు పాస్‌చేయకుండా ద్రోహం చేసింది లేదు. ఏ బిల్లునయినా సక్రమంగా అనుకున్న ఉద్దేశ్యాలను పొందుపరచేలా చేయాలని భావన ప్రభుత్వానికి ఉండాలి. కాబట్టి ముఖ్యమంత్రిగారికి నేను సవినయంగా మనవిచేస్తున్న

దేమంటే దీనిమీద ఒక సెలక్టు కమిటీ వేయమని కోరుతున్నాను. ఈ బిల్లుల ద్వారా రైతాంగానికిచేసే సహాయం మాదిరిగా దేశంలో యింకే రాష్ట్రంలోనూ జరగలేదు. అటువంటప్పుడు అందరి సభ్యుల అభిప్రాయాలతో వారి సలహాలతో రైతులకు ఈ సెలక్టు కమిటీ ద్వారా కొంతవరకూ అయినా సహాయం చేయడానికి అవకాశం ఉంటుంది. ఈ బిల్లును చూసినపుడు వాస్తవంగా ముఖ్యమంత్రిగారు రైతులకు సహాయం చేయాలనుకున్నది పొందుపరచబడలేదని అర్థం అవుతున్నది. ఈ బిల్లును ఏదో డ్రాఫింగ్ చేయమని ఐ.ఎ.ఎస్. అధికారులకు, చీఫ్ సెక్రటరీ గారికి అప్పచెప్పినారు. అందువల్ల రైతుల యొక్క గాని యిక్కడ అందరి సభ్యులయొక్క ఆశయాలకు అనుగుణంగా రైతుల బాధలను గుర్తించి వారికి సహాయం చేసే విధంగా లేదు. ఈ బిల్లు ద్వారా రైతాంగానికి చేసే సేవలు ఏమిటో ఎన్నిసార్లు చదివినా ఎక్కడా కనపడలేదు. ఈ బిల్లులో నేను కనుగొన్నది ఏమిటంటే రైతులను వ్యవసాయకంగా బాగా బాగుచేయాలనేది ఆకాంక్ష ఉంది. కాని రైతు ఉత్పత్తిని పెంచాలంటే వారికి కావలసిన ఆర్థిక సహాయం అందించాలి. రైతులు పండించిన పంటకు సక్రమమైన రేటు యివ్వాలి. రైతులు తిండికి, గుడ్డకు, ఇంటికి యిబ్బంది లేకుండా చూడాలి. ఈ బిల్లు ద్వారా మార్కెట్టు కమిటీలను ఏర్పాటు తప్ప రైతులకు సహాయం చేస్తున్నది లేదు. అధికారులు మాత్రమే ఈ బిల్లును రూపొందించారు కాబట్టి ఈ విధంగా జరిగింది. కాబట్టి యిపుడయినా ముఖ్యమంత్రిగారు ఒక కమిటీని వేసి సెలక్టు కమిటీకి దీనిని రిఫర్ చేయాలని కోరుతున్నాను. రైతులు గిట్టుబాటుధర లేకుండా చాలా బాధలు పడుతున్నారు. నా నియోజకవర్గం కర్నాటక బోర్డరులో ఉంది. మైసూరు, గుల్బర్గాలలో బియ్యం. వేరుశెనగ, సన్ ఫ్లవర్ మొదలయిన పంటలు ఆ ప్రాంతాలలో ఎక్కువ రేటు ఉంది. ఎందుకంటే మన రాష్ట్రంలో రేటుకు, కర్నాటకలో రేటుకు 50 నుంచి 100 రూపాయల వరకూ క్వింటాల్ కు తేడా ఉంది. ఆంధ్రప్రదేశ్ లో పుట్టిన రైతు పండించిన పంటకు రేటు రాకుండా ప్రక్క రాష్ట్రంలో ఉన్న రైతుకు ఎక్కువ గిట్టుబాటు ధర వచ్చి అతనూ బాగుపడుతూ ఉంటే మన రైతులు ఎపుడు బాగుపడుతారు? మన రైతుకు నేరుగా పంటలు అమ్ముకునే పరిస్థితి లేదు పారిశ్రామికుడు అయితే తమ ఉత్పత్తులను యితర దేశాలలో కూడా అమ్ముకొని కోట్లాది రూపాయలు లాభం పొంది కోటీశ్వరుడు అవుతున్నాడు. వాననక, ఎండనక కష్టపడి పండించిన పంటను రైతు తనకు 50 రూపాయలు 5.20 p.m. ఎక్కువ వస్తుందనుకొని ప్రక్కన అమ్ముకోవాలనుకుంటే అమ్ముకునే హక్కు లేదు. మరి రైతులకు ఏవిధంగా సహాయం చేస్తున్నాము? రైతును పైకి తీసుకొనివచ్చే ప్రయత్నం చేయడం ప్రభుత్వ బాధ్యత. రైతు బాగుపడతాడంటె నమ్మడానికి ఎక్కడా ఆస్కారము కనబడలేదు. ప్రభుత్వము ఇలాంటి బిల్లును తీసుకొని వచ్చినట్లయితే, ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందని మనవి చేస్తున్నాను. ఈ బిల్లు ద్వారా ఫెడరేషన్ ఏర్పాటు చేసుకోవడం వుంది. ఇప్పటికే కోపరేటివ్

రంగములో ఎన్నో ఫెడరేషన్స్ వున్నాయి. రైస్ ఫెడరేషన్ వంటివి చాలా వున్నాయి. వాటి గతి ఏమి? వాటిని రూపు మాపుతారా? తిరిగి కొత్త ఫెడరేషన్ పెడతారా? లేకపోతే అదేవిధంగా మరొక ఫెడరేషన్ పెడతారా? చేస్తేదాని అర్థం ఏమి? ఈ బిల్లు సక్రమంగా వున్నట్లుగా నాకు కనిపించడం లేదు.

మెంబర్‌షిప్ గురించి చెప్పారు. రైతాంగాన్ని ఎవరినైనా మెంబర్సుగా చేర్చుకోవచ్చు. ఇందులో ఏముందంటె, ఒకసారి మెంబరయిన, మరల 1–2 సంవత్సరాలగడువులో మెంబర్‌షిప్‌ను రెన్యూ చేసుకుంటేతప్ప, మెంబరుగా వుండటానికి వీలు లేదు. ఇది ఎందుకు చేశారు? ఒకసారి మెంబరయిన తరువాత అతనున్నంత కాలం మెంబరుగా పరిగణించాలి. అలాంటిది ఈ బిల్లులో ఏమీ లేదు. సంపూర్ణంగా ఆలోచించి చేసినట్లు ఈ బిల్లు కనిపించడం లేదు. రైతుపై తపన, బాధ, సింపతి వున్నవారు మాత్రం ఈ బిల్లును తయారు చేసినట్లు కనిపించలేదు. అన్ని అధికారాలను అధికారుల చేతుల్లోనే పెట్టారు, ఎలెక్షన్ జరిపి, ప్రతిస్థాయిలో ప్రెసిడెంటు, మెంబర్సును పెట్టి కమిటీని ఏర్పాటు చేస్తున్నారు. అవసరం వచ్చినప్పుడు ఆ అధికారి కమిటీని గాని అధ్యక్షుణ్ణిగాని తొలగించవచ్చు లేదా సూపర్ సీడ్ చేయవచ్చు. ఇలాంటి పరిషత్తులో ఎక్కడుంది ప్రజాస్వామ్యం? ఆ నాడు ముఖ్యమంత్రి గారిని తొలగిస్తే, మేమా రోజు ఇందిరా గాంధీ దగ్గరకు దండయాత్ర చేయలేదా? ఆ రోజు ప్రజాస్వామ్యం లేదు, ఖూనీ చేశారని అన్నామే, మరి ఈనాడు ఆ ప్రజాస్వామ్యం ఎక్కడికి పోయింది? ముఖ్య మంత్రిని తొలగిస్తె ఎంత కోపం వచ్చింది? నేను కర్షక పరిషత్తు అధ్యక్షుడుగా వుంటె, అగ్రికల్చర్ డైరెక్టరు తొలగిస్తే, అంతకంటె ఎక్కువ కోపం నాకు వచ్చే అవకాశం వుండా లేదా? అందువల్ల దాన్ని ఇందులో చేర్చవలసిన అవసరం ఏమి వచ్చింది? మనస్పూర్తిగా రైతులకు అధికారాలు అప్పజెప్పాలంటె, వారి జుట్టు పట్టుకోవలసిన అవసరం ఎందుకు వచ్చింది? ఈ విషయాలన్నిటిని దృష్టిలో పెట్టుకొని చూస్తే, ఈ బిల్లు డ్రాఫ్టు చేయమని చెప్పిన వారికి సదుద్దేశముండవచ్చు, కాని డ్రాఫ్టు చేసిన వారికి మాత్రం సదుద్దేశము లేదు. అందువల్ల దీనిలోని లోసుగులను చాలా చర్చించవలసినవి వున్నాయి కాబట్టి దీన్ని సెలెక్టు కమిటికి పంపాలని కోరుతున్నాను. ఈ అవకాశమిచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ ఎం. ఓంకార్ — అధ్యక్షా, రైతాంగానికి ఆంధ్ర దేశములోనేకాక మొత్తం భారత దేశములో గిట్టుబాటు ధర రావాలంటే ఆహార ధాన్యాల టోకు వ్యాపారాన్ని, వాణిజ్య పంటల టోకు వ్యాపారాన్ని ప్రభుత్వమే టేకప్ చేయాలని కమ్యూనిస్టు పార్టీ ఉద్యమం మొదట నుండీ కోరుతూ వస్తున్నది. ఈ బిల్లు పూర్తిగా ఆ లక్ష్యాన్ని నెరవేర్చడానికి అనుగుణంగా వుందని మేము చెప్పలేము. అదేవిధంగా రైతాంగానికున్న సర్వకష్టాలు పోవాలంటే తీర్చిదిద్దే విధంగా వుంటుందని నేను చెప్పను. జమీందారి, పెట్టుబడిదారీ విధానం వున్నంతకాలం రైతాంగానికి విముక్తి లేదు. అది లేనినాడే, ప్రజాస్వామ్య

The Andhra Pradesh Rashtra Karshaka Parishad and Allied Bodies Bill, 1987. (Passed).

సోషలిస్టు విధానంలోనె రైతుకు పూర్తి విముక్తి కలుగుతుంది. అంతవరకు వాళ్లకు మోక్షము లేదు. ఆహారధాన్యాల, వాణిజ్య పంటల టోకు వ్యాపారాన్ని ప్రభుత్వము స్వాధీనము చేసుకోవలెనని అనుకొంటున్న కమ్యూనిస్టు పార్టీ తప్పకుండా దీన్ని హృదయపూర్వకంగా బలపరుస్తున్నది. ఎక్కడయినా ఏమైనా లోపాలున్నప్పటికీ, ఈ బిల్లును సరిగ్గ ఉపయోగిస్తే తప్పకుండా రైతులకు ప్రయోజనాలు కలుగుతాయి. ఈ బిల్లును సెలెక్టు కమిటికి పంపవలసిన పనిలేదు. ఇక్కడే కావాలంటే మార్పులు చేర్పులు చేసుకోవచ్చు. ఆ తరువాత ఇంకా ఇంప్రూవ్‌మెంట్ కావాలంటే కూడా చేసుకోవచ్చు. ఈ బిల్లును ఈ సమావేశములోనే ఆమోదించాలని కోరుతున్నాను. ఈ బిల్లుయొక్క వివిధ క్లాజులలోకి వచ్చే ముందు కొన్ని ప్రధానమైన ఇతర విషయాల గురించి ప్రస్తావిస్తాను.

అన్నిటికంటే ముఖ్యమైనది, ప్రధానమైనది, ఏ పని చేయాలన్నా డబ్బు కీలకమైనది. డబ్బు లేకుంటే ఏమీ జరగదు, కనీసం 100 కోట్లయినా రాష్ట్ర కర్షక సమితికి ఫీడ్ మనీగా ఏర్పాటు చేయండి. ప్రస్తుత రాష్ట్ర ఆర్థిక పరిస్థితి సరిగ్గా లేదు. మహేంద్రగారు టేబుల్ మీద పెట్టిన లెక్కల ప్రకారం, అప్పులు వివిధ సంస్థలకు 3.278 కోట్ల 18 లక్షల రూపాయలు, ప్లస్ ఉద్యోగస్తులకు యివ్వవలసింది 136 కోట్ల 82 లక్షల రూపాయలు, మొత్తం 3,450 కోట్ల రూపాయల వరకు ఈ రోజు రాష్ట్ర ప్రభుత్వము ఋణములో వుంది. ఇంకా ఆయా బడ్జెటుకు సంబంధించిన లెక్కలు చూస్తే క్లియర్‌గా తెలుస్తుంది. 500—600 కోట్ల రూపాయల లోటులో వుంది ప్రభుత్వము. మనము చాలా యిబ్బందుల్లో వున్నా, 100 కోట్ల రూపాయలు యిచ్చినంత మాత్రాన, రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు తలక్రిందులు కావు. రాజ్యాంగ చట్టంలో వున్న ఆర్టికల్ 293 క్రింద, మనము ఏ బ్యాంకు నుంచి అయినా అప్పు తీసుకోవాలన్నా, ప్రభుత్వము ఇతర ప్రజల నుండి అప్పు తీసుకోవాలన్నా, కేంద్ర ప్రభుత్వము గ్యారెంటీపడి యిచ్చిన అప్పు పూర్తిగా తీరని పరిస్థితిలో కేంద్ర ప్రభుత్వము అనుమతి లేకుండా తీసుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వానికి సంపూర్ణ హక్కు, అధికారాలు లేవు. అది వాస్తవము. ఎన్నివేల కోట్లు అప్పు చేసినప్పుడు, 100 కోట్ల రూపాయలు కర్షక సమితికి కేటాయిస్తే పోయేది ఏమీ లేదు. తప్పేమీ లేదు.

(మిస్టర్ స్పీకర్ ఇన్ దిచైర్)

వాస్తవంగా చెప్పాలంటే, ఈ రాష్ట్రములో సంవత్సరానికి అమ్మకం పన్ను సుమారు 600-700 కోట్ల రూపాయలు ఎగవేస్తున్నారు. అంతేకాకుండా వివిధ సహకార సంస్థలు దుర్వినియోగము చేసిన డబ్బు రూ. 200 కోట్లకు పైగా వుంటుంది. ఇంకా దుర్వినియోగం చేసిన డబ్బు ఇంకా అనేక కోట్లలో వుంది. ఇంత నష్టము జరుగుతూ వుంటే, రైతుకు గిట్టుబాటు ధర కోసం 100 కోట్ల రూపాయల ఫీడ్ మని ప్రొవయిడ్ చేయడం అసాధ్యము కాదు. తప్పనిసరిగా

చేయవలసిన అవసరం వుంటుంది. మిత్రులు చెప్పినట్లుగా ఈ రాష్ట్రము యొక్క అధికారుల పరిధి ఏమి ? గిట్టుబాటు ధర నిర్ణయించడానికి వీలుగా పూర్తి అధికారం ఈ రాష్ట్రానికి వుందా లేదా ? ఇది కేంద్ర రాష్ట్రానికున్న అధికారాల సమస్య. రైతుకు గిట్టుబాటు ధర కల్పించడం కోసము మన హక్కులను పెంచుకోవలసిన అవసరముంది. ఈ రాష్ట్ర వ్యవస్థలో నిర్మించబడుతున్న కర్షక సంస్థలలాంటి వాటికి ఇవి ఎంతో అవసరం. ఈ అధికారాలను ముందు సంపాదించడం ఎంతయినా అవసరం. ఇది ఎవరి దయాదాక్షిణ్యం క్రింద లేవు.
5-30 p.m. అందుకని ఇప్పుడు రాష్ట్ర స్థాయిలో, మండల స్థాయిలోనూ ఏర్పడే ఈ కమిటీలు చేయవలసిన పని ఏమిటంటే, మార్కెట్టుకు వస్తున్నటువంటి రైతాంగంయొక్క పంటలను, ధాన్యాన్ని ఖరీదు చేయాలి. ఇప్పుడు ఒక మాట చెప్పారు. దీంట్లో 15 శాతం కొనాలని. ప్రారంభదశలో 25 శాతం ఖరీదు చేయడం ప్రారంభిస్తే ఫరవా లేదు. చాలా మంచి పని. ఇప్పటి వరకే ఆహారధాన్యాలు ఎక్కడికక్కడ తీసుకుంటే, సుమారుగా నూటికి 30-40 వంతులవరకూ రైతాగం తమ అవసరాలకు వినియోగిస్తున్నది. మిగతా 60 శాతం మాత్రమే మార్కెట్టుకు తెస్తున్నారు. వాటిలో 15 వంతు వరకు సుమారుగా సివిల్ సప్లయిస్ వారు, ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా గాని కొంటున్నారు. అలా మనం 20 శాతం కొంటే చాలా రిలీఫ్ అవుతుంది. ఈ టార్గెట్ మీరు పూర్తి చేయడానికి మొదట ప్రయత్నించండి. ఆ తరువాత ఇంకా ఎక్కువ శాతం కొనడానికి ప్రయత్నిస్తాము. స్టారింగులో 25 శాతం ఉత్పత్తులు కోనాలనే టార్గెట్ బాగా ఉంది. అదే సమయంలో ఇతర రాష్ట్రాలకు, ఇతర దేశాలకు ఎగుమతి చేసేవిధంగా చొరవ తీసుకోవాలి, కృషిచేయాలి. అది మీరు చేయకుండా కేవలం మన రాష్ట్ర పరిధిలోనే, మామూలుగా ఈ దుకాణంలో కొని ఆ దుకాణంలో అమ్మడం కాదు. సర్పంపేటలో కొని వరంగల్లులో అమ్మడం ఈ పద్ధతులు చూస్తే ఇది సాధ్యం కాని విషయం. కాబట్టి, ఒక గుణాత్మకమైన మార్పు ఈ ప్రభుత్వం, ఈ సంస్థలు నడపవలసి ఉంటుంది. దానికోసం సర్వత్రా కృషి చేయవలసిన అవసరం ఉంది అని మనవి చేస్తున్నాను. ఆహార ధాన్యాలను ఈసంస్థలు ఈ రకంగా కొని అమ్మినట్లయితే నష్టం ఉండదని మనవి చేస్తున్నాను. ఇప్పటివరకు ఉన్న అసమగ్ర సమాచారంపై అనాడు పెరిగిన ధరల్లో కేవలం ఆహారధాన్యాల మీదనే మధ్యదళారీలు సంవత్సరానికి రు. 500కోట్లు సంపాదిస్తున్నారు. మిగతా వాణిజ్య పంటల మీద 15 వందల కోట్ల రూపాయలు అదనంగా సంపాదిస్తున్నారు. సుమారు 2,000 కోట్లు మధ్యదళారీలు గడిస్తున్నారు. ఈనాడు ఈ ధరలు ఈ స్థితిలో ఇన్ని చిక్కుల్లో ఉన్నా సంపాదిస్తున్నారు. అటువంటప్పుడు యీ సంస్థలు సరిగ్గా కనుక పనిచేస్తే, వాటికి అధికారాలు కల్పిస్తే పెద్దఎత్తున కాకున్నా సగము వచ్చినా కూడా మన రైతుకు ఎంతో ఉపయోగం ఉంటుంది. సంస్థలు కూడా నష్టం లేకుండా నడుస్తాయి. కాబట్టి ఈ బిల్లును మీరు ప్రవేశపెట్టడం చాలా మంచి పని చేశారు. ఈ బిల్లును ఇంకా సమర్థవంతంగా అమలు పరచడానికి

తీవ్రంగా కృషిచేయాలని కోరుతున్నాను. అయితే, చట్టం అయిన తరువాత అమలుకు రావాలంటే,-ఇది ప్రెసిడెంటు ఆఫ్ ఇండియా అమోదానికి పోవాలా? లేక గవర్నరుగారి ఆమోదం కొరకు పోవాలా ? లేకపోతే మీరు వెంటనే ఆ పని చేస్తారా ? అదిగాక, మామూలు తపాలో వేయకుండా, మంత్రిగారు పనిగట్టుకొని ఈ టప్పా తీసుకుని ప్రెసిడెంటు ఆఫ్ ఇండియా గారి దగ్గరికో, గవర్నరుగారి దగ్గరికో పోయి సంతకం పెట్టుకుని బయటకు రావాలి. అదే విధంగా దేవుడు వరం ఇచ్చినా పూజారి అనుభవించనీయడు అన్నట్లుగా ఇన్ని చేసుకుని వచ్చినా అమలు జరువలేక, రూల్సు ఫ్రేమ్ కాలేదనే పేరుతో కొన్ని కొన్ని చట్టాలు 10 ఏళ్లు, 12ఏళ్లు దాకా అమలులోకి రాకుండా ఉన్నాయి. కాబట్టి, ఇప్పుడు మీరు దీనికి వెంటనే రూల్సు ఫ్రేమ్ చేయాలి. ఒక వైపున ప్రెసిడెంటుకో, గవర్నరుకో వారి సంతకం కోసం పంపేవారిని పంపుకుంటూ రూల్సు ఫ్రేమ్ వెంటనే చేసుకోవాలి. ఏ విధంగా నిన్న మండల ప్రజాపరిషత్తు, జిల్లా ప్రజాపరిషత్తుల ఎన్నికల గురించి రిజర్వేషన్స్‌కు సంబంధించిన లీగల్ గా చట్టం తయారు చేశారో దీనికి రూల్సు కూడా ఆ విధంగా తయారుచేసి కేంద్రీకరిస్తే బాగుంటుంది. లేక పోతే ఏమాత్రం బాగుండదు. బిల్లు విషయంలోనికి వచ్చినప్పుడు, ఈ బిల్లులో డ్రాఫ్టింగు సంగతి చెప్పుతాను. నాకు అంత లీగల్ గా ఏరకమైన పరిజ్ఞానం లేదు. నేను అంగీకరిస్తున్నాను. బిల్లులో కమ్మోడిటి ఫెడరేషన్ అని వాడారు అర్థ శాస్త్రంలో వస్తువు, సరుకు అని రెండుఉంటాయి వస్తువు వినియోగం కోసం, తయారు చేసింది, సరుకు అనగా అమ్మకం కోసం చేసింది. అయితే, అర్థంలో, అమ్మకానికి తీసుకువచ్చే పంట, సరుకు క్రింద నే పరిగణించబడుతుంది. కాని ఇక్కడ కమ్మోడిటి ఫెడరేషన్ అని మీరు అనడం ఏమిటి? నేను ఎట్లా అర్థం చేసుకున్నాను. అంటే, మిర్చి ఉత్పత్తుల ఫెడరేషన్ ఒకటి, వరి పండించే వారి ఫెడరేషన్ ఒకటి, ప్రత్తి ఫెడరేషన్ ఈ రకమైన వేరు సెనగలాంటి ఒక్కొక్క ఉత్పత్తికి సంబంధించిన రైతులతో కూడిన ఫెడరేషన్‌ను అటువంటప్పుడు దాన్ని ప్రొడ్యూసర్స్ ఫెడరేషన్ అనరాదా ? కమ్మోడిటీ ఫెడరేషన్ ఏమిటి ? అర్థంలేని విషయం. అట్లాగే, పంటలు అనేదానికి కమ్మోడిటీ వాడారా ? పంటలు అనేదానికి ప్రొడ్యూస్ అని వాడవలసి వుంటుంది. క్రాప్ అని అనవచ్చు కదా, ఒక చట్టాన్ని 'మిస్ అప్లయి' చేశారు. అప్లికేషన్ సరిగా జరగలేదు అంటే అర్థం చేసుకుంటాము. కాని, డబ్బును మిస్ అప్లయి ఏమిటి ? మిస్ ఎప్రొప్రియేషన్ అనలేదు. మిస్టేక్‌గా వ్రాశారు. మిస్ ఎప్రొప్రియేషన్, మిస్ ఎప్లికేషన్‌కు తేడా కలదు. ఏ ప్రజ్ఞావంతులు తయారు చేశారు ఈ బిల్లును అనుకోవలసి ఉంటుంది. అదేకాదు, యుటిలైజ్ చేసుకోవచ్చును అనే దానికి అప్లయి చేసుకోవచ్చునని రాశారు. దీనికి దానికి సంబంధం ఏమిటి ? శ్రీ నర్సిరెడ్డి గారు చెప్పినట్లుగా ఏ మహానుభావులు తయారు చేశారో ? కొత్తగా కాలేజి నుంచి వచ్చినవారు, వారికి అప్పచెప్పినట్లుగా ఉన్నది. వెనుకటికి ఒక సామెత ఉంది : నజరానాగా రైతు తీసుకువస్తే 'ఈ ఇత్తు ఎక్కడ భూమి నుంచి తెచ్చారు,

పర్ల నుంచి పుడుతుందా ? చెట్టు కాయలు కాస్తుందా ?' అన్నట్లు ఆ టెక్నికల్ పదాలకోసం బాధ పడడం లేదు ప్రధానంగా దీన్ని అమలుపరచడానికి పటిష్టమైన చర్యలు తీసుకోవాలి. ఇంకా ఆయా సందర్భాలలో కొన్ని సవరణలు పెట్టిన వాటిని చూస్తాము. సమరసింహారెడ్డిగారు చెప్పిన ఒక విషయాన్ని కూడా ప్రభుత్వం తీవ్రంగా ఆలోచించాలి. ఇదివరకు కొన్నికొన్ని బిల్సులో చూశాము. ఇతర పక్షులు ఈ బిల్లును సవరిస్తూ వుంటాయి. మార్కెటు యార్డు—కర్షక పరిషత్తు ఈ రెండిటిని సవరిస్తూ ఉన్నది. ఆ రకంగా ఎంతవరకు కరెక్టు అవుతుంది ? ఎంతవరకు కరెక్టు కాదు. ఇటువంటి లీగల్ విషయాలు ఇనాక్యురెసీ, అన్‌కన్‌సిస్టెన్స్ ఏమి ఉన్నప్పటికీ వాటిని తొలగించడానికి బిల్లును త్వరితగతిలో అమలులోకి వచ్చేట్లు కృషిచేయాలి. డబ్బు, సీడ్ మనీ ప్రొవైడ్ చేయకుండా మీరు చేసే చర్యలు నిలబడగలుగుతాయా అని మనవిచేస్తున్నాను.

శ్రీ ఐ. ఎస్. రాజు :—అధ్యక్షా, రాష్ట్ర కర్షక పరిషత్తు, మండల పరిషత్తు బిల్లు చరిత్రాత్మకమైనది. ఇది కేవలం రైతులపట్ల ముఖ్యమంత్రిగారికి ఉన్న ఆప్యాయతా, ముఖ్యంగా వారి సమస్యలపట్ల, వారి కష్టాలపట్ల ఆవేదన నుంచి వచ్చిన బిల్లు అని మీకు మనవిచేస్తున్నాను. ప్రతివారికి కూడా ఒక సంఘం ఉంది. కాని దురదృష్టవశాత్తు రైతులకు ఎలాంటి సంఘాలు గాని సమాఖ్యలు గాని లేకుండా మన రాష్ట్రంలో ఉన్నారు. ఆ సందర్భంగా ఈ వాళ రైతులను సుసంఘటితశక్తిగా తయారుచేయడానికి వారి కష్టనష్టాలను తొలగించడానికి, వారి హక్కులకోసం, పోరాటంకోసం ఈ కర్షక పరిషత్తు బిల్లు ఉపయోగపడుతుందని మీ ద్వారా సభికులకు మనవిచేస్తున్నాను. ఇప్పటివరకూ వెంకటేశ్వర రావుగాని, సమరసింహారెడ్డిగారు గాని చెప్పారు. వారు కూడా ఈ బిల్లు చాలా బాగుందని చెప్పారు. ఈ బిల్లు తప్పనిసరిగా అవసరం కాని ఇవాళ రాష్ట్రాలకు ఉన్న అధికార పరిధిలో ఈ బిల్లు అమలు ఎంతవరకు నెరవేర్చడమవుతుంది ? నిజమే రాష్ట్రాలకు ఉన్న అధికార పరిధిలో కొంతవరకు అయినా చేయవచ్చు. ఈ రాష్ట్రానికి అధికార పరిధి లేదని, అధికార పరిధి పెరగాలని లేకపోతే తెలుగుదేశం, భారతదేశం అయ్యేవరకు మనం రైతుల సమస్యలను పరిష్కరించుకుంటూ ఉన్నామంటే అలాంటి సమస్య లేదు. కాని తాత్కాలికమైన కొంతలో కొంతైనా ఇవాళ రైతులకు మనం ప్రయోజనం చేయాలంటే తప్పనిసరిగా యీ బిల్లును వెంటనే ప్రవేశపెట్టి దీని యొక్క ఫలితాలను రైతులకు అందించవలసిందిగా మనవిచేస్తున్నాను. వ్యవసాయోత్పత్తుల వ్యయం ఎక్కువగా పెరిగింది. 1960 ని బేస్ ఇయర్ గా తీసుకొని గత సంవత్సరాలతో పోలిస్తే సుమారు 5 రెట్లు వరకు ప్రొడక్షన్ కాస్టు పెరిగింది. వ్యవసాయోత్పత్తుల ధరలు ఈ నిష్పత్తిలో పెరగలేదు. ఫినిష్ గుడ్స్ 1960 నుంచి ఈ రోజు వరకు చూస్తే 5 రెట్లు కాస్టు పెరిగింది. ధాన్యానికి గాని, చెరుకుకు కాని, ప్రత్తికి గాని అదే నిష్పత్తిలో ధరలు పెరగలేదు. సుమారు 1000 కోట్ల రూపాయలవరకు మధ్య దళారులచేత మన రైతులు

దోపిడీ చేయబడుతున్నారు. దీనికి మూల కారణం కేంద్ర ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానమని చెప్పవలసివుంటుంది. 1965 లో పంపు అడుగు ఖరీదు నాలుగున్నర రూపాయలుంటే ఇప్పుడు రు. 80/లు అయింది. 15 నుంచి 20 రెట్లు పంప్ సెట్ ఖరీదు పెరిగింది. ట్రాక్టరు ఖరీదు 1 లక్షా 30 వేల వరకు పెరిగింది. రైతు ఉపయోగించుకునే ఫినిష్డ్ గుడ్స్ 5 రెట్లు వరకు పెరిగితే రైతు ఉత్పత్తి చేసేవాటికి ఒకటి, ఒకటిన్నర రెట్లు మాత్రమే పెరిగింది. ఏవిధంగా చూసిన రైతులు దోపిడీ చేయబడుతున్నారు. ఈ దోపిడీ విధానాన్ని అరికట్టడానికి సమైక్యంగా నిలబడడానికి, వారి హక్కులకోసము పోరాడడానికి రాష్ట్ర కర్షక పరిషత్తు, మండల కర్షక పరిషత్తు ప్రథమ సోపానమని మనవిచేస్తున్నాను. మన రాష్ట్రములో కోడి గ్రుడ్లు ఉత్పత్తి బాగా పెరిగింది. చిన్నవారు పూర్తిగా నాశనమయిపోతున్నారు. కేంద్ర ప్రభుత్వం మొదటి రెండు ప్రణాళికలలోను వ్యవసాయానికి, ఎలక్ట్రిసిటీకి, ఇర్రిగేషన్‌కు ప్రాధాన్యమిచ్చారు. అది 1960 వరకు సాగింది. అక్కడనుంచి కేంద్ర ప్రభుత్వ విధానములో చాలా మార్పు వచ్చింది. 1970 వరకు పార్లమెంటులో రైతుల కష్టసుఖాలు రిప్రజెంట్ చేసే లాబీ వుండేది. తరువాత పారిశ్రామిక వేత్తల పట్టు పార్లమెంటులో పెరిగింది. దానివల్ల రైతులు పూర్తి దోపిడీకి గురవుతున్నారు. గత సంవత్సరం కేంద్ర ప్రభుత్వం ఎలక్ట్రానిక్ గుడ్స్ 600 కోట్లు రాయితీ యిచ్చింది. రైతులకు ఏమి యిచ్చింది? ఏమీ యివ్వలేదు. రైతు కొనుక్కొనే పంప్‌సెట్స్ మీద కాని, ట్రాక్టర్ మీద కాని, డీసెల్ ఆయిల్ మీద కాని ఏమాత్రం రాయితీ యివ్వలేదు. మన రాష్ట్రములో నూటికి 75 మంది వ్యవసాయముపైనే ఆధారపడివున్నారన్న సంగతి తమకు తెలిసినదే. 19 లక్షల హెక్టార్స్‌లో సింగిల్ క్రాప్ పండిస్తున్నారు. 15.4 లక్షల హెక్టార్సులో డబుల్ క్రాప్ రెయిజ్ చేస్తున్నారు. నెట్ ఇర్రిగేటెడ్ ఏరియా 34.4 లక్షలు. మొత్తము ఇర్రిగేటెడ్ ఏరియా చూసినవుడు మన రాష్ట్రము రెండవ స్థానం ఆక్రమిస్తున్నది. పెర్ కాపిటా ఇన్‌కమ్ చూస్తే ఏవరేజికి దిగువన వున్నాం. వ్యవసాయం మీద ఆధారపడినందువల్ల వచ్చిన నష్టము అది. మనం 11వ స్థానములోకి వెళ్లాము పంట దిగుబడి తీసుకొంటే మూడవ స్థానములో ఉన్నాం. నూనె గింజల విషయంలో గాని, ప్రత్తి విషయంలో కాని 4వ స్థానములో వున్నాం. పెర్ కాపిటా ఇన్‌కమ్ విషయంలో 11వ స్థానములో వున్నాం. దానికి కారణం–ఏమిటనేది పరిశీలించాలి. జంగారెడ్డిగారు అనుభవజ్ఞులు. చెరుకు విషయంలో చెప్పారు. రైతు ఒక హెక్టారు భూమిలో చెరుకు ఉత్పత్తి చేసినందువల్ల వాణిజ్య వర్గాలకు, ప్రభుత్వానికి 50 వేలు ఆదాయం వస్తోంది. ప్రకృతి కనికరించి పంట చేతికి అందితే 3, 4 వేలు వస్తాయి. రాష్ట్ర ప్రభుత్వం తన పరిధిలో రైతుకు మేలు చేయాలని తీసుకు వచ్చిన ఈ బిల్లును వెంటనే అమలుపరచాలి. రాష్ట్ర స్థాయిలో రాష్ట్ర కర్షక పరిషత్తును పెట్టారు. సాహసమైన నిర్ణయం తీసుకొన్నారు. ఇంకా ముందుకు పోవాలని మనవిచేస్తున్నాను. రైతు ఋణ భారం గురించి భయపడవలసిన

అవసరం లేదు. రాష్ట్ర ఋణ భారము 8,400 కోట్లు అని చెప్పారు. ఇంకొక 100 కోట్లు అయినా భయపడవలసిన అవసరం లేదు. రైతుకు మూల ధనాన్ని ఏర్పాటు చేయవలసిన అవసరం వుంది. మండల కర్షక పరిషత్తుకు సంబంధించి 6 వ పేజీలో స్పెసిఫిక్‌గా కొన్ని చెప్పారు. దానిలో చేపల పెంపకందారులు, ఇతరులు అన్నారు. కోళ్ల పెంపకందారులను కూడా చేర్చాలని కోరుతున్నాను. సిబ్బంది విషయం. రైతు పరిషత్తు కాని, కర్షక పరిషత్తు కాని తన సొంత సిబ్బందిని ఏర్పాటు చేసుకోవాలి ప్రభుత్వ సిబ్బందిని తీసుకొంటే వారికి రైతుల సమస్యల పట్ల అవగాహన వుండదు. ఏ పరిషత్తు పెట్టినా బ్యూరోక్రసీ వల్ల ఫెయిల్ అవుతుంది. రైతులలో అనేకమంది చదువుకొన్నవారు వున్నారు. వారి కుటుంబాలనుంచి ఉద్యోగంలోకి తీసుకోవాలి. 12 వ పేజీ 25 వ అధికరణములో కొంతమంది పదవీదారులను తొలగించాలనుకొన్నప్పుడు సమర్థ అధికారి అన్నారు. దానికి ప్రాథమిక సాక్ష్యాధారాలు ఉన్నట్లయితే అనే పదం చేర్చవలసిందిగా కోరుతున్నాను. సమర్థమైన అధికారి డిస్క్రిషన్‌కి విడిచిపెడితే రైతులమీద పెత్తనం చెలాయించే అవకాశం ఉండవచ్చు.
5-50 p. m. అందుచేత ప్రాథమిక సాక్ష్యాధారాలు ఉన్నట్లయితే అనే పదం మటుకు తప్పనిసరిగా అందులో ఏడ్‌చేయవలసిందిగా నా సూచన చెపుతున్నాను. 10 వ పేజీలో 20 వ అధ్యాయం– ఆస్తినష్టముపై అధ్యక్షుడు లేదా సభ్యునిపై చర్య తీసుకొనే అధికారం సంబంధిత అధికారికి ఉంది. మంచిదే, చక్కగా ఉంది. మిస్ప్రొప్రియేషన్ జరగకుండా ఉంటుంది. ఈ అధికారులు చేస్తే, అందులో ఉద్యోగస్థులు చేస్తే అనేదానికి ఇందులో ఎక్కడా లేదు. అందుచేత అధికారి అయినా, ఉద్యోగస్థుడు అయినా దుర్వినియోగం చేస్తే వారిమీద కూడా చర్య తీసుకొనే అధికారం మండలి కర్షక పరిషత్తు అధ్యక్షునికి, రాష్ట్ర కర్షక పరిషత్తుకు తప్పనిసరిగా ఉండాలి. ఆ క్లాజు పొందుపరిస్తే బాగుంటుందని నా వ్యక్తిగతమైన సూచన చేస్తున్నాను. అలాగే మండలాలలో వ్యవసాయ విస్తరణ అధికారులను ఈ పరిధిలోకి తీసుకురావాలి. ఏది ఏమైనా ఒక విప్లవాత్మకమైన, చాలా సాహసోపేతమైన నిర్ణయం తీసుకున్నారు. ఈవేళ ఆంధ్రప్రదేశ్‌లోని రైతులందరు కొద్దో గొప్పో ఈ కర్షక పరిషత్తు వల్ల మేలు జరుగుతుందని, వారినందరిని సమన్వయపరచడానికి ఒక ఆర్గనైజేషన్ వస్తుందని ఆశతో ఎదురు చూస్తున్నారు. ఈవేళ ఈ బిల్లు వల్ల అన్నీ కష్టాలు తీరిపోతాయని కాకుండా ఒక చక్కటి ఆచరణాత్మకమైన సమన్వయ రైతు సంఘటన ఏర్పడుతుంది. ఇది మొదటి స్టెప్ చాలా రివల్యూషనరీ స్టెప్. ఒక అడుగు ముందుకు వేశామని మనవిచేస్తూ నాకు ఈ అవకాశం ఇచ్చిన స్పీకర్ గారికి ధన్యవాదాలు తెలుపుకుంటూ శెలవు తీసుకుంటున్నాను.

శ్రీ జి. అప్పల సూర్యనారాయణ (శ్రీకాకుళం):— అధ్యక్షా, రైతుల ప్రయోజనాల పరిరక్షణ కోసం నేటిరోజు వ్యవసాయశాఖ మంత్రిగారు ప్రవేశ పెట్టినటువంటి ఈ బిల్లును సమర్థిస్తూ ముఖ్యముగా ఒక విషయాన్ని తెలియ

The Andhra Pradesh Rashtra Karshaka Parishad and Allied Bodies Bill, 1987. (Passed)

జేయాలి అనుకుంటున్నాను. ఎందుకంటే నేటిరోజు సభలోని అన్ని పార్టీలు ఉద్దేశానికి సంబంధించినంతవరకు ఏకాభిప్రాయానికి వచ్చినందుకు ఒక చక్కటి రూపకల్పన చేసిన నాయకులు రామారావుగారికి మనస్ఫూర్తిగా అభినందనలు తెలియజేస్తూ మీ ద్వారా కొన్ని విషయాలు సభ్యులకు తెలియజేయాలి అనుకుంటున్నాను. ప్రభుత్వ యంత్రాంగం ద్వారా రైతుల ప్రయోజనాల కోసం ఈనాడు మెరుగైన విత్తనాలు, ఎరువులు, అదే విధంగా మందులు అనేకమైనవి ఇస్తున్నాము. అంతేకాకుండా వరదలు వచ్చినప్పుడు ప్రభుత్వపరంగా సబ్సిడీపై ఎరువులు, అదేవిధంగా విత్తనాలు ఇవ్వడం జరిగింది. అంతేకాకుండా ఈనాడు ప్రభుత్వం అనేక చర్యలు రైతుల కోసం తీసుకుంటోంది. దానివల్ల ఈనాడు రాష్ట్రములో ఉత్పత్తులు గణనీయంగా పెరిగాయి. ఈనాడు మనము ప్రభుత్వ పరంగా ఇస్తున్నటువంటి అనేకమైన రాయితీలు మారుమూల గ్రామాలలో ఉన్నటువంటి రైతాంగానికి, అవిద్యావంతులయినవారికి తెలియాలి అని కాస్త ఆలోచన చేసినప్పుడు, ప్రభుత్వపరంగా అందించేటటువంటి సౌకర్యాలు అందు కుంటున్నారా అనే విషయం మన దృష్టికి వస్తుంది. అందువల్ల మనము కర్షక పరిషత్తు ఏర్పాటు చేసుకోడానికి, వారి ప్రయోజనాల కోసం వారిలో ఒక చైతన్యంతీసుకువద్దామనే ఉద్దేశంతో ఈ కర్షకపరిషత్తు ఏర్పాటుచేయడంవల్ల వారు సరయిన విధంగా ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఉపయోగించుకుంటారు అని మాత్రము మనవిచేస్తున్నాను. అంతేకాకుండా కోపరేటివ్ లోన్సు విషయము చెప్పాలంటే ఇంటరెస్టు విషయంలో రూ. 70 కోట్ల వరకు రాయితీలు ఇవ్వడము జరిగింది. ఇటువంటి పరిస్థితిలో ఇవన్నీ రైతాంగానికి అందుతున్నాయా అనే విషయం ఉంది. కాబట్టి ఈవేళ వారిలో చైతన్యం రావాలంటే ఈ విధమైన బిల్లును కార్యరూపంలో తీసుకురావలసిన అవసరం ఉంది. కొంతమంది సభ్యులు చెప్పారు— దీనివలన మన సమస్యలు పూర్తిగా నివృత్తి అవుతాయని తెలిపారు. అయినప్పటికి కూడా ఇది నాందిప్రస్తావన మాత్రమే అని సభ్యులకు తమద్వారా తెలియజేసుకుంటున్నాను. ముఖ్యముగా ఈనాడు దేశములో ఆర్గనైజ్ సెక్టర్, అన్ఆర్గనైజ్ సెక్టర్ అని ఉన్నాయి. ఈనాడు రావలసినటువంటి అభివృద్ధి చాలావరకు రాలేదు అనే విషయం అందరికి తెలుసు. ఈనాడు మనము ఈ కర్షక పరిషత్తు ద్వారా రైతులను సమీకరించి, ఒక మంచి నాయకత్వం తీసుకువచ్చి వారి తాలూకు హక్కుల కోసం పోరాటం చేసి వారి అభివృద్ధిలో వారు తమకు రావలసినటువంటిది సాధించుకుంటారన్న పూర్తి నమ్మకం నాకు ఉంది. అంతేకాకుండా డిస్ట్రిక్టు లెవెల్లో డి. డి. లను పెడుతున్నాము. సరైన మీడియా వారికి లేదు. ఈనాడు ఈ ఆర్గనైజేషన్స్ ద్వారా తెలుసుకొని శాస్త్రీయంగా పంటలు ఎలా పండించాలి అనే విషయాన్ని వారు తెలుసుకోగలరని తమ ద్వారా సభ్యులకు తెలియజేసుకుంటున్నాను. ఇంత చక్కని నిర్ణయం చేసినటువంటి మన రాష్ట్ర ప్రభుత్వానికి అభినందనలు తెలియజేస్తూ ఫైనాన్సెస్ విషయములో కాస్త సహకరించవలసిన విషయం

ఉందని మనవి చేస్తున్నాను. ఈనాడు రాష్ట్ర ఆదాయములో 45 శాతం వరకు ఈ రాష్ట్రములో ఉత్పత్తి చేసే వస్తువుల వల్లనే వస్తోంది. అంతే కాకుండా 77 నుంచి 80 శాతం వరకు రైతాంగము ఈనాడు మన జనాభాలో ఉన్నారు కాబట్టి వారిని మనము దృష్టిలో పెట్టుకొని కాస్త ఫైనాన్షియల్ అసిస్టెన్స్ ఈ ఆర్గనైజేషన్స్ ద్వారా అందించాలి. మార్కెటింగ్ విషయంలో అనేకమైన సదుపాయాలు కలిగించిన నాడు అనేక ప్రయోజనాలు రైతాంగానికి అందుతాయని మనవి చేసుకుంటూ సెలవు అవకాశం కలిగించినందుకు ధన్యవాదాలు తెలుపుకుంటూ శెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎన్. సాంబయ్య (చిలకలూరిపేట):—అధ్యక్షా, రాష్ట్ర కర్షక పరిషత్తు బిల్లు రైతులను ఉద్దేశించి పెట్టినదే కాని రైతులకు జరగబోయే మేలు దీనిలో ఏమీ లేదని నేను భావిస్తున్నాను. ఎందుకంటే ఇది హారీగ్రిడ్‌గా తయారు చేసి దీనిని సరయినటువంటి మేలు రైతులకు జరగడానికి వాస్తవాలను దీనిలో పొందుపరచకుండా ఏవో మండల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ప్రచారం చేసుకోడానికి ఇంతకు ముందు రైతులకు ఏమీ చేయలేదు, ఇప్పుడు చేస్తామని పెట్టినది తప్ప ఇది ఎంత మాత్రం సరయినది కాదు. ఎందువల్లనంటే రైతుల విషయం మీకు తెలుసు. ఇది గ్రామ పరిధిలో పెట్టి ఉంటే కొంత వరకు మేలు జరిగేది. ఇది మండల స్థాయిలో పెట్టారు కాబట్టి మళ్లీ రాజకీయాలు, మళ్లీ తగాదాలు, ఎలక్షన్స్ వగైరాలు దీని అంతటికి దారి తీసి దీని యొక్క ముఖ్యోద్దేశం మరుగున పడిపోవడానికి అవకాశం ఉంది. అది కూడా కాకుండా ఈనాడు రాష్ట్రములో రైతుల పరిస్థితి చాలా దారుణంగా ఉంది, మనకు స్వరాజ్యం వచ్చినప్పుడు మన పెద్దలు అహార ధాన్యాలతో సహా దిగుమతులు చేసుకున్నప్పుడు 'ప్రొడ్యూస్ ఆర్ పెరిష్' అన్నారు. ఈ వేళ 'ప్రొడ్యూస్ అండ్ పెరిష్' అనేటటువంటి స్థితిలో మనము ఉన్నాము. ఈ స్థితిలో ఉన్న రైతులను మనము ఏ విధంగా ఆదుకోవాలి అనే విషయం సునిశితంగా మనం ఆలోచిస్తే మన రైతులకు సరిపోయేటటువంటి విషయాలు, లాభం చేకూర్చే విషయాలు మాత్రం లేవు. మార్కెట్ విధానానికి వస్తే కమొడిటీ ఫెడరేషన్స్ వారు రేట్స్ నిర్ణయించుకోవాలి. మరి కర్షక పరిషత్తు వారి అనుమతితో అన్నారు. కాని వాస్తవానికి రేట్స్ నిర్ణయించుకుంటే కొనేది ఎవరు అనేది. ఎవరు కొనాలి అంటే దానిసిదీనిలో సమాధానం లేదు. కొనాలి అంటే మార్కెట్ యార్డ్స్‌లో ఆక్షన్ ప్లాట్ ఫారమ్స్‌లో కొనాలి. దీనిలో వారు చెప్పినది ఏమిటంటే హయ్యెస్టు బిడ్ చేసిన దానికి రేటు ప్రకారం మూటికి 25 వంతులు కొనమన్నారు. సరే దగ్గర డబ్బులతో కొనమన్నారు. డబ్బు ఉన్నప్పుడు హయ్యెస్టు బిడ్డరు అంటే గవర్నమెంట్ ఫిక్స్ చేసినా ఎ.పి.సి. ఫిక్స్ చేసినా రేటు కాని దానికి సంబంధం లేకుండా ఉంటుంది. ఉదాహరణకు 550 రూపాయలు ఎమ్.సి.యు ప్రత్తికి క్వింటాల్‌కు ఫిక్స్ చేస్తే రు. 350కి ఆక్షన్ ఉంది. అటువంటప్పుడు రు. 350కి

కొంటారా? ఆక్షన్‌లో పాయ్యొస్తు బిడ్ చేసిన దానిని 25 శాతానికి కోసమన్నారు. ఇది ఎంత సబబుగా ఉందో మీరు ఆలోచించండి. 25 శాతం అంటే దీని ఖరీదు ఎంత అవుతుంది. మీరు కర్షక పరిషత్తులకు డబ్బు ఏమయినా ఇచ్చారా? వాస్తవానికి చూస్తే మన రాష్ట్రములో వ్యాపార పంటలకు సంబంధించిన ప్రత్తి విషయం చూస్తే దాదాపు 17 లక్షల నుంచి 20 లక్షల బేళ్లు మనకు ఉత్పత్తి అయింది. దాని ఖరీదు రేట్సు మారిన విషయాన్ని బట్టి చూసినా దాదాపు రు. 300 తక్కువకు అమ్మినా రు. 700 కోట్లు, రు. 800 కోట్లు విలువైనటువంటి ప్రత్తి పండుతోంది మన రాష్ట్రములో. అదే విధంగా మిర్చి. అదే విధంగా తతిమా విషయాలు కూడా ఉన్నాయి. కొన్ని వందల కోట్ల రూపాయలు విలువ కలిగిన వ్యవసాయ ఉత్పత్తులు మనము పండిస్తూ ఉంటే దీనికి పెట్టినది సెస్‌లు అని. మరి మార్కెట్లోకి వచ్చే సెస్, అక్కడ ఉన్న నిల్వ ఉన్న డబ్బు కాని అని ఇదే ఎంతసేపూ చెపుతారు. కాని ఫలానా డబ్బు ఉంది. మరి ఆ డబ్బు పెట్టి రైతులకు డిస్‌ట్రెస్ సేల్స్ వచ్చినప్పుడు రాష్ట్ర ప్రభుత్వం మార్కెట్లోకి వచ్చి కొనవచ్చు. అది మేము కొంటామని చెప్పే పరిస్థితి మాత్రం ఎక్కడా లేదు. దీనికి ఉదాహరణగా పెద్దలు చెప్పారు. ఇది కేంద్ర ప్రభుత్వానికి సంబంధించినది మన రాష్ట్ర ప్రభుత్వానికి కాదు అన్నారు. మొత్తం 6-00 p. m.
కేంద్ర ప్రభుత్వానికి ఎలా సంబంధించి ఉంటుంది? కాని కొంత భాగం రేట్ ఫిక్స్ చేస్తే వారికి సంబంధించినంతవరకు పొరుగు రాష్ట్రమైన మహారాష్ట్రలో టన్ను చెరకుకు రు. 350 అంటున్నారు. మరి వారికి లాభాలు వస్తున్నాయి. మనము ఎంత చెల్లిస్తున్నామో మనకు అర్థమవుతోంది. పంజాబ్, హార్యానా రాష్ట్రాలలో పెస్టిసైడ్స్ వగయిరా వారు ఆ ప్రాంతాలలో హెలికాప్టర్స్ ద్వారా వేయిస్తున్నారు. దానికి రైతు రూపాయి కూడా చెల్లించక్కరలేదు. వారే లాండ్ రెవెన్యూ రూపములో కలక్టు చేసుకుంటారు. అక్కడ అగ్రికల్చరల్ ఎక్స్‌టెన్సన్ ఆఫీసర్ ఆ ఏరియాలలో టార్గెట్స్ నిర్ణయించి బాధ్యత తీసుకుంటాడు బాధ్యత రైతుది కాదు. ఆ విధంగా కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తూ ఉంటే మరి ఇక్కడ దీనికి దిక్కూమొక్కూ లేకుండా మనము రైతులకు ఏమో చేస్తున్నాము అంటే దానికి దీనికి పోలిక ఎక్కడయినా ఉందా అని నేను అడుగుతున్నాను. అటువంటప్పుడు రాష్ట్ర ప్రభుత్వం మీద బాధ్యత లేదని అనుకోడానికి అవకాశం లేదు. రాష్ట్ర ప్రభుత్వం మీద చాలా బాధ్యత ఉంది చూస్తే. ఉదాహరణకు మనము చాలా స్కీముల క్రింద డబ్బు ఖర్చు పెడుతున్నాము. మనము రు. 250 కోట్లు రైస్ క్రింద ఖర్చు పెడుతున్నాము. రు. 500 కోట్లు, రు. 600 కోట్లు ఖర్చు ప్రతి సంవత్సరం పెట్టవలసినదే. మళ్ళీ తిరిగి వచ్చేది కాదు. రైతులకు ఇచ్చే డబ్బు అలా కాదు. కనీసం రు. 200 కోట్లు అయినా పెడితే అదే తనకు నాలుగు వంతులు ఇస్తే మూడు వంతులు రిజర్వ్ బ్యాంక్ నుంచి వారు 200 కోట్లు పెట్టినప్పుడు రు. 300 కోట్లు. రు. 400 కోట్లు ఇస్తే ఈ డబ్బు అగ్రికల్చరల్ ప్రొడ్యూస్‌కి. మనము డిస్‌ట్రెస్ సేల్

ఉన్నప్పుడు మార్కెట్లోకి రాష్ట్ర ప్రభుత్వం దిగి, దానిని కొనడం, రైతును ఆదుకోవడానికి పనికి వస్తుంది. అది ఏమైనా చేస్తున్నారా? మరి ఏమీ చేయకుండా ఈ చట్టం తీసుకువచ్చి ఏమి చేద్దామని? రైతులకు కోరుతున్న రేట్స్ మీరే నిర్ణయం చేసుకోవచ్చు. మీరు అవి చేసుకోవచ్చు, ఇది చేసుకోవచ్చు అన్నారు. ఒక వ్యక్తిని ఎన్నుకొనిన తరువాత కాంపిటెంట్ అథారిటీ ఆయనను తొలగించవచ్చు ప్రతి దానిలో కాంపిటెంట్ అథారిటీ. కాంపిటెంటు అథారిటీ అంటే రాష్ట్ర ప్రభుత్వం. మరి రాష్ట్ర ప్రభుత్వం ఆజ్ఞలు జారీ చేసే పరిస్థితిలో నో కాన్ఫిడెన్సు మోషన్ పెట్టి దించడానికి అవకాశం ఉంటుంది. అటువంటి ప్రజాస్వామ్య పద్ధతి వస్తుంది. ఏ చట్టం పెట్టినా రాష్ట్ర ప్రభుత్వం యొక్క హేండ్ ఉండాలి. ఇంతకు ముందు ఎప్పుడయితే కర్షక పరిషత్తు బిల్లు వస్తుందో అప్పుడు మార్కెట్ యార్డ్సు రద్దు అవుతున్నాయి. మళ్లీ అమెండ్ మెంటు. ఇది ప్రాక్టీస్ కాక ముందే ఫోర్స్ లోకి వస్తుంది. వచ్చేటంతవరకు మార్కెట్ కమిటీలు అదే విధంగా ఉంటాయని. ప్రతిది అల్టీరియల్ మోటివ్ తో చేయడం. అట్లా కాకుండా పరిషత్తు వల్ల రైతులకు మేలు చేద్దామని ఉంటే మేము కూడా సంతోషించడానికి సిద్ధముగా ఉన్నాము. అలా కాకుండా ఏదో తాత్కాలికమైన ప్రయోజనాలు ఉంచి చేసినందువల్ల మాత్రం ప్రయోజనం లేదని చెప్పి మీకు మనవి చేస్తున్నాను.

ఇంకో చిత్రమైన విషయం పెట్టారు దీనిలో. మామూలుగా అయితే టొబాకో బోర్డు ఉంది. ఫలానా ప్రాంతములో టొబాకో పండించడానికి వీలులేదని చెప్పడం. ఆ క్రాప్ ని రెగ్యులేట్ చేయడం జరిగింది. దీనికి కారణాలు, సైంటిస్టులని తీసుకువచ్చి సెలైనిటీ లాండ్, టొబాకోకు మంచిది కాబట్టి పండించవద్దు అన్నారు. బాగానే ఉంది అట్లా కాకుండా ఇక్కడ పెట్టినది ఏమిటంటే టు రెగ్యులేట్ ది ఏరియా ఆర్ ప్రొడక్షన్' అని. ప్రొడక్షన్ ఎట్లా రెగ్యులేట్ చేస్తారు? ఇది నాకు అర్థం కాని సమస్య. ఏరియాలను రెగ్యులేట్ చేసే దానికి కొంత అర్థం ఉంది. ప్రొడక్షన్ రెగ్యులేట్ చేస్తాము అంటున్నారు. అంటే 10 బస్తాలు పండించే చోట 5 బస్తాలు పండించమని చెపుతారా? ఇది చిత్రముగా ఉంది. ప్రెసిడెంట్ అప్పు తీసుకురావడానికి అధికారాలు ఇచ్చారు. తీసుకువచ్చి ఖర్చు పెట్టిన దానిలో సర్ ఛార్జి మెంబర్స్ మీద చేస్తాము అన్నారు. కాని అది లీగల్ గా ఎన్నుకోబడినటువంటి బాడీ. మరి రాష్ట్ర ప్రభుత్వం తప్పు చేస్తే సర్ ఛార్జి వారి మీదయినా పడుతుందా? తప్పు చేసిన తరువాత కోట్లాది రూపాయలు విలువైన తప్పులకు ప్రజలు పన్నులు కట్టిన అనుభవం చూశాము. మరి అదే విధంగా రైతులచేత లీగల్ గా ఎన్నుకోబడినటువంటి ప్రెసిడెంట్ ఏదయినా పొరపాటు చేస్తే, దానిలో రు. 4 వేలు రు. 10 వేలు, రు. 50 వేలు నష్టంవస్తే ఆయనను సర్ ఛార్జి కట్టమంటే ఇది సబబు కాదు. దీనిని తీసివేయవలసిన అవసరం ఉంది. రైతుల కోసం క్రియేట్ చేసిన బాడీ సరిగా ఫంక్షన్ చేయాలంటే దీనిని తీసివేయడం మాత్రం చాలా అవసరం. అదే

విధంగా ముఖ్యంగా నేను మనవి చేసేది ఏమిటంటే, మీరు సహృదయముతో రైతులకు మేలు చేద్దాము అనే పరిస్థితిలో ఉంటే నేను మనవి చేసినటువంటివి బిల్లులో పొందుపరచాలి. ఇప్పుడు నేను చెప్పిన విషయాలు ఇటు కర్షక పరిషత్తులకు నష్టం కలిగించేవి మరి ఎన్నిక కాబడ్డ ప్రెసిడెంట్స్ సరిగా పని చేసే విధానం లేకుండా చేసేటటువంటివి కాబట్టి ఆ క్లాజులను తీసివేయాలని మనవి చేస్తూ ఇంతటితో శెలవు తీసుకుంటున్నాను.

శ్రీ జి. బుచ్చయ్యచౌదరి:— అధ్యక్షా, మొత్తం భారతదేశం మీద వ్యవసాయిక రంగములో విప్లవాత్మకంగా ఈనాడు ఆంధ్రదేశములో ప్రవేశపెడుతున్న రాష్ట్ర కర్షక పరిషత్తు, మండల కర్షక పరిషత్తులు, ఈ ఫెడరేషన్లకు సంబంధించిన బిల్లును హృదయపూర్వకంగా సమర్థిస్తున్నాను. ప్రతివారు రైతుబిడ్డలమని, ఇది రైతుల ప్రభుత్వమని చెప్పుకోవడం జరిగింది కాని స్వాతంత్ర్యం వచ్చిన ఇన్ని సంవత్సరాల తరువాత కూడా రైతులను సమీకరించి వారి ప్రయోజనాలను కాపాడడం కోసం ఒక సమాఖ్యను ఈనాటివరకు ఏర్పాటు చేయలేకపోయిన దౌర్భాగ్య పరిస్థితులలో రైతుల ప్రయోజనాలను కాపాడడం కోసము రైతులను సమీకరించి వారి ప్రయోజనాలు కాపాడి, వారి ఆర్థిక పరిస్థితులను మెరుగుపరచడంకోసం ప్రవేశపెట్టబడుతున్నది ఈ బిల్లుని మీకు సవినయముగా మనవి చేస్తున్నాను. ఇన్నిసార్లు సమావేశాలలో పాల్గొన్నా రైతుల సమస్యలు వచ్చిన ప్రతిసారి మనము వెనుకబడే పరిస్థితుల్లో ఉంటున్నాము. వారికి మద్దతు ధర లేదని, వారికి సరయిన మార్కెట్ కావడం లేదని వారు కేవలం కష్టాలు వచ్చినప్పుడు మాత్రమే వీధులలోకి రావడం, తాత్కాలిక ఉపశమనం తరువాత తిరిగి వారి సమస్యలు పట్టించుకొనే సాధనం లేని పరిస్థితులలో ఈవేళ వారందరిని కూడా సమీకరించి, వారి సమస్యలు వారే పరిష్కారం చేసుకోడానికి, మార్కెట్ సౌకర్యాలు వారే ఏర్పాటు చేసుకోవడం కోసం, వారు కష్టపడి పండించిన పంటకు సరయిన ధర నిర్ణయించుకోవడం కోసం ఈ పరిషత్తు ఉపయోగపడుతుందని సవినయముగా మనవి చేస్తున్నాను. టొబాకో బోర్డు రాక పూర్వం కేంద్ర ప్రభుత్వం అమలు చేయవలసిన విధానాల వల్ల కేవలం దళారీ వ్యవస్థ, వ్యాపార వర్గాల వారికి ఎగుమతి పర్మిట్స్ ఇచ్చిన తరువాత అక్కడ వారు రైతులను వివిధంగా దోచుకొని రైతులకు కనీసం వారు చెల్లించవలసిన ధనాన్ని చెల్లించకుండా ఎగవేసిన పరిస్థితులు మనకు తెలుసు. వారిని ఆదుకోవడం రాష్ట్ర ప్రభుత్వం ఒకటి రెండు కోట్ల రూపాయాలు మాత్రం వెచ్చిస్తే ఆ డబ్బుతో వారు ఏమీ చేయలేని పరిస్థితులు మనము గమనించాము. ఉదాహరణకు ఒంగోలులో రైతు సమాఖ్యకు ఇచ్చినప్పుడు వారు మొదటి సంవత్సరం సరయిన వ్యాపారం చేసి దాని ద్వారా కొంత ప్రయోజనం పొంది తిరిగి కాటన్ ఇబ్బంది వచ్చినప్పుడు మీరే పర్ చేజ్ చేయమని ఆదేశించినప్పుడు పర్ చేజ్ కి వెళ్ళి రైతులకు నాలుగోవంతు డబ్బు కూడా

చెల్లించవలసిన మార్గంలేని విషయాన్ని గుర్తించినప్పుడు ఆర్థికంగా ఈ సమాఖ్యలకు మేము చేయవలసిన అవసరం ఎంతయినా ఉందని మనవిచేస్తున్నాను.
6-10 p.m. బిల్లు ధ్యేయం మంచిదే. దానిని సంకోచించడానికి ఏమాత్రమూ వీలులేదు. సమైక్య బలపడడానికి ఎగుమతులు ద్వారా, మార్కెట్ సెస్సుల ద్వారా ఎక్కువ మొత్తాలను కూడపెట్టుకుని వారి సమస్యలను పరిష్కరించుకునే వరకు ప్రభుత్వము దీనికి మూలధనము పెట్టి వెచ్చించవలసిన అవసరం ఉంది. కేంద్ర ప్రభుత్వము విధానాల వలన దేశంలో రైతులు ఏవిధంగా బాగుపడుతున్నారో, వారి ఆర్థిక పరిస్థితులు ఏవిధంగా ఉన్నాయో ఈనాడు భారతదేశం అనుసరిస్తున్న విధానాలు చూస్తే మనకు తెలుస్తున్నది. వారికి ఎంత మేలు చేకూరుతున్నదో చూస్తూనే ఉన్నాము. 30 రూపాయలు ఉన్న ఎరువుల బస్తా యిప్పుడు 180 రూపాయలకు పెరిగింది అంటే రైతుల పట్ల సంక్షేమం గురించి కేంద్ర ప్రభుత్వం ఏవిధంగా చేస్తున్నదో తెలుస్తోంది. క్వింటాలు ధాన్యము 100 రూపాయలు ఉన్నది. కేంద్ర ప్రభుత్వము 150 రూపాయలు, 164 రూపాయల వరకు పెంచారు అంటే రైతులకు ఎంత ప్రయోజనం పండించే పంటకు కల్పిస్తున్నారో దీనిని బట్టి అర్థమవుతున్నది. ఖర్చులు బాగా పెరిగిపోయినవి, ఎకరానికి సుమారు రెండు వేల రూపాయలు ఖర్చు పెడుతూ తన సంసారాన్ని ఏవిధంగా ఈడ్చుకుంటూ వస్తున్నదీ మనకు తెలుసు. రైతుకు పండించిన పంటకు ఈనాటికి తగిన ధరను కేంద్ర ప్రభుత్వము యివ్వలేకపోతున్నది. రైస్ మిల్స్, ఆయిల్ మిల్స్ ఏవిధంగా లాభాలు పొందుతున్నాయో మనం చూస్తూనే ఉన్నాము. తమరు మహారాష్ట్ర స్టేట్ విజిట్ చేశారు. అక్కడ చెరకు రైతులకు ఏవిధంగా ధర అందచేస్తున్నదో తమరు ఆ రాష్ట్రములో చూసే ఉంటారు. గుజరాతులో డైరీ డెవలప్‌మెంటు కార్పొరేషను ఎంత అభివృద్ధిలో ఉందో తమరికి తెలుసు. ఆ ఉద్దేశ్యంతోనే రాష్ట్రంలో రైతు తను పండించే పంటలకు గిట్టుబాటు ధర లభించేటట్లు చేయడానికే, వారికి కనీస ధర లభించవలసిన అవసరం ఉంది కనుకనే మన రాష్ట్ర ప్రభుత్వము ఈ విప్లవాత్మకమైన బిల్లును తీసుకుని రావడం జరుగుతున్నది. అటు నుంచి కొంతమంది సభ్యులు యిది ఎన్నికలు స్టంటు అని అన్నారు. కాని యిన్నాళ్ళు వారు ఎవరైనా రైతు దీనజనబాంధవున్ని ఎవరైనా పట్టించుకున్నారా? ఎవరైనా పట్టించుకున్న పాపాన పోయారా? రైతుల సమాఖ్య బిల్లును తీసుకుని రావడంలో ఈ రాష్ట్ర ప్రభుత్వం ఉద్దేశ్యం మండలాల ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని తీసుకుని వస్తున్నారు అని అన్నారు. ప్రతిసారి యీ విధంగా.......

శ్రీ ఆర్. దామోదరరెడ్డి (తుంగతుర్తి):—ఎన్నికలు స్టంటు అని ఎవరు అనలేదు.....

శ్రీ జి. బుచ్చయ్య చౌదరి :—మీకు రైతుల పట్ల ఎంత ప్రేమ ఉన్నదో మీ వైపు బెంచీలే చెబుతున్నాయి. ప్రతిపక్షాలు రైతులు సంక్షేమం గురించి ఏదో చెప్పబోతూ ఉంటారు ...

శ్రీ ఎ. నరేంద్ర:—200 మంది సభ్యులు ఉన్న మీ పార్టీ సభ్యులు ఇప్పుడు ఎంతమంది ఉన్నారో గమనించండి.

శ్రీ జి. బుచ్చయ్య చౌదరి :—రైతు సమాఖ్య సంఘటన శక్తితో దీనిని సాధించుకోవాలి. కార్మికులు, ఉద్యోగులు తమ హక్కుల కోసము ఏ విదంగా పోరాడి సాధించుకుంటున్నారో అదే విధంగా రైతులందరూ కూడా సమైక్యంగా నిలబడి పోరాడవలసిన అవసరం ఉందని మనవిచేస్తున్నాను. గ్రామ సీమలలో దేనికి డిమాండు ఉందో ఆ పంటలు చేయవలసిన అవసరం ఉంది. ఎగుమతి ఆర్డర్సును బట్టి పంటలు వేయాలి. ఏ పంటకైతే మార్కెట్‌లో ధర ఉండి ఎక్కువగా ఎగుమతి అయ్యే దానికి వీలు ఉంటుందో ఆ పంటను విస్తృతంగా పండించి దానికి ధరను పొందవలసిన అవసరం ఎంతైనా ఉందని నేను మనవి చేస్తున్నాను. క్యూరింగు విషయములో బొగ్గు కనుక తీసుకున్నట్లయితే మధ్య దళారీలు తయారై రైతులకు ఎక్కువ ధరకు సప్లయి చేసి వారు లాభపడు తున్నారు. రైతు సమాఖ్య కనుక ఏర్పడినట్లయితే బొగ్గు విషయంలో కావలసి నంత బొగ్గు వారే దీని ద్వారా తెచ్చుకోవడానికి అవకాశం ఉంటుంది. మార్కెట్ యార్డుకు తీసుకువెళ్లే సరుకులకు ధర లేనప్పుడు అక్కడ గోడౌన్సు కట్టించి వారు ఆశించినంత ధర వచ్చేవరకు నిలువ చేసుకునేందుకు దీని మీద ఆర్థిక సహాయం పొందేందుకు ఉత్పత్తి అయ్యే పంటకు హామీగా ఈ కృషిక్ పరిషత్తు ఉండేదానికి అవకాశాలు మెరుగుపడేందుకు ఈ సమితిని బలపరచవలసిన అవసరం ఉంది. కర్షక పరిషత్తు సంఘటితంగా రూపుదిద్దుకుని భారతదేశంలో మార్గదర్శకం కావాలని మీ ద్వారా కోరుతున్నాను. కర్షక పరిషత్తు విషయంలో ప్రభుత్వము తరఫున నుంచి ఏదైనా ఆదేశాలు యిచ్చినప్పుడు మండల స్థాయిలో అధ్యక్షులు వాటిని అమలు చేయకుండా వ్యవహరించిన తరుణంలో వారి మీద చర్యలు తీసుకునేందుకు ఆ అవసరం ఉందని తలంచి కేవలం ఈ చిన్న క్లాజు పొందుపరచడం జరిగింది. ఆదేశాలు జారీ చేసినప్పుడు వాటినిఅమలు చేయ వలసిన అవసరం ఉంది, అవి అమలు చేయకపోతే చర్యలు తీసుకోవడానికి ప్రభుత్వానికి అవకాశం ఉండాలి. మిత్రులు ఆవిధంగా క్లాజు పెట్టడం మంచిది కాదని చెప్పడం అ విధంగా చర్యలు తీసుకోవడం అనేది సబబు కాదని అంటున్నారు. రైతుల ప్రయోజనాలను ఆశించి, కృషిక్ పరిషత్తు బిల్లులో ఈ క్లాజు పొందుపరచడం జరిగింది. డైరీ డెవలప్‌మెంటు కార్పోరేషను సంఘటిత మైన తరువాత గుంటూరు జిల్లాలోని సంగం జాగర్లమూడి డైరీ విషయంలో చూసినప్పుడు గ్రామసీమలలో పాల వెల్లువ పథకం ఎంతో అభివృద్ధి చెందింది, ఎన్నో లక్షల రూపాయలు గడిస్తూంది. అట్లాగే ఈ నాడు రాజమండ్రి ఉభయ గోదావరి సమాఖ్య ముందుకు పోతున్నది. రాష్ట్రములోని రైతులకు ఈ రాష్ట్ర కృషిక్ పరిషత్తు ద్వారా రాష్ట్రములో కావలసినటువంటి రైతుల సంక్షేమం చేసుకోవాలని, రాష్ట్రంలో పండే ధరలు లేనటువంటి ప్రత్తి పంట ఉత్పత్తికి తగిన ధర లభించడానికి దీని ద్వారా వీలు ఉంటుంది. గ్రామసీమలలో వ్యవసాయానికి

అవసరమైనటువంటి నీటిపారుదల సమస్యలు కాని, డ్రైనేజికి సమస్యలు గాని వారి ఆధీనములోనే తీసుకొని వాటిని పర్యవేక్షించే విధంగా చేసుకుని ఆ పరిస్థితులు మెరుగు పరుచుకోవడానికి కావలసినటువంటి అవసరాలు, సక్రమంగా అన్ని కార్యక్రమాలు రూపుదిద్దుకోవడానికి అవకాశం ఉంటుంది అనే ఉద్దేశ్యంతో దీనిని తేవడం జరిగింది. రైతులకు సంబంధించినంత వరకు ఈ కృషిక్ పరిషత్తు తీసుకుని వచ్చినందుకు రాష్ట్ర ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. అధికారులు కృషిక్ పరిషత్తును ఉపయోగించి దీనిని ఉజ్జ్వలంగా ముందుకు తీసుకుని పోవలసిన అవసరం ఎంతైనా ఉందని మనవి చేస్తున్నాను. ముందుగానే ఇది ఎన్నికల స్టంటు అని అన్నారు. మన రాష్ట్రములో మూడు వంతులు రైతులున్న రైతుల సంక్షేమం గురించి మేలు చేయడానికి మనం అందరం దీని ద్వారా కృషి చేయవలసిన అవసరం ఉందని మనవిచేస్తున్నాను. రైతు సమస్యలు అర్థము చేసుకుని ఈ బిల్లును తీసుకుని వచ్చిన అన్నగారైనా రామారావుగారిని అభినందిస్తూ యీ బిల్లును సపోర్టు చేస్తూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీమతి వరద సరోజ :—అధ్యక్షా, ఈ కర్షక పరిషత్తు బిల్లును ఒక మంచి ఉద్దేశ్యంతో ప్రవేశపెట్టినందుకు ప్రభుత్వాన్ని, మంత్రిగారిని అభినందిస్తూ ఈ బిల్లును సమర్థిస్తున్నాను. స్వాతంత్ర్యము వచ్చిన తరువాత నేటివరకు వ్యవసాయదారుల గురించి గాని, వారు పండించిన పంటల ఆదాయం గురించి గాని వారిని పరిరక్షించడానికి గాని యింతవరకు ఎవరూ గట్టి నిర్ణయాలు తీసుకోలేదు. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత ముఖ్యమంత్రిగారు ఈ వ్యవసాయదారులు గురించి కలలు కనేవారు. రైతులు అభివృద్ధి సాధించాలని, వారి వ్యవసాయం వృద్ధిలోనికి తీసుకుని రావాలనే ఉద్దేశ్యంతోనే ఈ కర్షక పరిషత్తు రూపకల్పన చేశారు. వ్యవసాయం గ్రామసీమలలో...

శ్రీ కె. బాపిరాజు :—అధ్యక్షా..

శ్రీమతి వరద సరోజ :—పాయింట్ ఆఫ్ ఆర్డరు. నేను మాట్లాడేటప్పుడు నన్ను డిస్టర్బ్ చేయకూడదు సభ్యులు—రైతులు రాత్రింబగళ్లు కష్టపడి పంటలు పండించి ప్రజలకు అందిస్తున్నారు. కాని వారి దైనందిన జీవితం ఎట్లాగు ఉందో మనం ఒకసారి ఆలోచించాలని మనవి చేస్తున్నాను. రాష్ట్రములో 70 నుంచి 80 శాతము వరకు ఉన్నటువంటి రాష్ట్ర జనాభాలో రైతులు ఉన్నారు. కాని వారి కోసము యింతవరకు ఏమి చేశారన్నది అనేది మనం ప్రశ్నించుకోవాలి. రైతుల విషయంలో కేంద్ర ప్రభుత్వం ఏమి చేస్తున్నది. ముందుకు వచ్చి చెప్పమనండి. రైతులు పండించిన పంటలకు ప్రోత్సాహకరమైన ధరలు రాక ప్రభుత్వము వైపు, ఆకాశము వైపు చూస్తున్న తరుణంలో మన రాష్ట్ర ప్రభుత్వము ఈ కర్షక పరిషత్తు బిల్లును తీసువచ్చించి. యిది రైతుల సంక్షేమ గురించి తీసుకున్న చర్య అని నేను తెలియచేస్తున్నాను. రైతులు

6-20 p. m.

పంటలు పండించాలంటే వారికి కావలసిన విత్తనాలు, ఎరువులు, నీటిపారుదల

సౌకర్యం, విద్యుత్ మొదలగునవి ప్రభుత్వం కల్పించవలసి వుంటుంది. ఈ ప్రభుత్వం రైతులకు కొన్ని సదుపాయాలు కల్పిస్తున్నప్పటికి ఎంతో మంది రైతుజన బంధులకు ఈ సదుపాయాలు అందకపోవడం, పండిన పంటకు గిట్టుబాటు ధర లేకపోవడం వలన వారు నిరాశతో, నిస్సహాయంగా నిలిచివున్నారు. అలాంటి వారికి క్షేమం కల్పించాలని ఆలోచిస్తూ ఈ నాడు ఈ ప్రభుత్వం పరిషత్‌ను కల్పించింది. పండిన పంటకు ధరను నిర్ణయించడానికి గానీ, అమ్మడానికి గానీ, గిట్టుబాటు ధర తెచ్చుకోడానికి గానీ, ఎప్పుడు ఏ పంటలు వేయాలని, దేనికి ఎంత ధర వస్తుందని నిర్ణయించి రైతుకు లాభం చేకూర్చడానికే ఈ పరిషత్ ఏర్పడింది. వారికి రుణ సహాయం అందించవలసి వుంది. మనకు కోఆపరేటివ్ సొసైటీలు, మార్కెట్ యార్డులు వున్నాయి కానీ అవి రైతులకు సకాలంలో రుణ సహాయం అందించలేకపోతున్నాయి కాబట్టి సింగిల్ విండో సిస్టమ్ వచ్చింది. సింగిల్ విండో సిస్టమ్ బిల్లు వలన, పరిషత్ బిల్లు వలన రైతులకు అన్ని సౌకర్యాలు చేకూర్చాలనే ధ్యేయంతో అందరు సహకరించి రైతు పరిషత్‌ను నిర్విఘ్నంగా, కొనసాగించేలా చేయడం ఎంతయినా అవసరం. అంతే కాకుండా దీనికి కొంత ధనం అవసరమున్నది. "ధనం మూలం మిదం జగత్" అన్నారు. ఆ ధనం లేనప్పుడు, వ్యవసాయదారుల పరిషత్‌కు మనం ఏమీ చేయగలము? వ్యవసాయదారులలో చాలా మంది చిన్న వ్యవసాయదారులున్నారు. వారికి రుణ సహాయం ఎంతయినా అవసరం. ఓంకార్ గారు చెప్పినట్లుగా వందకోట్ల రూపాయలయినా ప్రభుత్వం పరిషత్‌కు ఇచ్చి, నిధిని చేకూర్చవలసిన అవసరం ఎంతయినా వున్నదని నొక్కివక్కాణించి చెబుతున్నాను. ఈ విషయంలో ప్రభుత్వం ఆలోచించవలసిన అవసరం ఎంతయినా వున్నది. రైతులకు కావలసి సదుపాయాలన్నీ ఈ పరిషత్ చేస్తుంది. అది సక్రమంగా జరిగేటట్లు చూసే బాధ్యత మన ప్రభుత్వంపైన వున్నది. ఈ పరిషత్ ఏదయినా లోపాలు చేసినప్పుడు తీసివేయడానికి క్లాజ్ ఇందులో పెట్టి వున్నారు. దానిని కూడా మేము సమర్థిస్తున్నాము. ఇది విప్లవాత్మకమైన బిల్లని, రైతు సంక్షేమం కల్పించే బిల్లని రైతులను పైకి తీసుకవచ్చే బిల్లని, మన ముఖ్యమంత్రి గారు రైతు కుటుంబములో నుంచి వచ్చిన వారు కాబట్టి ఈ బిల్లుకు ఒక రూపకల్పన చేసి వ్యవసాయశాఖామాత్యుల ద్వారా ఈ బిల్లును ప్రవేశపెట్టారు. ఇది ఎంతయినా అభినందించవలసిన విషయము. చిరస్మరణీయంగా దేశ చరిత్రలో మిగిలిపోతుంది. కేంద్ర ప్రభుత్వం కూడా ఇలాంటి చర్యలు ఎప్పుడూ కూడా ధైర్య సాహసోపేతంగా తీసుకోలేదు. రాష్ట్రాలకు స్వతంత్రం వచ్చినప్పుడు ఈ రాష్ట్రాలు అభివృద్ధి చెంది మన దేశానికి వైభవాన్ని చేకూరుస్తాయి. దేశ అభివృద్ధికి తోడ్పడతాయి. రాష్ట్రాలు వేరు, దేశాలు వేరు కాదు. రాష్ట్రాలు లేనిదే దేశాలు లేవు. మన శరీరంలో అంగాలు ఎలాగో రాష్ట్రాలు కూడా అలాగే. ఇవన్నీ కూడా ఒకే త్రాటి మీద నడవాలి. వాటికి స్వేచ్ఛను ఇవ్వాలి. కేంద్రం కూడా ఈ పరిషత్‌కు సహాయం చేసి, ఇది నిలిచేటట్లుగా ఎంతో సాహసోపేతంగా

చేయాలని చెబుతున్నాను. మన పరిషత్ బిల్లును ప్రవేశ పెట్టిన వ్యవసాయ శాఖా మాత్యులను మరొకసారి అభినందిస్తూ, అవకాశం ఇచ్చినందులకు అధ్యక్షులవారికి అభినందనలు తెలుపుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ కె. బాపిరాజు (కైకలూరు):— శాసన సభ్యురాలు స్త్రీ కాబట్టి ఆవిడకు కోపము వచ్చిందని, అవకాశం యివ్వాలని నేను మాట్లాడక కూర్చొన్నాను. శాసన సభ్యురాలు మాట్లాడుతూ, అధ్యక్షున్ని మన, మన అని సంబోధించడం, మూడు సార్లు కాదు, నాలుగు సార్లు అలా అనడం మన ప్రభుత్వం, మన ప్రభుత్వం అని అనడం, మీరు దానికి ఏకీభవించడం, అంటే రాజకీయానికి అతీతంగా వున్న కుర్చీ కాబట్టి మీరు అలాంటి దాని ప్రస్తావన ఎత్తకుండా వుంటే కనీసం అది కరెక్టు చేస్తారనే నమ్మకంతో లేచి అడుగుతున్నాను. మన అన్న పదాన్ని వదులుకొంటే మంచిది.

శ్రీ వి. సరోజ:— అది మర్యాద అధ్యక్షా.

మిస్టర్ స్పీకర్:— ఏదో అభిమానంతో చెప్పినదానికి ఇంత ఆక్షేపణ ఎందుకు?

శ్రీ కె. బాపిరాజు:— అలా అయితే, నేను కూడా అందులో వున్న మనిషినని మీరు కూడ చెప్పండి. మన అనేది మంచిది కాదని నా భావం.

మిస్టర్ స్పీకర్:— ప్లీజ్ సిడౌన్.

శ్రీ జి. యాదగిరి రెడ్డి (రామన్నపేట):— ఈనాడు మన శాసన సభలో ఈ కర్షక బిల్లు ప్రవేశ పెట్టడం అనేది ఒక రకంగా 'లేన త్తకన్నా గుడ్డి అత్తనయం' అన్నట్లుగా వుంది. అంటే అసలు చట్టాలు లేనిదానికన్నా చట్టాలు వున్నమైె కానీ సౌకర్యాలుమాత్రం సున్నా అని దాని అర్థం. అయితే ఈ నాడు కర్షకులకు అనేక సౌకర్యాలు కల్గిస్తున్నట్లు ఈ బిల్లులో వ్రాయడం జరిగింది. అసలు విషయం 'ధనం మూలం మిదం జగత్', ఈ కర్షక పరిషత్‌కు డబ్బు ప్రధానమైనది; మూలమయినది. ఈ ఆదాయం అన్నది లేకుండా ఈ కర్షక పరిషత్ భవిష్యత్‌ను ఎలా నడవగలుగుతుంది, ఎలా నిర్ణయిస్తుంది? ఈ నాడు చట్టాలలో వ్రాసుకొన్న దాని వల్ల రైతాంగానికి సౌకర్యాలు కల్పించే దానికి ఈ పెట్టుబడిదారీ వ్యవస్థలో సాధ్యం అవుతుందా అని ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నాను. ఒక కవి అంటారు, రైతు ఆరుగాలం శ్రమించి పండించిన పంటకు 'రైతుకన్నా ముందు ధాన్య రాసికి విలువ వుండబోదు, మారుకట్ట చేరిన మరునాడే ధరలకు అంతులేదు'. ఈ పెట్టుబడిదారీ గుత్తా వ్యాపారవర్గ వ్యవస్థలో బొంబాయి, మద్రాసు, కలకత్తా ఇలాంటి ప్రధానమైన వ్యాపార కేంద్రాలలో గుత్తా వ్యాపారం కబంద హస్తాలు చాచి వుంచిన ఈ తరుణంలో రైతుకు ఈ కర్షక పరిషత్ ద్వారా ఎలా సౌకర్యాలు కల్పిస్తారు? ఈనాడు ప్రపంచంలో నాణ్యత కలిగిన రకరకాల పంటలు, ఫైన్ రైస్, మంచి నూనె గింజలు, పప్పు

ధాన్యాలు ఇలాంటివి పండించే రైతును రాజనాలు పండించే రైతని వర్ణిస్తు
న్నాము. దేశానికి వెన్నెముక రైతన్న అంటున్నాము. కానీ రాజనాలు పండించే
రైతన్నకు ఈనాడు ఒక దిక్కు వరదలు, ఒక దిక్కు కరువు వలన భోజనానికే
సున్నా అయిన పరిస్థితి ఈ రాష్ట్రంలో వున్నది. ఇలాంటి పరిస్థితులలో రైతాం
గాన్ని ఆదుకోడానికి ఈ కర్షక పరిషత్‌లో, ఈ చట్టంలో ప్రధానమైన లిజాంకాలు
వ్రాయలేదు. కొంత మంది గౌరవ సభ్యులు మాట్లాడినట్లుగా రైతాంగంయొక్క
అనుభవాలు లేకుండానే చట్టాన్ని సృష్టించినట్లుగా నేను కూడా అర్థం చేసుకో
న్నాను. అదే విధంగా ఈనాడు పెట్టుబడిదారీ వ్యవస్థను, మార్కెట్ వ్యవస్థను
కంట్రోల్ చేయకుండా కర్షక పరిషత్‌లో సౌకర్యాలు కల్పించడం అసాధ్యమైన
విషయం, ప్రధానంగా రైతుకు నీరు, కరెంటు, వ్యవసాయ వుపకరణాలు,
విత్తనాలు, ఎరువులు, క్రిమి సంహారక మందులు, దేశంలో వుత్పత్తి అయిన
పంటకు గిట్టుబాటు ధర ఏడవ అంశము. ఈ ఆరు అంశాలు సదుపాయమయిన
తరువాత రైతు శ్రమించి పండించిన పంటకు ఈ ఏడవ అంశములో గిట్టుబాటు
రావడం ప్రధానమైన విషయం. ఈ కర్షక పరిషత్ చట్టంలో అలాంటి గ్యారెంటీ
ఏమీ వ్రాయలేదు. అనేకమంది సంస్థల ద్వారా అయిదు దొంతరల ద్వారా కర్షక
పరిషత్‌ను ఏర్పరచినారు. నేను మొదటే మనవిచేసినట్లుగా అసలు లేనిదాని
కన్నా వున్నది నయం అన్నట్లు, సరైన సౌకర్యాలు కల్పించే విధంగా లేవు.
వ్యవసాయానికి ప్రాణప్రదమైనది నీరు, నీటి వనరులు కల్పించడానికి కర్షక 6-30 p. m.
పరిషత్తు ఏమి చేయగలదో చట్టంలో ఏమీ లేదు. నీటి వనరులతో పాటు మరొక
ప్రధానమైనది ఆర్థిక వనరు, ధనమూలం మిదం జగత్ అన్నారు. ధనం లేకుండా
వీరు గ్రామ సీమలలో కర్షక వ్యవస్థను ఏవిధంగా తీర్చి దిద్దగలరో నాకు అర్థం
కావడం లేదు. అలాగే, రైతుకు అత్యంత ముఖ్యమైనది - గిట్టుబాటు ధర,
ఇవాళ వ్యవసాయ ఉపకరణాల ధరలు రోజు రోజుకు విపరీతంగా పెరిగిపో
తున్నాయి. రైతు ఆరుగాలం శ్రమపడి పండించిన పంటలకు రైతు మార్కెటుకు
వెళ్ళి దీనికి యింత ధర అని తానే నిర్ణయించి చెప్పుకునే పరిస్థితి లేదు. ఈనాడు
పారిశ్రామిక ఉత్పత్తిదారులు తమ పరిశ్రమలలో ఏ చిన్న వస్తువు ఉత్పత్తి
చేసినా, అక్కడే రేటు నిర్ణయించి మార్కెటుకు పంపుతారు. వ్యవసాయానికి
ముఖ్యమైన నాగలికి కావలసిన ఇనుము ధర నిర్ణయించి చెబుతారు, గాని రైతు
తను పండించినది క్వింటాలు యింత అని నిర్ణయించి చెప్పే పరిస్థితి లేదు. రైతు
పండించే పంటకు ధర నిర్ణయించే పరిస్థితి వుండాలి యిందులో, అది లేకుండా
రైతు పేర ఎన్ని సంఘాలు, ఎన్ని సంస్థలు స్థాపించినా ప్రయోజనమేమిటి !
ఇలాంటి వనరులు కావాలి, నీరు, కరెంటు, వ్యవసాయ ఉపకరణాలు, ఎరువులు,
క్రిమిసంహారక మందులు సప్లయ్ కావాలి. రైతు తాను పండించే పంటకు
తానే ధర నిర్ణయించే పరిస్థితి యీనాడు లేదు. ఏ పెట్టుబడిదారో, మధ్య
దళారియో, వ్యాపారస్తుడో నిర్ణయించిన ధర ప్రకారం రైతు అమ్ముకోవాలి;
అలాగే వాళ్లు డబ్బు యిచ్చేంతవరకు చెప్పులు అరిగేట్లుగా తిరగాలి, షావుకారు

వద్దకో, మిల్లరు వద్దకో తిరగాలి తప్ప ధాన్యం విక్రయించిన వెంటనే చేతికి డబ్బు వచ్చే పరిస్థితి రైతుకు యీనాడు లేదు. మీరు కూడా రైతు కుటుంబంలో పుట్టారు. మీకు తెలుసు. మన దేశం వ్యవసాయిక దేశం, మన రాష్ట్రం వ్యవసాయక రాష్ట్రం. వ్యవసాయం చేసి తన బిడ్డలను చదివించుకుని, కొంపా గోడూ కట్టుకున్న రైతులు ఎంతమంది వున్నారు? రైతు ఏ విధంగా వ్యవసాయం ద్వారా సనుకూర్చుకోగలడా? కనీస వసతులు ఏర్పాటు చేసుకోగలడా? ఆ పరిస్థితిలో వున్నాడా? అదే ఒక వ్యాపారి, ఒకటి రెండు సంవత్సరాలు వ్యాపారం చేసి లక్షలు సంపాదిస్తున్నాడు, తాతముత్తాతల నుండి వ్యవసాయం చేసిన రైతు పల్లెలలో దిక్కూ-మొక్కూ లేకుండా, బక్క-చిక్కి అణగారిపోతున్నాడు. రైతు పండించిన పంట స్వేచ్ఛగా అతను మార్కెట్టుకు తీసుకు వెళ్ళి అమ్ముకుని డబ్బుతో తిరిగి వచ్చే పరిస్థితి యీనాడు లేదు. ఈ కర్షక పరిషత్తులో యిటువంటి వాటికి పరిష్కారాలు గాని, పద్ధతులు గాని ఏమీ లేవు. అంతేగాక, ఇందులో అనేక లోపభూయిష్టమైన విధానాలు కూడా వున్నాయి. ఈ లోపాలు సవరించాలి. ఈనాడు అనేకమంది కో-ఆపరేటివ్ సొసైటీస్ లోను - ఇతర సొసైటీస్ లోను- ఎన్నికైన వారు డబ్బు కాజేసిన వారున్నారు, కాజేసిన తరువాత వారు ఎడ్రెసు లేకుండా పోతున్నారు. దీనిలో, 11వ పేజి మొదటి పంక్తిలో - మొదటి పేరా - ఒక అధ్యక్షుడు డబ్బు దుర్వినియోగం చేసి, ఆ విధంగా అతను తప్పు చేస్తే మూడు సంవత్సరాలలో కేసు పెట్టాలి అన్నారు. ఎందుకని మూడు సంవత్సరాల లోపల అని పెట్టారు? అది సరికాదు. ఒక సంవత్సరం లోపల అని పెట్టండి. బినామీలోన్సు తీసుకుని, డబ్బు ఎంలో కాజేసి ఎడ్రెసు లేకుండా పోతున్నారు. అటువంటప్పుడు మూడు సంవత్సరాల లోపల అని పెట్టడంవలన ప్రయోజనం ఏమీ వుండదు. దీనిని ఒక సంవత్సరం లోపున అని సవరించవలసిందిగా నేను మనవిచేస్తున్నాను. ప్రతి దినం చూస్తూనే వున్నాం. ఏ విధంగా యీనాడు వారినుండి తిరిగి డబ్బు వసూలు చేయలేక పోతున్నాం. అలా దుర్వినియోగం చేసిన వారికి మూడు సంవత్సరాల వ్యవధి ఎందుకు యివ్వడం? సంస్థలో ఆర్థిక అరాచకం జరిపితే, ఒక సంవత్సరం లోపలనే అతనిపై కేసు పెట్టాలి. ఆ విధంగా పెట్టవలసిందిగా కోరుతున్నాను.

ఇక, వ్యవసాయానికి అనేక ఉపవృత్తులు వున్నాయి. ఆవులు, గొర్రెలు, కోళ్ళు పెంపకం – యిలాంటివి వ్యవసాయానికి ఉపవృత్తులు, ఈ ఉపవృత్తులు చేసుకోకుండా కేవలం వ్యవసాయంపై మాత్రమే రైతు జీవించే పరిస్థితి ఈనాడు లేదు. పాడిపశువులు, గొర్రెలు, కోళ్ళు యిలాంటివి పెంచుకోవాలి. ఇందులో, 10వ పేజీ, 4వ అధ్యాయం, మూడవ పంక్తిలో – ఒకటవ పేరా – ఇందులో, యీ ఉపవృత్తులను కూడా చేర్చాలని నేను మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

అలాగే, మనది ప్రధానంగా వ్యవసాయిక దేశం, అందులోను మన రాష్ట్రం ముఖ్యంగా వ్యవసాయక రాష్ట్రం. అందువలన నేను మీద్వారా వ్యవసాయ శాఖామంత్రిగారికి ఒక ముఖ్యమైన సూచన చేయదలచుకున్నాను. వ్యవసాయాన్ని పరిశ్రమగా గుర్తించేందుకు ప్రత్యేకంగా ఒక చట్టం రూపొందించవలసిందిగా నేను సూచిస్తున్నాను. అప్పుడే రైతు నిజంగా బాగుపడతాడు. వ్యవసాయాన్ని పరిశ్రమగా గుర్తించకుండా ఎన్ని ఇతర చట్టాలు తీసుకువచ్చినా వాటివల్ల రైతు బ్రతకడానికి అవకాశం లేదు. అందుకని వ్యవసాయాన్ని పరిశ్రమగా గుర్తించేందుకు ఒక చట్టాన్ని తీసుకు రావలసిందిగా నేను రాజగోపాల రెడ్డిగారికి మీద్వారా మనవిజేస్తున్నాను. రైతు అన్నం పెట్టేవాడు, వెన్నెముక అంటున్నాం. అనేక రాజకీయ పదజాలంతో రైతును వర్ణిస్తున్నాం. కాని, ఆచరణలో రైతు బ్రతుకు బాగుపడటానికి మౌలికంగా చేస్తున్నదేమీ లేదు. అందుకని వ్యవసాయాన్ని పరిశ్రమగా గుర్తించే విధంగా ఒక చట్టాన్ని తీసుకు రావాలని, అలాగే యీ చట్టంలో వున్న లోపాలను కూడా సవరించి, సరయైన చట్టంగా తయారు చెయ్యాలని మీ ద్వారా వారిని కోరుతూ నేను సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ జె. వెంకయ్య :—గౌరవనీయులైన అధ్యక్షా, ఈ రాష్ట్ర కర్షక పరిషత్, మండల కర్షక పరిషత్–యీ బిల్లు ఉద్దేశం మంచిదే. కాబట్టి, మేము ఆహ్వానిస్తున్నాం. ఐతే, యీ బిల్లు ప్రవేశపెట్టిన తీరుగాని, ఇందులోని క్లాజెస్ గాని చాలా అసమగ్రంగా వున్నాయి. ఏ ఉద్దేశంతో యీ బిల్లు ప్రవేశపెట్టారో, ఆ ఉద్దేశం యిది చట్టమైన తరువాత నెరవేరే అవకాశం లేదని మేము అభిప్రాయపడుతున్నాము మొట్టమొదటిది–యీ బిల్లు వుద్దేశంలో–ఉత్పత్తిని నిర్ణయించడం, ఉత్పత్తికి ధరలు నిర్ణయించడం యీ మండల పరిషత్తులు చేస్తాయని చెప్పి వున్నారు; కర్షక పరిషత్తులు కూడా. ఈ ఉత్పత్తులు సాగించడంలోగాని, ధరలు నిర్ణయించడంలోగాని యివి చేస్తాయని చెప్పి వున్నారు. అట్లా చెయ్యడానికి యీ చట్ట పరిధిలో అది సాధ్యమేనా? అది వీలవుతుందా? అనేది యీ చట్టం పొందుపర్చిన తీరునుబట్టి వీలుకాదని మేము చెబుతున్నాం. ఉదాహరణకు–ప్రత్తి ధర నిర్ణయించేది భారతదేశంలో టెక్స్టయిల్ మాగ్నెట్స్ యొక్క ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని యీ రోజు కేంద్ర ప్రభుత్వం నిర్ణయిస్తుంది. అలాగే పొగాకు ధర నిర్ణయం విషయంలో–ఐ.టి.సి. యితర గుత్త సంస్థల యొక్క ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని ధర నిర్ణయించడం జరుగుతున్నది. ఆహార ధాన్యాల ధరలు–రైస్ మిల్లర్లు, పట్టణాలలో వుండే ధనిక వ్యాపారస్తుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని ధరలు నిర్ణయించడం జరుగుతున్నది. ఉదయం మంత్రిగారు చెప్పినట్లుగా, గిట్టుబాటు ధర ఆ విషయంలో, కేంద్ర ప్రభుత్వం నిర్ణయించే వీటి విషయంలో రాష్ట్రప్రభుత్వం ఏమీ చెయ్యలేకపోతున్నది, అని ఉదయం మంత్రిగారు సమాధానంలో చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వమే ఏమీ చెయ్యలేకపోతే, యింక రాష్ట్రంలో వుండే కర్షక

పరిషత్తులు ఏ విధంగా ధరలు నిర్ణయించడం సాధ్యమవుతుంది? ఇది మొట్ట 6-40 p.m. మొదట మనం వేసుకోవలసిన ప్రశ్న. అందువల్ల ఈ ధరలను నిర్ణయించడం పరిషత్తు పరిధిలో సాధ్యం కాదు. దీనికి బలమైన రైతు ఉద్యమం రావాలి. రైతులు చైతన్యవంతులై కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకముగా జరిపే పోరాటానికి మద్దతునిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిలబడ్డము కీలకమైన విషయం. ఆంధ్రప్రదేశ్‌లో ధాన్యం ధర పడిపోయి రైతు యిబ్బంది పడేటపుడు దానిని రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోలేదు. కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకురాలేదు. కేంద్ర ప్రభుత్వం సవతి బిడ్డలా వదిలి వేసింది. పంజాబులో గోధుమలు, బియ్యానికి ధరలు నిర్ణయించేటపుడు పంజాబు ప్రభుత్వ వత్తిడి ఫలితంగా కేంద్ర ప్రభుత్వం భయపడి వారికి అనుకూలముగా నిర్ణయాలు చేస్తుందనేది మరచి పోకూడదు. మన రాష్ట్ర గోదాములలో ఎక్కువగా పంజాబు ధాన్యముతో నింపబడివున్నాయనేది వ్యవసాయ శాఖా మంత్రి గారికి తెలుసు. కీలకమైన విషయం గిట్టుబాటు ధర. పొగాకు కాని, ప్రత్తి కాని, ఆహారధాన్యాలు కాని రైతులు చైతన్యవంతులైతే వీధులలోకి రావలసిన అవసరం వుంది. ఈ బిల్లు ఏ విధంగా ప్రోత్సహించి తీసుకువస్తుంది? ఎందుకు తీసుకురాదని చెబుతున్నానంటే మండల కర్షక పరిషత్తులో గ్రామ స్థాయి నుంచి పునాది లేకుండా చేశారు. 30, 40 గ్రామాలున్న మండలములో గ్రామానికి ప్రాతినిధ్యం వుందా? మండలానికి 10 మంది కార్యవర్గ సభ్యులు, ఒక అధ్యక్షుడు ఎన్నుకోబడుతారు. మండల స్థాయిలో గ్రామానికి ప్రాతినిధ్యం లేకుండా చేయడం ఇందులో బలహీనత. దీనిని వ్యవసాయశాఖా మంత్రిగారు గుర్తించడం అవసరం. దీని విషయంలో సవరణ పెట్టాము. గ్రామానికి ప్రాతినిధ్యము వుండాలి. గ్రామ అవసరాలు ప్రతిబింబం కావాలి. దానితో కౌన్సిల్ ఏర్పాటు, దాని నుంచి ఎగ్జిక్యూటివ్ పెట్టి చెక్ అప్ చేయడం జరగాలి. గ్రామ స్థాయిలో పునాది లేకుండా వెళ్ళలేరు. వేళ్ళులేని చెట్టు మాదిరిగా వుండి పోతుంది. అగ్రికల్చరల్ ప్రైసెస్ కమీషన్ నిర్ణయించిన వాటిని క్రింది స్థాయి నుంచి చర్చించి ఒక ఉద్యమాన్ని నడపడానికి కావలసిన క్లాజులు ఇందులో లేవు. వాటిని చేర్చడం కీలక విషయం. పంటల సమాఖ్యలు అక్కడ ఏర్పడుతాయి. దానికి సమన్వయంగా రాష్ట్ర పరిషత్తు ఏర్పడుతుంది. క్రింది స్థాయిలో మండల పరిషత్తులుంటాయి. ఇవి చేసే పనులు ఏమిటి? ఉత్పత్తి రేట్లను నిర్ణయించడము అన్నారు. రేట్లు నిర్ణయించడం ఒక భాగము కేంద్ర ప్రభుత్వ చేతులలోవుంది. దానికి కావలసిన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ క్రియేట్ చేయడం మరొక భాగము. మార్కెట్ కమిటీలు ఏర్పడి 20 సంవత్సరాలైనా ఏమి చేశారనేది రెవ్యూ చేసుకొంటే మంచిది. ఒక ప్రక్క మార్కెట్ కమిటీలు వున్నాయి. మిరపకాయ ధరపడిపోయింది, ప్రత్తి ధర పడిపోయింది. మార్కెటు కమిటీ వుంది. ఆహారధాన్యాలధరలు పడిపోయాయి. రాష్ట్రప్రభుత్వం తగినంత

పెట్టుబడి పెట్టడం అవసరం. పన్నులలో వాటా యివ్వడం, వ్యవసాయోత్పత్తులమీద రుసుం యివ్వడమే కాకుండా 1000, 1500 కోట్లు టరన్ ఓవర్ చేయగలిగిన కార్పొరేషన్ పెట్టడం కీలక సమస్య. దానికి రూ. 100 కోట్లు సీడ్ మనీ అని చెప్పారు. ఎన్.టి.సి మాదిరిగా 200 కోట్లతో ప్రారంభించి, వ్యవసాయ సరుకులను కొనుగోలు చేసి నిల్వ చేయడానికి ఏర్పాటు చేస్తే తప్ప రైతులకు ఏ విధంగాను ఉపయోగం లేదు. దీనిని వ్యవసాయ మంత్రిగారు గుర్తించడం అవసరం. రైతులకు ఉపయోగపడే సమగ్రమైన శాసనాన్ని చేయడానికి వీలుగా ఈ బిల్లును సెలక్టు కమిటీకి పంపించాలని ఇదివరకే మా సభ్యులు సూచించారు. ఆ విధంగా చేసి ఒక సమగ్రమైన శాసనాన్ని రూపొందించడానికి కృషి చేస్తారని ఆశిస్తున్నాను.

శ్రీ ఎస్. వెంకటరెడ్డి (నల్లమడ) :—అధ్యక్షా, వ్యవసాయ శాఖామాత్యులు తెచ్చిన మండల కర్షక పరిషత్తు, రాష్ట్ర కర్షక పరిషత్తు బిల్లును హృదయపూర్వకంగా బలపరుస్తూ కొన్ని ముఖ్య విషయాలను చెప్పదలచుకున్నాను. మంచి బిల్లు అని, రైతులు గిట్టుబాటు ధర లేక చాలా యిబ్బంది పడుతున్న సందర్భంలో ఈ ప్రభుత్వం ఇటువంటి బిల్లును తీసుకురావడం చాలా మంచిదని ప్రతిపక్ష సభ్యులు పాలకపక్ష సభ్యులు కొనియాడారు. ఈ పరిషత్తులకు తగినంత ఆర్థిక స్తోమత కల్పించాలని చాలమంది సభ్యులు చెప్పారు. సెంట్రల్ మార్కెట్ ఫండ్‌నుంచి ప్రతి సంవత్సరం దాదాపు 70 కోట్లు మనకు వస్తుంది. ఈ ఫండ్ పూర్తిగా మండల కర్షక పరిషత్తు ఉపయోగించుకునే వీలుంది. మండల స్థాయిలో కర్షక పరిషత్తును ఏర్పాటుచేసిన సందర్భంలో అక్కడ వసూలు చేసే సెస్. ఫీజు కర్షక పరిషత్తుకు ఉంటుంది. ఈ విధంగా ప్రారంభం చేసి కొత్త సంస్థలను ఆర్థిక పరముగా సమర్థవంతముగా చేయడానికి అనేక ఏర్పాట్లు చేసుకొనవచ్చు. మండల కర్షక పరిషత్తును రూరల్ ఏరియాలో ఏర్పాటుచేస్తున్నాం. సెంట్రల్ మార్కెటు ఫండ్స్ నుంచి రూరల్ ఏరియాలలో గోడౌన్సుని నిర్మాణం చేసుకొనవచ్చు. పరిషత్తు ఏర్పాటువల్ల రైతులకు ఎంతో మేలు కలుగుతుంది. మొదట కొన్ని యిబ్బందులుండవచ్చు. ఆర్థిక స్తోమత పెంచి రైతులకు ఉపయోగపడే విధంగా ఉంటుంది.

శ్రీ కె. రామచంద్రరాజు (ఉండి) :—అధ్యక్షా, వ్యవసాయశాఖామాత్యులు ప్రవేశపెట్టిన మండల కర్షక పరిషత్తు, రాష్ట్ర కర్షక పరిషత్తు బిల్లును పూర్తిగా బలపరుస్తున్నాను. ఏ విధమైన సహాయం రైతుకు అందడంలేదని రైతు నిస్పృహాలో వున్న సమయంలో ఈ కర్షక పరిషత్తు బిల్లు కొత్త ఉత్సాహాన్ని కలుగచేయడానికి అవకాశమిస్తుంది. చాలమంది పెద్దలు రైతుల కష్టసుఖాలు వివరించారు. తాము పండించిన పంటకు గిట్టుబాటు ధర అడగడానికి రైతులకు ఏ విధమైన సంఘాలు లేనందువల్ల ఎన్ని ప్రభుత్వాలు మారినా రైతుకు గిట్టుబాటు ధర లభించుటలేదు. వరదలవల్ల దెబ్బతిన్న రైతులకు మందులు, పురుగుల మందుల కోసము రు. 250/–లు సబ్సిడీ రూపములో యిస్తే కంపెనీలు వాటిని మాగ్జిమమ్

ప్రైస్‌కి అమ్మడం జరిగింది. దీనిని ఏ విధంగా ఎదుర్కోవాలి? యిటువంటి ఇబ్బందులు వచ్చినపుడు రైతులు సంఘటితంగా పరిష్కారం చేసుకోవడానికి, ఈ కర్షక పరిషత్తుల ద్వారా వారి కోర్కెలను ప్రభుత్వానికి తెలియజేయడానికి, పండించిన పంటకు గిట్టుబాటు ధర అడగడానికి అవకాశం ఉంటుంది. ఇది రైతుకు చాల ఉపయోగకరమైన బిల్లు. రైతు కష్టపడి పండించిన పంటకు సహకార సంఘాల ద్వారా, కమర్షియల్ బ్యాంక్స్ ద్వారా సరియైన ఆర్థిక సహాయం లభించుట లేదు. పురుగు పడితే పంట దిగుబడి తగ్గిపోతున్నది. రైతు తన ఆర్థిక స్తోమత సర్వస్వాన్ని కోల్పోతున్నాడు. మొన్న మా ప్రాంతములో వచ్చిన వరదలవల్ల రైతు ఎంతో నష్టపోయాడు. రెండవ పంట వేసుకోవడానికి కమర్షియల్ బ్యాంక్స్ ద్వారా ఎకరానికి రు. 1000/లు పెట్టుబడిగా ఇచ్చారు. డెల్టా ప్రాంతములో వున్న పరిశ్రమలకు 10 లక్షల నుంచి 30 లక్షల వరకు సహాయాన్ని అందచేశారు. చేపల పెంపకం దారులకు ప్రభుత్వపరముగా ఏ విధంగాను సహాయం అందే పరిస్థితి లేదు. కర్షక పరిషత్తు ద్వారా రైతుకు ఆర్థిక సహాయాన్ని అందచేసి ఉత్పత్తిని పెంచేదానికి కృషి చేయాలి. డెల్టా ప్రాంతం నుంచి చేపలను ఇతర ప్రాంతాలకు ఎగుమతి చేస్తున్నారు, వారికి ప్రభుత్వం ఏవిధమైన సదుపాయాన్ని కలుగచేయలేదు. కర్షక పరిషత్తుల ఏర్పాటు వల్ల కేంద్ర ప్రభుత్వంపైన వత్తిడి తెచ్చి గిట్టుబాటు ధర తీసుకురావడానికి అవకాశం ఉంటుంది.

శ్రీ ఎం. కృష్ణారెడ్డి (జడ్చర్ల) :— అధ్యక్షా, జాతీయ స్థాయిలో నూటికి 45 వంతులు వ్యవసాయానికి సంబంధించిన అంశాలే వస్తున్నాయి. అనాది నుంచి భారతదేశంలో వ్యవసాయాన్ని గౌరవంగా స్వీకరించడం జరిగింది. మనది వ్యవసాయక రాష్ట్రం. రైతు ఋణభారములో తన కుటుంబాన్ని నడుపుకొనలేని పరిస్థితి వుంది. రైతు అప్పుతో పుడుతున్నాడు, అప్పుతో పెరుగుతున్నాడు, అప్పుతో చనిపోతున్నాడని ఆర్థిక శాస్త్రజ్ఞులు చెప్పారు. అది నేటికి వాస్తవం. మన రాష్ట్రములో ఉత్పత్తి లేక కాదు. 1956లో 59 లక్షల టన్నుల ధాన్యోత్పత్తి వుంటే 1983-84 నాటికి 118 లక్షల టన్నులకు చేరుకున్నాం. శాస్త్ర విజ్ఞానంలో లోపము లేదు. ప్రభుత్వం ఆదుకోవాలని కృషి చేసినప్పటికి రైతు ఈ విధంగా ఉండడానికి కారణం ఏమిటి ? మన దగ్గర శాస్త్రజ్ఞానం వుంది. విపరీతంగా ఇర్రిగేషన్ సోర్సెస్‌ని పెంచుకుంటువ్నాం. రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర లేదు. వరదలు, డ్రౌట్ వచ్చినప్పుడు సబ్సిడీ యిస్తున్నారు. దీనితో సరిపోదు. గిట్టుబాటు ధర యిస్తే సబ్సిడీ అవసరం లేకుండా తన కాళ్ల మీద తాను నిలబడ గలుగుతాడు. ఒక యూరియా బస్తా రూ. 100 లు వుంటే 25 శాతం సబ్సిడీ అంటే బస్తా రూ. 75 లకు అందచేస్తున్నాం. అంటే 25 రూపాయలు తగ్గుతోంది. పండిన ధాన్యానికి బస్తాకు రూ. 5 లు యిస్తే 10 బస్తాలు పండితే 10 బస్తాలకు 10 × 5 = 50 రూపాయలు వస్తుంది. అంటే మరొక రూ. 25 లు కలిసివస్తాయి. రైతుకు గిట్టుబాటు

ధర నిర్ణయించుట మన చేతిలో లేదు. పెద్ద పెద్ద పారిశ్రామికవేత్తలు తాము ఉత్పత్తి చేసిన ప్రతి వస్తువు ప్రొడక్షన్ కాస్టు పైన లాభం వేసుకుని అమ్ముతున్నారు. 'ఏ ఒకరో, ఇద్దరో నిర్ణయించిన ధరపైన రైతులు ఆధారపడే పరిస్థితి వుంది.' అటువంటి పరిస్థితి కొనసాగకుండా తెలుగుదేశం ప్రభుత్వం రైతులకు స్వతంత్రమైన హక్కులను కల్పించేయాలని ఒక ఉన్నతమైన కార్యక్రమాన్ని చేపట్టారు. దానిని పూర్తి చేయాలని వ్యవసాయ మంత్రిగారు ప్రవేశపెట్టిన ఈ బిల్లును బలపరుస్తున్నాను. దీనివల్ల ఎవరికి ఏమీ చేయడానికి వీలులేదని కొంతమంది చెప్పారు. రైతులకు చాల సహాయకారిగా ఉపయోగపడేవిధంగా ఉంటుంది. ప్రతి సంవత్సరం సెంట్రల్ మార్కెటు ఫండ్ నుంచి 18 కోట్లు వస్తుంది. ప్రతి సంవత్సరం వచ్చే మార్కెట్ ఫండ్ 20 కోట్లు దీనికి ఇవ్వడం జరుగుతుంది. దీనితో రైతు ఉద్యోగులను సొంతముగా నిర్ణయించుకొని వారి సంస్థలను నడుపుకొనడానికి అవకాశం వుంటుంది.

శ్రీమతి ఇ. సీతారామమ్మ (కూచినపూడి) :—అధ్యక్షా, ఈ బిల్లును బలపరుస్తున్నాను. కొన్ని వందల సంవత్సరాల నుంచి రైతుకు సరియైన గిట్టుబాటు ధర లేక తాను పండించిన పంటకు అనుకూలమైన రేటు రావడం లేదు. స్వాతంత్ర్యం వచ్చి 40 సంవత్సరాలైనా రైతుకు గిట్టుబాటు ధర కల్పించలేకపోతున్నాం. రైతు లేకపోతే రాజ్యము లేదని, రైతే గ్రామానికి పట్టుకొమ్మ అని చెప్పుకొంటూ వారికి ఎలాంటి సదుపాయాలను చేయలేకపోయాము. తెలుగుదేశం పార్టీ 1986 మే 29వ తేదీన రైతుల మహా సమావేశంలో కర్షకపరిషత్తు బిల్లును ప్రవేశపెట్టి ఆమోదించడం జరిగింది. ప్రత్తి ఉత్పత్తిదారుల సమాఖ్య, పప్పు ధాన్యాల సమాఖ్య, ఆహార ధాన్యాల సమాఖ్య పాల ఉత్పత్తిదారుల సమాఖ్య, మత్స్య పారిశ్రామికుల సమాఖ్య అని 5 రకాల సమాఖ్యలతో ఈ కర్షక పరిషత్తును ఏర్పాటు చేయడం జరిగింది. రైతులు పండించే ధాన్యాలకు, చేసే ఉత్పత్తులకు సమాఖ్యలు వుంటాయి. 7-00 p.m.
ఆ సమాఖ్యల దృష్ట్యా యీ కర్షక పరిషత్తు బిల్లును ప్రవేశపెట్టడం జరిగింది. మండల కర్షక పరిషత్తుల విషయానికి వస్తే రెవిన్యూ మండలాల ద్వారా వాటి స్వరూపం కనబడుతుంది. మండలములో వుండే సమాఖ్యల ప్రథమ ఉద్దేశం రైతు పండించే పంటకు గిట్టుబాటు ధర రావాలనేది. ప్రతి సమాఖ్యకు కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. అలాంటి కమిటీలు మండల పరిషత్తులో కావలసిన గిడ్డంగులను, గోదాములను ఏర్పాటు చేయడంవల్ల రైతులు పండించే పంటను మార్కెటుయార్డులోకి తీసుకువెళ్ళి నిలువచేసి సరైన రేట్లు వచ్చినప్పుడు అమ్ముకోడానికి వీలుంటుందనే వుద్దేశంతో యీ బిల్లును ప్రవేశపెట్టడం జరిగింది. రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలనే వుద్దేశముతో ఇది పెట్టడం జరిగింది. అయితే వాటికి కావలసిన వనరులను కూడ సమకూర్చాలని మనవిచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ డి. చినమల్లయ్య (ఆందుర్తి) :—అధ్యక్షా, గత 40 సంవత్సరాలనుండి రైతాంగాన్ని అన్ని పార్టీల వారు—రైతు దేశానికి వెన్నెముక, రైతు అన్నదాత అని పొగుడుతూ—బుజ్జగిస్తూ వచ్చిన కార్యక్రమాలే తీసుకున్నారు తప్ప రైతాంగాన్ని ఆదుకోడానికి కార్యక్రమాన్ని తీసుకోలేదు. ఒక కర్షక బిల్లును ప్రవేశపెట్టి కర్షకులను మళ్ళీ అదేవిధంగా సంభోదించి సంతోషపరిచే విధంగా వుండకుండా యీ బిల్లు ప్రయోజనకారిగా వుండాలని చెబుతున్నాను ఈ సందర్భములో ఒకటి రెండు విషయాలు మీ ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకురాదలచుకున్నాను. ఈనాడు రైతాంగం విపరీతమైనటువంటి దోపిడీకి గురి అవుతున్న పరిస్థితులలో యీ కర్షక బిల్లును తీసుకురావడం ద్వారా రైతులు బాగుపడే అవకాశాలు వున్నవి. రైతులు గుత్త పెట్టుబడిదారుల చేతుల్లో ఏ విధంగా దోపిడీకి గురి అవుతున్నారో రెండు మాటలు చెబుతాను. ఈనాడు ఒక ఆయిలు యింజను ధర 2800 రూపాయల నుండి మూడు వేలు వుంటేకి రైతు ఆరు వేల రూపాయలు పెట్టి కొనుక్కునే దుస్థితిలో వున్నాడు. ఎల్.టి., ఎల్.కే. స్టార్టరు 220 రూపాయలకు వచ్చేది 620 రూపాయలకు కొనుక్కునే దుస్థితి ఏర్పడింది. ఆ స్టార్టరు కొన్న రైతు 400 రూపాయల దోపిడీకి గురి అవుతున్నాడు. ఆయిలు యింజను కొన్నవాడు మూడు వేల రూపాయల దోపిడీకి గురి అవుతున్నాడు. కరంటు మోటారు కొన్నవాడు రూ. 2500 ల నష్టానికి గురి అవుతున్నాడు. ఇటువంటి విపరీతమైనటువంటి దోపిడి అతని మీద జరుగుతున్నది. పెట్టుబడిదారి విధానములో రైతు ఎముకలో వున్న మూలుగను లాగివేస్తున్నారు. ఈ కర్షక బిల్లు ద్వారా రైతులను ఆ దోపిడి నుండి బయటపడవేస్తే బాగుంటుంది. రైతులు పండించిన పంటకు, అది రైతు చేతుల్లో వున్నప్పుడు ధరలు రావడం లేదు. మిర్చి రు. 650 ల నుండి రు. 800 లకు పండించిన రైతు అమ్ముకుంటే గిట్టుబాటు ధర రాక బాధపడుతుంటే కోటీశ్వర్లు ఆ మిర్చిని రెండు మూడు వేల రూపాయలకు క్వింటాలు చొప్పున అమ్ముకుంటున్న పరిస్థితి మన కళ్ళ ముందు నగ్నంగా కనబడుతున్నది. రైతాంగాన్ని కాపాడడానికి యీ బిల్లులో ఏ విధమైన అంశాలను ప్రవేశపెట్టారనేది చూస్తే అవి కనబడడం లేదు. అటువంటి దోపిడీలను అరికట్టడానికి ఎటువంటి విధానాలు వుండాలో యిందులో పొందుపర్చాలి. కర్షక పరిషత్తు, మండలి పరిషత్తు, రాష్ట్ర పరిషత్తు అని పెట్టారు. మెట్ట ప్రాంతాలలో కరువు వచ్చినప్పుడు గాని వరద ప్రాంతాలలో వరదలు వచ్చినప్పుడు గాని వారి అవసరాలు ఏమిటి, వారికి ఏమి కావాలి అనే దాని గురించి కర్షక పరిషత్తు చేసే రికమండేషన్సును యీ ప్రభుత్వం ఖచ్చితంగా అమలు చేసి తీరాలి. అప్పుడు మేలు జరుగుతుంది. నిజంగా రైతుకు వుపయోగపడే అన్నింటిని సమకూర్చాలి. రైతుకు ఎలక్ట్రిసిటీ కావాలి, వ్యవసాయ పరికరాలు కావాలి, ఎరువులు, క్రిమిసంహారక మందులు కావాలి. వాటి అన్నింటి విషయములో రైతు తీవ్రమైన దోపిడీకి గురి అవుతున్నాడు, పెట్టుబడిదారులు

ప్రోత్సహింటున్నారు. విపరీతంగా ధరలు పెంచుతున్నారు. అలాంటి వాటి నుండి ప్రత్యేకంగా రైతాంగానికి మినహాయింపు వుండాలి. కరువు వచ్చి రైతులు బాధపడుతుంటే విద్యుచ్ఛక్తి సరఫరా చేసిన దాని బకాయీలను దొబ్బూడగొట్టి వారి నుండి వసూలు చేస్తున్నారు. రైతులను ఆదుకోడానికి కర్షక బిల్లును ప్రవేశపెట్టారు. రైతును కాపాడడం అంటే దేశాన్ని కాపాడడం అనేది గుర్తుంచుకొని- ఆ విధంగా సవరించాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎ. సత్యనారాయణ (తెనాలి):— అధ్యక్షా, మంత్రిగారు ప్రవేశ పెట్టిన కర్షక పరిషత్తు బిల్లును బలపరుస్తున్నాను. 40 సంవత్సరాల స్వాతంత్ర్యం తరువాత యిప్పటికయినా రైతును గురించి ఆలోచించగల శక్తి తెలుగు దేశము పార్టీ అధికారములోకి వచ్చిన తరువాత వచ్చింది. చాలా సంతోషము. కాంగ్రెసు మిత్రులు ఉదయం ఎవరికి అవకాశం యివ్వకుండా చాలా హడావిడి చేశారు. రైతుల మీద ప్రేమ లేకపోతే గత 38 సంవత్సరాల తమ పరిపాలనలో యిటువంటి కర్షక బిల్లును ప్రవేశపెట్టలేదని సిగ్గుపడ్డారో ఏమో దాని ఒక్కరు కూడ లేకుండా పోయారు. దానిని బట్టి రైతుల మీద ఎవరికి ఎంత ప్రేమ వుందో అర్థం అవుతుంది. ఈ బిల్లులో రైతుకు యిచ్చే గిట్టుబాటు ధర గురించి లేదన్నారు. గిట్టుబాటు రేటును నిర్ణయం చేయాలనే వుద్దేశము వున్నప్పటికీ రేటు నిర్ణయించే హక్కు యీ రాష్ట్ర ప్రభుత్వానికి లేదు. మన రైతులు రకరకాల పంటలకు పండిస్తున్నారు. ఆ పంటలకు సరయిన రేట్సు రావడానికి యీ బిల్లు వుపయోగపడుతుంది. ఇవాళ ధాన్యం మద్దత్తు ధర ఒకటి వుంటే సెంట్రల్ గవర్నమెంటు నిర్ణయించే రేటు ఒకటి వుంటుంది. ఈ రాష్ట్రములో పండించిన పంట నుండి 15 లక్షల టన్నులను ఎఫ్.సి.ఐ. వారు తీసుకుంటున్నారు. మిగతా ధాన్యాన్ని ప్రైవేటు మార్కెటులో అమ్ముకోమంటున్నారు. రాష్ట్రములో పండించిన పంట నుండి పేదవారికి రెండు రూపాయలకు కిలో బియ్యాన్ని అమ్మాలని రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టినా, యీ రాష్ట్రములో ఎఫ్. సి.ఐ. తప్పితే సివిల్ సప్లయిస్ వారు తీసుకోడానికి వీలు లేదని తాఖీదువచ్చింది. అందువల్ల మన రాష్ట్రంలో మనం పండించిన పంటను సెంట్రల్ గవర్నమెంటు 7-10 p. m. తీసుకున్న రేటు కన్నా ఎక్కువ పెట్టి—20 కోట్లు ఎక్కువ పెట్టి కొనవలసి వచ్చింది. రైతుకు గిట్టుబాటు ధర నిర్ణయించే శక్తి ఈ బిల్లువల్ల రాదు. ఈ కర్షక పరిషత్ బిల్లును సక్రమంగా అమలు చేస్తే ఒక ఉపయోగం ఉంది. కర్నాటక, తమిళనాడు, మహారాష్ట్రలలో ఈనాడు క్వింటాలు ధాన్యం 200 రు.ల వరకు ఉంది. మన రాష్ట్రంలో 120 రు.లు మాత్రమే ఉంది. ఆ 120 రు.లకు రైతు ఇక్కడే అమ్ముకొంటున్నాడు. కాని బైట రాష్ట్రాలకు తీసుకొని వెళ్లి అమ్ముకొనడానికి ప్రభుత్వం అధికారం ఇచ్చినా రైతు నోరు లేనివాడు, అమ్ముకోలేడు. ప్రక్కనే మిల్లు ఉన్నా కమిషనుదారుకు బస్తాకు ఒక రూపాయి కమిషను ఇచ్చి అమ్ముకొంటున్నాడు. రైతులనుంచి ఎన్నికైన వ్యక్తులు సరైన న్యాయం చేయాలని ఆలోచన చేసినప్పుడు ఇతర రాష్ట్రాలలో మనం పండించిన

పంటకు బైట రాష్ట్రంలో ఎక్కడ మార్కెట్ ఉందో ఎంక్వయిరీ చేసి అక్కడ వారికి ధర వచ్చేట్లు చేస్తే ఆ రైతులకు మేలు జరుగుతుంది. దానివల్ల రైతులకు ఉపయోగం జరుగుతుంది. నాలుగు రోజుల క్రితం కష్టపడి పండించిన 70 కిలోల వంకాయలు బజారుకు తీసుకొని వెళితే కమిషన్ ఏజంటు 7 రూ.లు ఇచ్చాడు. 10 నిముషాలు తరువాత ఆ ఏజంటు కిలో 2-50 పైసలకు అమ్ముతున్నాడు. కష్టపడి పండించిన రైతు కిలో 10 పైసలకు కూడా అమ్మడానికి శక్తి లేదు. దీనితో రైతులకు ఎంత దోపిడీ జరుగుతున్నదో అర్థం అవుతున్నది. గత 35 సంవత్సరాలుగా ఉన్నటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం చేయని పని తెలుగు దేశం పార్టీ చేసింది. దీనిగా ఈ కార్యక్రమం అమలు చేస్తే ఎక్కువ ఉపయోగం ఉంది. కనుక దీనిని సరైన పద్ధతులలో అమలు చేయాలని కోరుతూ సెలవు తీసు కొంటున్నాను.

శ్రీ వి. రామభూపాల్ చౌదరి :— అధ్యక్షా, రైతులకు సంబంధించి ఈ బిల్లు ఉద్దేశం మంచిదనే అభిప్రాయంతో ఈ బిల్లును బలపరుస్తున్నాను. ఒకసారి మనం ఆలోచిస్తే ఈ కర్షక పరిషత్ ఏర్పాటు చేస్తున్నది విశ్వామిత్ర సృష్టిలో కర్షకులను త్రిశంకు స్వర్గంలో పడవేస్తుందనే అనుమానం కూడా ఉంది. ఇది ఆచరణలో సాధ్యం కాని బిల్లు. ప్రభుత్వ ఉద్దేశం మంచిదే అయినప్పటికీ ఈ బిల్లు ఆచరణలో అమలు చేయడం మాత్రం సాధ్యం కాదని దృఢ నమ్మకం మాకు ఉంది. మన ముఖ్యమంత్రిగారు ఇదే సమావేశంలో చెప్పారు. దీర్ఘకాలిక ప్రయోజనాలు ఇచ్చే పథకాలకన్నా తాత్కాలికంగా ప్రయోజనాలు చేకూర్చే పథకాలకు ప్రాధాన్యత ఇస్తామని చెప్పారు. ప్రభుత్వంయొక్క బేసిక్ కాన్సెప్టు తప్పుగా ఉంటే రైతులు ఎలాగ బాగు పడతారు? మన రాష్ట్రంలో రైతుల అభివృద్ధి కాంక్షించాలంటే దీర్ఘకాలిక పథకాలు అయిన ఇరిగేషను ప్రాజక్టుస్, లిఫ్టు ఇరిగేషను స్కీములు మొదలైన వాటికి టాప్ ప్రయారిటీ ఇవ్వాలి. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఆనాడు మేజర్ ప్రాజెక్టుస్ చేపట్టారు కనుకనే ఈనాడు రైతాంగం అంతో ఇంతో మంచిగా ఉన్నారనే ఉద్దేశం మాకు ఉంది. ఇప్పుడైనా ఈ ప్రభుత్వం దూరదృష్టితో దీర్ఘకాలిక ప్రాజెక్టులకు ప్రాధాన్యత ఇచ్చి ఇరిగేషనుకు, పవర్‌కు ప్రాధాన్యత ఇచ్చి రైతులను ఆదుకోవలసిన అవసరం ఎంతైనా ఉందని మనవిచేస్తున్నాను. కేవలం ఇటువంటి బిల్లు చేయడంవల్ల రైతుల సంక్షేమం జరుగదనే విషయం వాస్తవమని మనవిచేస్తున్నాను. ఈ రోజున ముఖ్యమంత్రిగారు అసెంబ్లీలో ఒక ప్రకటన చేస్తూ సిక్ అయిన షుగర్ ఫ్యాక్టరీలను ఈ కర్షక పరిషత్‌కు బదిలీ చేస్తున్నాము, అక్కడ చెరకు పండించే రైతులకు ఇస్తున్నామని చెప్పారు. చిక్కి పోయిన ఫ్యాక్టరీలను వారికి ఇస్తే వారు ఏవిధంగా రివైవ్ చేసుకోగలుగుతారో అర్థం కావడం లేదు. ఈ రోజున రైతులకు గిట్టుబాటు ధర లేదు. రైతులే గిట్టుబాటు ధర నిర్ణయించుకుంటారని ఈ ప్రభుత్వం చెబుతున్నది.

అది ఎలాగ సాధ్యమవుతుందో మాకు అర్థం కావడం లేదు ఈ సెటప్‌లో. ఇప్పుడు కొత్తగా మండల కర్షక పరిషత్ అన్నారు. అదేవిధంగా నోటిఫైడ్ కమొడిటీ ఫెడరేషను అన్నారు. ఇక్కడ వివరణ లేదు. మండల ప్రజా పరిషత్‌లకు అయితేనేమి, రెవిన్యూ మండల్సుకు అయితేనేమి ప్రభుత్వం ఇన్‌ఫ్రాస్ట్రక్చరు ఇప్పటికీ ఏర్పాటు చేయలేదు. కొత్తగా ఇప్పుడు కమొడిటీస్ ఫెడరేషను అని ఏర్పాటు చేశారు, దానికి ఒక బాడీ తయారుచేస్తే వారికి ఇన్‌ఫ్రాస్ట్రక్చరు ఎక్కడి నుంచి వస్తుంది ? మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఒక రూము తీసుకొని పెట్టదలచు కున్నారా ? అగ్రికల్చర్ ప్రొడక్షన్ ఇంప్రూవ్ చేయడానికి, మార్కెటింగును క్రమబద్ధం చేయడానికి కొన్ని సూచనలు ఇందులో ఇచ్చారు. మండల్ కర్షక పరిషత్తులో కూడా సివిల్ ఫంక్షన్సు ఉన్నాయి. కమొడిటీ ఫెడరేషను ఫంక్షన్సు, కర్షక పరిషత్ ఫంక్షన్సు ఒకేవిధంగా ఉన్నాయి, ఇక్కడ సమన్వయం ఏ విధంగా వస్తుంది ? మొత్తం కన్‌ఫ్యూజను ఉంది. మండల ప్రజా పరిషత్‌ల అధ్యక్షులు, మండల కర్షక పరిషత్ అధ్యక్షులు, కమొడిటీ ఫెడరేషను అధ్యక్షులు ఫంక్షన్సు శాసనసభ్యులమైన మాకే ఇంత కన్‌ఫ్యూజనుగా ఉంటే సామాన్యమైన రైతాంగం వీటిని ఎలాగ స్వీకరిస్తారో ఆలోచించండి. ఇది తొందరపాటు నిర్ణయం ఏమో. ఈ బిల్లును నీట్‌గా డ్రాఫ్టు చేసి ప్రస్తుతం దీనిని సెలక్టు కమిటీకి పంపించి కొంత వ్యవధి తీసుకొని పాస్ చేస్తే బాగుంటుందని నా ఉద్దేశం. ఈ రోజున రాష్ట్రప్రభుత్వం కేంద్రప్రభుత్వం యొక్క స్కీమ్సును అమలు చేస్తున్నది. అవి కేంద్రప్రభుత్వానికి సంబంధించిన స్కీమ్సు, ఎంతో సబ్సిడీ మనకు వస్తున్నది వాటిని ఈ మండల కర్షకపరిషత్ రెవ్యూచేసే అధికారాలు ఇచ్చారు, సంతోషమే. కాని శాసన సభ్యులకు అక్కడ భాగస్వామ్యం లేదు. ఎందుకంటే కేంద్ర ప్రభుత్వానికి సంబంధించినటువంటి మేజర్ స్కీమ్సు డబ్బు అక్కడ ఇన్‌వాల్వు అయి ఉంటుంది. రాష్ట్రాభివృద్ధి కోసం కర్షక పరిషత్‌లు సక్రమంగా పని చేయ డానికి వాటిలో శాసన సభ్యుల యొక్క ఇన్‌వాల్వుమెంటు ఎక్కడా లేదు. ఇదివరకున్నటువంటి జిల్లా పరిషత్‌లు, ఇప్పుడు కొత్తగా తయారుచేసిన పరిషత్‌ల స్థాయి గురించి బిల్లులో ఎక్కడా చెప్పలేదు. రెవ్యూ చేసే అధికారం రాష్ట్ర పరిషత్తుకు ఉందా లేదా— ఎందుకంటే ఎంటయిర్ ఎగ్రికల్చర్ సెక్టార్ విడదీయడము జరిగింది. దాదాపు ఎనిమిది లక్షల మందితో ఎన్నికైన ఆ పరిషత్తు చైర్మన్ అధికారం తగ్గించినట్లు అవుతుంది. ఆ వివరాలు బిల్లులో లేవు. సింగిల్ విండో అని [illegible]ని ఇలా రకరకాల ప్రయోగాలు చేస్తున్నారు. ఇవన్నీ దృష్టి లో [illegible] ప్రభుత్వం టాప్ ప్రయారిటీ ఇవ్వవలసింది. ఎగ్రికల్చరల్ ఉత్పత్తులకు హై [illegible]ంగ్ వెరైటీస్, వాటి నాణ్యత గుర్తించడానికి లేబరేటరీ పెలకొల్పుకుని–సీడ్స్, [illegible] లైజర్సు, పెస్టిసైడ్స్‌కు ప్రాధాన్యత ఇచ్చి, ఇరిగేషను 7 20-p. m.

సెక్టారుకు ప్రాధాన్యత ఇచ్చి రైతును ఆదుకోగలముగానీ కేవలం బిల్లుల ద్వారా కాదు. ఈ బిల్లు సెలక్టు కమిటీకి పంపి తున్నాంగా పరిశీలించాలని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ ఆర్. రాజగోపాలరెడ్డి:— అధ్యక్షా, చర్చ చాలా ఉత్సాహకరంగా, ప్రోత్సాహకరంగా జరిగింది. నాకు ఎంతో ఆనందం కలిగించింది- చాలా సంతోషము. అన్ని వర్గాల నుంచి బిల్లు ఉద్దేశానికి బలమైన మద్దతు లభించింది. ఈ తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటినుంచీ రైతుల దయనీయ పరిస్థితుల గురించి, వారి సంక్షేమం గురించి ఎప్పటికప్పుడు ఆలోచిస్తూ ఉండడం అనేక ఒడిదుడుకులతో రైతులు చిక్కిపోతూ గ్రామాలలో మగ్గిపోతూండటం- పట్టణ ప్రాంతాలలో సంపదలు పెరిగిపోతూ ఉండటం- గ్రామీణ ప్రాంతాలలో రైతులు పండించే పంటలకు గిట్టుబాటు ధరలేదని— ఏ విధంగా వారికి గిట్టుబాటు ధర చేకూర్చాలని ఆలోచించి బాధపడుతూ వచ్చామని మనవి చేస్తున్నాను. వాస్తవంగా చూసుకుంటే అనేక దఫాలు కేంద్రంతో చర్చించినప్పటికీ, అనేక నివేదికలు సమర్పించినా గిట్టుబాటు ధర విషయంలో వారి మంత్రులు కూడా సహకరించడం లేదు. పారిశ్రామిక ఉత్పత్తుల ధరలు ఏ విధంగా పెరిగిపోతున్నాయి తదనుగుణంగా వ్యవసాయోత్పత్తుల ధరలు పెరగడంలేదు. బట్టలు, ఆయిల్ ఇంజన్స్ మొదలయినవాటి ధరలు ఏ విధంగా పెరుగుతున్నాయి, పంటల ధరలు ఎలా ఉన్నాయి-అవి నాలుగు రెట్లు పెరిగితే ఇవి ఒక రెట్లు కూడా పెరగలేదు. రైతుల ఇబ్బందులు ఎక్కువై— బీదరికం పెంచడం జరిగింది తప్ప సంపద పెంచడానికి ఉపయోగపడలేదు. దేశవ్యాప్తంగా వ్యవసాయ పంటలకు సరయిన గిట్టుబాటు ధరలు ఇవ్వడం లేదని, ఏ విధంగా సాధించాలని ఆందోళన పడుతూ—ఏవిధంగా చేయాలన్నది ఇప్పుడు ముఖ్యమైన సమస్య. ఎలా చెయ్యాలని అందరిలో ఆందోళన ఉంది. ఈ ఆందోళనతో- తెలుగుదేశం ప్రభుత్వం- ముఖ్యంగా ముఖ్యమంత్రిగారు ఎంతో తహతహతో- వేరే ఆలోచన లేకుండా, అనేక ఇబ్బందులు వచ్చినా ఎన్ని వరదలు వచ్చినా కరువులు వచ్చినా-దేశంలో ఎక్కడా లేనటువంటి విధంగా 50 శాతం సబ్సిడీ ఇవ్వడం జరిగింది. ఎవరైతే దెబ్బతిన్నారో-కరువుతో దెబ్బతిన్న రైతులకు వరదలవల్ల నష్టపడిన వారికి 50 శాతం సబ్సిడీ ఇవ్వాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది. సుమారు 40 కోట్ల రూపాయలు వారికి ఇవ్వడం జరిగింది. రైతులు అంతా అప్పులతో చితికి పోతున్నారు — రైతులు అప్పులోనే పుడుతున్నారు అప్పులోనే చస్తున్నారని ఎవరూ చేయని విధంగా మొత్తం వడ్డీ మాఫీ చేయడం — 90 కోట్ల రూపాయలు అవుతుందని తెలిసి కూడా మాఫీ చేయడం జరిగింది. సింగిల్ విండో ఏర్పాటు చేసేప్పుడు అప్పుల రద్దుకు 54 కోట్ల రూపాయలు ఇవ్వడం అందరికీ తెలుసు. ఎలక్ట్రిసిటీ విషయంలో రైతులకు ఫ్లాట్ రేట్ సిస్టం ఇవ్వడం జరుగుతున్నది. తెలుగు దేశం ప్రభుత్వం వచ్చినప్పటి నుంచీ రైతు సంక్షేమానికి ఏమి చేయాలి, ఏవిధంగా రైతును ఆదుకోవాలి, ఏవిధంగా రైతును అభివృద్ధి చేయాలి అనే

ఆలోచనే తప్ప వేరే ఆలోచన లేదు. ఇంత చేసినా వారి పరిస్థితులు మెరుగుపడలేదు. అందుచేతనే ఇంకా కొంత చేయాలనేది ఈ బిల్లు ఉద్దేశం-ఆ తపన-ఆ ఆవేదన. సంఘంలో వారిని ఇతరులతో సమానంగా తీసుకురావాలనేదే దీనికి కారణం. ఈ బిల్లు పట్ల చాలామంది ఎంతో ఉత్సాహం కనపర్చడం కొందరు ఆచరణలో ఏమి ప్రయోజనం జరగదని నైరాశ్యం వెలిబుచ్చడం జరిగింది. ఇది నాందీ మాత్రమే - ప్రారంభం మాత్రమే - అంతం కాదు. ఎప్పుడు ఏది ప్రారంభించినా చిన్నగానే ప్రారంభిస్తాం-పెరిగి పెరిగి పెద్ద సంస్థలుగా అవుతాయి. ఆర్టీసీ అట్లాగే ఎలక్ట్రిసిటీ బోర్డు అట్లాగే ప్రారంభమై ఇప్పుడు పెద్ద సంస్థలు అయ్యాయి. అట్లాగే ఇది కూడా ఇప్పుడు చిన్నదిగా ప్రారంభించాము. పోను పోను ఎంతో సాధించాలని ఉద్దేశం. నిధులు తక్కువ ఉన్నాయని సభ్యులసర్వత్రా చెప్పడం జరిగింది. మన దగ్గర 70 కోట్ల రూపాయల మార్కెట్ ఫండ్ ఉంటే అది కర్షక పరిషత్తుకే ఇస్తున్నాము. అది ఏమంత తక్కువ డబ్బు కాదు. వనరులు సమకూర్చుకునే దానికి అవకాశాలు ఉన్నాయి. రైతులు పదకొండు వందల

కర్షక పరిషత్తులు ఏర్పడినప్పుడు-వారంతా కూర్చుని చర్చించుకుని ఏ విధంగా వనరులు అభివృద్ధి చేసుకోవాలి వారి దగ్గర నుంచి కూడా సూచనలు వస్తాయి. ఆ విధంగా వనరులు అభివృద్ధి చేసుకోవచ్చు. దాని స్వరూపం మనమే నిర్ణయించకుండా వారి సూచనలు కూడా తీసుకోవడం జరుగుతుంది. ఆంధ్రరాష్ట్రం ఏర్పడినప్పుడు 50 కోట్ల బడ్జెటు ఉంటే ఇప్పుడు 500 కోట్లు ఉంది. కనుక వనరులు సమకూర్చవచ్చు అనే ధైర్యం ఉంది. మార్కెట్ కమిటీ సెస్సు ఒక

శాతం నుంచి రెండు శాతానికి పెంచాము. ఇవన్నీ కర్షక పరిషత్తుకే ఇస్తుంది. వనరులు పెంచుకోడానికి అవకాశాలు ఉన్నాయి. అందుకే-సచ్ గ్రాంట్స్, సచ్ పేర్స్, సచ్ టేక్సెస్ అని విపులంగా అందులో చేర్చి ఉన్నాము. ఎట్టి ఆంక్షలు లేకుండా ఈ అంశాలన్నీ చేర్చాము. వనరులు పెంచుకోడానికి అనేక అవకాశాలు ఉంటాయి. ఏమైనా ఆ విషయం రైతాంగానికి వదలిపెట్టాము. వారి సలహాలు తీసుకుని మార్పుచేసుకోడానికి అవకాశం ఉంటుంది.

ముఖ్యంగా యేమి వస్తాయి, పల్లెటూర్లలో యీ కర్షక పరిషత్తులు రేట్లు 7–30 p.m.
యేవిధంగా నియమించగల్గుతాయనే అనుమానం వెలిబుచ్చినారు. చిన్న ఉదాహరణ చెబుతాను. పోయిన సంవత్సరం విపరీతంగా ప్రత్తి పండితే రూ. 4 లక్షు, రూ. 5 లకు కొనే వారు లేరు. గగ్గోలు అయిపోయింది. అందరినీ కొనమని అభ్యర్థించవలసి వచ్చింది. ఎందుచేతనంటే విపరీతంగా పంట పండినప్పుడు ధర పడిపోతుందనేది అందరికీ తెలుసు. ఈ సంవత్సరం ప్రత్తి ధర క్వింటాలు రూ. 600, రూ. 700 లు ఉంది. ఈ నాడు కర్షక పరిషత్తు మండలం

ఉందంటే యేరియాను పరిమితం చేసేందుకు కూడా అధికారాలు యిచ్చినాము. ఏ పంట యెంత వేయాలి, యేమిటనేది కూడా యిక్కడ నిర్ణయించే అవకాశం ఉంది. ఇప్పుడు టొబాకో బోర్డు వారు యెంత ధర ఉండాలనేది వారు చెప్పడం బట్టి మనకు సరియైన ధర లభించేదానికి అవకాశం ఉంది. ఆచరణలో

యిటువంటి యిబ్బందులు వస్తాయని, వీటిని అధిగమించడానికి మనకు అవకాశాలు ఉండాలని యీ విధంగా యీ స్వరూపంతో బిలును తీసుకొని వచ్చినాము. ఉత్పత్తి విషయం చెప్పవలసి ఉంది. మన భారత దేశానికి స్వతంత్రం వచ్చినప్పటికీ దిగుబడులు పెంచవలసిన అవసరం ఉంది. ఇప్పుడు యేదియో యింకా తగ్గింపు కోడానికి వీలుంటుంది. వెంకటపతిగారికి తెలుసునో లేదో కాని యిప్పుడు ఫారెస్టులు పెంచవచ్చును. ఫారెస్టు క్రాప్‌కు డిమాండు ఉంది. ఆ విషయం అందరికీ తెలిసి ఉండాలి. ఎందుచేతనంటే కొరియా దేశంలో 5 టన్నులు, 6 టన్నులు రైతులు పండిస్తూ ఉంటే పంజాబులో రైతులు 4 టన్నులు, 5 టన్నులు పండిస్తూ ఉంటే మనము యింకా 2 టన్నులలోనే ఉన్నాము. ఈ సంవత్సరం కొంత పెరిగింది లెక్కలు చూపిస్తున్నారు. ఎక్కడ యేమి చేసుకోవాలనేది రైతులకు తెలియదు. ఈ సంవత్సరం నిజాంసాగర్‌లో ఒక్కొక్క ఎకరంలో 5 పుట్లు, 6 పుట్లు పెరిగింది. కారణం యేమిటంటే పంటకు నీరు తక్కువగా పెట్టినారు. అన్ని ప్రాజక్టుల క్రింద నీరు తక్కువగా ఉపయోగించడం వల్ల ఉత్పత్తుల దిగుబడులు పెరిగినాయని చెప్పడానికి సంతోషిస్తున్నాను. ఒక క్రిష్ణా జిల్లాలోనే క్రితం సంవత్సరం 6 లక్షల టన్నులు బియ్యం పండితే యీ సంవత్సరం 9 లక్షల టన్నులు బియ్యం పండిందని వ్యవసాయ శాఖ డైరెక్టరు చెప్పడం, నివేదిక పంపించడం జరిగింది. ఎంత ఆప్టిమమ్ యుటిలైజేషన్ అనేది ఉంది. ఎంత నీరు తక్కువ ఉపయోగిస్తే అంత యెక్కువ పండుతుందనేది, యెక్కువ నీరు ఉపయోగిస్తే ఉత్పత్తి దిగుబడి తగ్గిపోతుందనేది, కావలసినంత నీరు ఉపయోగించుకోవాలనేది శాస్త్రవేత్తలు దానిని రీసెర్చి చేసిన తర్వాత సర్వేసర్వత్రా అంగీకరింపబడిన విషయం అని మీకు మనవిచేస్తున్నాను. ఇది అందరికీ తెలిసి ఉంటుంది అనుకుంటాను. ఈ విధంగా ఆ మండలంలో యెంత నీరు అవసరమో అంత ఉపయోగించుకోవాలి, మెట్ట ప్రాంతంలో చెరువు ఉంటే ఆ చెరువులో యెంత నీరు ఉపయోగించుకోవాలో అంత తూములు ద్వారా నీరు వాడుకుంటే 3 నెలలు వచ్చే నీరు 6 నెలలు వస్తుంది. దిగుబడులు కూడా పెరగవచ్చును. ఈ విధంగా పంటల ఉత్పత్తికి ఉపయోగిస్తుంది. భారీ ఎత్తున కేంద్ర ప్రభుత్వం చేసిన పనులు మనము చేయలేకపోవచ్చును. మనము మన పరిధిలో యేమి చేయగలుగుతామో అవి చేసుకోవడానికి వీలు ఉంటుంది. మన లిమిటేషన్ మనకు తెలుసు. ఆ లిమిటేషన్స్‌కు లోబడి మనము యెక్కడ యెంత మేరకు ఉపయోగించుకోవచ్చును అని మనము యిక్కడ ప్రారంభం చేసినాము. ప్రారంభం యెక్కడో ఒక చోట ప్రారంభం కావాలి. ఇది బాగా లేదు, అది బాగా లేదంటే దానిని మెరుగుపరచుకొనేదానికి పోదాము. అందరూ సలహాలు యిస్తే మెరుగుపరచడానికి వీలు ఉంటుంది. దానిని పొందుపరచకోవడానికి వీలు ఉంటుంది. ఇవన్నీ యే మేరకు ఉపయోగపడతాయో ఆలోచించుకుంటే దీనిని మెరుగుపరచడానికి అవకాశాలు ఉంటాయి. ఇవన్నీ చేయడానికి వీలు ఉంటుందని, మన ప్రభుత్వం దీనిని చేయాలనే పట్టుదలతో, సత్‌సంకల్పంతో యీ బిల్లును

ప్రవేశపెట్టిన దానిమీద చర్చ జరుగుతోంది. చాలామంది సలహాలు యిచ్చినారు. సమరసింహారెడ్డిగారు యేదో ఒక మాట చెప్పినారు. ఆయన ఏదో జీ. ఓ. చేసినామన్నారు. అటువంటి జీ. ఓ.లో ఒక కమిటీ కూడా వేసుకోలేదు. ఆ జీ. ఓ. యేమైనది? అన్ని సంవత్సరముల క్రింద ఆ జీ. ఓ. యిస్తే అది యేమి అయింది? నాకు తెలియలేదు. ఆచరణకు దిగినాము. ఆచరిస్తున్నాము. అనుకున్నారు. అదే యిక్కడ యీ బిల్లులో ఉద్దేశ్యం.

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి :— మంత్రిగారికి జీ. ఓ. దొరకకపోతే నా దగ్గర ఉంది.

శ్రీ ఆర్. రాజగోపాలరెడ్డి :— జీ. ఓ. ఎం. ఎస్. 51 అన్నారు. No committee was formed under G. O. Nothing was done. జీ. ఓ. కు ఒక చట్టబద్ధమైన యాక్టుకు తేడా లేదా? జీ. ఓ. ను యెప్పుడయినా తీసివేయవచ్చును. కాని యాక్టుకు తీసివేయడానికి లేదు. ఒక చట్టబద్ధమైన యాక్టుకు తీర్మానాన్ని ప్రస్తావించడం అప్రస్తుతం అని భావిస్తున్నాను. ఎవరూ దీనికి క్రెడిట్ తీసుకోవలసిన అవసరం లేదు. ఈ బిల్లును ప్రవేశపెట్టే అవకాశం కల్పించినందుకు ఆనందపడుతున్నాను. దీని ద్వారా అనేకమైనవి సాధించుకోవడానికి అవకాశం ఉంటుంది. రాజేశ్వరరావుగారు చాలా unscientific, not adequate to meet situation అనే బిల్లు పరిస్థితులను అధిగమించడానికి యీ బిల్లు చాలదని చెప్పినారు. ఎవరు చెప్పినా చాలదని చెప్పినారు. ఇది యే రూపంలో పెడితే మంచిదో యెవరూ చెప్పలేదు. ఓంకార్‌గారు యే రూపంలో పెడితే బాగుంటుందో చెప్పినారు. ఇప్పుడు ఉండే పరిస్థితులను దిద్దడానికి యిప్పుడు యేదైతే అనుకుంటున్నామో అది సాధించడానికి వీలు ఉంటుందని సూచనలు కూడా చేయలేదు. అయినా ఆలోచించి యెప్పుడయినా చేయవచ్చును. నర్సిరెడ్డిగారు సరిగా డ్రాఫ్టు చేయలేదని అన్నారు. కాని యెప్పుడయినా బిల్లు డ్రాఫ్టు చేసుకోవచ్చును. కాంపిటేటివ్ అథారిటీ గురించి చెప్పినారు. అది బిల్లులో భూతం కాదు. ఎక్కడయినా అవకతవకలు జరిగినప్పుడు దానిని చూడడానికి ఒక అథారిటీ ఉంటుందని ఆ బిల్లులో పెట్టడం జరిగింది. చీటికిమాటికి ఆ మండల అధ్యక్షుని బాధ పెట్టాలని కాదు. కాని అనివార్య పరిస్థితులలో ఎప్పుడయినా ఉపయోగించుకోవచ్చుననే ఉద్దేశ్యంతో అది పెట్టడం జరిగింది. ఎలక్టెడ్ బాడీస్‌ను యీ ప్రజాస్వామ్యంలో ఉన్న వ్యక్తులను కాదని మనవిచేస్తున్నాను. నాకు ప్రజాస్వామ్యంలో సంపూర్ణమైన విశ్వాసం ఉంది.

ఎక్కడైనా ఎవరైనా దుర్వినియోగం చేసినప్పుడు వారి మీద చర్యలు 7-40 p.m.
తీసుకోవచ్చు. యిందాక సమరసింహారెడ్డి గారు మాట్లాడుతూ కోఆపరేటివ్ బిల్లు, మార్కెటింగు బిల్లుకు, ఎమెండుమెంట్సు తెచ్చారు, అనేక సందర్భాలలో చేశారని చెప్పారు. అదే విధంగా యిప్పుడు కూడా ఎమెండుమెంట్సు యిచ్చినాము అని చెప్పినారు. ఈ బిల్లు ఎవరికీ యిబ్బందికరమైన బిల్లు కాదని మనవి చేస్తున్నాను. ఈ బిల్లును యథాతథంగా పాసు చేయవలసినదిగా కోరుతున్నాను.

Mr. Speaker :—The question is :

"That the Andhra Pradesh Rashtra Katshaka Parishad and allied Bodies Bill, 1987, be taken into consideration."

The Motion was adopted and the Bill was considered.

Clause 2

Sri M. Omkar:–Sir, I beg to move:

'For sub–clause (2) of clause 2, substitute the following:—

"2 'Federation means a producers' Federation constituted for any produce under Section 7.

Mr. Speaker :–Amendment moved:

Sri M. Omkar :–Sir I beg to move:

"Add the following as new sub–clause (10) of clause 2:

"(10) Commodity" means, for the purpose of this Act, any agricultural produce brought to market for sale or intended to sell"

Mr. Speaker :—Amendment moved.

(Pause)

The question is ;

'For Sub–clause (2) of Clause 2 substitute the following :—

'2' Federation means a producers' Federation constituted for any produce under section 7. ".

'Add the following as new sub–clause (10) of clause 2 ;

"(10) Commodity" means, for the purpose of this Act, any agricultural produce brought to market for sale or intended to sell.

(Pause)

The Amendments were nagatived.

Mr. Speaker :—The question is :

"That Clause 2 do stand part of the Bill."

The Motion was adopted and clause 2 was added to the Bill.

Clause 3

Mr. Speaker :—The question is:

'That clause 3 do stand part of the Bill.'

The Motion was adopted and clause 3 was added to the Bill.

CLAUSE 4

Sri D. Chinna Mallaiah:—Sir, I beg to move:

'In clause 4, delete the words :

'It may give directions. . . . be complied with.'

Mr. Speaker :-Amendment moved.

(Pause)

The question is :

'In clause 4 delete the words'

'It may give directions. . . . be complied with.

(Pause)

The Amendmamt, was negatived.

Mr. Speaker:— The question is :

'That clause 4 do stand part of the Bill.'

The Motion was adopted and clause 4 was added to the Bill.

CLAUSE 5

Sri M. Omkar:—Sir, I beg to move :

'In sub-clause (1) of clause 4, for the word 'applied substitute utilised.'

Mr. Speaker:-Amendment moved.

(Pause)

The question is :

'In sub-clause (1) of clause 5, for the word 'applied' substitute 'utilised'.

(Pause)

The amendment was negatived.

Mr. Speaker :—The question is :

"That Clause 5 do stand part of the Bill."

The Motion was adopted and Clause 5 was added to the Bill.

CLAUSE 6

Sri M. Omkar :—Sir, I beg to move :

"For clause 6 add the following proviso and Explanation" provided that the Rashtra Parishad may collect levy on commodities.

"Explanation :—For the purpose of this Act commodity means the Agricultural produce intended for or brought to market for sale."

Mr. Speaker :—Amendment moved.

(Pause)

The question is :

"For clause 6, add the following proviso and explanation' provided that the Rashtra Parishad may collect levy on commodities.

"Explanation :—For the purpose of this Act, commodity means the Agricultural produce intended for or brought to market for sale."

(Pause)

The amendment was negatived.

Mr. Speaker :—The question is :

"That Clause 6 do stand part of the Bill."

The Motion was adopted and Clause 6 was added to the Bill.

CLAUSE 7

Sri M. Omkar :—Sir, I beg to move :

"In the marginal heading of Clause 7 for the word "commodity" substitute the word "Produces".

"In sub-clause (1) of clause 7 for the word "commodity", substitute the word "Produces".

Mr. Speaker :—Amendments moved.

(Pause)

The question is :

"In the marginal heading of Clause 7 for the word "Commodity" substitute the word "produces".

"In sub-clause (1) of clause 7, for the word "commodity", substitute the word "produzess".

(Pause)

The amendments were negatived.

Mr. Speaker :—The question is :

"That Clause 7 do stand part of the Bill."

The Motion was adopted and Clause 7 was added to the Bill.

CLAUSE–8

Mr. Speaker:–The question is :

"That Clause 8 do stand part of the Bill."

The Motion was adopted and Clause 8 was added to the Bill.

CLAUSE–9

Sri M. Omkar:— Sir, I beg to move:

"In sub-clause (ii) of clause 9, insert the word commodities after the word "members".

Mr. Speaker:— Amendment moved.

(Pause)

The question is :

"In sub-clause (ii) of clause 9, insert the word ,'commodities", after the word "members".

(Pause)

The amendment was negatived.

Mr. Speaker:–The question is:

"That Clause 9 do stand part of the Bill."

(Pause)

The Motion was adopted and clause 9 was added to the Bill.

CLAUSE–10

Mr. Speaker:–The question is:

"That Clause 10 do stand part of the Bill."

The Motion was adopted and Clause 10 was added to the Bill.

CLAUSE–11

Mr. Speaker: —There are 6 amendments given by the Members.

Sri. M. Omkar:– Sir, I beg to move :

In sub-clause (1) of clause 11 insert the words having agricultural profession after the words registered voters."

Sri B. Venkateswara Rao:- Sir, I beg to move:

In sub-clause (1) (ii) of elause 11 insert the words Cattle Breeders after the word pisciculture.

Sri M. Omkar:- Sir,I beg to move:

In the proviso to sub-clause (1) (ii) of clause 11 for the words Municipality or as the case may be a Municipal Corporation substitute the words a Municipality or a Municipal Corporation as the case may be.

Sri B. Venkateswara Rao: –Sir , I beg to move:

In sub-clause (2) of 11 for the words "Executive Committee" substitute the words "Council."

Sir, I beg to move:

In sub-clause (2) (i) of clause 11 for the word ten substitute the word Seventy five.

Sir, I beg to move:

add the following as new sub-clause (2) (iii) of clause 11.

(iii) The Council shall elect an executive committee consisting of ten other members from among the Council members, to review the functioning of the Council by meeting once in four months.

Mr. Speaker :— The Amendments moved :

The question is :

In sub-clause (1) of clause 11, insert the words having agricultural profession after the words registered voters.

"In sub-clause (1) (ii) of clause 11 insert the words Cattle Breeders after the word pisciculture."

In the proviso to sub-clause (1) (ii) of clause 11 for the words "Municipality or, as the case may be a Municipal Corporation substitute the words a Municipality or a Municipal Corporation as the case may be.

"In sub-clause (2) of clause 11, for the words executive committee substitute the word Council."

"In sub-clause (2) (i) of clause 11 for the word ten substitute the word seventy five."

"Add the following as new sub-clause (2) (iii) of clause 11.

(iii) The Council shall elect an executive Committee consisting of ten other members from among the Council members, to review the functioning of the Council by meeting once in four months."

(Pause)

The Amendments were negatived.

Mr. Speaker:—The question is:

"That Clause 11 do stand part of the Bill."

The Motion was adopted and Clause 11 was added to the Bill.

CLAUSE 12

Sri M. Omkar:—Sir, I beg to move:

"In clause 12 for the word 'commodity' substitute the word "produce".

"In the Explanation to clause 12 or the word 'commodity" occurring in the third line substitute the words 'produce or crop and in the fifth line for the word 'commodities', substitute the word 'crops."

Mr. Speaker:—Amendment moved.

(Pause)

The question is :

"In clause 12 for the word 'commodity', substitute the word "produce".

"In the Explanation to clause 12 for the word 'commodity' occurring in the third line substitute the words 'produce or crop', and in the fifth line for word the 'commodities' substitute the word "crops."

(Pause)

The Amendments were negatived.

Mr. Speaker:— The question is :

"that clause 12 do stand part of the Bill."

The Motion was adopted and clause 12 was added to the Bill.

CLAUSE 13

Sri M. Omkar :— Sir, I beg to move :

'In clause 13 for the word 'commodity' substitute the word ,crop'.

Mr. Speaker:— Amemdment moved :

(Pause)

The question is:

In clause 13 for the word 'commodity' substitute the word 'crop.'

(Pause)

The Amendment was negatived.

The question is :

That clause 14 do stand part of the Bill.

(Pause)

The Motion was adopted and clause 14 was added to the Bill.

CLAUSE 14

Mr. Speaker –The question is:

That clause 14 do stand part of the Bill.

The Motion was adopted and clause 14 was added to the Bill.

CLAUSE 15

Sri M. Omkar:— Sir, I beg to move :

In sub-clause (iii) of clause 15 after the word 'processing' insert the word 'storing.'

In sub-clause (iv) of clause 15, after the word 'economic' insert the following :

"Educational, health and environmental conditions and communication facilties and cultural."

7-50 p.m. Mr. Speaker:—Amendment moved :

శ్రీ ఎం. ఓంకార్:— అమెండ్‌మెంట్ 17లో స్టోరింగ్ ఫెసిలిటీ వుండాలని చెప్పాము. I will read out my amendment No. 18:— "In sub–clause (iv) of clause 15, after the word, 'economic' insert the following:-

"educational, health and environmental conditions and communication facilities and cultural."

This may be accepted.

శ్రీ ఆర్. రాజగోపాల్ రెడ్డి:— కర్షక పరిషత్తు విధులు వేరు. ఎడ్యుకేషన్ విధులు వేరు.

Mr. Speaker:—The question is :

"In sub-clause (iii) of clause 15, after the word "processing" insert the word "storing".

"In sub-clause (iv) of clause 15, after the word 'economic

insert the following:-

"educational, health and environmental conditions and communication facilities and cultural."

(Pause)

The amendments were negatived.

Mr. Speaker:—The question is :

"That Clause 15 do stand part of the Bill."

(Pause)

The Motion was adopted and Clause 15 was added to the Bill.

CLAUSE 16

Sri Ch. Rajeswara Rao:-Sir, I beg to move:

In sub-clause (I) of clause 16 for the word 'upto twenty five Percent' substitute the words 'upto fifty percent'.

Sri M. Omkar:—Sir I beg to move:

Delete sub-clause (iii) of Clause 16

"Add the following as sub-clause (v) (c) of clause 16 (c) construction and hiring of godown for stocking the commodities and a providing and advancing loans thereon".

Mr. Speaker:— Amendments moved:

శ్రీ ఎం. ఓంకార్ :-- వారికి ఎంత కోపం వున్నా ఫెడరేషన్ మీద, గ్రూపుల మీద యాక్షన్ తీసుకొంటారా?

Mr. Speaker:—The question is:

In sub-clause (1) of clause 16 for words "upto twenty fiive percent" substitute the words "upto fifty percent".

"Delete sub-clause (iii) of clause 16."

"Add the following as sub-clause (v) (c) of clause 16" (c) of construction and hiring of godowns for stocking the commodities and providing and advancing loans thereon."

(Pause)

The amendments were negatived.

Mr. Speaker:-The question is:

"That Clause 16 do stand part of the Bill."

The Motion was adopted and clause 16 was added to the Bill.

CLAUSES 17 and 18

Mr. Speaker:—The question is:

"That Clause 17 and 18 do stand part of the Bill."

(Pause)

The Motion was adopted and Clause 17 and 18 were added to the Bill.

CLAUSE 19

Sri M. Omkar:—Sir, I beg to move:

"Add the following at the end of sub-clause (1) of clause 19."

"and also from commercial and Co-operative Banks."

Mr. Speaker:- Amendment moved.

Sri M. Omkar:—Let the loans be given through commercial and Co-operative Banks.

Sri Rajagopala Reddy:—There is already a provision for getting the loans. Any Bank can give loans to anybody on viability.

Mr. Speaker:—The question is :

Add the following at the end of sub-clause (1) (e) of claue 19

"and also from commercial and Co-operative Banks-"

(Pause)

The amendment was negatived :

Mr. Speaker :—The question is :

"That Clause 19 do stand part of the Bill"

(Pause)

The Motion was adopted and Clause 19 was added to the Bill.

CLAUSE 20

8-00 p. m. Sri M. Omkar:—Sir, I beg to move :

"that in the margin and also in the clause 20 for the word "Misapplication" substitute the word "Misappropriation."

Mr. Speaker :—Amendment moved.

The question is :

"That in the margin and also in the clause 20 for the "Misapplication" substitute the word "Misappropriation."

(Pause)

The Amendment was negatived.

Mr. Speaker:—The question is:

"that clause 20 do stand part of the Bill."

(Pause)

The Motion was adopted and Clause 20 was added to the Bill.

Clause 21

Mr. Speaker:–There are no amendments to Clause 21.

The question is:

"that Clause 21 do stand part of the Bill."

The motion was adopted and clause 21 was added to the Bill.

Clause 22

Sri M. Omkar :—Sir, I beg to move:

"that in Clause 22 for the word "Commodities" substitute the word "Produces".

Mr. Speaker :–Amendment moved.

The question is:

"that in Clause 22, for the word "Commodities" substitute the word "Produces".

(Pause)

The Amendment was negatived.

Mr. Speaker:—The question is:

"that Clause 22 do stand part of the Bill".

The motion was adopted and Clause 22 was added to the Bill.

Clauses 23 to 36

Mr. Speaker:— There are no amendments to Clauses from 23 to 36.

The question is:

"that Clauses 23 to 36 do stand part of the Bill."

The Motion was adopted and Clauses 23 to 36 were added to the Bill.

New Clause 37

Mr. Speaker :–There are two official amendments.

Sri R. Rajagopala Reddy:–Sir, I beg to move:

(i) "After clause 36, insert the following :-

"Special provision with regard to existing Members and Chairman of the Market Committee. 37 Notwithstanding anything in the Andhra Pradesh (Agricultural Produce and Livestock) Markets Act, 1966 (hereinafter in this section referred to as the Market Act, all the members and Chairman of every Market Committee who are holding office at the commencement of this Act, shall continue to hold their offices as such only until the concerned Market Committee is reconstituted in accordance with the provisions of section 5 of the Markets Act, as amended by this Act."

(ii) Sir, I also beg to move :

"Renumber clauses 37 to 39 as Clauses 38 to 40."

Mr. Speaker:-Amendment moved.

The question is :

(i) "After Clause 36, insert the following :

"Special provision with regard to existing Members and Chairman of the Market Committee 37. Notwithstanding anything in the Andhra Pradesh (Agricultural Produce and Livestock) Markets Act, 1966 (hereinafter in this Section referred to as the Market Act), all the Members and Chairman of every Market Committee who are holding office at the commencement of this Act, shall continue to hold their offices as such only until the concerned Market Committee is reconstituted in accordance with the provisions of section 5 of the Markets Act, as amended by this Act."

(Pause)

The Amendment was carried.

Mr. Speaker:—The question is:

"that New Clause 37 do stand part of the Bill."

(Pause)

The Motion was adopted and new Clause 37 was added to the Bill.

Mr. Speaker:—There is an Official amendment already moved. The question is :

"that renumber clauses 37 to 39 as Clauses 38 to 40."

(Pause)

The Amendment was carried and the Clauses 37 to 39 were renumbered as Clauses 38 to 40.

Clause 38

Sri G. Butchaiah Choudary;–Sir, I beg to move:

"In sub-clause (1) of Clause 37 after the word "namely" insert the following:

"All existing Market Committees including the Chairman and Vice-Chairman nominated by Government under this Act and existing on the date of commencement of the Andhra Pradesh Rashtra Karshaka Parishad and Allied Bodies Act, 1987 shall cease to function and all the members thereof shall be deemed to have vacated their offices notwithstanding anything in this Act to the contrary, from the date the new Market Committees constituted under sub-clause (2) of this Section come into existence." and renumber sub-clauses 5 (1) to 5 (5) as 5 (2) to 5 (6) respectively."

Mr. Speaker:–Amendment moved.

The question is :

"that in sub-clause (1) of Clause 37 after the word "namely" insert the following:–

"All existing Market Committees including the Chairman and Vice-Chairman nominated by Government under this Act and existing on the date of commencement of the Andhra Pradesh Rashtra Karshaka Parishad and Allied Bodies Act 1987 shall cease to function and all the members thereof shall be deemed to have vacated their offices notwithstanding anything in this Act to the contrary, from the date the new Market Committees constituted under sub-clause (2) of this Section come into existence." and renumber sub-clauses 5 (1) to 5 (5) as 5 (2) to 5 (6) respectively"

(Pause)

The Amendment was negatived.

Mr. Speaker:- The question is :

"that Clause 37 re-numbered as 38 do stand part of the Bill."

(Pause)

Motion was adopted and Clause 37 renumbered as clause 38 was added to the Bill.

Clause 38 (renumbered as 39)

Mr. Speaker:-There are no amendments to Clause 38 renumbered as Clause 39.

The question is:

"The Clause 38 renumbered as clause 39 do stand part of the Bill."

(Pause)

The Motion was adopted and clause 38 renumbered as clause 39 was added to the Bill.

Clause 39 (renumbered as 40).

Sri Ch. Rajeswara Rao:—Sir, I beg to move:

"That delete sub-clause (2) of clause 39."

Mr, Speaker:-Amendment moved.

The question is:

"that Delete sub-clause (2) of clause 39"

(Pause)

The Amendment was negatived.

Mr. Speaker :-The question is:

"that clause 39, renumbered as clause 40 do stand part of the Bill."

(Pause)

The Motion was adopted and clause 39 renumbered as clause 40 was added to the Bill.

Clause-I Enacting Formula And Long Title

Mr. Speaker:—There are no amendments to Clause 1, Enacting Formula and Long Title.

The question is:

"That Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(Pause)

The Motion was adopted and Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

Minister For Agriculture (Sri R. Rajagopala Reddy :-) Sir, I be to move:

"That the Andhra Pradesh Rashtra Karshaka Parishad and Allied Bodies Bill,1987" be passed.

Mr. Speaker :-Motion moved.

The question is :

"That the Andhra Pradesh Rashtra Karshaka Parishad and Allied Bodies Bill, 1987, be passed."

(Pause)

The motion was adopted and the Bill was "passed".

## SHORT DISCUSSION

### Shortage of drinking water in the Twin Cities

శ్రీ పి. జనార్ధనరెడ్డి (ఖైరతాబాద్):— అధ్యక్షా, హైదరాబాదు నగరంలో మంచినీటి సమస్య ఎంతో తీవ్రంగా ఉంది. రెండు రోజులకు ఒకసారి కూడా మంచినీరు దొరకడం కష్టంగా ఉంది. అటువంటి సమయములో తెలుగుదేశం ప్రభుత్వానికి హైదరాబాదు నగరంలో జరుగుతున్న విషయాలు చెప్పడానికి నాకు అవకాశం వచ్చింది. అధ్యక్షా, 1983 నుంచి తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తరువాత మంచినీటి కొరత రోజు రోజూ ఎక్కువ అవుతున్నది. ఇందుకు కారణం వర్షాలు లేకపోవడం వల్ల కావచ్చును. ఈ వర్షాలు రాక పోవడానికి ప్రభుత్వం కారణం కాకపోయినప్పటికి మనముఖ్యమంత్రి రామారావు గారు శ్రీకృష్ణుడుగాను, శ్రీరాముడుగాను ఆపగలరు కాబట్టి యీ వర్షాలు పడ డానికి వారేమైనా చేయవచ్చని అనుకున్నాము. ఇప్పుడు యీ మంచి నీటి సమస్యను పరిష్కరించడానికి జంటనగరాలలో ఎటువంటి చర్యలు తీసుకో లేదు. హైదరాబాదులో మంచినీటికి ప్రజలు చాలా బాధలు పడుతున్నారు. స్త్రీలు, పురుషులు, గుడిసెలలో నివసించేవారు అర్ధరాత్రి అనక, పగలనక 24 గంటలూ నిరీక్షించి నీరు తెచ్చుకుంటున్నారు. అందుకు మేము ఎంతో బాధపడు తున్నాము. ఈ మంచినీటి సమస్యపై యింతకుముందు ముఖ్యమంత్రిగారిని అడిగినపుడు కృష్ణానది నుంచి, గోదావరి నదినుంచి నీరు తీసుకువస్తామన్నారు. దానికొరకు ఒక ఎక్స్‌పర్టు కమిటీ వేసామన్నారు. దీనిమీద శ్రీనివాసరావు కమిటీ కృష్ణానది నుంచి నీరు జంటనగరాలకు తీసుకోవడం సులభం అని రిపోర్టు యిచ్చినా దానిమీద ప్రభుత్వం ఏమి నిర్ణయం తీసుకోలేదు. హైదరాబాదు నగరంలో మంచి నీటికి యిబ్బందిపడుతున్న సమయంలో ప్రభుత్వం టాంకు బండు మీద ఎంతో డబ్బు ఖర్చుపెట్టి విగ్రహాల ప్రతిష్ఠాపన చేస్తున్నారు. 1983 సంవత్సరం నుంచి కూడా యీ విధంగా హైదరాబాదు నగరంలో నీటికి యిబ్బంది అవుతున్నది. ఉస్మాన్‌సాగర్ గండిపేటలో నీరు వర్షాలు లేక పోవడంతో నిలువలేదు; గండిపేటలో చెరువు చూస్తే అసలు గుట్టలు, యిసుక మాత్రమే కనిపించేలా ఉంది. అటువంటి పరిస్థితులలో గౌరవనీయులైన పురపాలక శాఖా మంత్రిగారు 1986 సంవత్సరంలో మంజీరా రిజర్వాయరు దగ్గరకు వెళ్ళి చూసారు. పేపర్లలో వార్త, ఫోటోలు కూడా వచ్చాయి.

అప్పుడు నీరు రిజర్వాయర్లలో ఎక్కువగా ఉందని మంత్రిగారు అన్నారు. కాని నీరు పరిస్థితి అట్లాగే ఉండి. మామూలు పరిస్థితులలో అయితే హైదరాబాదు నగరానికి 88 మిలియన్ గాలను లీటర్లు కావలసి ఉండగా 33 మిలియన్ గాలన్లు నీరు సప్లయి చేస్తున్నారు, అంతకంటే యింకా తక్కువే సప్లయి చేస్తున్నారు. 1983 సంవత్సరంలో మంజీరాలో నీరు బాగా ఉన్నప్పుడు ఇంజనీర్లు, ఆఫీసర్లు కూడా నీరు బాగా వదిలితే బాగానే ఉండేది. అయినా కూడా ఒక్క రోజు విడిచి మరొక రోజు నీరు వదిలేరు. ఆ విధంగా హైదరాబాదు ప్రజలు మంచి నీటికి నోచుకోలేదు. అటువంటి పరిస్థితులలో ప్రభుత్వం ఒక జీ.ఓ. పాస్ చేసింది. 1814 తేదీ 27-11-1986 నెంబరులో ఆ జీ.ఓ. యిష్యూ చేసారు. దాని ప్రకారంగా మంచి నీటి సప్లయికి కొత్త కనెక్షన్స్ యివ్వటంలేదన్నారు. తరువాత జీ.ఓ. నెం. 615 తేదీ 5-11-1986 పాస్ చేసారు. నీటి పరిస్థితి బాగుపడింది కాబట్టి ప్రభుత్వానికి సంబంధించిన మంత్రిగారికో వారి బంధువులకో ఎవరికైన ఇంటరెస్టు ఉందో తెలియదు కాని మరల కనెక్షన్స్ యిస్తామన్నారు. అట్లా కొత్త కనెక్షన్స్ యిచ్చినవారి 10 మంది పేర్లు ప్రభుత్వం యిక్కడ చదివితే ఎవరికిచ్చేరో తెలుస్తుంది. ఈ మంచి నీటి సమస్య ఏ పరిష్కారము చేయకుండా కొత్తగా కనెక్షన్స్ యివ్వడానికి జీ.ఓ. యిచ్చారు. అందులో ఎక్కువ డబ్బు డిపాజిటు చేసినవారికి కనెక్షన్ యివ్వాలని ఉంది. తరువాత జీ.ఓ. నెం. 635 తేదీ 18-11-1986 మరొక జీ.ఓ. ప్రభుత్వం వారు యిచ్చారు. నీటి పరిస్థితి తీవ్రంగా ఉంది కాబట్టి 60 పైసలకు 1000 లీటర్లు నీరు సప్లయి చేసేది పోయి దాని రేటు రెండింతలు అనగా 1-10 పైసలు 1000 లీటర్లు నీటికి వుండేలా రేట్లు పెంచారు. నీరు దొరకడమే కష్టము అవుతూ ఉండి ప్రజలు యీ పెంచిన రేటును కట్టుకోవలసి వస్తున్నది. అంతేకాకుండా సింగూరు ప్రాజెక్టు కొరకు ఎవరైతే పారిశ్రామిక అవసరాలకు వాడుకుంటారో వారు గాలన్‌కు 5 రూపాయల చొప్పున డిపాజిటు చేయాలన్నారు. అంటే 25 గాలన్లు నీరు వాడే వారు 250 రూపాయలు డిపాజిటు చేయాలని పెట్టారు. అట్లాగే పైపులైన్సు వేయడానికి కూడా చార్జీలు పెంచారు. పెద్ద ఇండస్ట్రీస్ నడుపుకునేవారు యీ వాటకు కనెక్షన్స్ పెద్ద మొత్తాలు డిపాజిటుగా కట్టాలంటే ఏమి చేస్తారు? ఇపుడు సింగూరు ప్రాజెక్టు పూర్తి చేయడానికి 150 కోట్ల రూపాయలు అవుతుంది. అయిదు సంవత్సరాలలో ఆ ప్రాజెక్టును పూర్తి చేస్తామని ప్రభుత్వం అంటున్నది. 150 కోట్లు కాగల సింగూరు ప్రాజెక్టుకు ఏటా బడ్జెటుతో 5, లేక 10 కోట్లు యిస్తూ పోతూ ఉంటే ఎప్పటికి ఆ ప్రాజెక్టు పని పూర్తి అవుతుంది? పి.డబ్ల్యూ.డి. వర్కుషాపు వారికి ఆ ప్రాజెక్టు పనుల కొరకు 10 కోట్ల రూపాయల దాకా కాంట్రాక్టర్సుకు పనుల కొరకు యివ్వాలి. పి.డబ్ల్యూ.డి. వారే
8-20 a.m. సింగూరు ప్రాజెక్టుకు కావలసిన మెషనరిని పెట్టారు. అక్కడుండే జనరల్ సూపరిన్‌టెండెంట్ గారు ఇంజనీరు అక్కడ వేరే వర్కర్సును పెట్టి పని చేయిస్తున్నాడు. పి. డబ్ల్యూ. డి. వర్కర్సుగా ఎన్నో ప్రాజెక్టులలో మంచిగా పనిచేసి, గేట్లను టైంలో ఫిక్స్ చేస్తే ఇరిగేషన్ మంత్రి కృష్ణమూర్తిగారు

వాళ్లను అప్రిషియేట్ చేశారు. అటువంటిది, ఇపుడు ఎన్.జి.ఓ.లు ఎవరయితే వున్నారో వారు పి. డబ్ల్యు. డి. వర్క్ షాపులో పనిచేసే కార్మికులు. వారు షెడ్యూల్లో పొందుపరచని, కష్ట సాధింపు చర్యగా, అక్కడున్న జనరల్ సూపరింటెన్డెంట్, ఇంజనీర్స్ అక్కడకు కార్మికులను పంపకుండా, వేరే పది మందికి వారికి కావలసిన వారికి పని యిచ్చి, వారితో పని చేయించుకుంటూ, ప్రభుత్వ మెషినరీని కాంట్రాక్టరుకు యూజ్ చేయుటకు యివ్వడం జరిగింది. దానివల్ల అక్కడ పని డిలే అయింది. ఇలా చేయకుండా, ఇపుడున్న తెలుగు దేశం ప్రభుత్వము హైదరాబాదు ప్రజలకున్న మంచినీటి సమస్య విషయంలో దానిని పరిష్కరించాలనే ఉద్దేశములో లేదు. అక్కడ పని ఏవిధంగా స్లోగా జరుగుచున్నదో ఫోటోలస్తో సహా తెచ్చాను. పి.డబ్ల్యు.డి. ఇంజనీర్స్ ఏట్లా నిదానంగా పనిచేస్తున్నారో ఇందులో వున్నాయి. వాటిని తమరికి పంపుతున్నాను. (సభాధ్యక్షులకు ఫోటోలను పంపారు) హైదరాబాదులో మంచినీటి కొరత పోవాలంటె ప్రభుత్వము సీరియస్‌గా ఆలోచించాలి. తెలుగు గంగ విషయంలో ఎంత తాపత్రయం చూపుతున్నారో ఇక్కడ జంటనగరాలలో త్రాగు నీటి విషయంలో అంతె శ్రద్ధచూపాలని విజ్ఞప్తి చేస్తున్నాను. మద్రాసులో మంచినీరు లేక తల్లడిల్లి పోతున్నారని, మొదట ముఖ్యమంత్రి కాగానే తెలుగు గంగ నుండి మద్రాసుకు నీరు తీసుకొని పోవుటకు అతి త్వరలో ఆ ప్రాజెక్టును చేపట్టడం జరిగింది. మొన్న మంత్రిగారు మేము జైళ్లకయినా వెళ్లి, తెలుగు గంగను తీసుకొని వస్తామని అన్నారు. మన స్టేట్ వరకు బాగానే వుంది. ఇక్కడ ప్రజలు నీరులేక బాధపడుతూ వుంటే ప్రభుత్వపు దృష్టి అంతా మద్రాసు మీదనే వుంది. నారాయణరావు గారు హైదరాబాదు ఎం.ఎల్.ఎ.గా ఎలెక్ట్ అయ్యారు. వారు మంత్రిగా వుంటే, "జైళ్లకు వెళ్లుతాము" అన్నమాట అంటారో లేదో తెలియదు గాని, వారు ఇపుడు స్పీకర్ కాబట్టి ఏమీ అనలేకపోతున్నారు. వారికి తెలుసు ఇక్కడి మంచినీటి సమస్య. జైళ్లకయినా వెళ్ళి మద్రాసుకు నీరు పంపుతామని అంటారు గాని, జంటనగరాల ప్రజల కొరకు నీటి సమస్యను జైళ్లకయినా వెళ్ళి తీర్చుతామని మాత్రం మంత్రిగారు అనటం లేదు. ఎందుకు హైదరాబాదు నీటి సమస్య విషయంలో అంత నిర్లక్ష్యం చూపిస్తున్నారో అర్థం కావడం లేదు. ఆంధ్రప్రదేశ్ రాజధాని హైదరాబాదును మార్చాలనే ఉద్దేశము ప్రభుత్వానికి కేమైనా వుందా ?

పది కోట్ల రూపాయలు ఖర్చు చేసి ట్యాంక్ బండ్ వద్ద విగ్రహాలను ప్రతిష్టించారు. విగ్రహాలకు మేము వ్యతిరేకులం కాము. హైదరాబాదులో మంచినీరు లేదు. ముందు జంటనగరాలకు మంచి నీటిని యివ్వండి. ఎవరికైనా విగ్రహాల రూపం పెట్టండి, అది ప్రజలే చెబుతారు.

సింగూరు ప్రాజెక్టు ఫస్టు, సెకండ్ ఫేజుల నుండి వచ్చిన నీటితో హైదరాబాదు ప్రజల మంచి నీటి కొరత తీర్చుతామంటె అది అయ్యేపని కాదు. జంటనగరాల మంచినీటి కొరతను తీర్చుటకు క్రిష్ణా నది నుండి నీరు తెచ్చే

విషయంపై, ప్రతిపక్ష నాయకులతో మాట్లాడుతానని ముఖ్యమంత్రిగారు ఇదివరకే అసెంబ్లీలో చెప్పారు. అయితే ఇప్పటివరకు ఏమీ చెప్పలేదు. మద్రాసు ముఖ్యమంత్రి ఎం. జి. రామచంద్రన్‌గారు మాట్లాడకున్నా, తెలుగు గంగ విషయంలో మాట్లాడుటకు మన ముఖ్యమంత్రిగారు మద్రాసు వెళ్లారు. హైదరాబాదు ప్రజలకు మంచినీరు తరలించడానికి కృష్ణా నది నుండి, శ్రీశైలం ప్రాజెక్టుల నుండి ప్రారంభిస్తే బాగుండునని తెలుగు దేశం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. జంటనగరాల ప్రజలు నీరులేక ఎంతో బాధలకు గురవుతూ, ఎంతో ఆందోళన పడుతున్నారని; చెప్పటకు నేను బాధతో వ్యక్తము చేస్తున్నాను. ఈ అవకాశమిచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకొంటున్నాను.

Mr. Speaker :— The House stands adjourned to meet again at 8-30 a.m. to-morrow.

(The House then adjourned at 8-25 p.m. to meet again at 8-30 a.m., the next day, i.e., Saturday, the 24th January 1987.)